आज़ादी का
अमृत महोत्सव

సత్యపథం

అసత్యాలు-అసలు నిజాలు

బి.ఎస్.శర్మ

ఋషిపీఠం ప్రచురణలు

సత్యపథం అసత్యాలు-అసలు నిజాలు ఋషిపీఠం

సత్యపథం

అసత్యాలు - అసలు నిజాలు

Colonial Myths-Effects & Facts
A to Z



sathya patham

False narratives created by - Colonialists
Continued by Pseudo Intellectuals

సత్యపథం

అసత్యాలు- అసలు నిజాలు

బి.ఎస్.శర్మ

ఋషిపీఠం ప్రచురణలు

సత్యపథం

అసత్యాలు - అసలు నిజాలు

SATHYA PATHAM

Colonial Myths- Effects & Facts A to Z

False narratives created by - Colonialists

Continued by Pseudo Intellectuals

Compilation	:	Bhamidipalli Subrahmanya Sarma (B.S. Sarma)
Third Edition	:	Sri Krodhi Chaithram, May, 2024
Price	:	200/-
DTP & Design	:	G. Thukaram, 8919726954
Cover Page	:	Ramu. P
Publication by	:	Rushipeetham publication
Printers	:	Sri Uday Printers, Hyderabad. 9849038058
Address for Communication & Copies	:	Rushipeetham Publication, Plot No. 37-93/138/2, Madhuranagar, Neredmet, Hyderabad - 500 056. Telangana Ph No : 040 - 79658274 www.rushipeetham.org info@rushipeetham.org

అంకితం

ఈ తరం ప్రజ ఆలోచించాల్సిన విషయాలను ఆరు దశాబ్దాల క్రితమే ఆవిష్కరించిన ఇరువురు మహానుభావులకు ఈ 'సత్యపథం' పుస్తకాన్ని అంకితమిస్తున్నాను.

- భమిడిపల్లి సుబ్రహ్మణ్య శర్మ

పండిట్, భారతచరిత్ర భాస్కర, విమర్శకాగ్రేసర
శ్రీ కోట వేంకటాచలం గారు



ఆర్య విజ్ఞాన గ్రంథమాల శీర్షికన బ్రహ్మాండ సృష్టి విజ్ఞానం, మానవ సృష్టి విజ్ఞానం, కలిశక విజ్ఞానం, ఆభాస క్రైస్తవం, ఆంధ్రులెవరు? మొదలైన ఎన్నో ఆంధ్ర, ఆంగ్ల గ్రంథాలను అందించిన చరిత్ర పరిశోధకులు. భారతీయుల మహత్తర చరిత్రను అందించిన 'చరిత్ర పురుషులు'. విదేశీయ చరిత్రకారులు కుట్రపూరితంగా వ్రాసిన తప్పులను, ప్రమాద భూయిష్టములైన నిర్ణయాలను సవరించి, సత్యాన్ని ఆవిష్కరణ చేసిన అసాధారణ ప్రజ్ఞాశాలి. తన 73వ ఏట (1957) వీరు తురీయాశ్రమం స్వీకరించి, 'శ్రీశ్రీశ్రీ అద్వయానంద శంకరభారతీ' అనే ఆశ్రమనామంతో శ్రీ అభినవ విరూపాక్ష పీఠాధిపతులు అయ్యారు.

ఆర్షవిద్యాభూషణ, ధర్మోపన్యాసకేసరి
బ్రహ్మశ్రీ జటావల్లభుల పురుషోత్తం గారు



విశ్వహిందూపరిషత్ (ఆం.ప్ర.) ప్రారంభ అధ్యక్షులు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని, కారాగార శిక్షను అనుభవించిన స్వాతంత్ర్య సమరయోధులు. దాదాపు నాలుగు దశాబ్దాలపాటు దేశం నలుమూలలలో ధార్మిక, ఆధ్యాత్మిక, సాంఘిక, సాహిత్య, వైదిక ఉపన్యాసాలతో అప్పటి తరం వారెందరికో స్ఫూర్తి కలిగించిన మహానుభావులు. చిత్రశతకం, భారతీయవైభవం, భారతీయవిజ్ఞానం, హిందూమతం మొదలగు 12 పుస్తకాలను అందించి, మన ప్రాచీన వైభవాన్ని, దేశచరిత్రను వెలుగులోకి తెచ్చిన ధర్మప్రచారకులు, ధర్మదీక్షాపరాయణులు, వేదపరిరక్షకులు, సంస్కృత భాషా ప్రచారకులు మా మాతామహులు - బ్రహ్మశ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు.



సామవేదం షణ్ముఖ శర్మ
వ్యవస్థాపక సంపాదకులు,
భారత ఋషిపీఠం, భారతీయ మానస పత్రిక

సత్యాన్వేషణ

సహృదయమిత్రులు శ్రీబి.ఎస్. శర్మగారు సనాతన ధర్మజ్ఞాన పదానికి పథాలు నాలుగు ఏర్పరచారు. మొదటిది-స్ఫూర్తిపథం, రెండవది-విజయపథం, మూడవది-సాధనాపథం, నాలుగవది-ఈ సత్యపథం. ఈ నాలుగూ కలసి ఒకే భారతీయపథం.

ఈ పుస్తకానికి అనేక ప్రత్యేకతలున్నాయి. మొదటి మూడూ సత్యాన్ని బోధిస్తే, ఈ గ్రంథం అసత్యపు మేఘాలను తరిమికొడుతోంది. ఈ దేశంపై జరిగిన దాడులలో కొందరు విధ్వంసాలను, మారణాలను ఏర్పరస్తే, ఇంకొందరు అద్భుత వ్యవస్థావిధానాలను, విజ్ఞాన వైభవాలను వికృత కోణంలో దర్శించి, వక్రీకరించి తప్పుదారి పట్టించారు. ఆ వలసవాదుల కపటవ్యూహానికి తోడు వారి పద్ధతులలో చరిత్రను, సంస్కృతిని అధ్యయనం చేసి, స్వాభిమానాన్ని పోగొట్టుకున్న భారతీయులు తయారయ్యారు. వారి విద్యావిధానాలే సర్వోత్కృష్టమనే పరాభిమానంతో మనదైన సనాతన 'సత్యపథా'ల నుండి తప్పిపోయి అపోహలను, దురభిప్రాయాలను ఏర్పరచి దానినే ఒక పరంపర చేశారు. కొన్ని తరాల వారు ఈ అహగాహనారాహిత్యపు అంధకారాలలో కూరుకుపోయారు.

తరువాత కొంతమంది సత్యాన్వేషకులు పరిశోధనతో, పరిశీలనతో ఆ అపోహలను తొలగించే ప్రయత్నాలు చేశారు. కానీ, స్వాతంత్ర్యానంతరం కూడా విదేశీ పోకడలను వదలలేని వ్యవస్థలవల్ల అవి తగినంత ఫలించలేదనే చెప్పాలి.

క్రమంగా వైశ్వీకరణ నేపథ్యంలో భారతీయతనీ, పరంపరనీ, వాస్తవాలనీ గ్రహించగలిగే అవకాశం, జిజ్ఞాసం లుప్తమయ్యాయి.

ఈ పరిస్థితుల్లో... అసలు చరిత్రనీ, అపోహలనీ, పాతుకుపోయిన అసత్యాలనీ స్పష్టపరుస్తూ ఈ పుస్తకాన్ని రచించడం అభినందనీయం.

A to Z అనే ఆంగ్లాక్షరక్రమ క్రమంలో ఒకొక్క అపోహనీ చీల్చి చెండాడుతూ, అసలు నిజాలను సాక్ష్యాధారాలతో సప్రమాణంగా చెప్పినతీరు చదువరులకు సత్యసాక్షాత్కారానుభవం కలిగించి తీరుతుంది. మధ్యమధ్యలో కొన్ని ప్రత్యేక కథనాలను సందర్భానుగుణంగా అందించడం మరొక విశిష్టత.

వాస్తవానికి దీనిని పాఠ్యాంశంగా చేర్చడం ఆవశ్యకమనిపిస్తుంది. దానికి అవకాశం కష్టసాధ్యం కనుక ఎక్కువ మంది పఠించే విధంగా అందజేయవలసిన బాధ్యత దేశాభిమానులకు, ధర్మానురక్తులకు ఉంది.

'భారత ఋషిపీఠం' మాసపత్రికలో ధారావాహికగా ప్రచురించిన ఈ అంశాల సంకలనం 'ఋషిపీఠ ప్రచురణలు'గానే వెలువరించాలనే నా ప్రగాఢ వాంఛను నెరవేర్చిన శ్రీబి.ఎస్. శర్మగారి స్నేహానికి అభివందనాలు. ప్రచురించిన అంశాలకు మరెన్నో విషయాలను జతచేర్చి ఒక సమగ్ర గ్రంథంగా తీర్చిదిద్దిన వీరి కృషికి అభినందనలు.

'సత్యమేమో' అనిపించేంతగా వ్యాపించి నాటుకుపోయిన ఒక అపోహ వాక్యాన్ని ఆంగ్లంలో, తెలుగులో ఉట్టంకించి, వాటి పూర్వాపరాలను విశ్లేషించి, వాస్తవాలను వెలికితీసి, వాటి ప్రమాణాలను పేర్కొంటూ, ఆధారాలను ఆవిష్కరిస్తూ వ్రాసిన పద్ధతి అమోఘం.

ఒకవైపు వాస్తవాలను వ్యక్తపరుస్తూనే మరొకవైపు సనాతన భారతి ప్రసాదించిన జీవన మూల్యాలను, పరమార్థ బోధనలను, సార్వకాలిక సత్యాలను అంతర్వాహినులుగా అందించడం ఈ వ్యాసాలలోని ఉత్కృష్టత.

కొన్ని శతాబ్దాలుగా వ్యూహాత్మకంగా పన్నిన అసత్యారోపణల వలయంలో పడి మనం మరచిన మన ఘనతని సునిశిత పరిశీలనతో, సూటిగా నాటుకుపోయే శక్తిమంతమైన అక్షర విన్యాసంతో రచయిత దీనిని తీర్చిదిద్దారు.

వలసవాద సిద్ధాంతం తలకెక్కి అంధులై, బధిరులై మాధ్యమాలలో నేటికీ వాదాలతో దబాయించేవారీ పుస్తకం చదివితే జ్ఞానచక్షువులు పొందుతారేమో! లేదా - వారి వాదాలచే ప్రభావితులైనవారైనా దీనిని పఠిస్తే అసలు నిజాలను

గ్రహించి ఈ దేశ సంస్కృతీ పురావైభవ సాక్షాత్కారాన్ని అందుకుంటారేమో!

మన సంస్కృతి ఆదర్శాలను, ఔన్నత్యాలను గ్రహించడానికి ఈ పుస్తకం ఒక రాజపథం. 'నా ధర్మం ఇంత గొప్పది' అనే గొప్ప సంతృప్తికర ఆత్మగౌరవం, సద్గర్వం భారతీయుని హృదయంలో దీపింపజేయగలిగే ఈ రచన బహుధా వ్యాప్తి చెందాలని ఆశిస్తున్నాను.

పెద్దలు, విజ్ఞులు శివ శ్రీ డా॥ ముదిగొండ శివప్రసాద్‌గారు సెలవిచ్చినట్లు 'ఇది ఓ చారిత్రికావసరం'. ఇది అత్యుక్తి కాదు – అని గ్రంథం చదివేవారందరూ అంగీకరిస్తారు.

ఋషిపీఠం సంతోషంగా, సగర్వంగా ప్రచురిస్తున్న మంచి పుస్తకమిది. రచయితను అనేక విధాల అభినందిస్తూ...

బుధజన విధేయుడు

సామవేదం షణ్ముఖశర్మ



1927-2015

మహామహోపాధ్యాయ
ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

ప్రస్తావన

ప్రపంచంలో ఉన్న మతాలన్నింటిలోకి అతిప్రాచీనమైన మతం, 'హిందూ మతం' అను పేరుతో ఈనాడు ప్రసిద్ధమైన, సనాతనధర్మం. ఇది ప్రపంచంలోని అన్ని మతాలకీ మూలమైనది. ఇది ఏ కాలంలో ప్రారంభమైనదో ఎవ్వరూ చెప్పజాలరు. అతిదీర్ఘమైన చరిత్రలో అప్పుడప్పుడు ఏవేవో ఒడుదొడుకులు వచ్చినా, మూలసూత్రాలకి ఏమీ భంగం లేని విధంగా కాలానుగుణంగా సాంఘిక – రాజకీయనియమాలలో కొన్ని మార్పులూ చేర్పులూ చేసికొనడంద్వారా వాటినన్నింటినీ ఎదుర్కొంటూ, ఆఘాతం తగిలినప్పుడల్లా ద్విగుణీభూతమైన తేజస్సుతో విరాజిల్లుతూ, దృఢంగా నిలదొక్కుకోగలిగిన మహాశక్తిశాలియైన మతం హిందూమతం. దాదాపు పన్నెండు వందల సంవత్సరాల నుంచి ఈ మతానికి ఎన్నో బలీయమైన దెబ్బలు తగులుతూనే ఉన్నాయి; ఎందరో మహాపురుషులు ఆవిర్భవించి దీనిని ఆదుకొంటూనే ఉన్నారు.

పాశ్చాత్యులు ఈ దేశంలో అడుగు పెట్టినది మొదలు భారతదేశంలోని హిందూమతాన్ని రూపుమాపి క్రైస్తవమతాన్ని దాని స్థానంలో సుస్థిరంగా స్థాపించడం కోసం నిరంతరమూ ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ప్రయత్నాలలో భాగంగా కొందరు పాశ్చాత్య పండితులు భారతదేశ చరిత్రనూ, సాంఘిక పరిస్థితులనూ వక్రీకరిస్తూ గ్రంథాలు వ్రాశారు. కొందరు మతాన్నీ, ఆచారాలనూ అధిక్షేపిస్తూ గ్రంథాలు వ్రాశారు. విదేశీయులు మనదేశంలో ప్రవేశించిన తరువాతనే పరిపాలనా విధానాదులు ప్రవేశపెట్టబడ్డాయని గ్రంథాలు వ్రాశారు. వీటినన్నింటినీ ప్రాథమిక పాఠశాలలు మొదలు విశ్వవిద్యాలయాల వరకు పాఠ్యక్రమంలో పాఠ్యాంశాలుగా

నిర్ణయించి ప్రతి సంవత్సరం కొన్ని వేలమందికి ఈ విషయాలను బోధింపచేశారు. వీటి అన్నింటిలోని సారాంశం ఏమనగా –

1. భారతీయులందరూ అనేకమైన మూఢవిశ్వాసాలతో జీవించే అనాగరికులు.
2. వీళ్ల ప్రాచీన వాఙ్మయం అంతా ఆదిమానవులు అడవులలో తిరుగుతూ, భయంకరమైన ప్రాకృతిక దృశ్యాలను చూచి భయపడుతూ, చెట్లకూ పుట్లకూ మ్రొక్కుతూ వ్రాసిన అర్థరహితాలైన పాటలవంటివి.
3. వర్ణవిభేదాలుండడంవల్ల ఎల్లప్పుడూ వీళ్ల మధ్య కొట్లాటలు జరుగుతూంటాయి.
4. బ్రాహ్మణులు ఇతరులను అణగద్రొక్కడానికి ప్రయత్నం చేస్తుంటారు.
5. అందుకు ఫలితంగా పూర్వం బ్రాహ్మణులకీ – పాలకులైన క్షత్రియులకీ మధ్య ఆధిపత్యం విషయంలో పోరాటాలు జరుగుతూండేవి.
6. ఈ సమాజంలో అస్పృశ్యత అనే అతిభయంకరమైన ఆచారం ఉంది.

ఇంకా ఎంతోమంది పాశ్చాత్య విమర్శకులు ఈ మతాన్ని అనేకవిధాల విమర్శించారు. "తెల్లజాతివాళ్ల క్రింద బానిసదేశంగా ఉన్న ఈ దేశంలో కాని, ఈ దేశం నాగరికతలో కాని, దీని సంస్కృతిలో గాని చెప్పుకొనవలసిన ఉత్తమ లక్షణాలేవీ లేవు, ఉన్నవన్నీ అవలక్షణాలే" అని తమ దేశాలవాళ్లకి ప్రచారం చేసి చెప్పడమే కాక అడుగడుగునా ఈ దేశంవాళ్లని అన్ని క్షేత్రాలలోను ఎందుకూ పనికిరాని వాళ్లనుగా చిత్రించడమే వీళ్ల ఉద్దేశ్యం. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించడానికి పూర్వం ఇలాంటి వ్రాతలు అత్యధికంగా ఉండేవి.

క్రైస్తవ మతం, ఇస్లాం మతం ఈ రెండూ ఆవిర్భవించినది మొదలు నేటివరకు ఇతరులనందరినీ తమ మతంలోకైనా మార్చాలి లేదా వాళ్లందరినీ హతమార్చాలి అనే పట్టుదలతో పనిచేస్తున్నాయి. ఇలాంటి ఆలోచనలన్నీ ఎంత విపరీతమైనవో ఆలోచిస్తే స్పష్టంగా తెలుస్తుంది.

– ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

(2008లో ప్రచురించిన 'హిందూమతం' పుస్తకంలో ప్రస్తావన నుంచి)



డా॥ ముదిగొండ శివప్రసాద్
చారిత్రక నవలా చక్రవర్తి

సత్యపథం – ఓ చారిత్రకావసరం

సృష్టి ఎప్పుడు పుట్టింది?

మానవావతరణం ఎప్పుడు జరిగింది?

ఋగ్వేదకాలం ఏమిటి?

ప్రపంచంలో అబ్రహామిక్ మతాలు, బ్రాహ్మణిక్ మతాలు ఎలా అవతరించాయి?

ఆర్యులు ఎవరు?

ఇది జాతి వాచకమా? గుణ వాచకమా ?

భారతదేశంలో మూలవాసులెవరు?

ఋగ్వేదానికి, జెండ్ అవెస్తాకు ఇంతటి సాన్నిహిత్యం ఎందుకు ఉంది?

బైబిలులోని సాలమన్ రాజు సూర్య వంశానికి చెందినవాడా?

సృష్టి పుట్టి 6000 సంవత్సరాలు అని చెప్పిన బైబిలును నమ్మవలసిందేనా?..

ఇలా సవాలక్ష ప్రశ్నలు. ఎడతెగని మీమాంస. కొన్ని జిజ్ఞాసాపూర్వకం, మరికొన్ని వక్రీకరణ కోసం.

ఇప్పుడు నా వయస్సు 80 సంవత్సరాలు. చిన్నప్పటి నుండి ఒకే విషయం పదే పదే ఆలోచిస్తున్నాను. ఎన్నో వేల మైళ్ల దూరం నుండి వచ్చిన ఒక క్లర్కు మొత్తం భారతదేశాన్ని ఎలా జయించాడు?

ఆ క్లర్కు పేరు రాబర్ట్ క్లైవ్.

మరి అప్పుడీ దేశంలో వీరులు, శూరులు, యోగులు లేరా? ఉన్నారు.

మరి లోపించింది ఏమిటి? దేశభక్తి !

మన కాలగణనం ఎంతో శాస్త్రీయమైనది.

ఆకాశంలో ఒక గడియారం ఉంది.

దీనినే నక్షత్ర గడియారం అంటారు. ఇది చాలా స్పష్టంగా గత చరిత్రను నిరూపిస్తుంది. దీని ప్రకారం ఋగ్వేదం, మహాభారతం ఎప్పటివో చెప్పవచ్చు.

అలా చూసినప్పుడు బైబిలు, ఖురాను, జెండ్ అవెస్తా, త్రిపిటకాలు, లావో, మావో, షింటోయిజాలకన్నా చాలా చాలా సహస్రాబ్దాలకు ముందే **'అగ్నిమీళే పురోహితం'** అనే తొలి మంత్రం అవతరించింది అని స్పష్టంగా చెప్పగలం. ఇదొక మహాశాస్త్రం. నేను ఇక్కడ దానిని విస్తరించటం లేదు.

ప్రతి దేశానికి ఒక ప్రాణశక్తి ఉంటుంది. దానికి విరాట్ అని పేరు. అది లోపిస్తే ఆ ప్రాంతం విడిపోతుంది. లేదా పారలైజ్ చెందుతుంది. 1947 తర్వాత మనం చూస్తున్నదే భారతదేశం కాదు. ఇది చాలా విస్తృత ప్రాంతం. **'భరతఖండే'** అని సంకల్పం చెప్పుకుంటూ ఉంటాం. బెలూచిస్తాన్, పాకిస్తాన్, నేపాల్, బాలి, బంగ్లాదేశ్, బర్మా, సింహళం... ఇవన్నీ భారతదేశంలో అంతర్భాగాలే. అవన్నీ ఎలా కోల్పోయాం? అలోచించారా?

స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలయింది. మరి మన "స్వ" భావాన్ని సాక్షాత్కరించుకోగలిగామా?

"I Am the last Engish Prime Minister of India" అన్నాడు జవహర్ లాల్ నెహ్రూ. "By education I am a Christian, By faith I am a Muslim, by an accident of Birth I am a Hindu" అనీ అన్నాడు.

ఈ దుర్గతి భారతదేశానికి ఎందుకు వచ్చింది?

మిత్రులు బి.ఎస్.శర్మగారు ఋషిపుత్రులు. వీరితోను, వీరి కుటుంబ సభ్యులతోను నాకు చాలా దశాబ్దాలుగా పరిచయం ఉంది. 1940వ దశకంలో శ్రీ ఉమామహేశ్వర పండిట్, శ్రీ జటావల్లభుల పురుషోత్తం గార్ల ప్రసంగాలు విని నేను స్ఫూర్తి పొందాను. జటావల్లభుల వారు రచించిన 'హిందూ మతము' అనే పుస్తకం అప్పుడు పాఠ్యగ్రంథంగా ఉండేది. అవన్నీ ఇప్పుడు నాకు గుర్తుకు వస్తున్నాయి.

శర్మగారు వ్రాసిన ఈ వ్యాసాలు లోగడ 'ఋషిపీఠం' మాసపత్రికలలో ప్రచురితమైనవే. అవి భావితరాలకు పాథేయంగా, ఉపాధేయంగా అందించాలనే కోరిక దైవీయమైనది. అందుకే ఈ సంకలనాన్ని స్వాగతిస్తున్నాను. ఈ వ్యాసాలు చదివి ఈ మాటలు వ్రాస్తున్నాను. ఆంధ్రదేశాన్ని జయించాలని 1940-60 మధ్యకాలంలో కమ్యూనిస్టులు విఫల యత్నాలు చేశారు. ఇప్పుడు 2022లో కిరస్తానీ గుంపులు విజృంభించాయి. వీరిని సాంస్కృతికంగా ఎదుర్కోవలసిన అవసరం ఉంది. అందుకు "స్వ" భావాన్ని ఆవిష్కరించుకోవటమే మార్గం. అందుకే ఈ పుస్తకం.

మన దేశ చరిత్రను రొమిల్లా థాపర్, రాహుల్ సాంకృత్యాయన్‌లు బుద్ధిపూర్వకంగా వక్రీకరించారు. 'అక్బర్ ది గ్రేట్' అన్నారు. 'ఔరంగజేబు సత్పురుషుడు, నిరాడంబరంగా జీవించేవాడు' అని వ్రాశారు. మానవులకు జ్ఞానభిక్షను ప్రసాదించిన మనుస్మృతిని, భగవద్గీతను, భారత రామాయణాలను ఎగతాళి చేశారు. తాటక, శూర్పణఖలు మహా పతివ్రతలు అని ప్రచారం చేశారు.

ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీలో నరకాసుర జయంతిని కమ్యూనిస్టులు, బహుజనులు, జనవిజ్ఞాన వేదిక వారు జరిపారు. ఇదొక అంతర్జాతీయ దురాక్రమణవాదంలో అంతర్భాగం (International Colonial Expansionism).

ఈ గ్రంథంలో ఈస్టిండియా కంపెనీ కాలం నుండి క్రైస్తవులు చేస్తున్న దుర్మార్గాలను రచయిత వివరించారు. తమ మతాన్ని నమ్మనివారు నరకానికి పోతారు అనే సెమెటిక్ మతాలకు, **'ఏకం సత్ విప్రాః బహుధా వదంతి'** (ఋగ్వేదం-7) అనే భారతీయ భావనకు ఎంత తేడా ఉందో గమనించండి.

శర్మగారు ఈ పుస్తకంలో ఉదాహరించిన అంకెలు, అక్షరాలు అన్నీ ప్రామాణిక పరిశోధనతో స్వీకరించారు. కాబట్టే గ్రంథ గౌరవం ఇవ్వవలసి ఉంది.

హిందూధర్మం మీద బహుముఖీనంగా దాడి జరుగుతున్నది. చెన్నైలో గణేశ విగ్రహాలను వినాయక చవితినాడు పగలగొట్టారు. పాండిచ్చేరిలో సంస్కృత శిక్షణా శిబిరాన్ని నేలకూల్చి సరస్వతీ పటాన్ని అవతల పారేశారు. అంతర్వేదిలో స్వామివారి రథాన్ని తగలబెట్టారు. రామునికి ఎందరో భార్యలు అని కత్తి మహేశ్ ప్రచారం చేశాడు. ఇదంతా యాదృచ్ఛికం కాదు. ఒక దేశాన్ని, ఒక జాతిని, ఒక సంస్కృతిని నిర్మూలించాలనే బృహత్ ప్రయత్నం.

దీనిని ఎదుర్కోలేమా?

ఈ దశలో శర్మగారి గ్రంథావతరణకు చారిత్రికావసరం ఉందా? లేదా?

"సత్యపథం" అనే ఈ గ్రంథానికి ఇది సమీక్షావ్యాసం కాదు. కేవలం అభినందన మాత్రమే. దీనిని చదవండి, చదివించండి. జడత్వం వదిలించండి. లోపం ఎక్కడ ఉందో అన్వేషించండి. దానికి పరిష్కార మార్గం గమనించండి.

'మీరు గొర్రెలు కాదు, సింహాలు' అన్నాడు స్వామి వివేకానంద.

'కృణ్వంతో విశ్వమార్యమ్' అనే మంత్రాన్ని జీవన సూత్రంగా మార్చుకుందాం. అందుకే ఈ పుస్తక పఠనం.

దీనిని రచించిన వారికి, లోగడ వ్యాసాలు ప్రచురించిన వారికి, గ్రంథరూపంలో తెచ్చేందుకు ప్రోత్సహించినవారికి నా వినమ్ర నమస్సుమాంజలి.

ఇతిశమ్.

చారిత్రక నవలా చక్రవర్తి

డా॥ ముదిగొండ శివప్రసాద్

2-2-647-132 బి,

సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాద్-500013.

తెలంగాణ, ఇండియా.

ఫోన్ : 040-27425668

వి.వి. లక్ష్మీనారాయణ
మాజీ జాయింట్ డైరెక్టర్, సి.బి.ఐ.,
ఐ.పి.ఎస్. రిటైర్డ్

యువతకు వాస్తవాలు తెలియాలి

భారతదేశం-పురాతన దేశం. విశ్వగురువుగా కీర్తింపబడిన దేశం. సనాతన ధర్మం మన దేశానికి ప్రాణం. ఈ సనాతన వాస్తవానికి విదేశీయ దురాక్రమణ ఓ గ్రహణం వలె దాపురించింది. భౌతిక దాస్యం వదిలి 75 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ బ్రిటన్ భావదాస్యం వదలని మేధావులు మన జీవనగతిని నిర్దేశిస్తున్నారు. ఈ భావ దాస్యం ప్రధానంగా విద్యారంగంలో నెలకొని ఉంది.

విశ్వవిద్యాలయాల నుంచి డిగ్రీలు చేతపట్టుకుని బయటకు వస్తున్న మేధావులు బ్రిటన్‌వారు దుర్బుద్ధితో కల్పించిన విష సిద్ధాంతాలను, తప్పుడు చరిత్రను వల్లెవేసుకుని వస్తున్నారు. తరతరాలకు కల్పిత చరిత్రను బోధిస్తున్నారు. ఈ ప్రచారవేత్తలలో దుర్బుద్ధితో కొందరు, అమాయకంగా, అనాలోచితంగా కొందరు ఈ కుట్ర కొనసాగింపులో భాగస్వాములవుతున్నారు. ఈ విషపన్నాగం నుంచి విముక్తం అయినప్పుడే మనకు నిజమైన బౌద్ధిక 'స్వ'రాజ్యం ఏర్పడుతుంది. అటువంటి స్వాతంత్ర్య సాధన కోసం, స్వ-జాతీయ భావనిష్ఠులు జరుపుతున్న కృషిలో భాగంగానే ఈ 'సత్యపథం' అందించారు మిత్రులు బి.ఎస్. శర్మగారు.

A నుంచి Z వరకు వర్గీకృతమైన ఈ 26 వ్యాసాలలో బ్రిటిష్‌వారు ప్రచారం చేసిన వివిధ ద్రోహపూరిత అసత్యాలను గురించిన విశ్లేషణను రచయిత అందించారు. తరతరాలుగా వాస్తవాల వక్రీకరణను ఎందుకు ప్రచారం చేస్తున్నారో, వాటి దుష్ఫలితాలు, అసలు సత్యం ఏమిటో వివరించారు. ఈ వ్యాసాలలో ఆవిష్కృతమైన వాస్తవాలు మళ్లీ వెలుగు చూడాలి. చరిత్రలోని వక్రీకరణలు తొలగాలి!

- వి.వి. లక్ష్మీనారాయణ



Dr. Tripuraneni Hanuman Chowdary
Chairman : Pragnabharati
Padmasri Awardee

UNTRUTHS - UNRAVELED

Sathyapatham by Sri Bhamidipalli Subrahmanya Sarma garu exposes the falsification of history and proclaims the truth. It is a book with 26 incisive, well- researched articles dealing with the falsehoods spread by a class of people who could be described in the words of young, rustic girls who were taunted and ridiculed by a convent-educated, English-speaking, fashionably- attired intellectual class Indian lady journalist - writer: *"angrez tho chalegaye; lekin unke aulad ko chodke"*. This class of Indians, products of Macaulay education are Anglophiles who have come to occupy, under the patronage of the rulers in the Nehru Dynasty, commanding positions in India's intellectual institutions like the Indian Council for Historical Research (ICHR), Indian Council for Cultural Relations (ICCR), Indian Council for Social Science Research (ICSSR), Sahitya Academy and other institutions with the prefix Indian. The Jawaharlal Nehru University (JNU) has virtually become a Marxist Madrasa to produce militant, treacherous 'scholars' who paraded in the JNU grounds with slogans like *"Bharat tere thukade karenge."*

The discourses and narratives of these 'secular, left, liberal, progressive, eminent' scholars and writers have been

disparaging and trivializing Bharat's civilization, culture, valour, sanatan dharma, its message of reverence for all animate and inanimate creation, pluralism, universal brotherhood, preservation of nature and life *sarva bhoota hithaartham* (well being of all the created).

Sri Sarmaji has taken most of the untruthful narrations from arranged sequentially **A to Z** and exposed them as despicable distortions by presenting irrefutable and truthful narration of the correct history. While each one of these twenty six essays is a scholarly narration, I just mention one of them to show the distortions and the correct positions. In the narration No: 21, the British claim that it is they who had transformed the people of a sub-continent with different faiths and cultures and living in different kingdoms into a nation state. Sri Sarma ji has shown how untruthful it is and how even some of the so-called great Indians had contributed to this claim of the imperial British conqueror-rulers. He quotes *Samskrit* verses of our eternally valuable literature from the Vedas to Kalidasa's works that India of over 70,00,000 sq. kms which once included Afghanistan (*Gandhara Desa*), Lanka *(Sri Lanka)*, Burma-Myanmar *(Brahma Desa)*, Pakistan-Bangladesh (Punjab Sindh-Vanga), Nepala-Bhutan and Tibet *(Trivestapam)* lost 38,32,100 sq. kms over the centuries.

The devaluation of our heritage and culture have been countenanced may be out of ignorance or in an effort to appease inveterate divisionists by no less persons like Mahatma Gandhi and Jawaharlal Nehru. For eg: when a Seven-Member Committee which included Maulana Abul Kalam Azad and Nehru decided upon *Bhagwa Jhanda* as our National Flag, Gandhiji set aside that decision and prescribed the tri-colour to please Muslims and Christians.

Yet another insult to India's song of reverence Vandemataram invoking Bharata Mata was tukadafied, broken to pieces. Sri Sarmaji tells this story of Maulana Mohmad Ali who was presiding over 1923 Kakinada Session of the Congress walked out when the celebrated Vishnu Digambar Palaskar was singing Vandemataram in full. The Congress party in order to appease the Muslims, an impossible task as proved by the partition of India and the creation of the congenitally inimical Islamic state, appointed another committee which removed the "objectionable and offensive" lines from *Vandemataram.* And just as India was broken in 1947, in 1937 Vandematarm was khandit that is, broken and only the first few lines were allowed to be rendered at Congress sessions. Such and many more shocking facts which are insulting to Bharat and its hoary history and culture are narrated in these 26 Chapters arranged chronologically (**A to Z**) of ***Satyapatham.***

Sri Sarma ji has erudition in Samskrit and over long history which extends over millennia. He is now engaged in taking this message of truth to the young Indians who are being taught false history fabricated by 'Resident-Non-Indians' (RNIs). Bharat and its brave citizens have to wage a relentless Satyagraha, war for truth against the peddlers of false history of Bharat.

I thank and congratulate Sri Bhamidipalli Subrahmanya Sarma garu for the great effort he has put in to write these **A to Z** narrations to bury the falsehoods and present the truths.

(Dr. T. H. Chowdary)



ఎస్.వి.ఎస్.ఎల్. నారాయణ,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్; ఇన్‌టాక్,
సంస్థాపక కార్యదర్శి; సాహితీ సామాఖ్య, గుంటూరు.

చరిత్ర పాఠాలు కొత్తరకంగా...

19వ శతాబ్ద ప్రథమార్థ భాగంలో బ్రిటిష్ వారు మనదేశాన్ని పూర్తిగా వశపరుచుకొని, వారి రాజ్యాధికారాన్ని స్థాపించుకొన్నారు. అప్పటికే దేశంలోని ప్రధాన భాగాలు జిహాదీ మూకల పాలనలో పీల్చి పిప్పికాబడి ఉన్నాయి. తాము భారతదేశాన్ని జయించటానికి "భారతీయుల చేతకానితనం, భారతీయుల మతంలోను, సంస్కృతిలోనూ గల లోపాలు ప్రధాన కారణం" అని ప్రచారం చేశారు. పాశ్చాత్య విజ్ఞానంతో సరిపోల్చి చూస్తే భారతీయులకు పరిగణించదగిన విజ్ఞానం అంటూ లేదని, భారతీయులు తరించాలంటే ఆంగ్లేయ భాషద్వారా పాశ్చాత్య విజ్ఞానాన్ని సంపాదించడమే ఉత్తమ సాధనమనీ బ్రిటిష్ పాలకులలో అనేకులు ప్రచారం చేశారు. మన సంస్కృతిని గురించిన జ్ఞానం వారికి లేకపోవటమే ఈ అసత్య ప్రచారానికి కారణం.

స్వరాజ్యం లభించిన 75 సంవత్సరాల తర్వాత కూడా ఇదే భావన కొందరు మేధావుల మస్తిష్కంలో స్థిరస్థానంలో నిలిచి ఉండటం దురదృష్టం, ఇందుకు కారణాలలో ఒకటి. 1947 నుంచి 17 సంవత్సరాల పాటు పాలించిన జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉండటం. పాశ్చాత్య విద్యలనే అభ్యసించిన ఈయన మన శాస్త్రాలు, విద్యల పట్ల విముఖుడై, మన జాతీయ గౌరవానికి, సంప్రదాయానికీ భంగం కలిగించే విధంగా ప్రవర్తించటం, తన వంటి వారినే 'విద్యా మంత్రులుగా' నియోగించుకోవటం వల్ల ఆ దుష్ప్రభావాలు ఇప్పటికీ విద్యాసంస్థల్లో పాతుకుపోయి ఉన్నాయి. మన సంస్కృతిని ఛిన్నాభిన్నం చేసే అంశాలను, తప్పుడు చరిత్రను పాఠ్యాంశాలలో బోధించటం అప్పట్నుంచి ప్రారంభమైంది.

కమ్యూనిస్టు దేశాలైన రష్యాతో, చైనాతో నెహ్రూ చేసిన 'చెలిమి' మరికొంత కీడు చేసింది. దేశం పట్ల, దేశ సంస్కృతీ వైభవం పట్ల ఇసుమంతైనా భక్తి, శ్రద్ధాలేని ఒక గుంపు విశ్వవిద్యాలయాలల్లో, సాహిత్యసంస్థలలో కీలకమైన స్థానాల్లో పాతుకు పోయింది. ఈ 'ఎమినెంట్ హిస్టోరియన్లు' ఆడింది ఆట– పాడింది పాటగా అయ్యింది.

'యమ'ర్జెన్సీ తర్వాత మళ్లీ పదవిలోకి వచ్చిన శ్రీమతి ఇందిరాగాంధీతో బేరమాడుకొని మరో 'గుంపు' కూడా దేశ వ్యతిరేక వ్రాతలను పాఠ్య పుస్తకాలలోకి జొప్పించారు. దేశాన్ని గురించిన వాస్తవాలు, ప్రాచీన వైభవాలు తెలియకుండా కొన్ని తరాలు పెరిగాయి. ఇప్పటికీ ఈ తరం అధికారుల, వర్గాల ప్రభావం దేశంలో ఉంది. ఆంగ్లేయులు చేసిన అసత్యప్రచారాలను వారి అనుయాయులుగా, మానసపుత్రులుగా మోస్తున్న ఇటువంటి వారివల్లే దేశ పరిస్థితి చిత్రంగా తయారయ్యింది.

దేశం స్వాతంత్ర్యం కోల్పోయినంత మాత్రాన మనకు విజ్ఞానం గానీ, సంస్కృతి కానీ లేవని చెప్పటం భ్రమే - భావదాస్యమే!

వలసవాదులు స్వార్థంతో ప్రచారం గావించిన అసత్యాలకు, వామపక్ష కుహనా మేధావులెందరో వత్తాసు పలుకుతూ పుస్తకాలు వ్రాస్తున్నారు. విదేశీ విశ్వవిద్యాలయాలు కొన్ని వాటిని విశ్వవ్యాప్తం చేసి విషవ్యాప్తికి కంకణం కట్టుకొన్నాయి.

చరిత్రను అధ్యయనం చేసేందుకు ఈ తరం యువత ఆధారపడే ఆధునిక సాధనాలైన 'వికీ–పీడియా' వంటివి కూడా తప్పుడు సమాచార కేంద్రాలు కావడం శోచనీయం. ఎన్‌సిఆర్‌టి పాఠ్యపుస్తకాలు ఏనాడో కలుషితమయ్యాయి. వీటిని సవరించేపని జాతీయవాదులు వెనువెంటనే చేయాలి.

75 సంవత్సరాల స్వరాజ్య పాలన సందర్భంగా జ్ఞాన దీపాలను వెలిగించి, ప్రాచీన భారతీయ విజ్ఞానంలోని రహస్యాలను వెలికి తీయాలి. మన సంస్కృతి, విజ్ఞానం పట్ల ప్రజలలో గౌరవం, విశ్వాసం పెంచాలి. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం కోల్పోయిన జాతి పురోభివృద్ధి చెందలేదు. వలసవాదులు, వామపక్షవాదులు చేసిన, చేస్తున్న అసత్యాలను ఆంగ్ల అక్షరాల (A to Z) క్రమంలో ఏకరువు పెట్టారు రచయిత. వలసవాదులు ఎందుకు ఈ అసత్యాలను ప్రచారం చేశారు? ఏ లాభాన్ని అపేక్షించి చేశారు? దానివల్ల మన స్వాతంత్ర్య భారతావనికి కల్గిన నష్టం ఏమిటి? అసలు సత్యమేమిటి? అన్న క్రమంలో 'సత్యాన్ని' వివరించటం – ఆ నేపథ్యంలో జరిగిన చరిత్రను నవతరానికి అందించటంకోసం చేసిన ప్రయత్నం ఈ 'సత్యపథం'. వలసవాద మనస్తత్వమున్న కుహనా మేధావులకు సత్యాన్ని చెప్పి, అట్టివారి మనోభావాలను మార్చుకొనే దిశలో ఆలోచింపచేయుటం కూడా ఈ పుస్తకం లక్ష్యం. ఏ విధమైన 'పక్షపాత బుద్ధి' లేకుండా సనాతనధర్మంపై అనురక్తితో పుస్తకాన్ని అధ్యయనం చేస్తే సత్యం ఏమిటో ద్యోతకమవుతుంది. ఈ పుస్తకాన్ని అందించిన మిత్రులు శ్రీ బి.ఎస్. శర్మ అభినందనీయులు.

– ఎస్.వి.ఎస్.ఎల్. నారాయణ

'అపస్మారక స్థితి' నుంచి బైటపడాలి

- హెచ్.ఎస్. గోవింద

దక్షిణ మధ్య క్షేత్ర సహ బౌద్ధిక్ ప్రముఖ్ (ఆర్.ఎస్.ఎస్), భాగ్యనగరం

వలసవాదులు మనపై చేసిన దుష్ప్రచారాలను నిరసిస్తూ స్వామి వివేకానంద ఇలా అన్నారు. "భారతీయులంతా కలిసి, హిందూ మహాసముద్రపు అడుగున ఉన్న బురదను పాశ్చాత్యుల ముఖాలపై కొట్టినా, అది వారు మన దేశ సంస్కృతిపై, భారతీయులపై చల్లిన బురద కంటే అత్యల్పం".

వలసవాదులు మనపై వేల అబద్ధాలను అల్లారు. అటువంటి అసత్యాంశాలను కొన్నింటిని 'సత్యపథం' పేరిట A to Z గా కూర్చిన విధానం ప్రశంసనీయం. ఇది 26 గ్రంథాల సారసంగ్రహం. రచయిత అభినందనీయులు.

బ్రిటిష్ వలసవాదులు మనదేశంపై పెత్తనం చెలాయించి, కేవలం మన సంపదను దోచుకోవటం మాత్రమే కాదు. మనదేశానికి చెందిన మంచి విషయాలను మనమే మర్చిపోయే విధంగా కుట్ర చేసారు. తమ స్వార్థం కోసం అనేక అసత్యాలను భారతీయుల మెదళ్లలోకి జొప్పించారు. ఉదాహరణకు ఆర్య-ద్రావిడ సిద్ధాంతాన్ని తీసుకొంటే, 'ఆర్యులు బయటనుంచి వచ్చారు... ఇక్కడి వాళ్లను తరిమివేసారు" ఎంత అసంబద్ధమైన, అసత్యమైన సిద్ధాంతం ఇది. ఇలా ఎన్నో... ఇవన్నీ నిజమని భ్రమియింపజేసే విధంగా కథ లల్లారు. దీనివల్ల మనం ఏమాత్రం సామర్థ్యం లేని వారమనీ, మంచి గుణాలు ఏమీ లేని వారమనీ భావించుకోవటం మొదలుపెట్టాం.

మనలో ఆత్మన్యూనతాభావం మాత్రమే కాదు ఒకరకమైన 'మోహస్థితి' ఆవరించింది. స్వామి వివేకానంద చెప్పినట్లు సింహాలవంటి మనం గొఱ్ఱెపిల్లలవలె అయ్యాం. కానీ సత్యమేమిటి? మన అమృతపుత్రులం, మనం దైవీగుణ సంపన్నులం. మన పూర్వజులు విశ్వానికే నాగరికతను అందించినవారు. ఇట్టి భారతీయ తత్త్వ చింతనను పునఃప్రతిష్ఠ చేసినప్పుడే విశ్వశాంతి కలుగుతుంది. అది మన బాధ్యత. ఇందుకు మనం ఈనాడున్న 'అపస్మారక స్థితి' నుంచి బైటపడాలి. ప్రపంచం నేడు ఎదుర్కొంటున్న ఎన్నో సమస్యలకు భారతీయ తత్వశాస్త్రం సమాధానం ఇవ్వగలుగుతుంది. ఇది సత్యం. పూర్వజులు ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించారు. అటువంటి దివ్య చరిత్ర మనకు ఉంది. ఇటీవల కరోనా కష్టకాలంలో కూడా మనదేశం ప్రపంచానికి దారిచూపింది. ప్రపంచం మనపై పెట్టుకొన్న ఆశలను నెరవేర్చే సామర్థ్యం మనకు మరింత కలగాలంటే... మన శక్తిని మనం గుర్తించాలి. ఆ దిశలో ఆలోచింపజేసే ప్రయత్నం ఈ **సత్యపథం**. - హెచ్.ఎస్. గోవింద

నా మాట

నమస్తే,

ప్రజ్ఞాప్రవాహ్ ఆధ్వర్యంలో దేశం వివిధ ప్రాంతాల్లో నిర్వహించబడిన Decolonization of Indian Minds అనే సదస్సులలో పాల్గొన్నాక క్రైస్తవ బ్రిటీష్ కల్పించిన అసత్యాలను ఒకచోట చేర్చా లనిపించింది. గురువర్యులు ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు గారు వ్రాసిన 'హిందూమతము', మా తాతగారు శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు, శ్రీ కోట వేంకటాచలం గారు వ్రాసిన గ్రంథాలను అధ్యయనం చేశాను. ఆ స్ఫూర్తితోనే ఆంగ్లేయుల దుష్ప్రచారాలు A to Zగా వర్గీకరించాను.

'వలసవాదుల దుష్ప్రచారాలు ఫలితాలు – వాస్తవాలు' పేరిట భారత ఋషిపీఠంలో 30 నెలల పాటు (జూన్ 2018 – డిసెంబర్ 2020) A to Z శీర్షికన ప్రచురితమైన వ్యాసాలలోని ఈ అంశాలను కొన్ని పరిమితులకు లోబడి – విస్తరణను దృష్టిలో ఉంచుకొని సూత్రప్రాయంగా మాత్రమే తెలియజేశాను. ఒక్కో విషయంపై లెక్కకు మించిన సాహిత్యాన్ని పుస్తక రూపంలో పెద్దలు అందించారు. ఇదికాక ఎంతో సమాచారం అంతర్జాల మాధ్యమంలో లభిస్తోంది. విజ్ఞులైన పాఠకులు గమనించగలరు.

'వలసవాదులు' ప్రచారం చేసిన ఈ అసత్యాలను వారి వారసులైన కాంగ్రెస్ పార్టీ పాలకులు, వారు నిర్మించిన పుస్తకాల ఆధారంగా దేశద్రోహ వామపక్ష కుహనా మేధావులు కొనసాగిస్తున్నారు. Wikipedia లాంటి కొన్ని మాధ్యమాలు సహితం ఈ అసత్యాలను కొనసాగించటం శోచనీయం. స్వాతంత్ర్యానంతరం వచ్చిన ప్రధాని, వరుసగా వచ్చిన భారతీయ 'విద్యా' గంధం లేని విద్యామంత్రుల కారణంగా ఇది జరిగింది! దీన్ని సవరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

నన్ను ప్రోత్సహించి, ఈ రచనను చేయించి, ఇప్పుడు ఆ ధారావాహికను **"సత్యపథం"** పేరిట ఓ పుస్తకంగా ప్రచురించిన ఋషిపీఠం మాసన పత్రికా సంపాదకులు, ఋషితుల్యులు, గురుతుల్యులు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు! ఆజాదీ కా అమృత్ మహోత్సవం సందర్భంగా

ఈ పుస్తకం విడుదల కావడం దైవ నిర్ణయం.

ఈ A to Z వ్యాసాలు వ్రాయతలపెట్టినపుడు సంబంధిత విషయాలను, అధ్యయనం చేయాల్సిన పుస్తకాలను సూచించి, సహకరించిన మహానుభావులు శ్రీ హెచ్.ఎస్. గోవింద గారు. వీరు ఓ 'నడిచే గ్రంథాలయం'. ఆర్.ఎస్.ఎస్. సంస్థలో ప్రచారకులు, క్షేత్ర సహబౌద్ధిక్ ప్రముఖ్ బాధ్యతలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాలు పర్యటిస్తూ ఉంటారు. ఈ వ్యాసావళికి సర్వమూ (A to Z) వారే! వారికి నా నమోవాకాలు.

ముద్రణకు ముందుగా ఈ పుస్తకాన్ని ఆసాంతం చదివి ఎన్నో సూచనలను అందించిన గురుతుల్యులు, ప్రముఖ జర్నలిస్టు, రచయిత శ్రీ గుండు వల్లీశ్వర్ గారు, ప్రముఖ న్యాయవాది శ్రీ గోసాల శ్రీనివాస కళ్యాణ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతాభివాదాలు!

ఈ వ్యాస సంకలనాన్ని చదివి, తమ అభిప్రాయాలని అందించిన ఆచార్య ముదిగొండ శివప్రసాద్ గారికి, డా॥ త్రిపురనేని హనుమాన్ చౌదరి గారికి, మిత్రులు, శ్రీ ఎస్.వి.ఎస్.ఎల్. నారాయణ, శ్రీ వి.వి.లక్ష్మీనారాయణ గార్లకు కృతజ్ఞతలు!

ఋషిపీఠం పాఠకులకు సుపరిచితమైన ప్రముఖ జాతీయవాద రచయిత శ్రీ హెబ్బార్ నాగేశ్వరరావు గారు, మిత్రులు శ్రీ జయంతి చంద్రశేఖర్ ('భారతీయ ప్రతిభా విశేషాలు–108 నిజాలు' పుస్తక రచయిత) ఈ పుస్తక నిర్మాణానికి వలసిన ఎంతో విలువైన సమాచారం అందించారు. వారందరికీ నా ధన్యవాదాలు.

పుస్తకాలంకరణ కోసం ఓపిగ్గా పనిచేసిన చి॥ తుకారామ్ (జాగృతి)కి ప్రత్యేక కృతజ్ఞతలు. వ్యాస సారాన్ని ఆంగ్లంలోకి "Bullet points"గా చేసిన సోదరి కుమారి శైలజకు, పుస్తకం తయారీలో సహకరించిన సోదరుడు శ్రీబి. నారాయణశాస్త్రి, మరదలు శ్రీమతి భ. సీతారామలక్ష్మిలకు, ముఖచిత్రాలంకరణ గావించిన సోదరుడు హాస్యానందం రాము.పి గార్లకు ధన్యవాదాలు. పుస్తకంపై మీ అభిప్రాయాల్ని తెలియజేయగలరు.

జై హింద్!

– భమిడిపల్లి సుబ్రహ్మణ్య శర్మ

bssarma56@gmail.com, **9246101884**

ఈ పుస్తకాన్ని చదివే ముందు రెండు కథలను గుర్తు చేసుకొందాం.
ఇవి అందరికీ తెలిసిన కథలే!

మొదటి కథ :

బ్రాహ్మణుడు - మేకపిల్ల కథ

అనగనగా ఓ బ్రాహ్మణుడు. అతను సంత నుంచి ఒక మేకపిల్లను కొనుక్కొని తెచ్చుకొంటున్నాడు. ఓ అడవి గుండా తన ఊరు చేరడానికి ఉపక్రమించాడు.

ఆ మేక పిల్లను కాజేయాలని భావించిన నలుగురు దొంగలు ఓ పథకం రచించారు. నలుగురూ కొంచెం కొంచెం దూరంలో నిలిచి ఉన్నారు. అందులో మొదటి దొంగ ఆ బ్రాహ్మణునితో –

"అయ్యా! పంతులుగారూ! కుక్క పిల్లను ఎక్కడికి తీసుకెళ్తున్నారు?" అని అడిగాడు.

"ఇది మేకపిల్ల" అన్నాడు పంతులుగారు.

"మీకు చూపు మందగించింది – మిమ్మల్ని ఎవరో మోసం చేసి, కుక్కను అంటగట్టారు" అన్నాడు. అంత పండితునికీ అనుమానం మొదలైంది. భుజాలమీద నుంచి దించి చూసుకొన్నాడు – "మేకపిల్లే!"

కాస్సేపు నడిచాక ఇంకో వ్యక్తి కనిపించాడు. పరిచయస్థునిలా మాట్లాడుతూ, "ఏమండీ – బాగున్నారా! కుక్కపిల్ల బాగుంది. ఎంతకి కొన్నారేం?" అని అడిగాడు.

"కుక్కపిల్ల కాదు మేకపిల్ల..." అన్నాడు మన పంతులుగారు ధీమాగా!

"పాపం.. మతి చెడినట్లుంది.." అని వినపడేలా గొణుక్కున్నాడు రెండో దొంగ!

పథకంలో భాగంగా మరికాస్సేపటికి మూడో దొంగ ఎదురయ్యాడు.

"వేద పండితుడవు - కుక్కను భుజాలపై పెట్టుకొన్నావు? ఎంత అపచారం? ఎంత అపచారం?" అన్నాడు. మూడో వ్యక్తి కూడా దీన్ని 'కుక్క' అనడంతో అంత తెలివైన వ్యక్తికీ అనుమానం పెరిగింది. దాన్ని కొట్టి చూసాడు. "మే.. మే.." అంది! "భౌఁ.. భౌఁ.." అనలేదు - అలా ముందుకుసాగాడు.

ఇక నాలుగో దొంగ పరిచయమైన ముఖంలా ఉంది.

"అయ్యా! నమస్కారం! బాగున్నారా.. కుక్కపిల్ల ముచ్చటగా ఉంది. ఎంతకి కొన్నారు?" అన్నాడు.

జవాబు చెప్పని ఆ బ్రాహ్మణుడు ఆ మేకపిల్లని భుజం నుంచి దించాడు.

తనకే పైత్యప్రకోప ప్రభావం వల్ల 'మేక'లాగా కనిపిస్తోందని ఊహించుకొని, నిజంగా కుక్కే అనుకొని దాన్ని అక్కడే వదిలేసి ముందుకు నడిచాడు.

తమ ఎత్తు పారినందుకు 'దుష్ట చతుష్టయం' ఆనందపడ్డారు!

ఇప్పుడూ అటువంటి దుష్టచతుష్టయం మనకి దాపురించారు. భారతదేశాన్ని "శ్రీలుపొంగిన జీవగడ్డని మోసపోయిన తమ్ముదా!..." అంటూ ఒక సినిమా పాట సాగింది. భారతీయ విజ్ఞానాన్ని, ఆచారాల్ని, మనదైన సంస్కారాల్ని 'పనికిరానివి'గా చూపించిన 'దుష్ట పన్నాగం! కథలోని అమాయక నాయకునిలా మనం తీవ్రంగా మోసపోతూనే ఉన్నాం!



రెండో కథ :

దేవతా వస్త్రాల కథ

కాశీ మజిలీ కథలలో చమత్కారమైన గొప్పనీతి కథ ఉంది.

ఒక 'తుగ్లక్' రాజు పరమ తిక్కగా పాలన చేస్తున్నాడు. సరికొత్త రాజ్యాంగాన్ని రచించి.. 'ఇదే నా పరిపాలనా విధానం – వినూత్న ప్రయోగశీల ప్రజారాజ్యం! మన ప్రత్యేకతను మనం ప్రతీక్షణం ప్రదర్శించాలి' అని ప్రజలందరినీ కట్టడి చేశాడు. "దీన్ని కాదన్న వాళ్లు మా రాజ్యంలో ఉండటానికి కూడా అనర్హులుగా నిర్ణయింపబడి – బహిష్కరణకి కూడా గురి అవుతారు" అని హెచ్చరించాడు.

పగలు రాత్రి గానూ, రాత్రి పగలు గానూ భావిస్తూ పగలంతా నిద్రపోయి, రాత్రి దైనందిన కార్యక్రమాలు నిర్వర్తించడం. తెల్లవారే సమయానికి ఇళ్లకు జేరి నిద్రకి ఉపక్రమించడం– ఇది రాజుగారు చేసిన తొలి కట్టడి. మరో విచిత్ర కట్టడి... ఎడం చేతితో చేసే పనులు కుడిచేతితో చేయాలని – ఇలా ఎన్నో. అతని కొత్త సిద్ధాంతాలు వ్యతిరేకిస్తే తీవ్రమైన శిక్ష.

ఈ వింత ధోరణిని వ్యతిరేకించే ప్రజాహితులైన – నలుగురు యువకులు రాజుకి తగిన గుణపాఠం నేర్పించాలని భావించారు.

ఒక శుభరాత్రివేళ రాజుగారి కొలువుకి వెళ్లి ఆ నలుగురు– తాము నేత గాళ్లమనీ ప్రపంచంలో ఎక్కడా లేని 'దేవతా వస్త్రాలు' నేస్తామని, అది ధరించిన వారికి సకల శుభాలు కలుగుతాయని భ్రమింపజేశారు. అయితే ఈ పని చాలా నిష్ఠగా, పవిత్రంగా నిర్వహించాలని.. 'అందుకే ఒక మందిరం కేటాయిస్తే మండలం (నలభై) రోజుల్లో రాజుగారికి దేవతావస్త్రాలు సిద్ధం చేస్తామ'ని చెప్పారు.

రాజు, రాణి కూడా అలాంటి వినూత్న విలక్షణ వస్త్రధారణ చేయాలని ఆరాటపడ్డారు.

రాజుగారు ఏర్పాటు చేసిన వైభవోపేతమైన అతిథి గృహంలో మన యువకులు పని ప్రారంభించారు. మగ్గాలపై దారాలతో నేస్తున్నట్లు మూకాంగికాభినయం (మైమ్) చేస్తున్నారు.

అప్పుడప్పుడు నగర అధికారులు వచ్చి వీళ్లు చేస్తున్న పని (అభినయాన్ని)

చూస్తున్నారు. అయితే "మీ తల్లి శీలవతి గనుకనే మీరు వీటిని చూస్తున్నారు. అపవిత్రురాలికి జన్మించిన సంతతి ఈ పనిముట్లు గానీ, ముడిసరుకుగానీ చూడలేరు" అని చెప్పడంతో, ప్రతి అధికారీ అవి తనకు కనిపిస్తున్నట్లు అద్భుతంగా అభినయించి, తమ పుట్టుకను లోలోపల శంకించినా, పైకేమీ ప్రకటించక వారి పనితనాన్ని, ఆ దేవతా వస్త్రాల జిలుగుల చిత్రణ గురించి వర్ణించుకుంటున్నారు. అలా రాజుగారికి 'కల్పిత నివేదిక'ను సమర్పించారు ఆ అధికారులు.

రాజుకి ఆతురత పెరిగింది. నలభై రోజులు పూర్తయ్యే వేళ ఆ యువకులు రాజ దంపతులని ఏనుగుమీద తమ విడిది గృహానికి రమ్మనమని దేవతా వస్త్రాలు ధరించి ఊరేగింపుగా రాజభవనానికి చేరే ప్రణాళికను విన్నవించారు. మరునాటి రాత్రి వేల వేల దీపాలు వెంటరాగా దేవతా వస్త్రాలు ధరించడానికి రాజదంపతులు సపరివారంగా వచ్చారు. బంగారు పళ్లెంలో అతి జాగ్రత్తగా కనపడని దేవతా వస్త్రాలు తెచ్చి రాజదంపతులకి ఇచ్చారు. "మీ తల్లి మహాపతివ్రత గనకనే మీరు వీటి సౌందర్యాన్ని చూడగల్గుతున్నా"రని నమ్మకంగా చెప్పారు. రాజు అయోమయంగా రాణికేసి చూశారు. 'దేవీ ఈ చీర నీకు నచ్చిందా?' అన్నాడు. 'అద్భుతం' అంది రాణి.

రాజ దంపతులకి సేవకులు దేవతా వస్త్రాలు ధరియింపజేశారు (!?). ఏనుగు మీద ఊరేగించారు. నగరంలో ప్రజలంతా నగ్నంగా ఊరేగుతున్న రాజ దంపతుల్ని



చూసి, 'ఎవరైనా ఏమన్నా అనుకొంటారనే' భయంతో నిజం చెప్పకుండా ఊరుకున్నారు. అప్పుడు ఒక్క పిల్లవాడు మాత్రం 'రాజు గారికి బట్టలు లేవు, సిగ్గు, సిగ్గు' అని గట్టిగా అరిచాడు. నిజం చెప్పే ధైర్యం అందరికి లభించింది. వీధుల్లో కలకలం రేగింది. రాజదంపతులు తమకు ప్రజల ముందు పరువు పోయినందుకు గగ్గోలు పెట్టారు. జరిగిన విషయం తెలుసుకొని తమ కళ్లు తెరిపించేందుకు చేనేత యువకులు చేసిన గుణపాఠం అర్థం అయ్యింది. యువకుల కోసం అన్వేషించారు. వారు అప్పటికే రాజ్యాన్ని విడిచి వెళ్లిపోయారు! ఇదీ కథ!

మనది ఒక దేశంకాక ఒక ఉపఖండమని, మనకు 'స్వాతంత్ర్యం' లభించిందనీ, మనది 'ప్రజాస్వామ్య పాలన' అనీ, మనది 'మత ప్రాతిపదిక లేని లౌకిక (సెక్యులర్?) రాజ్యమనీ' అంటున్నప్పుడు – ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశంలో – ఎన్నికల జరుగుతున్న తీరు, ఆ ప్రహసనం అయ్యాక గెలిచినవారు చట్టసభలలో ప్రవర్తిస్తున్న తీరు, ఎంతకాలం 'మైనారిటీ' అని ప్రశ్నించకుండా వారిని పెద్ద పీఠంలో కూర్చోపెడుతోన్న 'ఓటుబ్యాంక్' రాజకీయాలను చూస్తున్నప్పుడు – మనకి కావల్సిన చదువులు 'చదవించలేని' స్థితిలో ఉన్న 'విద్యావిధానాన్ని' సింహావలోకనం చేసినప్పుడు పై కథలో బాలుడిలా అరవాలనిపిస్తుంది– మనం నిజంగా 'స్వ'తంత్రులమా? అని!

ఉపోద్ఘాతం

మనం 'స్వ'తంత్రులమా?

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనే భ్రమలో ఉన్నాం మనం" అంటూంటారు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మగారు వేదనతో.

అవును నిజమే- లోతుగా ఆలోచిస్తే మనకీ ఈ విషయం తేటతెల్లమవుతుంది. ముస్లిం ముష్కరులైన బాబర్, అక్బర్, ఔరంగజేబు మొదలైన విదేశీ దురాక్రమణదారులు చేసిన అవమానపు చేదుజ్ఞాపకాలు ఇంకా మన కళ్లముందే ఉన్నాయి. మన మస్తిష్కాలనుంచి తొలగిపోలేదు!

కొల్లగొట్టబడి ఆక్రమణకు గురయిన మధుర, కాశీ వంటి వేలాది ఆలయాలను వారి కబంధహస్తాల నుంచి తిరిగి తీసుకోలేదు.

మెకాలే ప్రవేశపెట్టిన విద్యావిధానాన్ని ఇంకా వదులుకోలేకపోతున్నాం. మనదైన దేశీయవిద్యను అందించేందుకు ప్రభుత్వాలు ఉపక్రమిస్తే 'వీటో' చెప్పే విదేశీపాలకుల అనుయాయులకు మన దేశంలో కొదవలేదు. రామాయణ, భారతాది గ్రంథాల స్ఫూర్తిగా కొత్త తరాన్ని నిర్మించుకోలేకపోతున్నాం.

దేశం నుంచి తెల్ల దొరల్ని తరిమితరిమి కొట్టేందుకు అప్పటి నాయకులకు ఉన్న పట్టుదల, దేశభక్తి ఈ తరానికి లేకుండాపోయిందా? మనల్ని మనం ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. ఆంగ్లేయులు వదిలి వెళ్లిన ఆంగ్ల భాషా సంస్కృతులను తొలగించేందుకు వీలులేనివిగా మనందరిమీదా అలవికాని ఆధిపత్యాన్ని చూపించడం విషాదకర దృశ్యం.

వలసవాదులు స్వార్థం కోసం ప్రవేశపెట్టిన తప్పుడు సిద్ధాంతాలు ఇప్పటికీ మన చిన్నారులకు పాఠశాల నుంచి విశ్వవిద్యాలయస్థాయి వరకూ బోధిస్తూండటం వల్ల విద్యాలయాలు దేశవ్యతిరేక శక్తులకు ఆలవాలమయ్యాయి. వలసవాద పాలకులు ప్రచారం చేసిన అసత్యాలను కుహనా మేధావులు కొనసాగించటం వల్ల అవి నిజమని భ్రమించే తరాలు తయారయ్యాయి.

పంచతంత్రంలో 'బ్రాహ్మణుడు – మేకపిల్ల' కథ మాదిరి నాలుగుసార్లు విన్న అసత్యం మనల్ని భ్రమలకు లోనుచేస్తోంది.

ఆ భ్రమలేంటి? ఏయే అసత్యాల విషబీజాలు మన మెదళ్ల మొదళ్లలో నాటారు?

అవి ఏ విధంగా విషవృక్షాలై మన దేశ సమగ్రతకు, ప్రజల నైతిక అభివృద్ధికి అడ్డంకులుగా నిలిచాయి?

'శాస్త్రవిజ్ఞానం పెరిగేకొద్దీ భారతీయ ఔన్నత్యం ఏమిటో ప్రపంచానికి తేట తెల్లమవుతుంది' అన్నారు స్వామి వివేకానంద. ఆయన అన్నట్లుగానే కార్బన్ డేటింగ్, నాసా చిత్రాలు, డిఎన్ఎ పరీక్షలు వంటి శాస్త్ర పరిశోధనలు రామసేతు, సముద్రం లోపల లభించిన ద్వారక అవశేషాలు, ఎండిపోయిన సరస్వతీనది ఆనవాళ్లు – ఎన్నెన్నో శిలాశాసనాలు ఈ దేశపు పురాతన చరిత్రకు సాక్ష్యాధారాలుగా నిలిచాయి. మంచిమనసుతో మనదేశాన్ని చూడటానికి వచ్చిన కొందరు విదేశీయాత్రికులు అందించిన అనుభవాల ద్వారా మన చరిత్ర ఎంత వైభవోపేతమైనదో అవగతమవుతోంది.

ప్రపంచంలో నలుమూలల బయటపడుతున్న పురాతన విగ్రహాలు, దేవాలయాలు భారతదేశ ప్రాచీనతకు, ప్రజ్ఞకు సాక్షీభూతాలుగా నిలిచి కుహనా చరిత్రకారుల నోళ్లు మూయిస్తున్నాయి.

సత్యాన్ని మరుగుపరచి, విదేశీయులు చేసిన అసత్యాల చిట్టా **A – Z** క్రమంలో ఇవ్వటం... ఆ అసత్య ప్రచారాల వల్ల దేశ ప్రజలకు కలిగిన తీవ్రనష్టాలు... అసలు నిజాలను అందించడం ఈ వ్యాస పరంపర ప్రధాన ఉద్దేశం.

COLONIAL MYTHS

False narratives created by - Colonialists & Continued by Pseudo Intellectuals

A. Aryans invaded India and drove the Dravidians to South.

B. Brahmins kept their knowledge for themselves & Perpetrated *Purohita* Hegemony.

C. Cow was never considered as a sacred animal in India & Rishis used to eat beaf.

D. Dressing style of Indians (Saree- Dhoti) is uncultured.

E. English is the only greatest language in the world with full of wisdom.

F. Food habits of Indians not wholesome-their agriculture methods are also out-dated.

G. Gods & festivals are too many for Hindus, hence there is no economic progress.

H. Health caring systems in India like Ayurveda etc., are not evidence-based, but produce a placebo effect.

I. India is a country with full of wretched beggars and snake charmers.

J. Judicial system in India was introduced by us (Britishers).

K. Knowledge of administrative systems our Gift to India

L. Lemurian theory - given a new direction to 'Indian History'.

M. Manusmriti degraded women and propagated caste discrimination.

N. No historical Knowledge for Indians.

O. Organised style of working is unknown to Indians.

P. Punctuality is lacking among Indians (INDIAN PUNCTUALITY).

Q. Quality consciousness is lacking among Indians-mediocracy prevailed.

R. Ramayana & Mahabharata are only fiction a stories created with no historical background they are 'Myths' (MYTHOLOGY).

S. Sanskrit is a dead language.

T. Trains and public transportation system is our (British) contribution to India.

U. Unification of India as one country is our contribution.

V. Vedas are the blabberings of un-educated folk.

W. White man's holy burden-destined to rule & to civilise the world.

X. Xtians (christians) only shall go to heaven-rest are all sinners and shall go to hell.

Y. Year calculations and sense of antiquity of Indians is baseless, meaning less (APRIL FOOL).

Z. Zero contribution by Indians in science and technology.

వలసవాదుల దుష్ప్రచారాలు!

బ్రిటీష్ వారు ప్రారంభించారు
కుహనా మేధావులు కొనసాగిస్తున్నారు..

A. ఆర్యులు, భారత్‌పై దండెత్తి, ద్రవిడులను దక్షిణం వైపు తరిమివేసారు.

B. బ్రాహ్మణవర్గం తమ జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోక వారి వద్దనే ఉంచుకొని ఆధిపత్యం చలాయించింది!

C. ఆవు మిగిలిన జంతువుల వంటిదే. ప్రత్యేకమైన పవిత్రత లేదు. ఋషులు కూడా గోమాంస భక్షకులే!

D. భారతీయుల వస్త్రధారణ అనాగరికం!

E. ప్రపంచ భాషలలో ఆంగ్లభాష గొప్పది! అందులోనే జ్ఞానమంతా నిమిడి ఉంది.

F. భారతీయుల ఆహారపు అలవాట్లలో పౌష్టికత లోపించినది. వారి వ్యవసాయక పద్ధతులు కాలం చెల్లినవి.

G. దైవరాధానలు, పండుగలు భారతీయులకు ఎక్కువ! ఇవే వీరి వెనుకబాటు తనానికి కారణాలు.

H. ఆరోగ్య సూత్రాలు, సేవించే ఆయుర్వేద ఔషధాలు ఏ సాక్ష్యాధారం లేని వైద్యవిధానాలు!

I. భారతదేశం నిరుపేదదేశం. పాములను ఆడించేవారు నివసించే అభివృద్ధికి నోచుకోని దేశం.

J. ఇండియాలో న్యాయవ్యవస్థ ఏర్పరచినది మేమే (బ్రిటిష్)!

K. భారతీయులకు 'రాజ్యతంత్రము', 'రాజ్యపరిపాలన' నేర్పించింది కూడా మేమే!

L. లెమూరియన్ మూలాల పరిశోధన భారత చరిత్రను ఓ మలుపు తిప్పింది!

M. మనుస్మృతి స్త్రీలయందు న్యూనతా భావాన్ని పెంచింది. వివిధ కులాల మధ్య విభేదాలను సృష్టించింది.

N. భారతీయులకు చరిత్ర జ్ఞానం లేదు.

O. కలసి పనిచేయటం భారతీయుల జీవన విధానంలో లేదు.

P. భారతీయులకు సమయ పాలన తెలియదు!

Q. నాణ్యతను గురించిన ఆలోచన భారతీయులకు లేనేలేదు!

R. రామాయణభారతాలు ఊహాజనిత కల్పనలే గాని వాస్తవ చరిత్ర కాదు!

S. సంస్కృత భాష ఒక 'మృతభాష'!

T. ప్రయాణ సౌకర్యార్థం భారతీయులకు 'రైలు సదుపాయం' కల్పించాం!

U. భారత్ ఎప్పుడూ ఒక దేశంగా లేదు. మేము వచ్చాకనే దీన్ని ఒక దేశంగా రూపుదిద్దాం!

V. చదువురాని పశువుల కాపరులు చెప్పుకునే లల్లాయి పదాలు వేదాలు!

W. ప్రపంచంలోని జనాలని నాగరికులుగా మలచడం తెల్లవారికి దేవుడిచ్చిన గురుతరమైన పవిత్ర బాధ్యత!

X. క్రీస్తుయందు విశ్వాసం కలవారు పరలోకమునకు పోవుదురు. అట్లు క్రీస్తుని విశ్వసించని వారు పాపులు. వారు నరకమునకు చేరుదురు.

Y. భారతీయుల సంవత్సరాల లెక్కింపు, కాలగణనం ఆధార రహితం, అశాస్త్రీయం, అర్థరహితం.

Z. భారతీయులకు శాస్త్రవిజ్ఞానమే తెలియదు.

విషయ సూచిక

A. ఆర్యవర్తం (భారతదేశం) నుంచే ఆర్యులు విశ్వమంతా వ్యాపించారు.. 36
B. బ్రాహ్మణ వ్యతిరేకత హిందువులను విభజించే ఎత్తుగడ 50
C. గో-రక్షణ రాజ్యాంగం కల్పించిన హక్కు 60
D. వస్త్రధారణలో అసభ్య అనుకరణ ఆమోదయోగ్యమా? 68
E. దేశీయ భాషలను మింగేస్తున్న ఆంగ్ల పెనుభూతం 76
F. ప్రపంచదేశాలకు అన్నపూర్ణ మన భూమాత 88
G. నీలోనూ, నాలోనూ ఒక్కడే దేవుడు! అదే విశ్వశాంతికి మార్గం!! ... 94
H. రోగ నిరోధకతకు పెద్దపీట వేసే వైద్యవిధానం 102
I. సుప్త సింహం జూలు దులుపనున్నది! 112
J. సంస్కృతిని నిలబెట్టాల్సిన న్యాయ స్థంభం! 120
K. రామరాజ్య దేశానికి రాజ్యాంగం తెలియనిదా? 128
L. అదిగో పులి అంటే – ఇదిగో తోక! 134
M. మనుస్మృతిని చదివిన ముఖాలేనా? ఈ విమర్శించేవాళ్లు........... 140
N. 'చరిత్ర'కు అందనంత చరిత మనది 152
O. సంఘటనా మంత్రం బోధించిన యజ్ఞస్థలం భారతదేశం! 160
P. భారతీయుల 'ముహూర్త పద్ధతి' ఓ అద్భుతం! 166
Q. విదేశీ వస్తువులే నాణ్యత గలవా? 170
R. రామాయణ, మహాభారతాల సాక్ష్యాలు దేశమంతా ఉన్నాయి...... 178
S. సంస్కృతం ఓ అమృత భాష 194
T. వనరుల దోపిడీకి రైలు మార్గం వలస వాదులకు ఓ మార్గం 220
U. వలసవాదులు ముక్కలు చేసిన అఖండ భారతదేశం 226
V. ఋషులు విశ్వానికి అందించిన విజ్ఞాన సర్వస్వం వేదవాఙ్మయం...238
W. కృణ్వంతో విశ్వమార్యం! నాగరికతను విశ్వానికి పంచినదేశం......254
X. మత మార్పిడి దేశ ఐక్యతకు ప్రమాదకరం 262
Y. పంచాగం శాస్త్రీయమైన కాలగణనం 278
Z. విజ్ఞానశాస్త్రంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన దేశం మనది... 288

A

Aryans Invaded India and Drove the Dravidians to South

ఆర్యులు, భారత్‌పై దండెత్తి, ద్రవిడులను
దక్షిణం వైపు తరిమివేసారు!

EFFECTS:

- To facilitate the British rule in India, Aryans were projected as foreigners. (I am also a foreigner and you are also a foreigner.)
- The concocted theory has created animosity and hate among Indians on a racial basis, on caste basis, and also on a north - south basis.
- Ancient Sanskrit language was falsely accused of being a foreign and dead language
- It led to an illusion of choultry nationalism, i.e., supporting British rule and branding Indians as subjugated citizens.

FACTS:

- The word "Arya" is not a racial expression but a respectful usage like "sir", "highness", "holy man" or "gentleman"
- The Vedic literature mentions Aryans as having travelled from India to many parts of the world, and it never states that they are outsiders to India.
- Archeological excavations of Harappan sites, Saraswathi river paleochannels and Rakhigarhi ruins prove that the Aryan invasion theory is a concocted story with strong and concealed motives.
- Genetic evidence strongly disproves the alleged Aaryan theory based on DNA analysis and advanced scientific research methodologies.
- Now, across the globe, scientists and Indologists are establishing 'Out of India Theory' (OIT). People migrated out of India to other countries.
- Many Languages in use across the globe are derived from Sanskrit Language and the reverse is not true (Provided by Sri Srikanth G. Talagiri etc., in their research.)

Aryans invaded
India and drove the
Dravidians to South

ఆర్యులు, భారత్‌పై దండెత్తి, ద్రవిడులను దక్షిణం వైపు తరిమివేసారు!

ఆర్యవర్తం (భారతదేశం) నుంచే ఆర్యులు విశ్వమంతా వ్యాపించారు

ఆర్యుల దండ యాత్ర అంటే ఏమిటి?

ఇదొక ఊహాజనిత – అసత్య సిద్ధాంతం. ఆర్యులు ఆదిలో మధ్యాసియాలోనో, యూరప్‌లోనో, ఉత్తర ధ్రువం ప్రాంతంలోనో, మరెక్కడో నివసించేవారని, తరువాత కొంతకాలానికి 'భారతదేశం'పై దండయాత్ర చేసి, అప్పట్లో ఇక్కడున్న 'ద్రావిడులను' దక్షిణం వైపు పారద్రోలి, సప్తసింధు ప్రాంతాన్ని, గంగా యమునా నదుల మైదానాలనీ, మధ్య భారతాన్ని, తూర్పు, పశ్చిమ, దక్షిణ భారతాలనీ, క్రమక్రమంగా ఆక్రమించుకొన్నారట...

ఈ అభిప్రాయాన్ని ఆధునిక చరిత్రకారులు 100 సంవత్సరాల నుంచి మన మెదళ్లలోకి పంపుతూనే ఉన్నారు. క్రింది తరగతుల మొదలు 'ఎం.ఏ.' వరకు ఏ తరగతిలోనూ ఈ సిద్ధాంతాన్ని ఖండించే విషయాలు బోధించకపోవటం వల్ల ఆర్యులు పై నుంచి భారత్‌పైకి వచ్చారని నమ్ముతూ ఉండే విద్యావేత్తలు తయారయ్యారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా అదే పరిస్థితి కొనసాగుతుంది.

సంపదలో, నాగరికతలో, సాహిత్యంలో అన్నింటిలోనూ అత్యధికులమైన మనల్ని పాలించటానికి విదేశీయులు అల్లిన కుట్రలో భాగం 'ఆర్య–ద్రవిడ సిద్ధాంతం'. అది వారి ఆత్మ న్యూనతను కప్పిపుచ్చుకొనేందుకు అల్లిన 'అబద్ధాల గాథ.'

> ఆర్యులు తెల్లని వారని, కొనతేరిన ముక్కులున్న వారనీ ప్రచారం చేశారు. "రాముడు, కృష్ణుడు ఆర్యులయితే మరి నీలమేఘశ్యాములు ఎలాగయ్యారు? దీనికి జవాబు ఏమిటి? 'ఆర్య' శబ్దం ఆకారాన్ని బట్టి అయితే 'కృణ్వంతో విశ్వమార్యం' అన్న ఋగ్వేద మంత్రానికి అర్థం ఏం కావాలి? ప్రపంచంలో నల్లవాళ్లని తెల్లవాళ్లుగా; చప్పిట ముక్కువాళ్ల ముక్కుని సాగతీయాలని అర్థమా?"
>
> – స్వర్గీయ శ్రీసుదర్శన్‌జీ (ఆర్ఎస్ఎస్ 4వ సర్ సంఘచాలక్)

"ఆర్యులు భారతదేశంపై దండెత్తి, ద్రవిడులను దక్షిణంవైపు తరిమికొట్టారు" అనే సిద్ధాంతం భాషాశోధకుల మనస్సులో 19వ శతాబ్దంలో పుట్టింది. 1847లో ఇంగ్లీషు చరిత్రకారుడు 'లాసెన్' తొలిసారిగా 'ఆర్యజాతి' అనే మాటను వాడాడు. దానికి మాక్స్ ముల్లర్ ఓ 20 సంవత్సరాలపాటు ఎంతగానో మద్దతు పలికాడు. ఆయన తన చివరి రోజుల్లో నిజాన్ని గ్రహించాడు.

"ఆర్యుల నివాసస్థానం బహుశః ఆసియాలోని 'భారత్' కావచ్చు" అని చెప్పాడు (అదీ తప్పే. 'ఆర్య నాగరికతకు మూల స్థానం భారతదేశం' అనాల్సింది). ఈ ఊహాజనిత ఆర్య సిద్ధాంతం వల్ల అనేక అనర్థాలు కలిగాయి.

- ఈ దేశంలోని వారెవ్వరూ స్థానికులు కారనీ, అంతా విదేశీయులనీ, భారతదేశం ఓ సత్రము మాదిరిదనే ప్రచారం బాగా జరిగింది. దీని ద్వారా బ్రిటిష్‌వారు తమని తాము భారతీయులతో సమానం చేసుకోవాలని యత్నించారు.
- 'ఈ భూమిపై ఇద్దరికీ సమాన హక్కులున్నాయి. పరిపాలనకి మీకెంత అధికార ముందో... మాకూ అంతే అధికారముంద'ని వారి భావన.
- స్వాతంత్ర్యం కోసం జరుగుతోన్న జాతీయోద్యమాలను నీరుగార్చే యత్నమే ఈ సిద్ధాంతం వెనుకనున్న కుట్ర.
- స్వాతంత్ర్య పోరాట సమయంలో ఈ ఆర్య–ద్రవిడ సిద్ధాంత వాదులు కొందరు తెల్లవారితో "మీరు మా దేశాన్ని విడిచి వెళ్లవద్దని" ప్రాధేయపడ్డారు కూడా. ఇలా బ్రిటిష్ పాలకులు స్వాతంత్ర్య పోరాటానికి వెన్నుపోటు పొడిచే వర్గాన్ని తయారు చేసుకొన్నారు.
- అఖండ భారతమంతటా ఆరాధ్యులైన శ్రీరామ, శ్రీకృష్ణ పరమాత్మలను

లాసెన్ చేసిన కుట్ర

"మధ్య ఆసియా ప్రదేశం నుంచి ఆర్యులు జట్లు జట్లుగా హిమాలయం నుండి భరతఖండంలోనికి చొరబడి అక్కడి ఆదిమ నివాసులను జయించి స్థిర నివాసం ఏర్పరచుకొన్నార"ని మొట్టమొదట వాదించినవాడు 'లాసెన్' అనే ఆంగ్లేయుడు. ఆసియాలోని ఆక్సస్, జాక్సర్టిస్ నదుల మధ్యప్రదేశంలో జన్మించి అచ్చట నుంచి భారతదేశానికి వచ్చారనే సిద్ధాంతం ఇతనిది. దీనికి వత్తాసు పలికిన వాడు ప్రొఫెసర్ షెగల్ (Schegal). ఇద్దరికీ 'ఊహయే' ప్రమాణం. దీనికి ప్రచార కర్తల్లో మాక్స్‌ముల్లర్; బన్సన్ అనే పండితులిద్దరు ఉన్నారు. వారి వాదాన్ని పాఠ్యగ్రంథాలలోకి ఎక్కించారు.

వీరంతా కలిసి భారతదేశంలో ఎప్పటినుంచో ఉన్న శ్రుతి, స్మృతి పురాణ ఇతిహాసాలను 'అతిశయోక్తి'గా, 'కల్పన కథలు'గా కొట్టిపారేశారు. భారతీయులకు చరిత్ర వ్రాయటం తెలియదన్నారు. ఒక్క కలంపోటుతో భారతీయ వాఙ్మయమంతా వ్యర్థమైనదిగా చెప్పబడి త్రోసివేయబడింది.

196 కోట్ల సంవత్సరాలనుండి వస్తోన్న భారతీయ వాఙ్మయం, సాంప్రదాయ చరిత్రను-మూడువేల సంవత్సరాల క్రిందట మాత్రమే బాల్యావస్థను దాటి, రెండు వేల సంవత్సరాల క్రిందట అక్షరాభ్యాసం చేసి, అయిదు వందల సంవత్సరాల క్రిందట ప్రాథమిక పరీక్షల్లో ఉత్తీర్ణులై, తమకు కలిగిన స్వల్పజ్ఞానంతో మాట్లాడేన వీరికి ఏవిధంగా చెబితే సత్యం అర్థమవుతుంది?

ఈ క్రైస్తవ ఆంగ్లేయుల దృష్టి ఆరువేల సంవత్సరాలు దాటి వెళ్లలేదు. సత్య చరిత్ర వ్రాయటానికి పూర్వ చారిత్రికాధారాలు ఉండాలి గానీ, ఊహాగానం పనికిరాదు. నమ్మటం – నమ్మకపోవటం, ఊహించుట అనేవి పూర్వ చారిత్రిక ఆధారాలు లేనప్పుడే తటస్థిస్తాయి.

– శ్రీ కోట వేంకటాచలం గారి 'ఆర్యుల ధ్రువ నివాస ఖండనం',
(1951లో ప్రచురణ) 7,8 పేజీల ఆధారంగా...

ఆర్య-ద్రవిడ సిద్ధాంతం ప్రమాణం లేనిది

"**మీ** యూరోపియన్ పండితులు-ఆర్యులు విదేశాలనుండి వచ్చారని అంటున్నారు. వారు ఆక్రమణ చేసి మూలనివాసులను చంపారనడం, వారి భూమి లాక్కొన్నారనడం, తర్వాత భారత్‌లో స్థిరపడ్డారనడం... ఇవన్నీ కారుకూతలు. మూర్ఖతా ప్రసంగాలు. మా భారతీయ మేధావులు కూడా ఈ పలుకులే వల్లించడం మరింత ఆశ్చర్యం. ఇక అన్నిటికన్న ప్రమాదకరమైన విషయమేమంటే ఈ అసత్యాలన్నీ మన విద్యార్థులతో చదివించడం. ఇది నిజానికి చాలా దయనీయ స్థితి."

"నేను మహామేధావినని చెప్పడం లేదు. కాని నా అల్పజ్ఞానంతో ఈ విషయాన్ని ప్యారిస్ కాంగ్రెసులో తీవ్రంగా వ్యతిరేకించాను. నేనీవిషయంలో భారతీయ, యూరోపియన్ మేధావులతో ఇంకా చర్చిస్తూనే ఉన్నాను. అవసరమైనప్పుడు ఈ సిద్ధాంతానికి వ్యతిరేకంగా ప్రామాణికాంశాలనెన్నో ప్రవేశపెట్టుతాను. నేనీమాట మా పండితులతో కూడా చెబుతున్నాను. మీరు విద్వాంసులు, మీ ప్రాచీన శాస్త్ర గ్రంథాలను, వేద వేదాంగాలను సమ్యక్ దృష్టిలో అధ్యయనం చేయండి; స్వీయ నిర్ధారిత నిర్ణయాలను వెలికితీయండి."

"ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ, మూల నివాసులను, యూరోపియన్లు నిర్మూలించారు. తమ ఉనికి-మనికి సుస్థిరత్వానికి, సుఖసంతోషాల కోసమే వారు ఈ విధంగా వ్యవహరించారు. అందుకే ఆర్యులు కూడా ఇలాగే వ్యవహరించి ఉంటారని వారు సిద్ధాంతీకరించారు. ఈ కపోల కల్పనకు ఆధారమేమిటి? ఇది కేవలం ఊహే కదా! అయితే ఈ కల్పనా జన్య ఊహాపోహాల్ని మీ దగ్గరే ఉంచుకోండి."

"ఆర్యులు బయటినుండి ఈ దేశంలోకి వచ్చారని ఏ వేదంలో.. ఏ సూత్రంలో వ్రాసి ఉంది? ఇక్కడి మూల నివాసులను వారు హత్య చేశారనడానికి మీ దగ్గరున్న ప్రమాణమేమిటి? ఇలాంటి మూర్ఖ ప్రసంగాల వల్ల మీకేం లభిస్తుంది?".

– స్వామి వివేకానంద (1863–1902)

ఆర్యుల దండయాత్ర సిద్ధాంతం ఓ బూటకం

అబద్ధాలను ఎల్లకాలం ప్రచారం చేయలేం. సరైన సమయం వస్తేనే ఏది నిజమో ఏది అబద్ధమో తెలుస్తుంది. భారత్‌పై 'ఆర్యుల దండయాత్ర' అనే అసత్యానికి నూకలు చెల్లాయి. ఎన్నో రకాల సాక్ష్యాలు ఆర్యుల వలస జరుగలేదనీ, పైగా ఆర్యులు (భారతీయులు) ప్రపంచంలో ఎన్నో దేశాలకు వెళ్లి నాగరికతను వ్యాప్తి చేశారని తేలిపోయింది.

'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సు ఫర్ ఇండియన్ నాలెడ్జ్' పేరిట ఐ.ఐ.టి (ఖర్గపూర్) వారు 2022 సంవత్సర కాలెండర్‌ను విడుదల చేశారు.

అందులో 'ఆర్యుల దండయాత్ర సిద్ధాంతం కుట్రపూరితమని ఢంకా బజాయించి చెప్పారు. దానికి సాక్షిగా వలసవాదులు భారతీయ చరిత్రను ఏ విధంగా వక్రీకరించారో వివరించారు.

1. భారతదేశ వేదకాలం నాటి చరిత్ర, 2. సింధులోయ నాగరికత, 3. వలసవాదులు వారిని ఎలా ఏమార్చారు? వంటి విషయాలను ఆ క్యాలండర్‌లో ప్రచురించారు. అందులో ఆర్యులు యూరప్ నుంచి భారత్‌కు వచ్చినవారు కాదు. ఆర్యులంటే భారతీయులే. దీనికి 10 ఆధారాలను వీరు ఆ క్యాలండర్‌లో ప్రకటించారు. దేశద్రోహ అర్బన్ నక్సల్స్ దీనిపై రగిలిపోతున్నారు.

'ఆర్యులు'గా ప్రచారం చేసి, వారిపై శ్రద్ధ తగ్గించేందుకు, ద్వేషం కల్గించేందుకు కృషి జరిగింది. ఇలా పుట్టినవే జస్టిస్ పార్టీ, ద్రవిడ కఝగం పార్టీలు. వీరు ఉత్తర, దక్షిణ భేదాలు సృష్టించారు.

- ఒకేమాట, ఒకేబాట, ఒకే బాణమనే సిద్ధాంతం ద్వారా వ్యక్తిత్వపాఠాల్ని జాతికందించిన అవతారమూర్తి శ్రీరాముని విగ్రహాన్ని చెప్పుల్తో కొట్టి అవమానించే నీచ సంస్కృతికి కూడా వారు దిగజారడం శోచనీయం.
- సంస్కృతభాషని ఆర్యభాషగా ముద్రవేసి, తమిళభాషలో ఉన్న సంస్కృత పదాలని వాడుకలోంచి తొలగించి, దేవాలయాల్లో సంస్కృత మంత్రాల స్థానంలో తమిళాన్ని కొనసాగిస్తున్నారు.

CRADLE OF CIVILIZATION

Hinduism started some thousands of years ago on the banks of Saraswathi river, which is now extinct. But its route has been located and mapped. Before the Christian era, most parts of the world were in constant communication, and hence there were many features that were common, such as, Sun worship, belief in re-birth etc. Great scholars such as Toynbee and Durand, Romain Rolland, and hundreds of others, have said that India is the cradle of human civilization, mother of human race, grandmother of all major European languages, great-grandmother of Science and Mathematics etc. Einstein had stated that the whole world is indebted to India for teaching mankind how to count, without which no scientific discovery would have been possible. Similarly, most discoveries, now ascribed to Western scientists, were originally discovered by Indian sages, such as concept of zero, infinity, decimal system, gravitation, speed of light, movement of planets, spherocity of the earth, age of the earth, subatomic particles, evolution, Pythagoras theorem, metallurgy etc. One thousand European words have been traced to have Sanskrit roots. Western scientists have now accepted that Aryans were indigenous people, and that civilization went out of India.

అసలు 'ఆర్య' శబ్దం ఎలా వచ్చింది?

సంస్కారవంతులని, గౌరవనీయులైన వారిని 'ఆర్య' శబ్దంతో పిలవడం పరిపాటి. (తెలుగులో 'అయ్యా!', ఆంగ్లంలో "సర్'తో సమానం) అందువల్ల ఆర్యశబ్దం గౌరవ వాచకమే గాని జాతివాచకం కాదు. శ్రీరాముని ధర్మపత్ని, రావణుని పట్టమహిషి వారి వారి పతులను 'ఆర్యపుత్ర' అని సంబోధించేవారని రామాయణం తెలుపుతోంది.

భౌగోళిక వాచకం :

ఉత్తరాదివారంతా ఆర్యజాతిగా, దక్షిణం వారిని ద్రవిడ జాతిగా అసత్య ప్రచారాన్ని ఈ సిద్ధాంతం ద్వారా చేశారు. మనువు కుమారుడు 'ద్రమిళుడు' పాలించిన

మార్క్సిస్ట్ మదర్సాలో ఏం జరిగిందంటే...

జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ వామపక్షాల ప్రయోజనాలను గట్టిగా సమర్థించే ప్రొఫెసర్లకు ఒక నిలయం. నేను (డా॥ డేవిడ్ ఫ్రాలే) 'ఆర్యుల దండయాత్ర అసత్యం' గురించి ప్రపంచమంతటా ఉపన్యసిస్తూ ఇక్కడ కూడా ఉపన్యసించాను. ఆర్యుల దండయాత్ర కథనం తప్పని నేను ప్రస్తుతించిన కారణాలను, సాక్ష్యాధారాలను వారిలో ఎవ్వరూ సవాలు చేయలేదు. శ్రోతల్లోంచి ఒక మార్క్సువాద భావాలు గల విద్యార్థి ఆర్యుల దండయాత్ర తప్పని ఒప్పుకొన్నాడు. కానీ "హిందూమతవాదులు లాభపడతారు కాబట్టి - ఆర్యులదండయాత్ర తప్పయినా దాన్నే ఒప్పుకోవాలి" అన్నాడు. నేనది విని ఆశ్చర్యపోయాను. ఇది కమ్యూనిష్టుల ఆలోచనాధోరణిని బట్టబయలు చేస్తుంది. నిష్పక్షపాతమైన పరిశోధకులను, విద్వాంసులను అప్రతిష్ఠపాలు చేస్తారు. వారికి కావలసిందల్లా రాజకీయమే. నాకు 'ఇండాలజీ'లో డిగ్రీ లేదు కాబట్టి నామాటకు విలువలేదని వారి మరో వాదన!

- డా॥ డేవిడ్ ఫ్రాలే (నేను హిందువునెలా అయ్యాను అనే పుస్తకం నుంచి)

సామ్రాజ్యాన్ని 'ద్రమిడదేశం'- అదే 'ద్రవిడ'గా రూపాంతరం చెందినదని చరిత్రకారుల అభిప్రాయం. మూడు సముద్రాలు కలసిన ప్రాంతాన్ని 'ద్రవిడ' అంటారని ప్రశస్తి. అందుకే ఆదిశంకరులు తనని తాను 'ద్రవిడ శిశువు'గా చెప్పుకొన్నారు.

ద్రవిడశబ్దం ఈవిధంగా భౌగోళిక వాచకమే గానీ జాతివాచకం కాదు. ఇది గుణవాచకం. పాఠ్యపుస్తకాలలో 'ఆర్యులు-ద్రావిడులు' గురించి చెప్తూ వీరు రష్యా, టర్కీ సరిహద్దుల నుంచి (స్టెప్పీస్) వచ్చారనీ, వాళ్లు తెల్లగా, పొడుగ్గా ఉన్నారనీ, వాళ్లకి కొనదేరిన ముక్కు ఉంటుందనీ, కళ్లు నీలంగా ఉంటాయని వర్ణించారు.

తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణ భేదాలు లేకుండా భారతీయులందరిదీ "ఒకే రక్తం-ఒకే జాతి" అన్న జాతీయవాదులైన ఋషులు చెప్పిన మాట శాస్త్రీయంగా ఋజువు అయ్యింది కనుక పాఠ్యక్రమం నుంచి ఆర్య ద్రావిడ పాఠాల్ని తొలగించాలి.

బ్రిటిష్ పాలన కాలంలో నాడు భారత్‌లో అంతర్భాగమైన (నేడు పాకిస్తాన్ ప్రాంతంలో ఉన్న) సింధునదీ తీరాన 'మొహంజోదారో, హరప్పాల'లో జరిపిన

'అనార్య' - ఓ దూషణ

దుష్యంత మహారాజు శాకుంతలంలో వృద్ధతాపసితో మాట్లాడుతూ, కోకిలలు మోసంతో కాకిగూటిలో గుడ్లను పొదిగింప జేసుకొంటాయి. మానవ కాంతలు మోసం చేయటంలో శిక్షణ ఎందుకు? అని శకుంతలను గురించి అన్నప్పుడు – శకుంతల నొచ్చుకొని కోపంగా ఇలా అంటుంది.

"(సరోషం) అనార్య! ఆత్మనో హృదయానుమానేన సర్వం పశ్యసి.." అనార్యుడా! నీ హృదయములో అనుమానం ఉండటంవల్ల అందర్నీ అలాంటివాళ్లు అనుకొంటున్నావు– అని అంటుంది. ఇక్కడ 'అనార్య' శబ్దం – గుణ వాచకమే కదా!

– అభిజ్ఞాన శాకుంతలమ్ – 5వ అంకం

తవ్వకాలలో చాలా ప్రాచీనమైన నాగరికతను కనుక్కొన్నారు. దానికి 'సింధు నాగరికత' అని పేరు పెట్టారు.

అయితే తరువాత భారతీయ పురాతత్వ పరిశోధకులు దాదాపు రెండువేల స్థలాల్లో జరిపిన పరిశోధనల్లో గుడులు, విగ్రహాలు కనబడలేదు. దీన్ని ఆధారంగా వామపక్షవాదులైన కొందరు చరిత్రకారులు కొత్తదైన సిద్ధాంతాన్ని, ఓ హాస్యాస్పదమైన సిద్ధాంతాన్ని లేవదీసారు. హిందూత్వంపై వారి కక్షను ప్రకటించుకున్నారు. రోమిల్లా థాపర్, బిపిన్‌చంద్ర వంటివారి కథనం ప్రకారం– ఇరాక్, టర్కీ, రష్యా ప్రాంతాల నుంచి వచ్చిన ఆర్య జాతివారు అక్కడ వున్న గుఱ్ఱాలను మచ్చిక చేసుకొని మనదేశానికి తెచ్చారని, వారితోపాటు సంస్కృతభాషను, వేదాలను తీసుకొని వచ్చి, ప్రకృతి ఆరాధకులైన, స్థానికులైన, ద్రవిడులను తరిమేశారనే కథనాన్ని అల్లారు.

పురాతత్త్వ పరిశోధనల్లో లభించిన యజ్ఞగుండాలను 'ఆర్యులు' చలి కాచుకొనేందుకు ఏర్పాటు చేసుకొన్న 'అగ్నిగుండాలు'గా వర్ణించి యజ్ఞాల పవిత్రతను తగ్గించే కుట్ర పన్నారు. చలి కాచుకునేందుకే అయితే, అష్టభుజాకారంగా ఉండే గుండం కావాలా? ఏదోరకంగా ఆర్యద్రావిడ సిద్ధాంతాన్ని పెంచిపోషించేందుకు బ్రిటిష్ అల్లిన అసత్యాన్ని వామపక్ష చరిత్రకారులు ఇలా వృద్ధి చేశారు.

✿ ✿ ✿

భారతీయుల చరిత్రని భారత విరోధులు, వ్యతిరేకులు వ్రాశారా?

స్వాతంత్ర్యం వచ్చాక చాలా సంవత్సరాలు 'నెహ్రూవియన్' (మెకాలే)

ఆర్యులు - అనార్యులు

మహా యోధుడైన అర్జునుడు అకారణ శోకంతో కలత చెందిన మనస్సుతో ఉండడం చూసి భగవానుడు ఆయనను మందలిస్తూ ఇలా అంటాడు.

శ్లో ॥ కుతస్త్వా కశ్మలమిదం విషమే సముపస్థితమ్ ।

'అనార్య'జుష్ట మస్వర్గ్యమకీర్తికరమర్జున ॥

అర్జునా! ఇలాంటి గడ్డు పరిస్థితిలో నీకీ చిత్త మాలిన్యం ఎక్కడి నుంచి వచ్చిపడింది. ఇలాంటిది అనార్యులకు మాత్రమే కలుగుతుంది. ఇది స్వర్గలోకం సంపాదించిపెట్టదు. కీర్తిని కలిగించదు. **– (భగవద్గీత 2/2)**

చరిత్రకారులే పాఠశాలలో పాఠ్యపుస్తకాలు, యూనివర్సిటీలకు 'Euro Centric'గా గ్రంథాలు అందించారు. ప్రాచీన భారతీయ చరిత్రను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న వారిని ఒక కుటుంబానికి పరిమితం చేశారు. బ్రిటిష్ చేసిన హత్యలను, ఆర్థికపరమైన లూటీలను గురించి ఏ పుస్తకంలోనూ రాయలేదు. ఘోరాలు చేసిన మొగలు చక్రవర్తులు హీరోలుగా పాఠ్యాంశాలలోకి ఎక్కారు.

పాశ్చాత్య చరిత్రకారుడు విలియం డార్లింపుల్ అన్నట్లుగా భారతదేశంలో రెండురకాల చరిత్రకారులున్నారు. 'మనదేశాన్ని, మన పూర్వ సంస్కృతిని ప్రేమించే వారు' ఒకవైపు, 'మనకి చరిత్ర లేదు – మన పూర్వీకులు కోతులు' అని నమ్మేవారు ఇంకొకవైపు. కాంగ్రెస్ ద్వారా, దేశవామపక్ష కుహనా మేధావుల ద్వారా తప్పుడు చరిత్ర పాఠాలతో విశ్వవిద్యాలయాలన్నీ కలుషితం అయ్యాయి. 1969లో ప్రధాని, అప్పటి విద్యామంత్రి ప్రారంభించిన జెఎన్‌యు– మార్క్సిస్టు మదర్సాగా రూపుదిద్దుకొంటోంది. ప్రభుత్వానికి కమ్యూనిస్టుల 'ఊతం' అందించినందుకు పొందిన నజరానా జెఎన్‌యు. 'Eminent historians' చరిత్ర, ఆర్కియాలజీ విభాగాలపై పట్టు సాధించిన కారణాన దేశద్రోహులకు, 'టుకడే – టుకడే గ్యాంగ్'లకు కొన్ని విశ్వవిద్యాలయాలు అడ్డాలుగా మారాయి.

వేదంలో ఆర్యులు

మానవ జాతికి 'ఆర్యుల' నామాన్ని వేదమే ప్రసాదించింది. ఆర్యులనగా –

ఋగ్వేదంలో ఆర్యులు..

ఋగ్వేదంలో 'ఆర్య' శబ్దం వాడిన సందర్భాలను పరికిస్తే, పాశ్చాత్యులు గావించిన ఆర్య – ద్రావిడ భిన్న జాతుల సిద్ధాంతం నిరాధారమని తెలియగలదు. పాపము నుండి దూరంగా తొలగిపోవు వారని ఆర్య శబ్దానికి అర్థం!

పాపాత్ ఆరాద్గచ్ఛంతి ఇతి ఆర్యాః

వేదధర్మము నాచరించువారే ఆర్యులు. అనార్యులను ఆర్యులుగా చేయటం ఆర్యులకు కర్తవ్యం.

'కృణ్వంతో విశ్వ మార్యం' (ఋగ్వేదం 9-63-5)

ప్రపంచ ప్రజలని నాగరికులను గావించటం హిందువుల కర్తవ్యం అని భావం. ఆర్యశబ్దం గుణవాచకం (Qualitative) అనటానికి ఇంతకంటే సాక్ష్యం ఏం కావాలి?

"ఆర్యాః ఈశ్వర పుత్రాః" అని యాస్కాచార్యుని నిఋక్తంలో, సాయనాచార్యుల వారి వేదభాష్యంలో అర్థం ఇచ్చారు. వేద ధర్మావలంబులు 'ఆర్యులు' – వేదధర్మాన్ని వదిలిపెట్టినవారు "దస్యులు" అని వేదమే నిర్ణయించింది.

✿ ✿ ✿

విభజించి పాలించాలన్న కుతంత్రం

ఈ కృత్రిమ సిద్ధాంతం వల్ల సంభవించిన మొదటి దుష్పరిణామం – మన దేశంలోని దక్షిణ, ఉత్తర ప్రాంతాల వారికి మధ్య వైరుధ్య భ్రాంతి ఏర్పడటం.

ఉత్తర భారతం ఆర్యజాతి అనీ, దక్షిణ భారతం అందుకు భిన్నమైన, విరుద్ధమైన 'ద్రావిడజాతి' అనీ, ఈ రెండు తథాకథిత (so called) జాతులు అనేక శతాబ్దాల పాటు పరస్పరం కొట్టుకు చచ్చాయని నమ్మించటానికి క్రైస్తవ బ్రిటిష్ ఈ సిద్ధాంతాన్ని సృష్టించారు. ఫలితంగా ఈ అంతర్గత కలహ వారసత్వం నిజమని నమ్మిన దక్షిణ భారతీయులు ఉత్తరాది వారిని; ఉత్తర భారత వాసులు దక్షిణాది వారిని ద్వేషిస్తూ ఉండాలని బ్రిటిష్ వారి కుతంత్రం. ఇదే విభజించి పాలించు (Divide & Rule) అనే బ్రిటిష్ దురాక్రమణదారుల వ్యూహం. నిజానికి ఈ వ్యూహం ఫలించలేదు కానీ, బ్రిటన్ విముక్త భారత్‌లో ఇప్పటికీ ప్రాంతీయ, భాషా విద్వేషాలను రెచ్చగొట్టే

రామాయణంలో ఆర్యులు..

మహర్షి వాల్మీకి శ్రీరామచంద్రున్ని ఆర్యనామంతో సంబోధించి ఇలా రామాయణంలో వ్రాశాడు.

"ఆర్యః సర్వసమశ్చైవ సదైవ ప్రియ దర్శనః" - బాలకాండ 1-16.

"అందరిని సమదృష్టితో చూచేవాడు ఆర్యుడు. అతను చంద్రునివలె అందరికి ఇష్టమైనవాడు".

రామాయణంలో కైకేయి దశరథునితో రామున్ని అరణ్యాలకు పంపించాలని ఆదేశిస్తుంది. అప్పుడు దశరథుడు ఆమెను కోపంతో "అనార్య" అంటాడు.

శ్లో ॥ మృతే మయి గతే రామే వనం మనుజపుంగవే ।
హన్తానార్యే మమామిత్రే సకామా సుఖినీ భవ ॥

- అయోధ్య కాండ - 13.5

వాల్మీకి మహర్షి కూడా మరోచోట ఇదే కారణంపై కైక విషయంలో అనార్య శబ్దాన్ని ప్రయోగించారు.

శ్లో ॥ తదప్రియమనార్యాయా వచనం దారుణోదయమ్...

- అయోధ్య కాండ - 19/19

భయంకరమగు ఫలము గల అప్రియమైన ఆ దుష్టురాలి వాక్యము విన్న రాముడు ఏమియు వ్యథ చెందక ఆమెతో ఇట్లనెను.

మరోచోట వాల్మీకి "ప్రాణులను చంపేవారు ఆర్యులు కారు. అహింసను అనుసరించేవారే ఆర్యులు" అన్నారు.

ప్రయత్నం వామపక్షీయులు, వారి మానసిక పుత్రులు చేస్తూనే ఉన్నారు.

ఈ వక్రీకరణ అనే కబంధ బంధం నుంచి విముక్తులమై వాస్తవాలను గ్రహించటం సమైక్యభావ పునరుద్ధరణకు మార్గం! అనాదిగా కొలొంబో నుంచి కైలాసం వరకు ఉన్న జన సముదాయాలన్నీ ఒకే జాతిగా వికసించటం వాస్తవం. ఈ జాతి సనాతన జాతి-భారతజాతి- హైందవజాతి. ఆర్యులు (సంస్కారవంతులు), అనార్యులు (సంస్కారహీనులు) ఏ ప్రాంతంలోనైనా ఉంటారు. ఆర్యశబ్దం గుణవాచకం!

ఆర్య, ద్రవిడ సిద్ధాంతం అసత్యమని, ఈ డి.ఎన్.ఏ. పరీక్షల ద్వారా ఋజువు చేసిన విషయాన్ని విద్యార్థులకు బోధించాలి. "అంతా ఒక్కటే-మనమంతా ఒక్కటే" అన్న నిజాన్ని కొత్త తరాలకు బోధించాలి. వేలాది సంవత్సరాల సంస్కృతికి వారసులమనే వాస్తవం మనకి గర్వం కల్గించాలి. ఆత్మన్యూనత నశించాలి.

భారతదేశమే ఆర్యుల ఆదివాసం! ఇక్కడ నుండే ఇతర దేశాలకు వెళ్లారని నిరూపితమయ్యే అనేక ఆధారాలు లభించాయి. దీనిని OIT సిద్ధాంతం అంటారు. ఈ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాలలోకి ఎక్కించాలి.

వలసవాదులు, వారి అడుగుజాడలలో నడిచే వామపక్షవాదులు ప్రవేశపెట్టిన తప్పుడు Narratives కి దీటుగా జవాబు చెప్పాలి. https://www.abisy.org ఇతిహాస సంకలన యోజనా అనే సంస్థ మనదైన చరిత్రను తిరిగి వ్రాయటంలో కృషి చేస్తున్నది.

B

Brahmins Kept their Knowledge to Themselves & Perpetrated Purohita Hegemony

బ్రాహ్మణ వర్గం తమ జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోక
వారి వద్దనే ఉంచుకొని ఆధిపత్యం చలాయించింది!

EFFECTS:

- 'Brahmin hatred' was planted to divide the society into two groups - Brahmins and non-Brahmins. This artificial division is still being manufactured and continued by some motivated sections in the society including 'urban naxals'.
- Natural co-operation, peaceful coexistence, inter-dependence and the very spirit of Indian society was destroyed.
- Scriptures and sharing of knowledge was hindered and with the result, Indian society lost the knowledge-giver and a friendly guide.
- Colonial educational system forced the priests/purohits to migrate from their native places to safe, urban isolated places.
- The christian evangelists penetrated the village communities and started coerced conversions. As a result, the traditional knowledge systems and culture was dissipated.

FACTS:

- Irrespective of castes, the Vedic knowledge and Shastras were taught to every member of the society by Brahmins. (Refer: Dharampal's book 'The Beautiful Tree').
- Many respected and revered Rishis, saints and sages who were the repositories of knowledge and skills were not Brahmins by birth.
- Even Gods /Avataras like SriRama and SriKrishna were not Brahmins.
- Varna system is based on the societal division of work and not based on birth according to Indian scriptural texts like Sri Bhagawat Gita.
- Brahmins passed on the knowledge and learning systems from generation to generation and strived to keep it alive; all seekers of knowledge were encouraged.
- Brahmins who were engaged in knowledge studies and skills were training others in agriculture, production skills, cattle rearing, medical aid, military skills, public administration, and arts & crafts. Ex: Drona, Chanakya, Charaka, Parushurama, Parasara etc.
- In free British schools many teachers were not from Brahmin section, who were specialised in teaching technology and life- sciences.
- It is the British who gave the name `caste' to the social structures in India. British carried out the Census of India in 1881, and force-fitted the entire population into rigid caste boundaries; they created `caste hierarchy' of various groups suiting their convenience.

Brahmins kept their knowledge for themselves & Perpetrated Purohita Hegemony

బ్రాహ్మణ వర్గం తమ జ్ఞానాన్ని ఇతరులతో పంచుకోక వారి వద్దనే ఉంచుకొని ఆధిపత్యం చలాయించింది!

బ్రాహ్మణ వ్యతిరేకత హిందువులను విభజించే ఎత్తుగడ

క్రైస్తవ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత్‌లోని అనేక ప్రాంతాలలో ఉవ్వెత్తున లేచిన 1857 నాటి ప్రథమ స్వతంత్ర సంగ్రామం మొదలైన ఉద్యమాలను ఓ సిపాయి తిరుగుబాటుగా, పితూరీగా, వర్ణించినప్పటికి ఉద్యమ తీవ్రతను అంచనా వేసుకోవటానికి, కారణాలను అధ్యయనం చేయటానికి రెండు ప్రాంతాల్లోనూ (ఇండియా, ఇంగ్లాండ్) రెండు కమిషన్లను ఆనాటి ప్రభుత్వం వేసుకుంది.

ఆ అధ్యయన ఫలితం ఈ విధంగా ఉంది.

1. బెంగాల్ స్థానిక సేనలో 40 శాతం బ్రాహ్మణులు, 20 శాతం రాజపుత్రులు, 20 శాతం ముస్లిములు, 20 శాతం ఇతరులు ఉన్నారు. కమిటీ నివేదిక ప్రకారంగా ప్రభుత్వ వ్యతిరేక తిరుగుబాటులకు ప్రధాన కారకులు బ్రాహ్మణులు.

2. "హిందూ సమాజంలో ఎన్నో కులాలున్నాయి. ఆయా ప్రాంతాల్లో ఉన్న బ్రాహ్మణుల్ని వదలివేస్తే మిగిలిన కులాలన్నీ ఒక ప్రాంతంలోనివి మరో ప్రాంతంతో కలవకుండానే ఉంటాయి. ఈ కులాలలోని ప్రతీవ్యక్తీ సామాజిక, సాంప్రదాయిక దృష్టితో పొందిన శిక్షణ వల్ల తమ కుల సంఘానికి కట్టుబడి వ్యవహరిస్తారు. ఈ కారణంగా మతాంతీకరణ చాలా కష్టమవుతోంది.

3. బ్రాహ్మణులను అందరూ పూజ్యభావంతో చూస్తుంటారు. భారతదేశమంతటా

ఎన్నో గ్రంథాలు కాలగర్భంలో కలసిపోయాయి

భారతదేశానికి గొప్పతనాన్ని, ప్రతిష్ఠను ఇదివరకు తెచ్చినది, ఇప్పుడు తెచ్చుతున్నది, ముందు తేగలది- వేదవాఙ్మయమే!

అటువంటి వేదం గురువువల్ల విని స్వరములతో సరిగ్గా ఉచ్చరించగల మానవుల వల్ల నిలువగలిగింది గానీ, గ్రంథాలు అచ్చువేయటంవల్ల కాదు.

ఎన్ని గ్రంథాలు నశించిపోలేదు; మొరటుజాతి వారివల్ల ఎన్ని గ్రంథభాండారాలు తగలపెట్టబడలేదు?

ఎల్లప్పుడు వల్లె వేస్తూ ఒక పొల్లయినా పోకుండా సస్వరంగా ఉచ్చరిస్తూ "సజీవ గ్రంథాలైన" బ్రాహ్మణ సంఘీయుల వల్ల మ్లేచ్ఛపాలన వంటి దుష్కాలంలో సైతం నశింపబడకుండా రక్షింపబడింది! అట్టి సంఘాన్ని ఉపేక్షించక గురు-శిష్య పరంపరను కాపాడుకోవాలి! కేవలం గ్రంథస్థంచేస్తే కాపాడపడేదికాదు శ్రుతి మాత! - శ్రీ కోట వెంకటాచలం గారు (1-5-1949)

హిందువులను ఏక సూత్రంలో బంధించేవారు బ్రాహ్మణులే. ఈ వర్గమే తిరుగుబాటుకు ముందు నిలుస్తున్నది.

ఎంతో విలువైన వేదవాఙ్మయాన్ని, వేలాది గ్రంథాలని కంఠతా పట్టి, తరతరాలకు అందించి, 64 కళలను, విద్యలను కాపాడిన బ్రాహ్మణ తరగతిని జాతి పరంపరగా కాక, వారి కృషి పరంపరగా, జీవన విధానాన్ని గమనించి సమాజం కృతజ్ఞతతో గౌరవించింది. ఎంతో నిరాడంబర జీవనం గడుపుతూ, అవసరానికి మాత్రమే ధన సంపాదన చేయాలనే నియమంతో మెలిగినవారు ఆ నాటి బ్రాహ్మణులు. ఈ మూల స్రోతస్సును త్రెంపి వేయాలని బ్రిటిష్ పాలకులు వారిపై కక్ష కట్టారు.

బ్రాహ్మణ భక్తిని కనిపెట్టారు

మనదేశంలో బ్రిటిష్ వారి పాలన జరుగుతోన్న రోజులు...

అలనాటి మద్రాసులో జరిగిన సంఘటన.

ఓ ప్రసిద్ధ వ్యాపారికి మార్గమధ్యంలో ఓ ఆంగ్లేయ అధికారి తారసపడ్డాడు. ఆ అధికారికి గౌరవంతో ఆ వ్యాపారి కరచాలనం చేసి గౌరవించాడు. పక్కనే ఉన్న ఆ అధికారి దగ్గర పనిచేసే గుమాస్తాకి మాత్రం- తన పాదరక్షలు ప్రక్కన విడిచిపెట్టి సాష్టాంగ నమస్కారం చేశాడట. ఇలా తనకన్నా తక్కువ హోదాగల గుమాస్తాని

ద్విజుడు అంటే ఎవరు?

విద్యార్థి జీవితం 'ఉపనయన కర్మ' ద్వారా మొదలవుతుంది. అప్పటి నుంచి అతన్ని 'ద్విజుడు'గా వ్యవహరిస్తారు. ఇది మరోజన్మ అన్నమాట. అప్పటి నుంచి అతగాడి జీవన విధానంలో మార్పులొస్తాయి.

ద్విజునిగా ఉన్న ఈ విద్యార్థి శారీరకంగా, మానసికంగా బ్రహ్మచర్య దీక్షను అవలంభిస్తాడు. పగటి నిద్ర అతనికి నిషేధం. ఆ విద్యార్థిదశని బ్రహ్మచర్యం అని పిలుస్తారు. బ్రహ్మీముహూర్తంలో లేవటం, చన్నీటి స్నానం, రుచులను ఏమాత్రం కోరని మితాహార సేవనం నిత్యకృత్యం అవుతాయి. విద్య పూర్తి అయ్యాక వివాహక్రతువు ద్వారా గృహస్థాశ్రమంలోకి అడుగుపెడతాడు. ఈ ఆశ్రమ వాసి మరోతరం బ్రహ్మచారులకు బాసటగా నిలిచి, విద్యా గురుకుల నిర్వాహకుడవుతాడు.

బ్రాహ్మణ వర్ణానికి చెందినవారు తాము అభ్యసించిన వేద విద్యని సమాజానికి మనఃస్ఫూర్తిగా పంచారు.

గుణ–కర్మల ఆధారంగా తమకు అప్పగించిన అధ్యయనం (చదువుకోవటం)– అధ్యాపనం (చదువు చెప్పటం) అనే బృహత్తర కార్యాల్ని ఎంతో సమర్థవంతంగా బ్రాహ్మణులు నిర్వర్తించారు కాబట్టే ఎన్నో విద్యలు అనాదిగా నిలిచే ఉన్నాయి. వేదవిద్యను తరతరాల నుంచి కాపాడుతూ రావటం కోసం జీవితాల్ని అంకితం చేసారు. ఈ విద్యా వారధులపై, క్రైస్తవ పాలకులు అసూయతో ఎన్నో దుష్ప్రచారాలు చేసారు. ఇతరులతో విద్యను పంచుకోలేదన్నది దుష్ప్రచారం.. అసత్యం !

ఎందుకు అధికంగా గౌరవించాడని ఆ ఆంగ్లేయుడు ఆరా తీశాడు.

ఆ గుమాస్తా ఓ బ్రాహ్మణ వంశీయుడని– వారి తండ్రి గుడిపూజారి, ప్రసిద్ధ వైద్యుడు, వేదవిద్య నందించే గురువు అని తెలుసుకొన్నాడు.

సమాజంలో బ్రాహ్మణ తరగతి వేదరక్షకులే కాక దేశ ఐక్యతకు ఎలా పాటుపడుతున్నారో ఆంగ్లేయులు అర్థం చేసుకున్నారు. కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకూ అన్ని ప్రాంతాలలోను బ్రాహ్మణులు విస్తరించి భారతీయ సంస్కృతికి ప్రతినిధులుగా ఉంటూ సమాజాన్నంతటిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతున్న విషయం మిషనరీలు గ్రహించారు. క్రైస్తవం ఆ స్థానాన్ని ఆక్రమించే దిశగా పావులు కదిపారు.

విద్యారక్షణ వ్యవస్థ

వేదాల గొప్పతనం తెలిసిన మన పూర్వీకులు అంత శ్రద్ధతో వానిని కాపాడటానికి ఓ అద్భుత వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఇది వారి దూర దృష్టికి, పూర్వదృష్టికి నిదర్శనం. వేదాధ్యయనం చేసినవారు 'సస్వరంగా' దానిని తరువాత తరాలకు అందించగలిగారు. ఆవిధంగా విజ్ఞాన రాశిని లక్షల సంవత్సరాల నుంచి కాపాడుతూ వచ్చారు. ఒక వేదాన్ని - ఒక వేదశాఖను రక్షించే బాధ్యతను బ్రాహ్మణులలోనే ఉన్న ఒక్కో తెగకు అప్పగించారు.

ఉదా : "యజుశ్శాఖా అధ్యాయీ" అంటూ వారు పరిచయం (ప్రవర) చేసుకోవటం ఇప్పుడు నామ మాత్రమయ్యింది కానీ ఇదే విద్యలను రక్షించింది.

వేద కుటుంబాలకు పోషణ ఏర్పాటు పాలకులైన వారు చూసేవారు. బ్రహ్మవిద్యా పారంగతులైన వేద పండితులను భూరి దక్షిణలతో, గోదానాదులతో ఘన సన్మానం చేసే సంప్రదాయం ముష్కరులు వచ్చేవరకూ కొనసాగింది. జిహాదీ మూకలు, విదేశీ పాలకులు ఈ వ్యవస్థపై మొదటి దెబ్బకొట్టారు. ఆ దెబ్బకి వేద కుటుంబాలెన్నో నిర్మూలించబడ్డాయి, ఆర్థికంగా చితికిపోయాయి. తరువాత తరం వారు వేదాలకు దూరమయ్యారు. పేరుకే 'బ్రాహ్మణులు'గా మిగిలారు. వేద శాఖలు ఎన్నో అంతరించాయి. 'స్వతంత్ర భారతం'లోనూ ఈ పరిస్థితి మెరుగుపడలేదు సరికదా... ఇంకా అధ్వానంగా మారింది!

గోవాలో క్రైస్తవం ప్రవేశించి మందిరాలను చర్చిలుగా మారుస్తూ హిందువులను భయపెట్టి మతం మారుస్తూ ఉన్న సమయంలో అక్కడ ఉన్న బ్రాహ్మణులు మతం మారిన వారిపై గంగాజలం చల్లి, మరల హిందువులుగా చేస్తున్న విషయాన్ని (పునరాగమనం గురించి) 'జేవియర్' తన అధికారులకు తెలియచేశాడట.

"ఈ బ్రాహ్మణులెవరో గాని నేను చేస్తున్న పనికి అడ్డుగా నిలుస్తున్నారు. మనం వారిని నిర్మూలించాలి" అంటాడు జేవియర్.

హైందవ ధర్మంపై ఈ దాడి ఇప్పటిదా? - బుద్ధుని తరువాత అతని అనుచరులు భ్రష్టులై, పరంపరాగత జాతీయ సంప్రదాయాలను సమూలంగా నాశనం చేసే తీవ్ర ప్రయత్నంలో యజ్ఞయాగాది వైదిక కర్మలను ఆచరించే బ్రాహ్మణులపై కక్ష కట్టారు. మనదేశంలోకి ప్రవేశించిన ముష్కర పాలకులు సహితం ఈ ద్వేషం కొనసాగించారు.

బ్రాహ్మణులు పేదలుగానే ఉంటూ త్యాగమయ జీవితం గడిపేవారు. వారికివ్వబడిన మాన్యాల ద్వారా లభించిన ధనాన్ని పాఠశాలలు, మందిరాలు నడపడానికే వాడబడేవి. ఏ కొందరో రాజసేవలోనో, ఆపద్ధర్మంగానో అవసరమై రాజ్యపాలనను చేశారు. కానీ సామాన్య బ్రాహ్మణులు మాత్రం ఇప్పటికీ కూడా వేద పండితులు, పూజారులుగానే ఉన్నారు.

బ్రాహ్మణులను దుష్టభూస్వాములుగా చూపిస్తూ 'అస్పృశులనేవారిని' అణచివేశారు అనే మార్క్సు వాదుల దుష్ప్రచారం పట్టి అతిశయోక్తిగాని, నిజం కాదు. భూస్వాముల్లో చాలామంది బ్రాహ్మణులు కారు.

- డా॥ డేవిడ్ ఫ్రాలే (How I became Hindu నుంచి)

అక్బర్ (ది గ్రేట్?) ఆధ్వర్యంలో మొగల్ సైనికులు సంహరించిన హిందువుల సంఖ్య లెక్కకు అందదు. చంపబడిన వారి యజ్ఞోపవీతాలు 74 మణుగులు ఉన్నాయట (**'ఏది చరిత్ర' పుస్తకంలో శ్రీ ఎమ్వీ ఆర్ శాస్త్రి ఈ వివరాలు అందించారు**). హిందూ సమాజంపై పెత్తనం చెలాయించేందుకు అడ్డుగోడవలె నిల్చిన విప్రులపై విదేశీ మతాలు వారి అక్కసు తీర్చుకొన్నారు. మతం మారటానికి ఒప్పుకోని నిష్ఠాగరిష్ఠులపై జిజియా పన్ను వేశారు.

సమాజ జీవన సమష్టి ప్రస్థానంలో జరిగిన శ్రమ విభజనలో భాగంగా ప్రాచీనంగా వస్తున్న శాస్త్రవిజ్ఞానాన్ని తరతరాలకు అందించే కష్టమైన పనిని స్వీకరించిన తరగతి ప్రజలపై జీహాదీ ముష్కరులు, ఆ తర్వాత వచ్చిన ఈస్ట్ఇండియా కంపెనీ, బ్రిటిష్, క్రైస్తవ మత పాలకులు కన్నెర్ర చేశారు.

వలసవాద ప్రభుత్వ అధికారులు బ్రాహ్మణ వ్యతిరేకతను, ఎన్నో ఆరోపణలతో బ్రాహ్మణ ద్వేషాన్ని రెచ్చగొట్టారు. బ్రాహ్మణులు తమ జ్ఞానాన్ని ఇతరులకు పంచలేదని, బ్రాహ్మణులు సోమరులనీ, పూజాదికాలతోనే కాలం గడిపేవారని, ఉత్పత్తి రంగంలో లేరనీ- ఇవి ఆ ఆరోపణలలో కొన్ని. బుద్ధిజీవులైన ఓ తరగతి ప్రజలు అన్యమత విస్తరణలో అడ్డుగా నిలిచిన కారణంగా, విదేశీ ఆక్రమణ కారులు బ్రాహ్మణ తరగతిపై బురద జల్లే యత్నం ముమ్మరం చేశారు. ఎందరినో హతమార్చారు కూడా.

జ్ఞానం అందరికీ అందలేదనే వాదం అసత్యం. బ్రిటిష్ వారి రాకకి పూర్వం అన్ని గ్రామాలలోనూ వీధిబడులు ఉండేవి. అన్ని కులాలవారూ సమానంగా ఈ

"బ్రాహ్మణేతరులను బ్రాహ్మణులపై రెచ్చగొట్టే కుతంత్రం ఒక కులాన్నో, తెగనో వేరొక దానిపై రెచ్చగొట్టే భేదోపాయం ఆంగ్లేయులు ఎలా పన్నేవారో, ఆ ఆటలో మనవాళ్లే చివరకు నాయకులనబడే వారు కూడా ఎలా బలైపోయారోనన్నది మనకు కలిగిన భయంకర అనుభవం!"

– పరమపూజనీయ మాధవరావు సదాశివ రావు గోళ్వల్కర్ గారు (గురూజీగా ప్రసిద్ధులు), ఆర్.ఎస్.ఎస్. ద్వితీయ సర్‌సంఘచాలక్

వీధిబడులలో అధ్యయనం చేసేవారు. నిరక్షరులు, మాతృభాష చదవటం రానివారు ఎవ్వరూ లేరు. ఇవన్నీ 1770కి ముందు బ్రిటిష్‌వారు వెలువరించిన సమాచారంలో నిక్షిప్తమై ఉంది. శ్రీ ధర్మపాల్ దీన్ని వెలుగులోకి తెచ్చారు. మనదేశంలో విద్య కొద్ది మందికే అందుతోందనే వాదనను ధర్మపాల్ కచ్చితమైన సాక్ష్యాలతో ఖండించారు. 1922-25 బ్రిటిష్ రికార్డుల ప్రకారం తమిళనాడు దక్షిణ ఆర్కాట్ జిల్లాలోని పాఠశాలలో బ్రాహ్మణులు 13శాతం, ఇతర కులాలవారు 84శాతం, మద్రాసు నగరంలో బ్రాహ్మణులు 23 శాతం, ఇతర కులాలవారు 69 శాతం చదువుకునేవారు. **ఇతర కులాల వారికి భారతదేశంలో చదువుకునే వీలు లేదనే ఆంగ్లేయ వలసపాలకుల సిద్ధాంతాన్ని, ప్రచారాన్ని కూడా ధర్మపాల్ పూర్తిగా ఖండించారు.**

హిందూ సమాజంలో ఉన్న వికృతులను దూరం చేయటానికి ఉద్యమించిన వారు, సంస్కరణలకు నాంది పలికిన లోకహితైషులు, స్వాతంత్ర్యోద్యమంలో తను, ధన, మన పూర్వకంగా సేవలందించిన వారిలో అనేకులు బ్రాహ్మణులు. ఇటువంటి దేశభక్తులపై 'విభజించి-పాలించు' అనే దుష్టనీతి గల ఆంగ్లేయులు ఎన్నో అసత్యాలను ప్రచారం చేశారు. సమాజంలో అన్ని వర్ణాలకు నాటి బ్రాహ్మణులు విజ్ఞానాన్ని పంచారన్నది శాస్త్రీయ సత్యం!

గురుకులాలను నిర్వహిస్తూ కొందరికి (కులాలకతీతంగా) విద్యను అందించారు. వేద విద్యను సరళతరం చేసి, పురాణ గాథలుగా, నాటకాలుగా, హరి కథలుగా, బుర్రకథలుగా జానపద కళారూపాలుగా మలచి ప్రచారం చేసారు. విద్యను, విజ్ఞానాన్ని చివరి పౌరునికి చేరేలా పథకం రచించారు.

పాత తరం బామ్మలు పురాణాలను పుక్కిట పట్టారు. వంటింటి వైద్యంలో సిద్ధ హస్తులయ్యారు. ఎలా?

బ్రాహ్మణ ధర్మం

శ్లో॥ అధ్యాపనంచాధ్యయనం యజనం యాజనం తథా,

దానం ప్రతిగ్రహం చైవ బ్రాహ్మణానా మకల్పయత్ (మనుస్మృతి 1.88)

వేదవేదాంగాలని ఇతరులకు బోధించటం

తాను అధ్యయనం చెయ్యటం

యజ్ఞమును చెయ్యటం

ఇతరులతో చేయించటం

దానం చెయ్యటం, ఇతరుల నుంచి గ్రహించటం

ఇవి బ్రాహ్మణ ధర్మాలు.

శ్లో॥ బ్రాహ్మణ క్షత్రియవిశాం శూద్రాణాంచ పరన్తప ।

కర్మాణి ప్రవిభక్తాని స్వభావప్రభవైర్గుణైః ॥ భగవద్గీత (18/41)

లోకంలో జనులకు వారివారి గుణాలను బట్టి కర్మలు విభజించబడ్డాయి - అని చెప్తూ గీతాచార్యులు ఇలా అన్నారు.

ఓ అర్జునా! బ్రాహ్మణ క్షత్రియ వైశ్య శూద్రులకు వారి వారి జన్మాంతర సంస్కారాన్ని బట్టి కర్మలు (చేయదగిన పనులు) వేరువేరుగా విభజించి చెప్పబడినవి.

ఏయే కర్మలు బ్రాహ్మణత్వాన్ని నిర్ణయిస్తాయి?

గీత ఇలా చెప్పింది.

శ్లో ॥ శమో దమస్తపః శౌచం క్షాన్తిరార్జవమేవ చ

జ్ఞానం విజ్ఞానమాస్తిక్యం బ్రాహ్మం కర్మ స్వభావజమ్॥

భగవద్గీత (18/42)

మనోనిగ్రహం, బాహ్యేంద్రియ నిగ్రహం, ధర్మ జీవనంలో ఎదురే కష్టాలను సహించే గుణం, నిత్యస్నానాదులచే శరీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం, ఏ కపటం లేకుండా మనస్సుని ఉంచుకోవడం, క్షమాగుణం, ఋజుమార్గ జీవనం, వేదశాస్త్రాలపై విశ్వాసం, దేవునిపై భక్తి, పరలోకం ఉందనే నమ్మకం, వేద శాస్త్రాలు చదువుకోవడం పట్ల ఆసక్తి, తను చదివిన విద్యను ఇతరులకు బోధించే ఆసక్తి కలవారు బ్రాహ్మణులు.

వైదికవిద్య గ్రంథస్థం చేసినందువల్ల కాపాడబడ లేదు

"వచ్చేవరకు చెప్పుకోవటం – చచ్చేవరకు వల్లించటం" వల్లనే వేదం ఆచంద్రార్కం నిలిచి ఉంటుంది. కాబట్టి ప్రజలు, ప్రభుత్వం వేదాధ్యయనం చేసేవారిని ప్రోత్సహించి, వారి కుటుంబాలకి తగిన వసతులు కల్పించి, సృష్టి ఆది నుంచి కాపాడబడిన వేదశాస్త్రాదులను తమ సంతానం క్షేమం కోసం, లోకక్షేమం కోసం కాపాడుకొందురుగాక!

– శ్రీ కోట వేంకటాచలం (1-5-1949)

ఈ అసత్య ప్రచార ఫలితం

- హిందుత్వంపై పగపట్టి బ్రాహ్మణులు స్థానికులు కారనే వాదన ప్రారంభించి సామాజిక సమరసతను దెబ్బతీశారు.
- బ్రాహ్మణ వ్యతిరేకత ఒక రాజకీయ నినాదమై సామాజిక ఉద్యమాలు, ద్వేషం రగిలించే విభిన్నసంస్థలు ప్రారంభమయ్యాయి. విశ్వవిద్యాలయాల వేదికగా విషం కక్కుతున్నారు.
- పరంపరగా వస్తున్న గురు–శిష్య సంబంధాలు దెబ్బతిన్నాయి.
- జ్ఞాన ప్రవాహానికి అడ్డుకట్ట ఏర్పడింది.
- బ్రాహ్మణులపై వ్యతిరేకత సమాజంలో విస్తరించి తరువాతి తరం ఈ వృత్తిని వదిలి వెళ్ళవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి.
- గ్రామాలలో పురోహితులు లేని లోటు కొట్టవచ్చినట్టు కన్పిస్తోంది. మతమార్పిడులకు ఇదొక అవకాశంగా తీసుకొని చర్చి ఈ స్థానాన్ని ఆక్రమించింది. స్వాతంత్ర్యం తర్వాతకూడా ఈ పాశ్చాత్య వలసవాద షడ్యంత్రమైన విభజించి పాలించే కుటిలనీతి కొనసాగుతూండడం దురదృష్టకరం. ఇది విదేశీయుల కుట్రగా గ్రహించాలి.

పాఠ్యపుస్తకాలలోని అబద్ధాలు తొలగించి నిజాలు బోధించాలి!

సామాజిక సమరసతకై కృషి జరగాలి!!

C

Cow was Never Considered a Sacred Animal and Rishis used to eat Beef

ఆవు మిగిలిన జంతువుల వంటిదే.
ప్రత్యేకమైన పవిత్రత లేదు.
ఋషులు కూడా గోమాంస భక్షకులే!

EFFECTS:

- Cow which emotionally and organically unifies the nation was deliberately made a point of unnecessary contention and controversy.
- Cow is worshipped as Mother Goddess by Indians; cow slaughter is a great sin. By encouraging cow slaughter, the British perpetuated this abominable crime which deeply insulted the Hindu psyche and faith.
- Cattle-wealth, which is the backbone of Indian economy, agriculture, investments and prosperity, was adversely reduced.
- Agriculture and allied activities based on cows and bovine families were also affected adversely.
- Food sufficiency, security, sustainability and independence were severely destroyed.
- Soil fertility was lost by using chemical fertilizers instead of cow manure.

FACTS:

- Cow is revered as a holy entity.
- According to our scriptures `Gohathya' - killing of the cow is the ultimate sin.
- The company of cows generates peace and serenity.
- Cow was always regarded as wealth and was the foundation for the economic growth of the nation.
- Cow has been feeding the human race akin to a mother, both in agricultural and milk products.
- Indian cow milk, urine and milk products have highly medicinal properties.
- Nutritionists say Cow-ghee is a rich source of vitamins, anti-oxidants and healthy fats. Studies have shown that cow ghee can be good for lowering bad cholesterol and increase good cholesterol and memory power.
- 'Cow' was given as a gift to the winners in competitions conducted among scholars.
- Disrespecting the cow became the focal point for the First war of Indian Independence in 1857.

Cow was never considered as a
sacred animal in India &
Rishis used to eat beaf.

ఆవు కూడా మిగిలిన జంతువుల వంటిదే. ప్రత్యేకమైన పవిత్రత లేదు. ఋషులు కూడా గోమాంస భక్షకులే!

గో-రక్షణ రాజ్యాంగం కల్పించిన హక్కు!

వేల వేల సంవత్సరాల నుంచి భారతదేశంలో అత్యంత పాపకార్యంగా 'గో-హత్య'ను వర్ణించారు. ఇందుకు సంబంధించిన పురాణ చరిత్రలు- సంఘటనలు ఎన్నో లభ్యమవుతున్నాయి. గో-మాంస భక్షకులైన ఈ వలసవాద విదేశీ క్రైస్తవ మూకలు తమ అకృత్యాల్ని కప్పిపుచ్చుకొనేందుకు ఎన్నో అసత్యాలను హిందూ సమాజంలో వ్యాప్తిచేశారు. ఆవు కూడా మిగతా అన్ని జంతువుల లాంటిదేననీ, ఋషులు కూడా గోమాంస భక్షకులేననేది వాటిల్లో ఒకటి. ఆవుపై అనాదిగా ఉన్న నిష్ఠ తగ్గించేందుకు అప్పటి పాలకులు గావించిన దుష్ప్రచారమిది.

1857లో జరిగిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామానికి 'ఆవు' కారణమైంది. తుపాకీ తూటాలపైన ఆవుకొవ్వు పూసేవారు. వాటిని నోటితో తీసివేయవలసి వచ్చేది. హిందూ సైనికుల మతనిష్ఠకిది అడ్డుగా నిలిచింది. తమ మత విశ్వాసాలకు దెబ్బ తగిలిందని సైన్యం ఎదురు తిరగటం ఇంగ్లీషువారికి పెద్ద ఆఘాతంగా పరిణమించింది.

క్రైస్తవ పాలకులు ఆలోచనలో పడ్డారు. అతిగా చేస్తున్న క్రైస్తవ ప్రచార, మత మార్పిళ్లు తమను అధికారం నుంచి తొలగిస్తాయని భయపడ్డారు.

బ్రిటిష్ ప్రభుత్వం స్థానిక ప్రజలకు సంబంధించిన మత సంప్రదాయాల

రాజ్యాంగంలో గోవధ గురించి ఏముంది?

Article 48 of the Constitution of India is one of the Directive Principles which directs the state to make efforts for banning slaughtering of cows and calves and other and draught cattle. It further emphasizes to organize agriculture and animal husbandary on modern and scientific lines. (The State shall endeavour to prohibit illegal slaughtering and smuggling of cattle, calves...)

విషయంలో వ్రేలు పెట్టరాదని రాణి విక్టోరియా తప్పనిసరై ప్రకటించాల్సి వచ్చింది.

దేశంలో పలు ప్రాంతాలలో 1857 ప్రభావం కనిపించింది. కానీ నాటి బృహత్ సంగ్రామాన్ని వలసవాద పాలకులు 'చిన్నపాటి విద్రోహ చర్య' (సిపాయి మ్యుటినీ)గా పేర్కొన్నారు.

ఆ సమయంలో వైస్రాయిగా ఉన్న (లార్డ్) కేనింగ్ అనే అధికారికి, అప్పటి బోర్డు అధ్యక్షులు ఛార్లెస్ బట్‌కు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఆ తర్వాత బయటపడ్డాయి.

అందులో ఆయన – "ఇది జాతీయ జాగృతిని రగిలించిన ఉద్యమం. మన వాళ్లు (బ్రిటిష్) చావు తప్పి కన్ను లొట్టపోయి బ్రతికి బయటపడ్డారు" అన్నారు. దీనికి కారణం గోవుపై భారతీయులకున్న భక్తి!

"భారతీయ వ్యవసాయ విధానానికి గోవులే ఆయువుపట్టు. భారతీయ వ్యవసాయ వ్యవస్థని అధోగతి పాలు చేయాలంటే ఉన్న ఏకైక మార్గం ఆవులను నిర్మూలించటమే" అన్నాడు బ్రిటిష్ ఇండియా గవర్నర్ రాబర్ట్ క్లైవ్.

"ఈ విధంగా సేంద్రియ ఎరువులైన ఆవుపేడ, మూత్రం స్థానంలో పారిశ్రామిక ఎరువులైన యూరియా, ఫాస్పేటు వంటివి చోటు చేసుకొన్నాయి. క్లైవు పథకంలోని మర్మం ఇదే" (శ్రీ ఎమ్వీ ఆర్ శాస్త్రి **'గోరక్షణ ద్వారానే దేశపునర్నిర్మాణం'** అనే వ్యాసంలో ఈ విషయాలను తెలిపారు).

గోవు ఓ ప్రత్యేక ప్రాణి

భారతీయ గోవు ఓ ప్రత్యేకతను సంతరించుకొన్న జంతువు. మొక్కలలో 'తులసి'కి ఉన్న పవిత్రత జంతు సంతతిలో 'ఆవు'కి ఉంది. ఋగ్వేద, అధర్వణ వేదాలలో గోవుకి సంబంధించిన మంత్రాలు అనేకం ఉన్నాయి.

ఋగ్వేదంలో 8వ మండలంలో, అధర్వణ వేదంలో తొలి మండలంలో గో సూక్తి మంత్రాల సారం ఈ విధంగా ఉంది. "గోవు రుద్రులకు తల్లి, వసువులకు కుమార్తె, ద్వాదశాదిత్యులకు చెల్లి, అమృతానికి కేంద్రస్థానం."

గోవునకు, **'అఘ్న్యా'** అను పేరు వేదంలో వాడబడింది. 'హింసింపకూడనది' అని దీని అర్థం. **"గోషు మారీరిషః", గావవ్యోదబ్ధాః"** మొదలైన వాక్యాలెన్నో వేదంలో గోవు యొక్క విశేషమైన పూజ్యతను తెలుపుతుంది.

పవిత్రమైన పుట్టుక

క్షీరసాగరం నుంచి ఆవిర్భవించి, "నాంద, సుభద్ర, సురభి, సుశీల, బహుళ" అనే ఐదు ధేనువులను వరుసగా జమదగ్ని, భరద్వాజ, వసిష్ఠ, గౌతమ, అసిత మహర్షులు ఎంతో భక్తితో, ప్రేమతో పెంచారు. వాటి సంతతిని అభివృద్ధి చేసారు.

అధికార గర్వంతో గోవును అపహరించిన వారిని తన తపః శక్తితో శిక్షించాడు వసిష్ఠమహర్షి! తనపై 'గోహత్యా'నేరం మోపబడినప్పుడు గోదావరి నదినే సృష్టించిన మహర్షి 'గౌతమ మహర్షి'!

అంతేకాక 'గౌ' శబ్దాన్ని తప్పుగా వ్యాఖ్యానించటంవల్ల కూడా వేదాల్లో కూడా 'గోమాంస భక్షణ ప్రయోగం' ఉందని ప్రచారం జరిగింది. 'గౌ' శబ్దానికి ఇంద్రియములు అని కూడా అర్థం. ఆ భావనతోనే యాజ్ఞవల్క్యుడు ఆ పదాన్ని వాడారు. 'జితేంద్రియుడు' అనే అర్థంలో వాడిన ఆ పదప్రయోగానికి దుర్వ్యాఖ్యానంతో గోహత్యను సమర్థించే వారు ఉపయోగించుకొంటున్నారు.

గోవును తల్లిగా భావించే ఋషులని గోమాంస భక్షకులుగా అభివర్ణించటం క్రైస్తవ పాలకులు చేసిన పాపపు ప్రచారం. దీనికి అవైదికమైన, అప్రమాణమైన సంస్కృత నాటకాన్ని ప్రమాణంగా చూపటం అశాస్త్రీయం!

గోవుకు గడ్డిపెట్టడం ఓ పుణ్యకార్యం! గో వ్రతధారులు ఆవుకు తొలి రొట్టె పెట్టాకనే తాము ఆహారం స్వీకరిస్తారు.

"మహమ్మదీయులు చేస్తున్న గో-వధలకు వ్యతిరేకంగా హిందువులు ఉద్యమిస్తున్నారు. కానీ ఇది మన (ఆంగ్లేయులు) మీద ఎక్కుపెట్టిన బాణమే. ఎందుకంటే మన సైనికుల అవసరాలకోసం మనమే ఎక్కువగా హిందువులు పవిత్రంగా భావించే గోవులను చంపుతున్నాం"

(క్వీన్ విక్టోరియా- 1893 డిశెంబర్‌లో వైస్రాయ్‌కి లేఖ)

క్లైక్ పథకంలో భాగంగా 1760 సంవత్సరంలో కలకత్తాలో తొలి గోవధశాలను నిర్మించారు. ఒక్క సంవత్సరంలోనే అధమంగా కోటికిపైగా ఆవులను సంహరించినట్లు చరిత్ర చెప్తోంది. 1910 నాటికి 350 గోవధశాలలు రాత్రింబవళ్లు పనిచేసి పశు సంపదను నిర్మూలించాయి. కొంత పశుసంపదను తమ దేశానికి కూడా తరలించారు.

మనకి అమ్మ - దుర్మార్గులకు ఆహారం

ఆవు అంటే హిందువులకు అమ్మ. గోవును దానం చేయటం హిందువులకు ఓ పవిత్రకార్యం. గృహ ప్రవేశ సమయంలో ఆవు తొలి అడుగు పెట్టాలని భావిస్తారు. శుభాశుభ కర్మలలో భాగంగా 'ఆబోతు'ను విడిచిపెట్టటం ఓ పుణ్యకార్యంగా భావించబడుతోంది. అనాదిగా మన సామాజిక, ఆర్థిక జీవనానికి ఆవు వెన్నెముకగా నిలిచి ఉంది. భారతదేశం వ్యవసాయదేశం కావటంవల్ల, గో-సంపదే అసలు సంపదగా భావించబడేది (భారతకాలంలో జరిగిన ఉత్తర, దక్షిణ గోగ్రహణాల కథ మనమెరిగినదే). కానీ, ఎడారి మతాల రక్కసి మూక మన ఆర్థిక సంపద, పశు సంపద చూసి ఆశ్చర్యపడిపోయారు, అసూయపడ్డారు. ఒకటి - వారిని దోపిడి దొంగలను చేసింది. ఇక్కడి జంతు సంపద వారికి నోరూరించింది. గోవధను అత్యంత పాపకార్యంగా భావింపబడే మనదేశంలోనే గోమాత వారికి ఆహారమయింది.

ముస్లీం పాలకుల తర్వాత భారతదేశాన్ని ఆక్రమించిన బ్రిటిష్ అధికారుల కళ్లు కూడా ఇక్కడి ఆవుపై పడ్డాయి. పాలకులు గో-హత్య నిరాఘాటంగా సాగించారు.

వెయ్యేళ్ల అవమానం ఇంకా....

1880-94 మధ్య జరిగిన మహోద్యమం గోవధ నిషేధంపైననే జరిగింది. **స్వాతంత్ర్య పోరాట సమయంలో వివిధ ప్రదేశాల్లో జరిగిన సభల్లో పాల్గొన్న గాంధీజీ, తిలక్, వినోబా వంటి మహా నాయకులు దేశానికి స్వాతంత్ర్యం రాగానే మొదట చేసే**

ఇస్లాం మత గ్రంథాల్లో లేని గోహత్య

గోవు భారతీయులకు పరమ పవిత్రమైనది. గోహత్య మహాపరాధంగా హిందువులు భావిస్తారు. కనుక గోహత్య నిషేధం కోసం ఉద్యమం రావాలని అందరూ భావించేవారుకూడా. కానీ ముస్లింలు మాత్రం 'గోహత్య తమ హక్కు' అని పట్టుబట్టేవారు. కాంగ్రెస్ నాయకులు వారికి వంత పాడేవారు.

"ముస్లింల నిర్ధారిత హక్కులను భంగం కలిగేవిధంగా గోహత్య లాంటి విషయాలలో కాంగ్రెస్ ఏ విధమైన చట్టపరమైన చర్యలను తీసుకోబోదు. ఈ విషయంలో కాంగ్రెస్‌పై పెద్ద ఎత్తున అసత్య ప్రచారం జరుగుతోంది" అని హామీ ఇచ్చారు 1938లో జవహర్‌లాల్ నెహ్రూ.

గాంధీజీ కూడా గోహత్య విషయంలో రాజీ ధోరణినే ప్రదర్శించారు. "గోహత్యా నిషేధాన్ని కోరుతూ ఈరోజు సుమారు 50 వేల పోస్టుకార్డులు 20-30 వేల టెలిగ్రాంలు వచ్చినట్లు రాజేంద్రబాబు (రాజేంద్రప్రసాద్) తెలియజేశారు. ఈ విషయంలో ఇంతకు ముందు కూడా నేను మీకు వివరించాను. ఇన్ని ఉత్తరాలు, టెలిగ్రాంలు నాకు ఎందుకు పంపుతున్నట్లు? వాటివల్ల ప్రయోజనం ఏమాత్రం లేదు. దానిని త్యజించలేని వ్యక్తిపై దానిని ఎలా రుద్దగలను?" ఇదీ గాంధీజీ గోహత్యను సమర్థించిన తీరు.

నిజానికి గోహత్య నిషేధానికి ఇస్లాంలో ఏవిధమైన అభ్యంతరం లేదు. ఈ విషయాన్ని స్వయంగా అనేకమంది ముస్లిం పండితులు అంగీకరించారు. "ఇస్లాం జన్మభూమి అయిన అరేబియాలో గోహత్య సంప్రదాయం లేనేలేదు.

మతావలంబనలో గోహత్య ఒక భాగమని ఇబ్రహీం ప్రవక్త ఎన్నడూ భావించలేదని స్వయంగా అగాఖాన్ అంగీకరించాడు.

సంతకం "గోహత్య నిషేధం" అంటూ గర్జించారు. కానీ ప్రజల అభీష్టం నెరవేరనేలేదు. స్వతంత్ర భారత తొలి ప్రధాని ఆ కలని సాగనీయ లేదు.

ఆంగ్లేయులు వెళ్లినా తుష్టీకరణ రాజకీయాలు గోరక్షను ఇంకా వివాదాస్పదం చేస్తున్నాయి. జాతీయ సంపదను చంపుకు తినే హక్కు ఉందనే వాదనలు విద్దూరంగా

ఉన్నాయి. గోభక్షకులపట్ల సమాజంలో వ్యతిరేకతను పోగొట్టే కుట్రలో భాగంగా ఋషులు గోమాంస భక్షులని ప్రచారం చేశారు. దేశానికి మానబిందువైన ఆవును వివాదాత్మకంగా మార్చారు. 'బీఫ్ ఫెస్టివెల్' అనే కుసంస్కృతి తయారైంది. వీటికి విశ్వవిద్యాలయాలు వేదిక కావడం కచ్చితంగా విదేశీ భక్తుల కుట్ర. హక్కుల సంఘాలు దీనిపై నోరెత్తకున్నారు.

దేశంలో ఉన్న దేశీయ ఆవుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. ఔషధ విలువలుగల పంచగవ్యాలు దేశప్రజలకు ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయి. తెలివిని పెంచే గో-ఘృతం (ఆవు నెయ్యి) అనేక మందుల్లో వాడతారు. ఆహారంతోపాటు, ముఖ్యంగా విద్యార్థులు ఆవు నెయ్యి వాడటం మంచిదని వైద్యులు చెబుతున్నారు. దీనివలన జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గోఘృతాన్ని అగ్నిలో వేసినప్పుడు వెలువడే ప్రత్యేక వాయువులు పరిసరాలను, పర్యావరణాన్ని శుద్ధి చేస్తాయని - పరిశోధకులు చెప్తున్నారు. ఇట్టి ప్రయోజనం గల దేశీయ ఆవులను రక్షించుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

రాజ్యాంగ నిర్మాతలు ఆర్టికల్ - 48లో గోసంతతిని వధించడాన్ని నిషేధించారు. గోమాంసం ఎగుమతిపై నిషేధం ఉంది. అయినప్పటికీ ఆచరణలో గోవధను నిషేధించ లేకపోతున్నాం. ఒకే దేశంలో 'మనకి అమ్మ' - మరొకరి ఆహారమా?

నిత్యం జరిగే గోహత్యలు బక్రీద్ వంటి సందర్భాలలో వేలరెట్లు జరుగుతాయి. 'సెక్యులర్' రాజ్యం దీనిపై మౌనం వహించడం శోచనీయం. పశుసంతతి తగ్గిపోవటం దేశానికి హితం కాదు.

సంతుష్టీకరణ రాజకీయాలు వదిలి రాజ్యాంగబద్ధమైన గోహత్య నిషేధాన్ని సర్వత్ర అమలు పరచాలి.

ఆవులను వీధులలో వదిలేయకుండా గోరక్షణ సమితులు ఏర్పాటు చేయాలి!

గోశాలలకి సహాయం చేయాలి !!

భారతీయ గోసంతతి రక్షణకై ఉద్యమించాలి!!!

గో-ఉత్పత్తులను కొనుగోలు చేయటం 'గోసేవ చేయటమే!'

https://gosampadha.in/

www.fb.com/contactsurya1 లను వీక్షించండి.

D

Dressing Style of Indians- Saree- Dhoti is Uncultured

భారతీయుల వస్త్రధారణ అనాగరికం!

EFFECTS:

- The Indian's sense and variety of dressing and couture on various occasions was disturbed (worship, entertainment, casual, wartime, etc).
- Indians took to westerners' style of dressing with a feeling of being on a high pedestal, causing inconvenience and health hazards in the hot tropical weather of our country.
- Bharat's ancient textiles industry and economy took a heavy beating, resulting in traditional artisans becoming paupers.
- India became a cloth importer from the status of being a textile exporter for ages.
- This propaganda was made with an intention to 'suit' Britishers' ugly greediness in developing their mills in Britain which destroyed Indian textiles industry. It's also a cultural invasion.

FACTS :

- Indian way of industrialization is absolutely eco-friendly. Particularly the cotton fabric Industry in Bharat is non-carcinogenic, soft, subtle and artistic using natural dyes.
- To support the textile production in Europe, British killed the Indian textile industry and made Indians wear western factory-produced cloth.
- Bharat's ancient textile produced cloths (handloom) have multiple traditions and varieties with unique dyeing techniques and designs.
- The skill of Indian artisans is lauded in many western chronicles describing that those artisans could pack a saree (Dhaka) in a matchbox; it can pass through a finger ring. Out of spite, the British have even ordered to cut the fingers of skilled Indian weavers. Ultimately, the Indian industry has badly collapsed.

Dressing style of
Indians (Saree- Dhoti)
is uncultured

భారతీయుల వస్త్రధారణ అనాగరికం!

వస్త్రధారణలో అసభ్య అనుకరణ ఆమోదయోగ్యమా?

"భారతదేశంలో నాగరికత మహోన్నత స్థానంలో ఉన్నప్పుడు పాశ్చాత్యులకు బట్ట కట్టుకోవడం కూడా తెలియదు (The western Society is painted in blue) అన్నారు స్వామి వివేకానంద. అలాంటి అనాగరిక జాతి మన వస్త్రధారణను విమర్శించటం విచిత్రం.

ఇంగ్లీషు భాషతోపాటు వచ్చిన ఆంగ్ల సంస్కృతి దేశప్రజల అలవాట్లు మార్చింది. వలసవాద పాలకులు భారతీయ వేషధారణ అనాగరికం అంటూ ప్రచారం చేసారు.

ఫ్యాషన్ డిజైన్‌కి సంబంధించిన పాఠ్యపుస్తకాలలో వారి రాతలు

"భారతీయులకు వస్త్రధారణపై అస్సలు అవగాహన లేదు. పంచ, చీర చుట్టుకోవడం తప్ప పై వస్త్రం వారికి తెలియదు. బ్రిటిష్ వారిని చూసే లంగా, రవిక భారతదేశంలో ప్రవేశించాయి. ఆంగ్లేయులకు వస్త్రధారణపై ఎంతో అవగాహన ఉంది. వస్త్రధారణ ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో పేర్కొన్న పుస్తకాలు ఆంగ్లభాషలో ఎన్నో ఉన్నాయి. భారతదేశంలో అటువంటి గ్రంథాలు లేవు. ఆంగ్లేయుల గౌనులో నుంచి రవిక ఉద్భవించింది. "కుట్టిన బట్టలు కట్టడంపై నిషిద్ధం ఉండటం వల్ల, స్త్రీ, పురుషులు వక్ష స్థలభాగానికి ఆచ్ఛాదన ఉండదు. పూసలతో, హారాలతో మహిళలు వారి వక్షస్థలానికి ఆచ్ఛాదనగా ధరించేవారు. భారతీయ మహిళలు విదేశీ మహిళలను చూసి వస్త్రధారణ నేర్చుకొన్నారు" అంటూ వారి వివిధ పుస్తకాలలో వర్ణించారు.

అంధానుకరణ

అఖండ భారతదేశం వివిధ వాతావరణాలతో కూడిన బృహత్ ప్రదేశం కావడంవల్ల ఆయా ప్రాంతాలకు తగినట్టుగా, వైవిధ్యం ఉన్న వస్త్రధారణ ఉండేది.

ఆంగ్ల వస్త్రధారణ మన దేశ వాతావరణానికి పనికిరాదు.

చలిదేశంలో ధరించే వస్త్రాలతో భారతదేశానికి వచ్చిన సైనికులు, పోలీసులు ఇక్కడ తమ విధులను నిర్వహిస్తున్నప్పుడు (బిగువైన వస్త్రాలను ధరించడం వల్ల, మనదేశం ఉష్ణదేశం కావడం వల్ల) శరీరం తట్టుకోలేక అనారోగ్యానికి గురయ్యేవారు. అందుకోసమే వదులు దుస్తులు, నిక్కర్లు (హాఫ్ ప్యాంట్స్) వారి యూనిఫామ్‌గా చేసుకున్నారు.

నలభై డిగ్రీల మండువేసవిలో కూడా చలిదేశాల వస్త్రధారణను కొన్ని ఉద్యోగాలకు అప్పట్లో బ్రిటిష్ తప్పనిసరి చేసింది. ఇప్పటికి సూట్, పొడుగుచేతుల చొక్కా టై, బూటు వేసుకొని పనిచేసే కొందరు సేల్స్ ఉద్యోగస్థుల్ని చూస్తూంటే బాధ కలుగుతుంది. అంధానుకరణ కాక మరేంటి ఇది? స్వాతంత్ర్యం తర్వాత మన వేషధారణలో మరింత 'ఆంగ్లేయత' అడుగుడుగునా కనిపిస్తోంది. మనింట్లో పాత గ్రూప్ ఫోటోనో, ఏ నగరంలోనైనా ఓ రద్దీ అయిన ప్రాంతాన్ని స్వాతంత్ర్యానికి పూర్వపు ఛాయాచిత్రాన్నో నేటి చిత్రంతో పోల్చి చూడండి-స్వదేశీ వస్త్రాలు ఏమిటో తెలుస్తాయి. విదేశీ అనుకరణ ఎంత వేగంగా పెరిగిపోతోందో అర్థమవుతుంది.

ఇన్నాళ్లూ భారత జాతీయతకు ఆనవాలుగా వస్త్రధారణ చేసుకొన్న మహిళ వేషధారణ మరింత వేగంగా మార్పు చెందుతోంది. ఇక ముందు ముందు ఎలా జరగనుందో!

"బట్టలు కట్టుకోవటమే తెలియనివారు, మనకి ఎలాంటి బట్టలు కట్టాలో నేర్పుతున్నారు. విదేశీ వికృతులు ప్రవేశించి, బిగుతుగా ఉన్న ఉతకని బట్టలు కట్టి యువతరం చర్మరోగాలు కొని తెచ్చుకొంటున్నారు" అంటారు ఓ చర్మవ్యాధి నిపుణులు.

ఈ వికృతికి బీజాలు ఎప్పుడు పడ్డాయి?

భారతీయ మహిళ వస్త్ర వేషధారణ భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా ఉంటూ, ఇక్కడి వాతావరణానికి అనుకూలంగా ఉండేది. భారతీయ వస్త్రధారణ అనాగరికమని ప్రచారం చేయడం వలన ఒకప్పుడు విదేశాలకు నూలు వస్త్రాలను ఎగుమతి చేసిన దేశం, విదేశీ వస్త్రాలను దిగుమతి చేసుకోవలసిన దుస్థితి ఏర్పడింది.

వస్త్ర తయారీలో భారతదేశం ఉన్నత శిఖరాలను అధిరోహించింది. ఇక్కడ చేనేతతో తయారైన రంగురంగు వస్త్రాలు ప్రపంచాన్ని ఆకర్షించే నాణ్యతతో కూడినవి. చరిత్రకందనంత పురాతనకాలం నుంచి మొహెంజోదారో తవ్వకాలలో లభించిన 'చేనేత' చరిత్రకి బ్రిటిష్ పాలనలో పెద్దదెబ్బ తగిలింది.

జంతువుల ఉన్ని, చర్మంతో తయారుచేసిన బట్టలను కట్టుకునే పాశ్చాత్యులకు, భారతీయ నూలు బట్టలు వేసవి కాలంలో ఎంతో సౌకర్యంగా ఉండేవి. అందువల్ల భారతీయ చేనేత బట్టలకు లండన్‌లో విపరీతమైన గిరాకీ ఉండేది. ఫలితంగా ఆ దేశంలోని ఉన్ని వ్యాపారం తీవ్రంగా దెబ్బతింది. అందుకు మనదేశీయ చేనేతను తీవ్రంగా దెబ్బతీయాలనే ప్రణాళికతో ఎన్నో కుట్రలు పన్నారు.

- 1700 సంవత్సరంలో భారతీయ నూలు బట్టలపై నిషేధం పెట్టారు. కరపత్రాల ద్వారా భారతీయ నూలు బట్టలు కొనవద్దని ప్రచారం చేయటంతోపాటు, దొరికిన వస్త్రాలను నాశనం చేయటం, దిగుమతి చేసుకున్న సరుకును తిరిగి మనదేశానికి పంపించి వేయటం వంటి విపరీత ధోరణులను ఆచరించారు.
- 1721లో మరో అడుగు ముందుకు వేసి భారతీయ నూలు బట్టలు ధరించిన వారిపై భారీగా జరిమానా విధించేవారు. భారతీయ వస్త్రాలపై అధిక పన్నులను వేయటం వల్ల, మన బట్టల ఎగుమతిపై నిషేధంవల్ల, నైపుణ్యం ఉన్న కార్మికులను శిక్షించటంవల్ల దేశీయ చేనేత పరిశ్రమ తీవ్రంగా దెబ్బతింది.
- 1735 ప్రాంతంలో బట్టలు నేసే మిల్లులు (పవర్‌లూమ్స్) మనదేశంలో స్థాపించారు. బ్రిటిష్ వ్యాపారస్తులు తయారుచేసిన వస్త్రాలపై పన్ను రాయితీ ఇచ్చి, మిల్లు వస్త్రాలను భారత చేనేత పరిశ్రమకు పోటీగా పెట్టారు.
- 1830 సంవత్సరంలో బ్రిటిష్ అధికారులకు వారి నాయకత్వం భారతీయ వేషధారణ వేయవద్దని తీవ్రంగా హెచ్చరించింది.
- సూటూ, బూటూ వేసేవారికి మాత్రమే కోర్టులు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలోకి ప్రవేశం ఉండేది. బూటు వేయనివారికి, భారతీయ వస్త్రధారణ వేసుకొన్న వారికి ప్రభుత్వ కార్యాలయాలలోకి ప్రవేశం ఉండేదికాదు. డల్హౌసీ తన పాలన సమయంలో భారతీయ వస్త్రధారణపై మరిన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నాడు. బ్రిటిష్ అధికారులు ఉన్న కార్యాలయాల్లోకి, కోర్టు ఛాంబర్‌లోకి భారతీయులకు 'షూ'తో కూడా ప్రవేశం ఉండేది కాదు. ఆ పరిస్థితి ఇటీవల వరకు కొనసాగుతోంది.

భారతీయ వస్త్రధారణ అనాదియైనది

రామాయణంలోని అయోధ్యాకాండంలోని ఒక సన్నివేశం ఆకాలంలోని వస్త్రధారణను తెలుపుతుంది. రాజవంశీయులైన రాముడు మొదలైన వారు 'సూక్ష్మవస్త్రం'

(సన్నని వస్త్రాన్ని) ధరించేవారని తెలుస్తోంది. వనవాసదీక్షకు ప్రయాణమవుతూ వారు 'నార చీరలు' ధరించారని వాల్మీకి మహర్షి వర్ణించారు.

వనంలో నివసించే మునులు నారచీరలు ధరిస్తారని, సీతాదేవి సుందరమైన పట్టు వస్త్రాలను ధరించేదని దీన్ని బట్టి తెలుస్తోంది.

ప్రాచీనమైన చిత్రకారులు, శిల్పకారుల ద్వారా ఈ సత్యం పదిలపరచబడింది. ఆంగ్లేయులే వస్త్రధారణను నేర్పించారనటం సత్యదూరం!

విశాల భారతదేశంలో దుస్తుల చరిత్ర సింధు నాగరికతకు ముందు నుంచి ఉంది. హరప్పా యుగంలో క్రీ॥పూ॥ 9500 నాటికే పత్తిని పండించిన, ఉపయోగించిన తొలి ప్రదేశం భారతదేశం. పురాతన భారతీయ దుస్తుల అవశేషాలు, రాక్-కట్-శిల్పాలు, గుహలలోని చిత్రాలు ఇందుకు సాక్ష్యాలు, దేవాలయాలలో దేవీదేవతల శిల్పాలలో చీర, రవికలు, ధోతి, తలపాగాల వంటి సంప్రదాయ దుస్తులు, హారాలు, నగలు, వడ్డాణం మొదలైన అభరణాలు ధరించిన విగ్రహాలు కనిపిస్తాయి.

- మౌర్య రాజ వంశంకాలంలోనే (322-185 బి.సి) కుట్టిన స్త్రీల దుస్తులకు సంబంధించిన సాక్ష్యం మాతృదేవత విగ్రహం నుంచి లభ్యమైంది. గుప్తుల కాలంలో ధరించిన 'సైడ్ స్లిట్'లు నేటి చుడీదార్ - కుర్తాల పురాతన రూపం అనిపిస్తుంది.
- ఋగ్వేదంలో కూడా వస్త్రధారణకి సంబంధించిన ప్రస్తావన కనిపిస్తుంది. మేలిముసుగు, తలపాగా, పైదుస్తుల వర్ణనతోపాటు నీవి, వాద్రి, ఉపవాసన, కుంభ మొదలైన పేర్లతో లోదుస్తులు, మధ్యదుస్తుల వర్ణన ఉంది. తొమ్మిది గజాల చీరల వర్ణన ఉంది. యుద్ధవిద్యలు నేర్చుకొనే స్త్రీల వస్త్రధారణ, పూజా సమయంలో వస్త్రధారణకు సంబంధించిన అనేక తైలవర్ణచిత్రాలు, శిల్పాలు ఆధారంగా "భారతీయ వస్త్రధారణ" ఎంతో నాగరికత కలదిగా ఋజువు అవుతోంది. "భారతీయ వస్త్రధారణ శాస్త్రీయమైనది, మన దేశ వాతావరణానికి అనుకూలమైనది" అని స్వామి వివేకానంద ప్రశంసించారు.

పాశ్చాత్య పోకడల కారణంగా మారుతున్న వస్త్రధారణ మనిషిలోని మానసిక సున్నితత్వాన్ని కూడా దెబ్బతీస్తోంది అంటారు మనసిక వైద్యులు. చిరుగుబట్టలు కట్టే దౌర్భాగ్య ఫ్యాషన్లు కచ్చితంగా మనదేశ నాగరికతకు చెందినవి కావు! శాస్త్రీయమైన, నాగరికమైన వస్త్రధారణ భారతీయుల సొంతం!

- బ్రిటీష్ వారు రాక పూర్వం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతీయ ఉత్పత్తులు 23శాతం పైగా ఉంటే-వాళ్లు వెళ్లేపోయే సమయానికి అది 4 శాతానికి పడిపోయింది.
- అగ్గిపెట్టెలో సహితం పట్టే పట్టుచీరలు నేసే పనితనం ఉన్న చేనేత కార్మికుల వ్రేళ్లు తెగ నరికారు. చేనేత వృత్తిపై ఆధారపడిన వేలాది కుటుంబాలు వీధిన పడ్డాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది.
- 1795-1850 కాలంలో ఇంగ్లండు నుంచి భారత్‌కి వచ్చే వస్త్రాల దిగుమతులు 1300శాతం పెరిగాయి. 1858లో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన స్థానంలో బ్రిటీష్ రాణి పాలన వచ్చాక ఇవి మరింత పెరిగాయి. బ్రిటీష్‌వారి దగ్గర పనిచేసే భారతీయ అధికారులే కాదు కార్మికులు కూడా బ్రిటీష్ వస్త్రధారణను ఆనందంగా అనుకరించేవారు.
- జాతీయ దుస్తులు ధరించే వారిని సమాజంలోను, సినిమాల్లోను తక్కువగా చూపించటం బ్రిటీష్ కాలంలో ఎక్కువగా ఉండేవి. పంచె కట్టుకోవటం నామోషీగా భావించటం మనమెరిగినదే.
- "జాతీయ భావం గల కొన్ని ప్రాంతాలలో భారతీయ వేషధారణకు చాలా ప్రాముఖ్యం ఉండేది. ఇది స్వాతంత్ర్యానంతరం క్షీణిస్తూ వచ్చింది" అంటారు ప్రొ॥ఎస్.వి.శేషగిరిరావుగారు. వీరు 1960లో ఖర్గపూర్‌లో విద్యను అభ్యసించారు. "అక్కడ విద్యను బోధించే గురువులు, విద్యార్థులు కూడా పంచెలు కట్టుకొనేవారు. అప్పటివరకు ప్యాంటు ధారణ బెంగాలులో కనిపించేదే కాదు". "ప్యాంటు కట్టిన వాళ్లని 'అంగ్రేజీ మనిషి' అని హేళన చేసేవారు కూడా", అంటారాయన.
- 'స్వాతంత్ర్యం' వచ్చాక మరింత వేగంగా విదేశీయత, ఆంగ్ల విధేయత మనదేశంలో పెరిగిపోయాయి. దీనికి బీజాలు ఎప్పుడో నాటబడ్డాయి. అవి విషవృక్షాలై మన దేశీయతను దెబ్బతీస్తున్నాయి.
- భారతీయ వస్త్రధారణను మార్చటానికై విదేశీపాలకులు ఎన్నో కుతంత్రాలు పన్నారు. కాన్వెంటులద్వారా ఆంగ్లేయ వేషధారణ చిన్నతనంనుంచి నేర్పించబడింది. మోకాళ్లపైకి ధరించే స్కర్ట్ ఆడపిల్లల మనస్సుల్లోంచి సిగ్గును తొలగించింది (వస్త్రధారణపై కామెంట్ చేసిన వారిపై తిరగబడేందుకు ఓ

వర్గం కూడా తయారుగా ఉంది).

- కొన్ని కార్యాలయాలకు, క్లబ్బుల్లోనికి ఆంగ్లవేషధారణ ఉంటేనే ప్రవేశం. అనేక క్లబ్‌ల ముందు ఫలకాలలో బ్రిటిష్ వారు అహంకారంతో మనల్ని అవమానించే పద్ధతిలో 'కుక్కలకు, భారతీయులకు ప్రవేశం లేదు' అని రాసేవారు. (రాయల్ సిమ్లా క్లబ్ పేరిట నెట్‌లో మీరు ఆ ఫలకాన్ని చూడొచ్చు).
- ***2021లో ఢిల్లీలో 'అక్విలా' అనే రెస్టారెంట్‌లోకి ప్రవేశించేందుకు చీరకట్టిన ఓ యువతికి అనుమతి ఇవ్వకపోవటం – చిలికి చిలికి గాలివాన అయింది. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ 'అక్విలా'ను మూయించివేసారని వార్త. బ్రిటిష్ వారు మనదేశం వదిలి వెళ్లినా వదలని కాలనైజేషన్ మనస్థితికి ఉదాహరణ ఇది.***
- నూలు, జనుము, పట్టు వస్త్రాలు ప్రకృతిజన్యాలు. చేనేతను వదిలి 1941లో కనుగొన్న విదేశీ పాలియస్టర్ వస్త్రధారణ పట్ల వ్యామోహం చూపటంతో, చర్మసంబంధిత రోగాలు పెరిగాయని అంటారు వైద్యశాస్త్రజ్ఞులు.
- విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ (కాన్వొకేషన్) సందర్భంగా వేసుకొంటున్న గౌనులు బ్రిటిష్‌పాలన సమయంలో మొదలైనవే. స్వాతంత్ర్యం తర్వాత ఇంకా అదే పద్ధతి పాటించటం బానిస చిహ్నమే. (ఇప్పుడిప్పుడే వీటిని మార్చే ప్రయత్నం జరుగుతోంది.) తలపై తెల్లని తలపాగా, లేదా టోపీ మన వాతావరణానికి నప్పిన వస్త్రధారణ.
- ఆ మధ్య భాగ్యనగరంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో స్నాతకోత్సవం భారతీయ వేషధారణలో జరిగింది. వందలాది విద్యార్థులు పాల్గొన్నారు. కన్నుల పండుగగా జరిగిన ఈ కార్యక్రమంలో జస్టిస్ నరసింహారెడ్డిగారు (చాన్సలర్), వైస్ చాన్సలర్ అప్పారావుగారు పాల్గొన్నారు. ఈ దృశ్యం వామపక్ష వాదులకు కంటగింపు కావడం వారి వలసవాద మనస్తత్వానికి ఉదాహరణ. ఈ కమనీయ దృశ్యాన్ని యూట్యూబ్‌లో తిలకించవచ్చు.

చేనేత పరిశ్రమకు ఊతమిచ్చే వస్త్రాలను ధరించాలి.

దేవాలయాల్లో, పాఠశాలల్లో విదేశీ వస్త్రధారణను నియంత్రించాలి!

E

English is the Only Greatest Language in the World full of Wisdom

ప్రపంచ భాషలలో ఆంగ్లభాష గొప్పది!
అందులోనే జ్ఞానమంతా నిమిడి ఉంది

EFFECTS:

- Language is a vehicle of culture and colonial English culture became the standard through their language; large amount of literature available in our Indian languages has been orphaned because of a false inferiority complex.
- Learning and speaking English became respectable and a hallmark of status. Using Indian languages was considered a 'shame.'
- People especially, younger and new generations, were deprived of enjoying the nativity, beauty, and knowledge content of our regional Indian languages.
- Slavish mentality for English language was perpetrated among Indians.
- The pundits of Indian languages -Sanskrit, Telugu, Hindi etc. had become redundant.
- People started learning English in schools and colleges, effectively ruining their mother-tongue languages and consequently distancing themselves even from their parents.
- Macaulay's game plan of turning millions of Indians into a vast group of enslaved people became true.

AP convent punishes students for speaking in mother tongue

(board showing 'I never speak in Telugu')

FACTS:

- English is a relatively newly developed language derived from other languages.
- English is very weak in expressing many of the concepts like spiritual experiences and abstract ideas.
- Our Bharatiya languages are entirely scientific and phonetic, giving no room for confusion, whereas English follows conventional usage.
- Many countries like Germany, China, Japan do not use English and have made significant all-around progress, economic, cultural and governance.
- Vocabulary of Indian languages is far greater than English, for example, entire range of synonyms. Ref: Amarakosh.

English is the only greatest
language in the world with
full of wisdom

ప్రపంచ భాషలలో ఆంగ్లభాష గొప్పది! అందులోనే జ్ఞానమంతా నిమిడి ఉంది.

దేశీయ భాషలను మింగేస్తున్న ఆంగ్ల పెనుభూతం

"బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పొగుడుతూ ఆర్థర్ స్టాన్లీ, టెన్నిసన్ వంటి రచయితలు వ్రాసిన ఆంగ్లేయ దేశభక్తి పద్యాలు భారతీయ మెదళ్లలోకి చొప్పించటానికి ఆంగ్లవిద్య పనికివచ్చింది". (భారతీయ ప్రజలకై విద్య (On the education of the People of India) - చార్లెస్ ట్రెవిల్యాన్ (1838)).

"ఇంగ్లీషు సాహిత్యం వ్యాపింపచేయటానికి ఇంగ్లీషు మాధ్యమ చదువును భారతదేశంలో ప్రవేశపెట్టడం వెనుక ఏ విధమైన శాస్త్రీయత కానరాదు. యూరప్‌దేశాల విజ్ఞానంముందు దేశీయవిద్యలన్నీ తక్కువని చూపే పక్షపాతబుద్ధి ఇందులో కనిపిస్తుంది." అంటారు చార్లెస్ ట్రెవిల్యాన్.

'స్వతంత్ర్య భారతం' ఆవిర్భవించి 75 సంవత్సరాలు గిర్రున తిరిగినప్పటికీ స్వభాషనుగాని, స్వభూషనుగాని (వస్త్రధారణ) ఇప్పటికీ పునరుద్ధరించుకోలేకపోతున్నాం.

ఇన్నేళ్లయినా ఈ రోజుకీ మెకాలేను, మాక్స్‌ముల్లర్‌లను విమర్శించని విద్వత్సభ ఉండదంటే అతిశయోక్తి కాదు. ఎవడీ మెకాలే? ఎవడీ మాక్స్‌ముల్లర్? నేటి పాలకులను వదిలి వీళ్లని విమర్శించటం ఎందుకు?

1830లో ఆంగ్లవిద్యను మనదేశంలోకి ప్రవేశపెట్టి, మన చరిత్రను పూర్తిగా వక్రీకరింపజేసి పాఠశాలల్లో, కళాశాలల్లో తప్పుడు పాఠాలను ప్రవేశపెట్టినవాడు మెకాలే.

వారిది ఒక్కటే లక్ష్యం- భారతదేశ ఆత్మకు విఘాతం కలిగించటం!

మాక్స్‌ముల్లర్ తన భార్యకి రాసిన ఉత్తరంలో (9.12.1866) **"వేదాలను ఆంగ్ల భాషలోకి అనువదించే పని నేను చేపట్టాను. ఇండియా భవిష్యత్తుపై దీని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. వేల సంవత్సరాల భారతదేశ చరిత్రకి, నమ్మకాలకి ఆధారమైన వేదాలను తుడిచిపెట్టేపని ఈ అనువాదం ద్వారా జరుగుతుంది"** అంటాడు.

"భారతీయ సాహిత్యం అంతా కలిసి మా యూరోపియన్ గ్రంథాలయంలో ఓ అలమారులోని ఒక అరలో ఉన్న దానితో సరిపోతుంది" అంటాడు అజ్ఞానంతో మెకాలే. దీనినిబట్టి అతనికి భారతీయ సాహిత్యంపై ఉన్న అవగాహన అర్థం అవుతోంది.

ఈస్ట్ ఇండియా కంపెనీ, ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ ప్రభుత్వాలు తెచ్చిన 'సంస్కరణలు' కారణంగా మనదేశ పాఠశాలల్లో ఆయుర్వేదం, సంస్కృతభాష వంటి దేశీయవిద్యల బోధన ఆపి వేయబడింది. (నిషేధింపబడింది కూడా).

దేశభాషలలో బోధనాస్థానంలో ఆంగ్లం వచ్చింది.

చర్చి దుష్ప్రచారం వల్ల, ఇంగ్లీషు చదువులు చదివిన భారతీయులు సహితం వేద వాఙ్మయంపై ధిక్కారణ ధోరణి అలవరచుకొన్నారు. "అన్నీ వేదాలలోనే ఉన్నాయిష?" అని వెక్కిరించే కుహనా మేధావులకు అప్పుడూ, ఇప్పుడూ లోటులేదు.

క్రైస్తవమత వీరాభిమాని శ్రీబోడన్ స్థాపించిన ఓ ఆర్థిక పరిపుష్టిగల 'బోడన్ ట్రస్ట్' అనే సంస్థ ఆంగ్లేయులకు సంస్కృత అధ్యయనం చేయుటానికి పురికొల్పింది.

ఈ సంస్థ ద్వారా ధన సహాయం పొందిన మాక్స్‌ముల్లర్ మన పురాణాలను, ఇతర గ్రంథాలను ఓ స్వార్థపూరిత లక్ష్యంతో అనువదించాడు. ఇంగ్లాండులో స్థిరపడ్డాక వేద విద్యలో ఇతడు డాక్టరేటు సంపాదించాడు.

ఏ భారతీయ భాషతో ప్రవేశంలేని, ఎప్పుడూ భారతదేశం సందర్శించని మాక్స్‌ముల్లర్ 27.11.1894లో తన కొడుక్కి రాసిన లేఖలో బైబిల్‌ను ప్రస్తుతిస్తూ 'అలాంటి గ్రంథం ప్రపంచంలోనే లేదు' అంటాడు. వేదాన్ని, సంస్కృత భాషను తక్కువచేసి మాట్లాడాడు. భారతీయ సాహిత్యం అంతా అనైతికం, కల్మషంతో

రాజ్యాంగం- అధికార భాష

ప్రపంచంలో నూరుపైగా దేశాల్లో తలదాచుకొని తమకంటూ ఓ దేశాన్ని ఏర్పాటు చేసుకొన్నది ఒక జాతి. 'మాతృభాష' అయిన 'హిబ్రూ'ని తెలిసిన వారు వ్రేళ్లమీద లెక్కించ తగిన వారున్నా రాజీపడిన ప్రభుత్వం అందరూ "ఆత్మాభిమానం" ఉన్నవారే కావటం వల్ల ఆ దేశస్థులు తమ భాష 'హిబ్రూ'కు పట్టంగట్టుకొన్నారు-వారే ఇజ్రాయిల్ దేశస్థులు.

పోరాడి సాధించిన స్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్న యోధులు- ఆ యూదులు. అందుకు భిన్నంగా మనదేశం! ఇరుదేశాలు ఇంచుమించు ఒకేసారి పరాయిపాలన నుంచి విముక్తి పొందాయి. కానీ ఎవరో ఆంగ్లేయ రచయిత చెప్పినట్లు India's freedom is a bargained freedom! బేరమాడి సాధించుకొన్న స్వాతంత్ర్యం మనది.

రాజ్యాంగ నిర్మాత డా॥ అంబేడ్కర్ సంస్కృత భాషని అనుసంధాన భాషగా ఉండాలని కోరుకున్నారు. కానీ వారి అభీష్టం నెరవేరలేదు. తల్లి సంస్కృతానికో, హిందీకో, ఇతర భారతీయ భాషలకో దక్కాల్సిన గౌరవం పరాయిభాషకి దక్కింది. "I am the last English Prime minister" అన్నాడు అప్పటి ప్రధాని నెహ్రూ! అతని కోర్కె మేరకు ఇంగ్లీషు ఈ దేశంలో వేళ్లూనుకొంది. విభజించి-పాలించే రణనీతితో బ్రిటిష్ కదిపిన పావుల పుణ్యాన 'మద్రాసు' రాష్ట్రం వారు హిందీకి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఇప్పటికీ ఉద్యమాలకి 'భయపడి' కేంద్రం ఇంగ్లీషుకి పెద్దపీట వేస్తూనే ఉంది.

343 నుంచి 351 అధికరణాలు అధికారభాషకు సంబంధించినవే. హిందీని అమాంతం రాజ్యాంగంలో అధికారభాషగా మలచటం అసాధ్యమని మన నాయకులు భావించారు. అందుకని 15 సంవత్సరాల కాలవ్యవధిని కేటాయించారు (1965 జనవరి 26 వరకు). అలాగే ఇంగ్లీషును కూడా సమాంతరంగా కొన్నాళ్లు కొనసాగించాలని నిర్దేశించారు ఆనాటి కాంగ్రెస్ పాలకులు.

1955లో బి.జి. ఖేర్ అధ్యక్షతన 'అధికారభాషా సంఘం' ఏర్పడింది. వారు తయారుచేసిన నివేదిక 'పార్లమెంటు కమిటీ' పరిశీలించి ప్రధాన సిఫార్సులను చేసింది. దాని పరిణామం వల్లనే 'ఇంగ్లీషు' మన నెత్తిన ఎక్కింది.

"కేంద్ర ప్రభుత్వ వ్యవహారాలకు సంబంధించి భారతీయ భాష (హిందీ)ను వినియోగించుకోవలసిన అవసరం ఉంది. అయితే దానికి కచ్చితమైన గడువు విధించనక్కరలేదు" అని ఆ కమిషన్ తేల్చింది. 1965 జనవరి 26 గడువు తేదీ దగ్గరకు వస్తూండటంతో తమిళనాడులో 'హిందీ వ్యతిరేక' ఉద్యమం ఊపందుకొంది. ఆత్మాహుతులు, ప్రభుత్వ ఆస్తుల ధ్వంసం, పోలీసు కాల్పులతో రాష్ట్రం అట్టుడికింది.

అందువల్ల ప్రభుత్వం రాజీపడింది. "ప్రస్తుతానికి ఇంగ్లీషు వాడకంపై ఎలాంటి పరిమితులు విధించకూడదు". 1965 తర్వాత కూడా "అవసరమైనంత కాలం పార్లమెంటు నిర్దేశించిన కార్యకలాపాలకు ఇంగ్లీషును వినియోగించుకోవచ్చు" అని పేర్కొనటంవల్ల పరభాష మనదేశంలో వేళ్లూనుకొంది.

200 సంవత్సరాల బానిసత్వ లక్షణాలు

రాజ్యాంగంలోని 343వ అధికరణానికి అనుగుణంగా అధికార భాషా చట్టాన్ని తీసుకువచ్చారు. ఈ చట్టం కల్పించిన సదుపాయం ప్రకారం 15 సంవత్సరాల గడువు పూర్తయిన తర్వాత హిందీతోపాటు ఇంగ్లీషును కూడా అధికార వ్యవహారాలన్నింటికీ వినియోగించుకోవచ్చు. 345వ అధికరణం ప్రకారం రాష్ట్రాలలో కూడా ఇంగ్లీషు వాడకంపై వెసులుబాటు కల్గిస్తుంది.

347వ అధికరణ ప్రకారం సుప్రీంకోర్టులోనూ, హైకోర్టులోనూ వ్యవహారాలు, తీర్పులు, పార్లమెంటు, చట్టసభల చట్టాలు, రాష్ట్రపతి లేదా గవర్నర్లు జారీచేసే ఆర్డినెన్సులు, ప్రభుత్వ ఉత్తర్వులు, నిబంధనలు, నియమాలు ఇంగ్లీషులో ఉండాలి. 348 అధికరణ కూడా ఆంగ్లభాషను సమర్థించేదిగానే ఉంది. దీని ప్రకారం కోర్టు తీర్పులు, డిగ్రీలు, ఉత్తర్వులు పార్లమెంటు చట్టం చేసేంతవరకు ఇంగ్లీషులోనే కొనసాగాలి అని వ్రాసుకున్నారు.

హిందీని అధికారభాషగా చేయాలని సంకల్పం రాజ్యాంగానికి నిజంగా ఉందా?

రాజ్యాంగ ప్రతి 1987 సంవత్సరం దాకా హిందీలోనే లేదు. ఈ ప్రతిని అధికారికంగా హిందీలోకి అనువదించి 58వ రాజ్యాంగ సవరణ ద్వారా 394ఎ అధికరణను చేర్చారు. ఇది రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఆంగ్లవ్యామోహం. ఇది రాను రాను పెరిగిపోయి, మన భాషల పెరుగుదలకు అడ్డంకిగా నిలిచింది. దేశభక్తుల వేదన అరణ్య రోదనగా మిగులుతోంది. ✿

> "బ్రిటిష్ క్రైస్తవం ప్రవేశపెట్టిన విద్యావిధానం విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నాశనం చేయటమే కాదు. ఆత్మగౌరవాన్ని కూడా దెబ్బతీసింది".
> పిల్లలు స్కూల్లోకి ప్రవేశించగానే, వాళ్లు నేర్చుకొనే తొలి మాట–'మా నాన్న మూర్ఖుడు'. రెండవ మాట 'మా తాత ఉన్మాది; మూడవ విషయం - 'మా ఉపాధ్యాయులు కపటులు', 'నాలుగవ విషయం–భారతీయ వాఙ్మయం అంతా అబద్ధాల పుట్ట'. యవ్వనం వచ్చేవేళకి వాళ్లు శక్తిలేని వాళ్లై, ఎముకలు లేనివాళ్లై, మాంసపు ముద్దగా మిగులుతారు.
>
> – స్వామి వివేకానంద

కూడినదని ప్రచారం చేసిన బ్రిటిష్ వలసవాదులు తమదైన సాహిత్యాన్ని ప్రచారం చేసుకొన్నారు.

- బ్రిటిష్ వారికి ఊడిగం చేయటమే గౌరవంగా భావించే మనస్తత్వం కలిగి ఉండటంవల్ల కొందరు భారతీయుల మేధస్సు ఆనాటి ఆంగ్ల పాలకులకు బాగా పనికి వచ్చింది.
- వారి పనులు చూసి పెట్టేందుకు ఉద్దేశించిన గుమాస్తాలను తయారు చేసుకొనే విద్యా విధానం నేటికీ కొనసాగుతోంది.
- క్రైస్తవ మత సంస్కృతి వ్యాప్తి లక్ష్యంగా ఆంగ్ల మాధ్యమ పాఠశాలలు ఊరూరా స్థాపించబడ్డాయి. స్కూళ్లలో మాతృభాషలో మాట్లాడిన వారికి అవమానాలు, జరిమానాలు విధించబడ్డాయి. "మాతృభాషలో మాట్లాడేవారిని గుర్తించి శిక్షించేందుకు క్లాసులో ఒక లీడర్‌ను ఏర్పాటు చేయడం వల్ల భయం భయంగా పిల్లలు పాఠశాలల్లో జీవిస్తున్నారు. దీనివల్ల వారిలో ఆత్మన్యూనత పెరిగి, సృజనాత్మక నశిస్తోంది" అంటారు మానసిక వైద్యులు.
- క్రైస్తవ పాఠశాలల్లో చదివే అమ్మాయిలకు సంస్కృతికి, సంప్రదాయానికి చిహ్నాలైన బొట్టు, కాటుక నిషేధింపబడ్డాయి. (ఇప్పటికీ కొన్ని క్రైస్తవ పాఠశాలలో ఈ అవమానాలు కొనసాగుతున్నప్పటికీ హిందువులు వాళ్ల పిల్లలను ఆ పాఠశాలలకు పంపడం మాత్రం మానకపోవడం శోచనీయం.)
- చేనేతవంటి కళాత్మకమైన వృత్తి కార్మికులు, ఆర్థికంగా సమస్యలు ఎదుర్కొంటున్న

థామస్ బాబింగ్టన్ మెకాలే

మెకాలే 1800 సంవత్సరంలో జన్మించాడు. తన తాతల ద్వారా, తండ్రి ద్వారా, తను పెరిగిన వాతావరణం ద్వారా 'మతమూఢత్వం' చిన్నతనం నుంచి అలవడింది. Leeds అనే ప్రాంతానికి ప్రతినిధిగా రాజకీయ రంగప్రవేశం చేశాడు.

1833లో ఇతన్ని భారతదేశానికి - ఒక ప్రత్యేకమైన పదవిని సృష్టించి పంపారు (Fourth member of the supreme Council for India - Law member). చాలా పెద్ద మొత్తంలో అతని జీతం ఉండేది (10,000 పౌండ్లు). మెకాలే 10-6-1934న భారతదేశంలో కాలు పెట్టాడు. ఇక్కడ ఆర్నెల్లు తిరిగి భారతదేశ ఆత్మను పరిశోధించాడు. మూలాలను పసిగట్టాడు. 1935 ఫిబ్రవరిలో బ్రిటిష్ పాలిత భాగాలలో ఉన్న అన్ని పాఠశాలల్లోనూ ఇంగ్లీషు మాధ్యమ విద్యను బోధించాలని తన ప్రతిపాదనను తన ప్రభువులకు విన్నవించాడు. "నా ఈ ప్రతిపాదనలను అంగీకరించకుంటే, నా పదవికి రాజీనామా చేసి నేను భారత్ వదిలిపోతాను" అని బెదిరించాడు కూడా. వెంటనే 1935 మార్చిలో ఆయన కోరిక తీరింది. భారతీయుల నెత్తిన ఆంగ్లభాష కూర్చోపెట్టబడింది. కులీన కుటుంబాలలో పుట్టిన వారిని సహితం క్రైస్తవులుగా మార్చటమే "ఇంగ్లీషు మాధ్యమ పాఠశాలల లక్ష్యం" అంటూ తన మనస్సులో మాటను బయటపెట్టాడు.

12-10-1836న తన తండ్రికి వ్రాసిన లేఖను యథాతథంగా గమనిస్తే మెకాలే పన్నాగం అర్థమవుతుంది.

"ఇండియాలో ఇంగ్లీషు పాఠశాలలు వృద్ధి చెందుతున్నాయి. విద్యా విషయంలో మన పథకాలు కనక పారితే ఇండియాలో ఒక్క విగ్రహారాధకుడు కూడా మిగలడు". తను ప్రవేశపెట్టిన విద్యావిధాన లక్ష్యాన్ని వివరిస్తూ మెకాలే **"రంగులో, రక్తంలో మాత్రమే భారతీయులుగాను, అభిప్రాయాల్లో, అభిరుచుల్లో ఆంగ్లేయులుగానూ ఉండే తరాన్ని తయారు చేస్తాను"** అన్నాడు.

(అతడు పోయినా వారి మానస పుత్రులు రక్తబీజుల్లా అవతరిస్తూనే ఉన్నారు. అతని 'పని'ని కొనసాగిస్తున్నారు.)

MAX MULLER

H. H. Wilson (1786 - 1860) had gone to Calcutta only as a member of the medical profession in 1808 and stayed upto 1832. During his stay, he took up Sanskrit studies probably in view that this would help in understanding and even distorting the Hindu scriptures composed in Sanskrit and for the prosylitisation of the Hindus.

Why did East India Company (EIC) hire Max muller? (1823-1900)

When Max muller, in 1847, was studying under Eugene Burnouf who repeatedly impressed upon the young, needy and ambitious Muller the great importance of translating the Rig Veda: as Bournouf knew that the British were in search of a man who could translate Rig Veda as per their plans and policies. Bournouf recommended Max Muller's name for this purpose to H. H. Wilson. (Encyclopedia Britannica Vol. XVII, pp. 927-28)

Clifford honestly accepts that the purpose of the Mission schools is to convert Hindu boys and girls to Christianity, thus: "Every Christian missionary will claim that the mission school in India has definite purpose. He may be specific and say that the function of mission school in India is to lead boys and girls to Jesus Christ." (Christianity in a Changing India, P. 147)

It was T.B. Macaulay, who before landing in India in 1834, emphasised in British Parliament on the importance and efficacy of English as a medium of instruction in India n schools as a sure means of degrading, debasing and degenerating religion and culture of the Hindus. It was Macaulay who forced and motivated Max Muller to adopt the policy of degenerating and distorting the Hindu scriptures through his translations.

About Dec. 1855 meeting of Max Muller with Macaulay in Albany, Bharti writes thus :

"Macaulay first pretended to discuss with Max Muller the new regulations for Indian Civil Service, so far as they related to the teaching of Oriental subjects and languages". Max Muller who still suffered for his youthful zeal and carried at least within his heart a genuine love for Sanskrit had gone to meet Macaulay enthusiastically prepared and fully armed with all the arguments that he could command to plead the case for Oriental languages. But little did he realize that in Macaulay, he was going to face a mullish Christian and a rabid enemy of Oriental languages and literature. Nor perhaps was he sufficiently conscious of the historical fact, and its Christian background, that it was Macaulay who had imposed on the Indian people English language with the covert purpose of language being used as a vehicle for converting people to Christianity." (MMLM, p.35).

"India was much ripe for Christianity than Rome or Greece were at the time of St. Paul. The rotten tree has for some time had artifical support, because its fall would have been inconvenient for the government. But if the Englishmen come to see that the tree must fall, sooner or later, then the thing is done, and he will mind no sacrifice either of blood or of land. For the good of this struggle I should like to lay down my life, or at least to lend my hand to bring about this struggle.

I hope I shall finish that work, and I feel convinced, that this edition of my translation of the Vedas will hereafter tell to a great extent about the fate of India, and on the growth of millions of souls in that country. It is the root of their religion, and to show them what that root is, I feel sure, is the only way of uprooting all that has sprung up from it during the last three thousand years" (LLMM, Vol. I, p. 328).

> **ఇంగ్లీషు** కూడా సంస్కృతం నుండి శబ్దాల్ని స్వీకరించింది. ఆక్స్‌ఫర్డు ఇంగ్లీషు నిఘంటువులో శబ్దాల వ్యుత్పత్తిని తెలుపుతూ ఎన్నో శబ్దాలకు మూలం సంస్కృతమని వారే సూచించారు.
> **ఉదాహరణ :** Night ఉత్పత్తికి సంస్కృతంలోని 'నక్త'. నీలోత్పల అనే శబ్దం నుంచి 'నీలోఫర్' వచ్చింది. పితృశబ్దాన్నుంచి ఫాదర్, మాతృ శబ్దాన్నుంచి మదర్..
> **- స్వామి వివేకానంద**

వేద కుటుంబాలలోనివారు తమ తరువాత తరాన్ని పరంపరాగత విద్యకు దూరం చేశారు.

- ఇంగ్లీషుభాష నేర్చుకోవటం ఓ గౌరవ చిహ్నంగా మారింది.
- స్వాతంత్ర్యానికి పూర్వం ఆంగ్ల విద్యనభ్యసించిన వారికే సన్మానాలు, ఓటు హక్కు, గజారోహణ సన్మానాలు, ఉద్యోగాలు ఇచ్చేవారట. ఈ విధంగా 'ఆంగ్లమోజు'కి బీజాలు పడ్డాయి.
- స్థానిక భాష, మాతృభాష ఉపయోగించటం 'సిగ్గుచేటు' వ్యవహారంగా భావింపబడింది. వివిధ శాస్త్రాలలో నిష్ణాతుడైనప్పటికీ, ఇంగ్లీషు మాట్లాడలేకపోతే 'చదువురాని' వాడికింద లెక్క
- గ్రహణాలను, సూర్యోదయ-సూర్యాస్తమయాలను లెక్కలు కట్టి చెప్పే మహా శాస్త్రవేత్త, ఓ పంచాంగకర్త ఆంగ్లం రాకుంటే పనికిరానివాడి క్రిందలెక్క ఫలితంగా, సంస్కృతంలో నిక్షిప్తమైన అపార విజ్ఞానం భావితరాలకు దూరమైపోతుంది.

కానీ, సత్యమేమంటే...

అంగ్లభాషను ఉపయోగించని అనేకదేశాలు ఆర్థికంగా, పాలనాపరంగా, సాంస్కృతికంగా, వాస్తవంగా ఎంతో అభివృద్ధిని సాధించాయి. (ఉదా॥ జర్మనీ, రష్యా, జపాన్, చైనా, ఫ్రాన్స్, మొ॥)

సంస్కృతం, ప్రాకృతం వంటి పురాతన భాషలతో పోలిస్తే 'ఇంగ్లీషు' చాలా క్రొత్తది. అశాస్త్రీయమైనది, అసంపూర్ణమైనది. దేశీయ భాషలలోని పారిభాషిక పదాలు ఇంగ్లీషులోకి మార్చలేం. (**ఉదా॥** పుణ్యం, ధర్మం...)

ప్రాదేశిక భాషలలో నిర్మించబడ్డ కొన్ని వేల సంవత్సరాల అనుభవం, విజ్ఞానం, అర్థం చేసుకోలేని తరాలు నిర్మాణం అవుతున్నాయి.

మాతృభాషలో చదువుకోవటంలో ఉన్న శాస్త్రీయతను ఎందరో పరిశోధకులు చెప్తున్నప్పటికీ ప్రభుత్వాలు పెడచెవిన పెట్టుతున్నాయి. తల్లిదండ్రులు సరేసరి.

ప్రాథమిక తరగతులలో విద్యాబోధన మాతృభాషలో జరగాలని ప్రతిపాదించిన నూతన విద్యావిధానం 2020ను కొందరు మెకాలే మానసిక మానసపుత్రులు వ్యతిరేకిస్తున్నారు. "పాఠశాలల్లో ఇంగ్లీషు ప్రాధాన్యమును తగ్గించాలన్న కొత్త విద్యా విధాన ప్రతిపాదన ప్రగతికి ఆటంకం కలిగిస్తుంది" అని వారి వాదన. అది ప్రజలను తప్పుదారి పట్టించడమే. మాతృభాషలో విద్యను ప్రాథమిక తరగతులలో నేర్పమనే ప్రతిపాదన ద్వారా దేశీయభాషలను రక్షించడమే... కానీ ఇంగ్లీష్‌ని వదలమని చెప్పలేదు.

మాతృభాష చదవలేని తరం తయారైతే ఇంతవరకు మనం నిర్మించుకున్న సాహిత్య సౌధం కూలిపోదా?

మాతృభాషలో నిర్మించుకున్న పుస్తకాలు నశించవా?

దేశీయభాషలు అంతరించవా? ఆలోచించండి!!

ఆంగ్లవ్యామోహం వల్ల, తల్లిభాషకు దూరమవుతోన్న వారి సంఖ్య ఏటేటా పెరుగుతోంది. తమ పిల్లలు ఆంగ్లంలో మాట్లాడటం పరువుగా, గర్వంగా భావించటం ఎక్కువైంది. ఉదా॥ మమ్మి, డాడీ, అంకుల్ పిలుపులు. పుట్టినరోజు పండుగల నిర్వహణలో 'ఆంగ్ల సంస్కృతి' ప్రవేశం స్వాతంత్ర్యానికి అర్థం లేకుండా చేస్తోంది. పంచభక్ష్య పరమాన్నాలు వదిలి... బ్రెడ్‌ముక్కను తింటున్నామా?

ప్రాథమిక శిక్షణ 'మాతృభాష'లో బోధించి, మాతృభాషను చదవటం, వ్రాయటం తెలిసే తరాన్ని తయారు చేయాలి!

"ప్రగతిపథాం నహి విచలేమ - పరంపరాం సంరక్షేమ"

(ప్రగతిపథంలోనే సాగుతూ- మన పరంపరను రక్షించుకుందాం!)

F

Food Habits of Indians Not Wholesome - Indian Agriculture Methods are also Outdated

భారతీయుల ఆహారపు అలవాట్లలో
పౌష్టికత లోపించినది.
వారి వ్యవసాయక పద్ధతులు కాలం చెల్లినవి.

EFFECTS:

- Western cuisine is not well-developed, but their influence dumped junk food on the people of our country.
- Many fermented foods such as bread, aerated drinks, etc., which are unsuitable for Indian conditions causing ill-health, became part of Indians' food habits.
- People are deprived of varieties of our native cuisine, and high-nutrient content foods of our country.
- Change in food culture has systematically and deliberately reduced people to become weak and impotent.
- Health, Immunity and resistance to diseases have decreased and hospital visits have increased due to change in food habits.

FACTS:

- Our food habits were suitable to various seasons, regions, occasions and health requirements.
- The variety of foods we intake help our immune system. Indians also have the habit of consuming fruits and vegetables available in their respective regions.
- Since times immemorial, Indians have been exporting a variety of spices and food grains to the rest of the world.
- Varieties of delicious Indian cuisines with considerable regional variations continue to be a great attraction to people worldwide.
- Indians were known to work tirelessly from dawn to dusk, this indicates their sound physical stamina, fitness and well-being.
- Our soldiers were always well-known to the world for their heroism, valour, fighting skills, sturdiness and tenacity despite taking vegetarian food.

Food habits of Indians not wholesome-their agriculture methods are also out-dated.

భారతీయుల ఆహారపు అలవాట్లలో పౌష్టికత లోపించినది. వారి వ్యవసాయక పద్ధతులు కాలం చెల్లినవి

ప్రపంచదేశాలకు అన్నపూర్ణ మన భూమాత

ఆహారపు అలవాట్లలో ప్రకృతి భద్రతను దృష్టిలో ఉంచుకొనే దేశం ప్రపంచంలో ఏదైనా ఉందంటే అది భారతదేశం మాత్రమే. 140 కోట్ల ప్రజలకు సరిపడా అన్నం ప్రసాదించే భూమి భారతీయులకు తల్లి. జీవ జంతువులన్నీ దైవాంశలుగా భావించే మనస్తత్వం భారతీయులది. కొన్ని దేశస్థులవలె కనిపించిన జీవ జంతువులను భోంచేసే సంస్కృతి భారతదేశంలో లేదు. మాంసాహారులైన వారైనప్పటికీ.. 'ఈ రోజు ఫలానావారం నాన్-వెజ్ తినం' అనేవారు అధికంగా ఉన్న దేశం మన పవిత్ర భారతదేశం.

జంతువును నొప్పి తెలియకుండా నమ్మిన దేవతకు 'బలి' ఇచ్చి ప్రసాదంగా స్వీకరించే సంస్కృతి కల దేశం మనది. అందుకే మనకన్నా విస్తీర్ణంలో పెద్ద దేశాలకన్నా ఎక్కువ సంఖ్యలో జీవ జంతువులు మనదేశంలో ఉండటానికి ఈ 'సెంటిమెంట్' కారణం- అది పోయిననాడు 'సృష్టిలో జీవ వైవిధ్యం' దెబ్బతింటుంది.

ఏ దేశసంస్కృతైనా తెలియాలంటే ఆ దేశ పుస్తకాలను తిరగేస్తే చాలు. సమకాలీన సమాజాన్ని రచయితలు వారి రచనలలో ప్రతిబింబిస్తారు. అటువంటి ఉదంతం డిగ్రీలో పాఠంగా ఉండేది (ఏ సందేశం ఇవ్వాలని ఆ పాఠం పెట్టారో దేవునికి ఎరుక). ఆ పాఠం పేరు 'ది రోస్ట్ పిగ్' అనేది.

పచ్చి మాంసం మాత్రమే తినటం తెల్సిన పాశ్చాత్యుల నాగరికతలో 'పందుకుని'

భారతదేశం గర్వించదగిన ప్రసిద్ధ మల్ల యోధుడు కీ॥శే॥కోడి రామ్మూర్తి గారు ఇలా అన్నారు. "బియ్యపు అన్నం, శాకాహారం తింటున్నా భారతీయులు- శక్తిలో ఏ దేశంలోని బలాఢ్యులతోనూ ఎంతమాత్రం తీసిపోరనీ, బుద్ధి బలంలోనే కాదు, దేహబలంలో కూడా భారతీయులు ఎవరి కన్నా తక్కువ కారనీ, తెలియజేయటం కోసం నేను విదేశాలకు వెళుతున్నాను".

తినే ఆచారం నేర్పిన కథ. ప్రమాదవశాత్తు ఇల్లు అంటుకొని, అందులో పందిపిల్లలు కాలిపోవటం, దాన్ని అనుకోకుండా రుచి చూసిన వ్యక్తి 'కాల్చి తింటే రుచిగా ఉంటుంది' అని కనిపెట్టిన విచిత్రకథ అది. అటువంటి అనాగరిక పాశ్చాత్యులు వర్తకులుగా 1608 ఆగస్టు 24న మనదేశంలో కాలుపెట్టారు.

ఇక్కడున్న రకరకాల ఆహార పదార్థాలు, జొన్నలు, కొర్రలు, సజ్జలు, వరి, గోధుమలు-ప్రసిద్ధి అయిన నవధాన్యాలను చూసి ఆశ్చర్యపడ్డారు. పచ్చిమాంసం తినటం తప్ప శాకాహారం అంటే తెలియనివారు మనకు తినటంపై పాఠాలు నేర్పడం. పౌష్టికాహారం తినటం లేదని జాలిపడటం విచిత్రమే. వివిధ ప్రాంతాల్లో ఉన్న వాతావరణానికి అనుకూలమైన ఆహారపు అలవాట్లు, అక్కడ పండే పంటలు మన విశాల దేశంలో ఉండేవి. అవి కనుమరుగయ్యాయి.

ఇక్కడి ఆహార ధాన్యాల విత్తనాల్ని పట్టుకుపోయారు. ఒంగోలు వంటి మంచి జాతి పశువులను తరలించుకుపోయారు. దేశీయమైన విత్తనం నశించింది. సత్తువ లేని రకాల ధాన్యాలు, విత్తనంలేని ఫలాలు ప్రచారంలోకి వచ్చాయి. పంటల విషయంలో విదేశీయుల అదుపులోకి వెళ్లిపోయాం.

దంపుడు బియ్యం అనాగరికం అని మనస్సులు మార్చారు. మిల్లులో పట్టిన తెల్ల బియ్యం నాగరికంగా మార్చారు. తెల్లబియ్యంలో 'విటమిన్-బి' లేదు. పంటల మీద క్రిమి సంహార మందులు వాడుతున్నారు. అనారోగ్యం కొని తెచ్చుకొంటున్నాం.

ధాన్యాలు, పళ్లు, కూరగాయలు తిని, మన పూర్వీకులు దారుఢ్యంగా ఉండటం, ప్రొద్దుటి నుంచి, సాయంత్రం వరకు అలసట లేకుండా పనిచేసుకోవటం మనకు తెలిసిందే. భారతీయ సైన్యం అనాది నుంచి శారీరక శక్తికీ, వీరత్వానికీ నిదర్శనంగా నిలిచారు. భక్ష్య, భోజ్య, లేహ్య, చోష్య పానీయాదులలో వివిధ రకాల ఆహార పదార్థాలు మన పురాణాలలో వర్ణించడాన్ని బట్టి ఆహార విషయంలో మనం ఎంత ముందున్నామో తెలుసుకోవచ్చు.

అన్నపూర్ణ అయిన మన భారతదేశంలో విదేశీ పాలన ఫలితంగా అన్నానికి

ఈ తరం మరచిపోయిన మన పూర్వీకుల ఆరోగ్య రహస్యం 'చద్ది అన్నము'

'చద్ది అన్నము' అంటే రాత్రి మిగిలిపోయిన అన్నంలో గంజి లేదా మజ్జిగ, ఉప్పు కలిపి ఒక కుండలో ఉంచుతారు. కొంతమంది అన్నంలోనే పాలు పోసి తోడుపెడతారు. అది మరునాడు ఉదయానికి పులిసి అమృతమయమవుతుంది. కొన్ని ప్రాంతాల్లో దీనిని 'తరవాణి అన్నం' అని కూడా పిలుస్తారు. అమెరికన్ న్యూటిషన్ అసోసియేషన్ వాళ్లు దీనిపై పరిశోధన చేసారు.

ఈ అన్నంలో ఐరన్, పోటాషియం, కాల్షియం వంటి పోషక విలువలు పుష్కలంగా ఉన్నాయి. బి.పి. మరియు హైపర్‌టెన్షన్ వంటి తీవ్రరోగాలు నియంత్రించి అదుపులో ఉంచుతుంది. పీచు అధికంగా ఉండడం వలన మలబద్ధకం తొలగిపోతుంది. శరీరం తేలికగా, ఆరోగ్యంగా, తేజోవంతంగా ఉంటుంది. శరీరంలో వేడిని తొలగించి చలువ చేస్తుంది. చాలా అరుదైన బి.6 మరియు బి.12 విటమిన్లు శరీరానికి అందిస్తుంది. 12 గంటలపాటు పులిసిన చద్ది అన్నం 2073% అధిక ఐరన్ పెరుగుదలను కలిగి ఉంటుంది. అంటే 100 గ్రాముల అన్నం 3.4 మిల్లీ గ్రాముల పోషక స్థాయి నుంచి మరుసటి ఉదయానికి 73.91 మిల్లీ గ్రాములకు చేరుకుంటుంది. వ్యాధికారకమైన బాక్టీరియాను తొలగిస్తుంది. శరీరానికి కావలసిన వ్యాధి నిరోధక శక్తిని ఇస్తుంది. 1952లో భారతదేశం నుండి మిస్టర్ యూనివర్స్ పోటీలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచిన మనోహర్ ఇచ్ ప్రతిరోజూ చద్దన్నం తినేవారు. ఆయన 104 సంవత్సరాల వయస్సులో 2016వ సంవత్సరంలో మరణించారు.

లోటు ఏర్పడింది. 1765 నుంచి1947 మధ్యలో బ్రిటిష్ రాజ్యంలో 31 సార్లు కఱువు వచ్చింది. గాదుల నిండా ధాన్యం నింపుకొన్న రైతులనుంచి బ్రిటిష్ వారు వారి సైన్యానికి కావలసిన ఆహారపదార్థాలను అక్రమంగా, అమానుషంగా తరలించుకు పోయినందువల్ల వచ్చిన కృత్రిమ కఱువులివి. ఆకలికి తట్టుకోలేక కలకత్తా నుంచి మద్రాసువరకు అనేక నగరాలలో లక్షలాదిమంది అన్నార్తులు పడినపాట్లు హృదయ విదారకాలు. అవి భారతదేశ చరిత్రలో చీకటిరోజులు. 1833 మే, జూన్ మాసాలలో మన తెలుగు రాష్ట్రాలలో కూడా ఏలూరు, బెజవాడ, జగ్గయ్యపేట, మచిలీపట్నం మొదలయిన పట్టణాలలో 80 వేలమంది ప్రజలు గంజినీళ్ల కోసం నిరీక్షించారు.

వీరిని ఆదుకొనటానికి బ్రిటిష్ ప్రభుత్వం చేసిన సహాయం తక్కువే. వదాన్యులైన భారతీయులెందరో (ఏనుగుల వీరాస్వామి, శ్రీమతి డొక్కా సీతమ్మ వంటి వారు) అన్నార్తులను ఆదుకొన్నారు.

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత బ్రిటిష్ దేశం అన్నివిధాలా దివాళా తీసింది.

ఆహారపదార్థాలకై ఇతర దేశాలపై ఆధారపడింది. 1939 ప్రాంతాల్లోనే ఏటా రెండు కోట్ల టన్నుల ఆహారపదార్థాలు, పంచదార, పళ్ళు, జంతుమాంసం వీరికి అవసరం అయ్యేది. వలసవాదులు తమ ఆధీనంలో ఉన్న వివిధ దేశాలను పీల్చి, పిప్పిచేసి ఈ ఆహారాన్ని పొందేవి. భారతదేశంలో కృత్రిమ కఱువులను గురించి బ్రిటిష్ అధికారులు అవమానకరంగా, కటువుగా మాట్లాడారు. "కుందేళ్లలా సంతతి పెంచుకొంటున్నందుకే ఈ కఱువు" అని. క్రైస్తవ మిషనరీలు కఱువును మతమార్పిడికి అనుకూలంగా వాడుకోవటం దురదృష్టకర పరిణామం. స్వాతంత్ర్యం తర్వాత కూడా ఈ కఱువు రక్కసి మనల్ని వెంబడించింది. దీనికి పరిష్కారంగా అమెరికాతో మనం ఓ ఒప్పందం చేసుకొన్నాం.

పి.ఎల్.480గా ప్రసిద్ధమైన ఈ ఒప్పందం జూలై 10, 1954లో అమలులోకి వచ్చింది (Public Law-480). ఆహారపదార్థాలు ఉత్పత్తి పెంచడానికి అని అంటూ, "అనారోగ్యం కలిగించే ఎరువులు, రసాయన పదార్థాలు" మన దేశంలోకి ప్రవేశించాయి. సేంద్రియ పద్ధతి వ్యవసాయం వల్లనే 'కఱువు'అని మనల్ని నమ్మించారు. పశువులపేడతో వ్యవసాయం చేయటాన్ని వెక్కిరించారు. ఈ క్రమలో ఈ 70 సంవత్సరాలు గడిచిపోయాయి. మనదేశం విదేశీ వ్యాపారస్థుల చేతిలో పడింది.

శాస్త్రీయమైన భారతీయ వంటకాల స్థానంలో పిజ్జా, బర్గర్లు వచ్చిచేరాయి. జంక్‌ఫుడ్స్ ద్వారా, ఫాస్ట్‌ఫుడ్స్ ద్వారా విషభోజనం చేస్తున్నాం! ఊబకాయాన్ని దిగుమతి చేసుకొంటున్నాం. ఎంతో ప్రచారంతో టీ, కాఫీలను, శీతలపానీయాలను మనకు నేర్పించారు. ఆహారంలో కూడా 'స్వ'ను పోగొట్టుకొంటున్నాం.

అలవాటు చేసింది వారే- వద్దంటున్నది వారే!

భారతీయుల ఆహారపు అలవాట్లను విమర్శించిన వారే మన దారికి వస్తున్నారు. రసాయన ఎరువులు వాడకూడదనీ, క్రిమిసంహారక మందుల వాడకంపై నియంత్రణ ఉండాలనీ ప్రచారం చేస్తున్నారు. ప్రపంచమంతటా సేంద్రియ వ్యవసాయం ఊపందుకొంటోంది. పప్పు-అన్నం, పెరుగు-అన్నం' మంచిదని విదేశీ శాస్త్రజ్ఞులు నేడు మనకి పాఠాలు చెప్తున్నారు.

ఊబకాయాన్ని కలిగించే జంక్ ఫుడ్స్, శీతలపానీయాలు కళాశాల, పాఠశాల క్యాంటీన్ల నుంచి దూరం చేయాలంటున్నారు శాస్త్రజ్ఞులు. గో-ఆధారిత వ్యవసాయం రసాయనిక వ్యవసాయం కంటే చవుక మాత్రమే కాదు, క్షేమకరం కూడా.

G

Gods and Festivals are too many for Hindus, Hence there is No Economic Progress

భారతీయులకు దేవుళ్ళు, పండుగలు ఎక్కువ!
ఇవే వీరి వెనుకబాటు తనానికి కారణాలు

EFFECTS:

- Higher standards of spirituality in India were pushed into oblivion.
- This false propaganda has become the central theme for Evangelists to propagate Christianity in India under British imperial rulers.
- Pseudo intellectuals and communists confused the ordinary Indians and debased their faith.
- English educated Indians have become victims and were brainwashed into believing that Hindu rituals and Hindu festivals are superstitious and unscientific.

FACTS:

- Even a commoner in India from ancient times knew that there is only one God who is worshiped in many forms.
- Peace prevailed in India for ages, respecting and accepting various forms of worship. In countries where Abrahamic religions developed, there was bloodshed and atrocities in the name of religion and in the name of 'their supreme God.'
- Karl Marx called Hinduism a barbaric religion and attributed economic backwardness to the Hindu faith.
- India was the wealthiest country in the 1st century CE with 36% share in World GDP; in 1700 CE, with 23% of world GDP, whereas in 1950, India's GDP collapsed to 3.8%, according to Angus Madison, a Cambridge historian.
- From 10th century CE, the Islamic invaders plundered and destroyed the rich, peaceful and prosperous Hindu temples in the name of jihad.
- We should not forget that Europeans were struggling to trade with prosperous India (sone ki chidiya) before they stepped into India for their greedy loot.

Gods & festivals are too many
for Hindus, hence there is
no economic progress

భారతీయులకు దేవుళ్లు, పండుగలు ఎక్కువ! ఇవే వీరి వెనుకబాటు తనానికి కారణాలు

నీలోనూ, నాలోనూ ఒక్కడే దేవుడు! అదే విశ్వశాంతికి మార్గం!!

"భారతీయులకు దేవుళ్ళు ఎక్కువ- అదే ప్రగతి నిరోధకం" అనేది క్రైస్తవ పాలకులు, మార్క్సిస్టు నాయకులు పాడినది పాట. God's are too many for hindus. Give-up your philosophy & Culture, if you want development అని వాళ్లు ప్రచారం చేసిన ఈ అసత్యాన్ని మనదేశ 'మేధావులు' కూడా నమ్మారు.

ప్రతీ చెట్టు, పుట్టలను దైవంగా భావించే భావన పట్ల సిగ్గుపడే మనస్తత్వం పెరిగింది. దీనితో మతమార్పిళ్లకి అవకాశాలు పెరిగాయి. **ఒకే దేవుడు, ఒకటే పుస్తకం- నాదే నిజమైన దైవం- మిగిలినవి సైతానులు అనే ఆలోచన ప్రపంచాన్ని రక్తసిక్తం చేసింది.** భారతదేశ సంస్కృతి వ్యాపించిన మేర శాంతి వెల్లివిరిసింది. కానీ సెమిటిక్ మతాలు ఆవిర్భవించి, విగ్రహారాధకులను వెంటాడి చంపారు. ఎన్నో దేశాలు రక్తపు మడుగుల్లో మతాలు మారిపోయాయి.

భారతదేశం ప్రవచించిన వేదాంతం, 'సృష్టి అంతా ఈశ్వరమయం' అనే భావన. సత్యమే మనిషినీ, మనిషినీ దగ్గర చేస్తుంది. ప్రకృతిని పరిరక్షించేలా ప్రేరణ ఇస్తుంది. **ఏ రూపంలో ఆరాధించినా పరమాత్మ ఒక్కడే-నిశ్చల, నిరాకార, నిర్వికార, నిర్గుణ, అవ్యక్త, అప్రమేయుడైన పరమాత్మ** నామ రూపాలకు అతీతుడై అన్ని

హిందూమతంపై అక్కసు

హిందూమతం అనేకత్వంలో ఏకత్వాన్ని చూసే పద్ధతి.

కానీ క్రైస్తవ మిషనరీలు- ఏక దేవోపాసకులను తప్పుగా కూడా వర్ణించారు. "చూడండి! మీకు వేలకొద్దీ దేముళ్లు ఉన్నారు. అదికూడా అనేకరకాల రూపాలలో ఉంటారు. మనిషిగా, జంతువుగా, మనిషిలో కూడా స్త్రీగా, పురుషునిగా, ఇద్దరూ కలసినదిగా, ఏనుగుగా... మీకు ప్రదర్శన యోగ్యత ఉన్న దేముడు లేడు. అందుకని మా మతంలోకి మారిపోండి!" అంటూంటారు.

మనలోనే ఉన్న కొందరు తథాకథిత మేధావులు ఈ అభియోగాలు నిజమని నమ్ముతుంటారు.

"మీ మతం పనికిరానిది. తద్దినాలు పెట్టడం, తర్పణాలు విడవడం వంటివి మూఢాచారాలు. మా మతంలో ఇలాంటి వృథా ప్రయాసలు ఉండవు. అందుకే అవన్నీ వదిలేసి మా మతంలో చేరండి. మీ ఆచారాలు పూర్తిగా వదిలిపెట్టదగ్గవి. అభివృద్ధి సాధించటానికి ఎంతో అవసరం ఈ పని" అంటూ అమాయక ప్రజల్ని మభ్యపెడుతుంటారు.

జీవులలోనూ ఉంటాడనే హైందవ సిద్ధాంతం ప్రపంచశాంతికి అవసరం.

Hinduism has taught people how to live with and rever different Gods while the Single-God religions, which made their followers claim and assert their respective Gods to be the Only and True God, has devastated the world.

*- **Jean Pierre Lehmann,** A professor at the management institute, Online magazine 'The Globalist' (30 March 2006)*

సామాన్యులకు అర్థం కావటానికి, అభిరుచిని బట్టి ఆరాధించడానికి అనువుగా పురాణాల ద్వారా అనేక దేవీదేవతలు హిందూమతంలో ఉండటం క్రమశిక్షణకు ఆదిగా ఉన్న సగుణారాధనను, విగ్రహారాధనను సత్త్వగుణాన్ని పెంపొదిస్తున్నాయని మనదేశ భూతకాల, వర్తమాన కాల చరిత్రలను అధ్యయనం చేస్తే అర్థమవుతుంది.

Hindu philosophy postulates a number of paths to realize God - knowledge, dispassionate work as Dharma Karma, prayer and devotion, meditation and contemplation. Each can choose a combination of these methods, which suit their temperament and interest. There is no compulsion. Even those who do not believe in God can claim to be Hindu. Charvaka, a non-believer, was also respected as a Rishi.

~~~~~~~~

Freedom was given to people to choose their *Ishta Devatha*, in whichever form they wanted according to their level of development - intellectual and spiritual. Ultimately, God is an unknown entity, who can be only experienced through meditation, prayer, surrender etc. Every act has to be performed in the name of the society or in the name of God without the notion of doership. Such an outlook is free from resultant sin.

ఒకే దేవుడు అన్న మతాలవారూ, విగ్రహారాధనను వ్యతిరేకించిన వారూ, మనదేశంలో ఆచరించిన హింస కారణంగా కోట్లాదిమంది హతులయ్యారు. 'నీలోనూ, నాలోనూ ఈశ్వరుడున్నాడనీ, పరపీడనం పాపానికి మూలమనీ' మనదేశంలో ఏమీ చదువుకోని వానికి కూడా తెల్సిన వేదాంతం!

ఇది అర్థం చేసుకోలేని పాశ్చాత్యులు భారతదేశంలోని పూజా పద్ధతుల్ని విమర్శించారు.

మార్క్సు మరో కరడు గట్టిన ప్రవక్త

వేల సంవత్సరాల నుంచి దైవాన్ని గురించిన భారతీయ ఆలోచనలను అనాగరికమని ప్రచారం చేసినవారిలో ఆంగ్లేయ పాలకులే కాదు- కమ్యూనిస్టు సిద్ధాంత కర్త కార్ల్‌మార్క్సు, సామాజిక శాస్త్రవేత్తగా పేరొందిన మాక్స్ వెబర్ వంటి
~~~~~~~~

ఒకే దేవుడు - వివిధ రూపాలలో

హిందూ సమాజంపై దుమ్మెత్తి పోయటం ఒక వృత్తిగా పెట్టుకొన్న ఒక మూక – బహు దేవతారాధననీ, సర్వత్ర దేవుడున్నాడనీ చెప్పడాన్ని, విగ్రహాలను, రాళ్ల–రప్పలనీ పూజించటాన్ని ఆక్షేపిస్తూ మాట్లాడుతూ ఉంటారు. ఈమూక ఏకేశ్వరోపాసన అనే జెండాను ఎత్తిపట్టుకొన్న రక్తసిక్తమైన మూఢవిశ్వాసాలకు వారసులు. నేరస్వభావం గల ఈ మూకల మతగ్రంథాలను పరిశీలించి, వారి ప్రవక్తల చరిత్రను పరీక్షించే పని హిందూసమాజం చేసిన రోజు ఈ మూకలు కంగారు కంగారుగా వెనుకకు పరుగులు తీయక తప్పదు. ఎందుకంటే దోష భూయిష్టమైన తమ సిద్ధాంతాలను, రోతకలిగించే తమ పాపిష్టి కథానాయకులను ఎలా సమర్థించుకోవాలో వారికి తెలియదు.

సనాతన ధర్మ శాస్త్ర గ్రంథాలు మానవాత్మ ఎంత ఎత్తుకుచేరుకోగలదో, అంత ఎత్తుకు చేరుకొన్న దశలో–ఈ సెమెటిక్ మత గ్రంథాలు రూపుదిద్దుకొన్నవనే విషయాన్ని గ్రహించుకోలేకపోతున్నారు.

– శ్రీసీతారాం గోయల్ (1983)

కుహనా మేధావులు ఎందరో ఉన్నారు.

భారతదేశం ఎప్పుడూ దర్శించని, మన సంస్కృతితో ఏ మాత్రం పరిచయం లేని వీరిద్దరూ మన వేదాంత శాస్త్ర గ్రంథాలను అధ్యయనం చేయటం కానీ మన దేశంలోని ప్రముఖులతో ముఖాముఖీ ముచ్చటించడం కాని చేయని వారే కావటం చిత్రం.

కమ్యూనిజం విస్తరణకు భారత్‌లోని సంస్కృతిని నాశనం చేయటం ప్రధానమని మార్క్స్ భావించాడు. భారతీయులు– మొరటు వారనీ, అనాగరికులనీ ప్రవచించాడు. 'దాస్ కాపిటల్' పుస్తకాన్ని అందించేముందే (1867) ఈ కమ్యూనిస్టు ప్రవక్త అప్పటి న్యూయార్క్ హెరాల్డ్ (ఇప్పుడు ఇంటర్నేషనల్ హెరాల్డ్ ట్రిబ్యూన్)లో ఓ వ్యాసం వ్రాశాడు.

అందులో మార్క్స్ భారతదేశం గురించి వ్రాస్తూ "ఇది ఎదుగు బొదుగులేని

"ప్రపంచం యొక్క సాంస్కృతిక చరిత్రలో వచ్చిన ఒకానొక మౌలికమైన మలుపు అనేకమంది దేవీదేవతల స్థానాన్ని 'ఒకే ఒక్క దేవుడు' అనే నినాదం ఆక్రమించుకోవటం... పెద్ద ఎత్తున దీనివల్ల ఘర్షణలు, విధ్వంసకాండ, ప్రజల మధ్య రక్తపాతానికి కారణమయ్యాయి."

– శ్రీ సీతారామ్ గోయల్

దేశం. 2000 సంవత్సరాలుగా ఏ మార్పులేని సమాజం నివసిస్తున్న ఓ మొరటు ఆటవిక దేశం (barbaric country)" అని పేర్కొన్నాడు.

"ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే, కమ్యూనిజం ఎదగాలంటే, విప్లవం రావాలంటే, ఈ దేశం అభివృద్ధి పథంలో పరుగిదాలంటే ఇక్కడ సంస్కృతిని, ఆర్థికస్థితిని సమూలంగా నాశనం చెయ్యాలి. బ్రిటిష్ పాలకులు కొంతవరకు ఈ దిశలో సఫలీకృతులయ్యారు. లేకుంటే ఆవుల్ని, కోతుల్ని, పాముల్ని పూజించే ఆనవాయితీ ఉన్న ఈ దేశం ఆటవికంగానే ఉండిపోయేది" అంటాడు.

రెండు దశాబ్దాల క్రితం మాక్స్ వెబర్ కూడా హిందూ, బౌద్ధ మతాల వల్లనే భారత్, చైనాలు అభివృద్ధి సాధనలో వెనుకబడినట్లు భావించాడు. ఇది ఎంత అసత్యమో వర్తమానంలో చూస్తున్నాం.

ఏకాత్మతా మంత్రం - ఒక్కడే దేవుడు అనేక పేర్లు

యం వైదికా మంత్రదృశః పురాణాః ఇంద్రం యమం మాతరిశ్వాన మాహుః।
వేదాన్తినోఽ నిర్వచనీయమేకం యం బ్రహ్మ శబ్దేన వినిర్దిశన్తి ॥

భావం : ప్రాచీన కాలమందలి మంత్రద్రష్టలైన ఋషులు, మునులు, ఆ పరమేశ్వరుని ఇంద్ర, యమ, మాతరిశ్వాన్ (వాయు) శబ్దముల చేత సూచించిరి. వేదాంతులు మాటలతో వర్ణింపలేని యాతనిని 'బ్రహ్మ' శబ్దము చేత సూచించిరి.

శైవా యమీశం శివ ఇత్యవోచన్ యం వైష్ణవా విష్ణురితి స్తువన్తి।
బుద్ధస్తథా ర్హన్నితి బౌద్ధ జైనాః సత్‌శ్రీ అకాలేతి చ సిక్ఖసన్తః ॥

భావం : శైవులు శివుడని, వైష్ణవులు విష్ణువని, బౌద్ధులు బుద్ధుడని, జైనులు అర్హన్ అనీ, సిక్కులు సత్‌శ్రీ అకాల్ అనీ ఆ పరమేశ్వరుని స్తుతించిరి.

ప్రార్థన విషయంలో భక్తులదే స్వాతంత్ర్యం

వైవిధ్యాల విషయాల్ని పోలుస్తూ భారతదేశాన్ని ఒకవైపు, మిగతా ప్రపంచాన్ని ఒక వైపు పెట్టి చూడండి. మన దేశంలో ఉన్నన్ని వైవిధ్యాలు, భేదాలు మరెక్కడా ఉండవు.

'ఒకే దేవుడు' అన్న దేశాలు తన్నుకొని, కొట్టుకొని కోట్లాది మంది హతులయ్యారు. కోట్లాది దేవుళ్ళు (ముక్కోటి దేవతలు) ఉన్న దేశం మనది.

జనాభా ఎంతో అన్ని కోట్ల దేవుళ్ళు ఉన్న సమయం కూడా వర్ణింపబడింది. (33 కోట్ల దేవుళ్లు) ఒక్కొక్కరు ఎందరైనా దేవతల్ని ఆరాధించవచ్చు. మన గ్రామాన్నే తీసుకోండి. గ్రామదేవత, మన కుటుంబానికి కుల దేవత, వ్యక్తికి ఇష్టదేవత... ఎంతరక్షణ మనకి! కొందరు దేవతలకు కొబ్బరికాయలు మొక్కుకుంటే, మాంసాహారులు కొందరు దేవతకు కోడినో, మేకనో సమర్పించుకొంటారు. భక్తుడు తనకు ఇష్టమైన దేముణ్ణి ఎంపిక చేసుకోవటం, ఎలాగ కావాలంటే అలా పూజించడం, ఏమి ఇష్టమైతే అది నైవేద్యం పెట్టడం, ఎంత స్వాతంత్రం హిందువులకి!

శాస్తేతి కేచిత్ ప్రకృతిః కుమారః స్వామీతి మాతేతి పితేతి భక్త్యా ।

యం ప్రార్థయన్తే జగదీశితారం స ఏక ఏవ ప్రభు రద్వితీయః ॥

భావం : ఆ జగదీశ్వరుడైన ప్రభువును కొందరు 'శాస్త'యని, కొందరు ప్రకృతియని, కొందరు కుమారస్వామియని, కొందరు 'స్వామి'యని, కొందరు తల్లియని, కొందరు తండ్రియని పిలుస్తూ భక్తితో ప్రార్థిస్తుంటారు. ఎవరెన్ని విధాలుగా పిలిచినా ఆ పరమేశ్వరుడు ఒక్కడే. అతడు అద్వితీయుడు. అనగా అతనికి సాటి వేరెవ్వరునూ లేరు.

'దేవుడు ఒక్కడే ఏ పేరుతో పిలిచినా' అన్న సత్యాన్ని ప్రచారం చేయాలి!
అదే విశ్వశాంతికి మార్గం..
నాస్తిక, దేశ వ్యతిరేక సిద్ధాంతాలకు యువత దూరంగా ఉండాలి!

H

Health Systems of India like Ayurveda etc., are Not Evidence-based, but Produce Placebo Effect

ఆరోగ్య సూత్రాలు, సేవించే ఆయుర్వేద ఔషధాలు
ఏ సాక్ష్యాధారం లేని వైద్యవిధానాలు!

EFFECTS:

- Ancient, native, local medicinal systems which are safe and efficient are disappearing.
- Human bodies are becoming chemical factories, as modern drugs create side-effects reducing immunity and increasing drug dependency.
- Preventive medicinal prescriptions, lifestyle changes, and dietary restrictions suggested by our ancient scientists for good health have been questioned and ridiculed.
- The then British rulers removed Ayurveda studies from the curriculum and halted its practice. Consequently, even today, many modern medicos contradict and disapprove of the methodologies of native medicine without understanding the greatness of 4000+ years of ancient medical sciences.
- World was kept in darkness regarding Ayurveda method of diagnosing, treatment and medicines which has no side effects and even surgery.

FACTS:

- The modern allopathic medicine evolved with chemicals-based drugs and is 250 years old, whereas Ayurveda was practiced since time immemorial and is safe because natural herbs are used as medicines.
- The very name Ayurveda means the knowledge system of achieving longevity and health.
- India has gifted holistic approach to the world in treatment of diseases through Ayurveda, Yoga and Naturopathy.
- Many Westerners rush to India to get Panchakarma treatment (to remove toxins from the body).
- A disciplined lifestyle with daily schedule/dinacharya prescribed by Ayurveda, from dawn to dusk, was followed by the people earlier and is still seen in older generations.
- Many Indians follow regular exercises, rest, relaxation, intellectual quest, sowcham (cleanliness) and disciplined eating habits.
- The ancient sage Sushrutha, an Ayurveda authority, is considered the world's first surgeon. Patanjali evolved yoga-sutras. Charaka Samhita has many invaluable medical secrets.
- Rishis designed our food habits depending on seasons, to assure good health.

Health systems of India like
Ayurveda etc., are not evidence-based,
but produce placebo effect.

ఆరోగ్య సూత్రాలు, సేవించే ఆయుర్వేద ఔషధాలు ఏ సాక్ష్యాధారం లేని వైద్యవిధానాలు!

రోగ నిరోధతకతకు పెద్దపీట వేసే వైద్యవిధానం

వలసవాదులు ప్రచారం చేసిన అసత్యాలలో మరొకటి దేశీయ వైద్యవిధానాలపై ఎక్కుపెట్టిన కొరడా! 'ఆయుర్వేద' వైద్యం అశాస్త్రీయమనే దుష్ప్రచారం.

వారి పాలన కాలంలో వేల సంవత్సరాలుగా ఉన్న దేశీయ వైద్యవిధానం నిర్లక్ష్యానికి గురయ్యింది. అపురూపమైన ఆరోగ్యాన్ని కాపాడటం లక్ష్యంతో మొట్టమొదట అవతరించిన ఆయుర్వేద వైద్య విధానం ప్రజలకు దూరంగా జరిగింది. (**ఆయుర్వేద ప్రయోజనంతు స్వస్థస్య స్వాస్థ్య లక్షణం-ఆతురస్య వికార ప్రశమనం** = ఆరోగ్యవంతుని ఆరోగ్యాన్ని కాపాడటం, రోగికి వచ్చిన రోగాన్ని దూరం చేయటం- ఆయుర్వేద ప్రయోజనం). అంటే రోగనిరోధానికి పెద్దపీట. ఇప్పటికీ మన మధ్యనున్న 80-90 సంవత్సరాల వృద్ధులు మంచి శరీర దారుఢ్యంతో ఉండటానికి కారణం వారి ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామం, విశ్రాంతి, శుచిత్వంతో కూడిన జీవన విధానం.

మనకళ్ల ముందున్న విలువైన మూలికలు మనకు తెలియటం లేదు. నాడి పట్టుకొని రోగనిర్ధారణ చేసే పద్ధతులు, వంటింటి బామ్మ వైద్యం, చిట్కా వైద్యం కనుమరుగు అవుతున్నాయి. కొత్త తరానికి వాటి పరిచయం జరగటం లేదు. వాటి

ఆయుర్వేదం

ఎప్పుడు నిద్ర నుంచి లేవాలి - లేచింది మొదలు పడుకొనే వరకూ చేయాల్సిన కార్యక్రమాలేమిటి? దంతధావన, నాలుక గీసుకోవటం, ఆపుకోకుండా మలమూత్ర విసర్జన చేయటం, స్నానం, భోజనం విషయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు.. ఏయే ఋతువులలో ఏమి తినాలి? ఏమి తినకూడదు-వంటి అనేక శాస్త్రీయ విషయాలు ఆయుర్వేద గ్రంథమైన 'చరక సంహిత'లో స్వస్థవృత్త ప్రకరణంలో పేర్కొనబడ్డాయి. మన విద్యార్థులకు పాఠ్యాంశంగా ఉండదగిన విషయమిది.

ప్రయోజనాలు ఏమిటో బోధింపబడటం లేదు.

- పర్యవసానంగా.. కొత్తకొత్త వ్యాధులతో ఆసుపత్రులు నిండుగా ఉంటున్నాయి.
- దుష్ప్రభావాలు కల మందుల వాడకంతో ఆరోగ్యం దూరమైంది.
- విజ్ఞానం పెరుగుతున్నా, 'అశాస్త్రీయ జీవనవిధానం' కూడా పెరుగుతోంది.
- అశాస్త్రీయమైన ఆహారం, విహారం రోగులను తయారు చేస్తున్నది.
- (పథ్యం) ఆరోగ్యం కోసం ఏది తినాలి- తినకూడదు అని చెప్పే ఆరోగ్య రక్షణా సూత్రాన్ని ఆంగ్ల వైద్యులు హేళన చేయటం వల్ల సమాజంలో రోగాలు ఎక్కువయ్యాయి.
- వ్యాధులను సృష్టించే మందులను విచ్చలవిడిగా వాడుతున్నారు.
- సమగ్ర ఆరోగ్య సంరక్షణ స్థానంలో రోగ లక్షణ చికిత్స పేరు తెచ్చుకొంది.
- వంటిల్లు-ప్రథమ చికిత్సగా ఉండే స్థితినుంచి అన్నింటికీ రసాయన మందులు వాడకం ఎక్కువైంది.
- పారిశ్రామిక ప్రయోజనాలకు తగ్గట్లుగా మాత్రమే వైద్యవిధానం ఉంటోంది.
- చికిత్స సాధారణ ప్రజలకు ఆర్థికంగా భారమై కూర్చుంది. ఆ కారణంగా మందుల కంపెనీలు- తద్వారా కాలుష్యం-ఒక విష వలయంలో ప్రపంచం ఉంది.

ఇకనైనా ఆరోగ్యాన్ని ప్రసాదించే వివిధ వైద్య విధానాలన్నింటినీ సమన్వయం చేసి అందరికీ తక్కువ ఖర్చుకి ఆరోగ్యం ప్రసాదించే ప్రక్రియ మొదలవ్వాలి!



CHARAK SHAPATH

Facing the east and in the presence of holy fire and learned people, students take the oath that during the period of study.

- You shall live a life of self control, piety and discipline.
- Submitting yourself to your Guru (teachers), with complete dedicated feeling.
- You shall act like a son for Guru's welfare and happiness. Your actions shall be guarded, service-oriented and free from indiscipline and envy.
- In your dealings you shall be patient, obedient, humble, constantly contemplative and calm.
- You shall am your full efforts and abilities towards the desired goal of your Guru.

- As a physician, In order to gain success, fame and earn money, you shall always use your knowledge for the welfare of living people.
- You shall always be ready to help patients, even when you are extremely busy and tired.
- You shall not harm any patient for the sake of money or selfish gain, nor shall you entertain a desire for others' women or wealth; Immorality should not figure in your thoughts.
- Your dress ought to be decent, yet impressive and personality confidence inspiring.
- You shall always use sweet, pure, appropriate pleasant, truthful, beneficial and polite words, and use your past experience wisely.
- You shall act keeping in mind the time and the place.
- You shall constantly endeavour to accomplish the newest development of knowledge.
- You shall treat a woman only in the presence of her husband or a near relative. When examining a patient, your discretion, attention and senses should be concentrated on the cure of the disease.
- You shall not make propaganda about the confidential matters regarding patient and his family.
- Though an authority (on your subject):
  You shall not display your knowledge (and skill) egoistically, as this may make even near ones feel insulted.

యోగ



సద్గురువు జగ్గీవాసుదేవ్ గారిని ఇంటర్వ్యూ చేస్తూ ఓ జర్నలిస్టు ఇలా అడిగాడు– "యోగ విద్యను బలవంతంగా విద్యాలయాలలో పాఠ్యాంశంగా పెట్టడంపై మీ అభిప్రాయం?"

"మంచి ప్రశ్న! భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రాలను బోధించినప్పుడులేని ప్రశ్న యోగ విద్యకి ఎందుకు వస్తోంది?

'బయాలజీ' పేరిట చెట్ల రసాయన శాస్త్రాలను గురించి బలవంతంగా నీ చేత చదివించినప్పుడు వ్యతిరేకత రాలేదు. బలవంతంగా కప్పలను అతి క్రూరంగా చంపి వాటి అవయవాలను పరీక్షించే చదువులను వ్యతిరేకించలేదు.

దానికి, దేనికీ లేని వ్యతిరేకత 'నిన్ను నువ్వు తెలుసుకో'మని చెప్తే వస్తోందా? ఎందుకు? మనం భారత్‌లో ఉన్నాం కానీ, మన మస్తిష్కాలు ఇంకా GMTలో ఉన్నాయి. బ్రిటిష్ వారు 1947లో దేశం వదిలి నిష్క్రమించినా, మన బుర్రల్లోంచి వెళ్లలేదు. యోగశాస్త్రం వల్ల మన పూర్వీకులు అభివృద్ధి చెందారు. ఆ సమయంలో ఆర్థికంగా భారతదేశం ప్రపంచంలోనే ఉన్నత స్థానంలో ఉండేది."

ఆరోగ్యవంతులు ఎవరు?

ఆరోగ్యవంతులు ఎవరనే దానికి వేలసంవత్సరాల క్రితమే **'సుశ్రుతసంహిత'** ఇచ్చిన ఈ నిర్వచనం ఆధునిక వైద్య ప్రపంచాన్నే అబ్బురపరిచింది.

శ్లో॥ సమదోషః సమాగ్నిశ్చ సమధాతుమలక్రియః ।
ప్రసన్నాత్మేన్ద్రియమనాః స్వస్థ ఇత్యభిధీయతే ॥

వాత, పిత్త, శ్లేష్మములనే మూడు దోషాల సమత్వం, సమమైన అగ్నిదీప్తి (ఆకలి వేయటం, తిన్నది అరుగుదల సమంగా ఉండటం), సమమైన ధాతువులు (రస, రక్త, మాంస, మేద, అస్థి, మజ్జ, శుక్రములనే సప్తధాతువులు హెచ్చుతగ్గులు లేకుండా సమత్వం కలిగి ఉండడం) సరైన విసర్జన క్రియలు (మల, మూత్రాదులు) వీటితోపాటు ప్రసన్నమైన ఆత్మ, ఇంద్రియాలు, మనస్సు కలిగినవారు ఆరోగ్యవంతులు.

భోజ ప్రబంధం (సా.శ. 927)లో భోజరాజుకు శస్త్ర చికిత్స జరిగిందని వివరణ ఉంది. భోజరాజుకు 'సమ్మోహిని' అనే మత్తుమందు ఇచ్చి ఆయన మెదడులో పెరిగిన గడ్డను తొలగించి, తిరిగి తలకు కుట్లువేసి, మత్తు వదిలించి వ్యాధి నయం చేశారట.

గౌతమ బుద్ధుని వైద్యుడుగా పేరుగాంచిన జీవకుడు 'శస్త్ర చికిత్స' నిపుణుడని బౌద్ధ గ్రంథాలు పేర్కొంటున్నాయి.

'వినయ పిటకం' అనే గ్రంథంలో ఒక వ్యక్తి శిరస్సులోని క్రిములను శస్త్ర చికిత్స చేసి తొలగించి, లేపనాల ద్వారా ఆ గాయం మాన్పినట్లు ఉన్నది.

ఆయుర్వేద గ్రంథాలలో (చరక సంహిత, సుశ్రుత సంహిత, అష్టాంగహృదయం, భావప్రకాశ) తెలుపబడిన ఓషధీయ విజ్ఞానం (Medicinal plants) ఈనాటి మన వైద్యులను, పాశ్చాత్యవైద్యులను ఆశ్చర్యానికి గురి చేస్తున్నది. ఆయుర్వేదం వ్యాధి నివారకంగానే కాదు. మనిషి శారీరక, మానసిక దోషాలను తగ్గించి, వ్యాధి లక్షణాలను గుర్తిస్తూ ప్రధానంగా వ్యాధుల నిరోధకంగా పని చేస్తుంది. మనిషి ముఖకవళికలు, నాడి, శరీరవాసనలు చూసి అతని ఆరోగ్య స్థితిని గుర్తించేలా మాధవుని 'నిదాన' శాస్త్రం శతాబ్దులుగా అందుబాటులో ఉంది.

మానవ మస్తిష్కం అత్యంత క్లిష్టం. అనేక రోగాలకు మూలస్థానం. అది గ్రహించిన ఋషులు ఇంద్రియాలు, మనస్సు, ఆత్మలను ప్రసన్నంగా ఉంచుకోండని చెప్పారు. అట్టి వారే పూర్తిగా ఆరోగ్యవంతులని చెపుతూ, వాటిని ఎలా ప్రసన్నంగా ఉంచుకోవాలో తెలియజేసే యోగసూత్రాలని అందించారు. దోషాలు, ధాతువుల లోపాలు ఇతర శారీరక సమస్యల నివారణకు ఔషధాలు పనికొస్తాయి.

ఇంద్రియాల ప్రసన్నతకు 'జ్ఞానం' ఆవశ్యకం! విషయవాంఛలపట్ల మనస్సు పరుగెత్తకుండా కాపాడేది జ్ఞానం. మంచి విషయాలను మాట్లాడటం, తలవటం, వినటం, విన్నది జ్ఞాపకం పెట్టుకోవటం... ఇంద్రియాలకు వ్యాయామం. మనస్సుకి తృప్తే ఔషధం. ఉన్న వాటితో తృప్తిపడటం, లేనివాటికోసం విచారించకుండా ఉండటం ఆరవ ఇంద్రియమైన మనస్సుకి ఔషధం. ఈ విధంగా శారీరక, మానసిక ఆరోగ్యాన్ని నిర్వచించిన మన ఋషుల ప్రతిభ అనితర సాధ్యం. ఆ ఋషులకు వారసులం

రోగ నిదానం

ఇప్పటి వైద్య నిదాన పరికరాలు ఆవిర్భవించటానికి వందల సంవత్సరాల ముందే మన ఋషులు 'నాడి' పట్టుకొని రోగ నిదానం చేసేవారు.

దర్శన (రోగిని చూడటం), స్పర్శనం (తాకటం ద్వారా), ప్రశ్న: (రోగిని/ బంధువులను ప్రశ్నించటం) ద్వారా రోగ నిర్ధారణ చేయాలని ఆయుర్వేద శాస్త్రం చెప్పింది. రోగిని చూడకుండానే రోగ తీవ్రతను గుర్తించిన ఆయుర్వేద వైద్యులున్న దేశం మనది.

బ్రహ్మశ్రీ మర్ల నరసింహశాస్త్రి (1883-1973) శ్రీమర్ల నారాయణ శాస్త్రి గార్లనే అశ్వినీ దేవతల వంటి ఆయుర్వేద వైద్యులు కాకినాడ నగరంలో ఉండేవారు. వారి జీవితచరిత్రను వారి దౌహిత్రి శ్రీమతి మర్లసావిత్రి గ్రంథస్తం చేసారు.

అందులో మర్లవారి రోగ నిదాన ప్రతిభావిశేషాలు వర్ణించబడ్డాయి. ఆశ్చర్యజనకమైన ఓ రెండు సంఘటనలు తెలుసుకొందాం!! 'మర్లవారి ఇల్లు ఒక గురుకులాశ్రమం- ఓ సత్రవు. ఎందరెందరో రోగార్తులు చికిత్స కోసం వచ్చి అక్కడ అరుగులపై బల్లలపై సేద తీరేవారు.

ఒక్కసారి ఒక రోగి (రచయితకు బాబయ్య వరుస)ని అర్ధరాత్రి తీసుకొని వచ్చారు. తెల్లవార్లూ దగ్గుతోనే ఉన్న ఆ పేషెంటును శ్రీనరసింహంగారు చూడనైనా లేదు. "ఎవర్రా తెల్లవార్లూ దగ్గుతూ ఉన్నారు" అని అడిగారు. 'ఫలానా' అని చెప్పారు. "అయ్యయ్యో! వాడు బ్రతకడ్రా!" కేవలం దగ్గు విని చెప్పిన నిదానం! అలానే జరిగింది! మర్ల వారింట్లో ఆబ్దికం కోసం వచ్చిన భోక్తలలో ఒక వ్యక్తికి కాళ్లు కడుగుతోండగా ఈ వైద్యుని చేతికి అక్కడి 'నాడి' తగిలింది. వెంటనే అతన్ని ఇంటికి తిరిగి పంపించే ఏర్పాట్లు చేసారు. వారు ఊహించినట్లే భోక్త బ్రాహ్మణుడు కొద్ది గంటలలోనే తుదిశ్వాస విడిచాడు.

మనం. కేవలం శారీరిక ఆరోగ్యాన్నే దృష్టిలో ఉంచుకొని తొలుతగా 'ఆరోగ్యవంతుని' నిర్వచించిన ఆధునిక వైద్యులు మనస్సుని ఇటీవలనే పరిగణనలోకి తీసుకొన్నారు. ఇంకా 'ఆత్మ' వారికి అంతుపట్టనిదే!

"ఆయుర్వేదం ఎవిడెన్స్ బేస్డ్" కాదనటం ఒక మూర్ఖపు వాదన. ఆయుర్వేద జీవన విధానం లక్షలాది సంవత్సరాల పురాతనం. ఇటువంటి శాస్త్రం ఇన్ని

మన ప్రాచీన గ్రంథాల్లోనూ, విదేశీ పుస్తకాల్లోనూ ఒక కథ ఉంది. రోమను రాజుల్లో ఒకరు ఒక వింత రోగంతో బాధపడుతూండేవాడు. దాన్ని ఆయన రాజ్యంలోని ఎవ్వరూ బాగుచేయలేకపోయారు. అతను మన దేశీయుల సహాయాన్ని కోరారు. నాడు మనదేశం వైద్య శాస్త్రంలో దిట్ట. మన రాజవైద్యుల్లో ఒకడు అక్కడకు పోయి ఆ రాజు యొక్క పుర్రెను విడదీసి మెదడుకు శస్త్రచికిత్స చేశాడు. ఆ రాజుకు రోగం నయమయింది. ఆ వైద్యుడు ఆ శాస్త్రాన్ని అచటి ప్రజలకు నేర్పే నిమిత్తమై మరొక మూడేండ్లు అక్కడే గడిపి, ఘనమైన గౌరవ సత్కారాలతో తిరిగి వచ్చాడు. శస్త్రచికిత్స ఎంతో ముందడుగు వేసిన ఈనాడుకూడ మెదడుకు శస్త్రచికిత్స చేయడమంటే చాల ప్రమాదంతో కూడిన సాహసమే అని మనం తప్పక గుర్తుంచుకోవాలి.

– పాంచజన్యం పుస్తకం నుండి

సంవత్సరాలుగా ఉండటమే 'ఎవిడెన్స్'. ఆచరించి ఆరోగ్యంగా ఉన్న వాళ్లే 'ఎవిడెన్స్'.

డాక్యుమెంటేషన్ మాత్రమే 'ఎవిడెన్స్'గా పరిగణించటం సైన్సు అయితే ఆయుర్వేదమంత ప్రమాణీకత ఏ వైద్య శాస్త్రానికి ఉంది? విదేశస్థులు నాశనం చేయగా మిగిలిన వందలాది గ్రంథాలు, అధ్యయనం చేసిన ఆయుర్వేద పండితులు ఇందుకు సాక్ష్యులు. 'వస్తుగుణ దీపిక' పేరిట ఉన్న సంస్కృత గ్రంథం (తెలుగులో అదే పేరుతో ఉంది) సృష్టిలో ఉన్న వేలాది మూలికల పశు, పక్ష్యాదుల సేవనవల్ల కలిగే ఫలితాలు వర్ణించబడ్డాయి. (ఒక్క మూలికను పరిశోధించటానికే ఆధునికులకు సంవత్సరాలు పడుతుంది). ఇది ఒక అద్భుత ఆవిష్కరణ! ఇదంతా 'ఎవిడెన్స్' కాదా?

"అందరికీ ఆరోగ్యం" అనే లక్ష్యం నెరవేరాలంటే అలోపతీ, నేచురోపతీ, హోమియోపతీ, ఆయుర్వేద, యోగ వంటి వైద్య విధానాల మధ్య సమన్వయం పెంచాలి!

ఇటీవల 'కోవిడ్' కాలంలో ఇటువంటి ప్రయోగాలు సఫలమైనాయి. స్వతంత్ర భారతంలో 'స్వదేశీ' వైద్యవిధానంపై గౌరవాన్ని పెంచేలా వైద్య కళాశాల బోధకులు వ్యవహరించాలి.

I

India is a Country full of Wretched Beggars and Snake-charmers

భారతదేశం నిరుపేదదేశం!
పాములను ఆడించేవారు నివసించే దేశం.
అభివృద్ధికి నోచుకోని దేశం.

EFFECTS:

- Indians were made to believe that they were inferior and are slaves to British masters.
- Britishers were taking this advantage, while silently destroying society's productive, creative talent and abilities.
- This propaganda was developed by the British to perfection, presenting India as a poverty-ridden country before the entire world. (The actual cause of this widespread poverty is due to unlimited exploitation and looting of all resources by the British).
- This propaganda directly enabled Christian missionaries to collect funds in the name of poverty and to convert Indians to Christianity.

FACTS:

- Renowned economist Angus Madison published a research paper detailing the world economy for the past 2000 years. Till the 16th century, Bharat's contribution was the highest in the world. It started declining from the Mughal rule and completely collapsed during the British rule reducing India's share to less than 3% when the British left India.
- Bharat was known as 'Sone-ki-chidia' (Golden-bird) & 'Ratna garbha' - filled with diamonds, jewelry and wealth. Foreign invaders came to India lured by its riches and wealth.
- Bharat was termed as Annapoorna, the food bowl of the world.
- Today, economists estimate that the British looted India to the tune of atleast a 100 Trillion dollars, apart from priceless jewelry and assets.
- Modern economists and historians have estimated that India was the wealthiest country in the 1st century CE, followed by China till1700 CE. During the British rule, India's economy had plummeted and India was reduced to a country of paupers.
- Post-independence, now India is becoming an economic giant again and Indians are proving their abilities, brilliance and innovation in multiple domains. Ex: Super computers, space technology, infrastructure, communications, Covid vaccine, Rocket launches etc.

India is a country full of wretched
beggars and snake charmers

భారతదేశం నిరుపేదదేశం! పాములను ఆడించేవారు నివసించే అభివృద్ధికి నోచుకోని దేశం.

సుప్త సింహం జూలు దులుపనున్నది!
వేయి సంవత్సరాల నిరంతర దోపిడీ ఆర్థికంగా పుంజుకొంటోంది!!

ఇంగ్లీషువారు ఎన్నో అసత్యప్రచారాలను మన సంస్కృతిపై చేశారు. అందులో ఒక్కటి - భారతదేశం ఓ అనాగరిక దేశమనే ప్రచారం.

"హిందూ మహాసముద్రం అడుగునున్న బురదనంతా తీసి మీ (బ్రిటిష్‌వారి) ముఖాలమీద కొట్టినా, మీరు (బ్రిటిష్ క్రైస్తవం) మా భారతీయ సంస్కృతిపై చల్లిన బురద కంటే తక్కువే" అని వాపోయారు స్వామి వివేకానంద.

('లేవండి, మేల్కొనండి!' అనే పుస్తకంలోని 8 సంపుటి)

భారతీయులు పాములు ఆడించటం తప్ప ఏమీ తెలియని అనాగరికులనీ, పిల్లల్ని ఎత్తుకుపోయే వారనీ, రథచక్రాల క్రింద మనుష్యుల్ని బలిచ్చే దేశమని ప్రచారం చేశారు, చేస్తున్నారు.

రత్నగర్భ అయిన భారతదేశం వేల సంవత్సరాలుగా ఓ సుసంపన్న దేశంగా పేరుగాంచి, అప్పటికున్న అన్ని దేశాలతో వ్యాపార సంబంధాలు కలిగి ఉండేది. సుగంధ ద్రవ్యాలు, నూలు, పట్టువస్త్రాలు, బంగారు, వెండి ఆభరణాలు ఎగుమతి చేసే దేశంగా ప్రసిద్ధి గాంచింది.

ఈ రోజుకీ రత్నగర్భ అయిన భారతదేశంలో బయటపడని (పద్మనాభ దేవాలయం) బంగారం విశ్వంలో ఏ దేశంలోనూ ఉండి ఉండదు. భారతమాత... బంగారుతల్లి, విశ్వవిజేత, కర్మభూమి, వేదభూమి. ప్రపంచానికి నాగరికత నేర్పిన మన దేశాన్ని అభివృద్ధి చెందని అనాగరిక దేశమని దుష్ప్రచారం చేశారు. రాజకీయ కారణాలవల్ల భారతదేశం శోషించబడింది; బడుతోంది.

'సోనే కీ చిడియా' (బంగారు విహంగం)గా ప్రసిద్ధిపొందిన, అంగళ్లలో రత్నాలు అమ్మిన దేశం నిరుపేద ఎప్పుడయ్యింది? స్వర్ణయుగంగా పేరొందిన కాలం 'భిక్షుకుల దేశం' ఎందుకయ్యింది? విశ్వగురువుగా ప్రపంచానికి మార్గదర్శనం చేసిన దేశం అనాగరికమా? ప్రపంచ ఆదాయంలో 32-24 శాతం ఉన్న దేశం ఎప్పుడు బీదదయ్యింది? వైభవోపేత చరిత్ర కలిగిన భారతదేశాన్ని 'ఇండియా'గా పేదదేశంగా బ్రిటిష్ వారు ప్రచారం చేశారు.

క్రైస్తవ మత ప్రచారం కోసం చేసిన కుతంత్రాలు ఇవి.

క్రైస్తవ సంఘాలు తెల్లవారి 'నల్ల' డబ్బులు దండుకొని భారత్‌లో మతాలు మార్చే వ్యాపారం మొదలుపెట్టారు. తాము పేదలుగా మార్చిన వారికి భిక్షవేసి, మతం మార్చి, ప్రభుత్వానికి తోడ్పడే 'అంగం'గా చర్చిని నిలబెట్టుకొన్నారు.

అ'సత్య', 'జిత్తు'లమారి సినిమాల్లో భారతీయుల్ని నిరుపేదలుగా చూపించి, చందాలు వసూళ్లుచేసి, క్రైస్తవులుగా మార్చి చర్చి వారు వ్యాపారం పెంచుకొన్నారు. సేవ ముసుగులో మతం మార్చే మహమ్మారీలను తయారు చేశారు.

✿ ✿ ✿

క్రైస్తవ మత విస్తరణాసక్తులైన బ్రిటిష్ పాలకులు, వారి మానసిక పుత్రులైన రాజకీయ నాయకులు ప్రాచీనదేశానికి అనాదిగా ఉన్న భారతదేశమని పేరు మార్చేసి 'ఇండియా'గా నామకరణం చేశారు.

'జ్ఞాన' సముపార్జన (భా)పై అనురక్తి కలిగిన దేశం భారతదేశం.

భారతదేశమంటే - భరతుడు గుర్తొస్తాడు.

భారతదేశమంటే - యజ్ఞభూమి గుర్తొస్తుంది.

భారతదేశమంటే - ఋషిపీఠం గుర్తొస్తుంది.

రాముడు, కృష్ణుడు, హరిశ్చంద్రుడు... గుప్తులు, స్వర్ణయుగాలు,

భారతదేశపు సంపద

"ప్రపంచ సంపదలోని మూడు వంతుల సంపద భారతదేశం నుండే వచ్చింది. ఈ రోజుకి కూడా అదే స్థితి. ప్రాచీన భారతీయ వాణిజ్యం ప్రపంచ చరిత్రలో ఒక కీలక బిందువు. ఏ దేశం దానిని పొందిందో ఆ దేశం శక్తివంతమై నిలిచింది. ఆ దేశం సంస్కరింపబడింది. గ్రీకులు దానిని పొంది గొప్ప గ్రీకులయ్యారు. రోమన్లు దానిని పొంది శక్తి సంపన్నులయ్యారు. ప్రపంచ చరిత్రలో శక్తిని పుంజుకున్న ప్రతి దేశమూ భారతదేశాన్ని జయించాలని ఆశించింది. కారణం – "భారతదేశపు సంపదే". భారతీయుల సంపదల గురించి కథలు కథలుగా ప్రపంచ దేశాల్లో ప్రాచుర్యం ఉండేది. ధనికులవ్వాలనే కాంక్షతోనే ఈ దేశంపై ఎందరో దండయాత్రలు సాగించారు."

– స్వామి వివేకానంద

శ్రీకృష్ణదేవరాయలు... అంతా గుర్తొస్తారు. కానీ ఇండియా అంటే ఇంగ్లీషువాడు పీడించిన కాలం గుర్తుకొస్తుంది.

ఎల్లలు దాటిన సంపద

లోక్‌సభ స్పీకర్ శ్రీమతి సుమిత్రామహాజన్ ఆ మధ్య లండన్‌లో ఓ మ్యూజియం చూడటానికి వెళ్లినప్పుడు జరిగిన అనుభవం ఓ సభలో వెల్లడించారు:

అక్కడ వస్తు ప్రదర్శనశాలలో ఉన్న 'కోహినూర్' వజ్రాన్ని– కొంచెం దగ్గరగా ఆమె వీక్షిస్తుంటే అక్కడున్న అధికారి వారించాడట (దూరం నుంచి చూస్తే దాని మెరుపులు కనిపిస్తాయనే ఉద్దేశ్యంతో). అందుకు ఈమె ఒకింత నొచ్చుకొంటూ, అతనితో, 'ఇది మాదే తెలుసా? నేను భారతదేశం నుంచి వచ్చాను' అన్నారట. 'తెలుసు–మీరు నిలబెట్టుకోలేకపోయారు– కాబట్టి మాదయ్యింది' అన్నాడట ఆ అధికారి.

వివిధ దేశాల నుంచి కొల్లగొట్టిన ఎన్నో ఆభరణాలు, నెమలి సింహాసనం వంటి అపురూప వస్తువులు, శిల్పాలు, కత్తులు, కళా వస్తువులు... ఆ వస్తు ప్రదర్శనశాలలో పెట్టుకొన్నారు. అంతర్జాలంలో వీటి బొమ్మలు చూడొచ్చు. ఆనాటి అఖండభారతం నుంచి కొల్లగొట్టి పట్టుకుపోయి ఆ సంపదను చూస్తుంటే దేశభక్తులకెవరికైనా కడుపు తరుక్కుపోతుంది.

పంచలోహాలతో చేసిన ఎన్నో విగ్రహాలు, శివప్రతిమలు, పంచముఖ గణేష్,

'పేద'గా మలచిన విధానం

1876 - 1900 సంవత్సరాల మధ్య మన దేశంలో నాలుగు భయంకరమైన కఱవులు సంభవించాయి. ఆంగ్ల ప్రభుత్వం ఇచ్చిన గణాంకాల ప్రకారం ఈ కఱవుల వల్ల 1.9 కోట్ల మంది చనిపోయారు. ప్రజల అన్నం దొరకక అలమటిస్తుంటే, టన్నుల కొద్దీ తమ ఉత్పత్తులన్నిటిని భారతదేశం మీద బలవంతంగా రుద్దారు. మనదేశం నుంచి ముడి పదార్థాలను ఇంగ్లాండ్ పట్టుకుపోయి – ఇక్కడ పరిశ్రమలకు తీవ్రమైన విఘాతం కల్పించారు. నాణ్యతతో కూడిన భారతదేశ వస్త్రాలపై నిషేధం లేకుంటే బ్రిటన్ నూలు మిల్లులు పోటీలో నిలబడలేక ఏనాడో సహజంగా మూతపడి ఉండేవి.

"భారతీయ ఉత్పత్తుల మెరుగైన నాణ్యత, అపార కౌశలం కారణంగా పాశ్చాత్య దేశీయులు భారతీయ వస్త్రాలను ఇష్టపడేవారు. దాన్ని దెబ్బతీయటానికి, దిగుమతి సుంకాలు, ఆక్ట్రాయ్‌లను విపరీతంగా పెంచి, మన వస్తువులపై గిరాకీని తగ్గించే ప్రయత్నం జరిగింది. భారత నూలు వస్త్రాలపై 27.5 శాతం మార్కెటింగ్ సుంకాన్ని, 10 శాతం దిగుమతి సుంకాన్ని విధించారు.

లెక్కలేనన్ని బౌద్ధ విగ్రహాలు ఎల్లలు దాటిపోయాయి. (ఇవి కాక 1947తర్వాత దేవాలయాలలో దొంగలు పడి దోచుకొన్న దాదాపు 22,000 విగ్రహాలు కూడా ఎల్లలు దాటిపోయాయి.)

బంగారు పక్షి రెక్కలు తెగకొట్టారు..

భారత్‌లో పర్యటించిన పాహియాన్‌వంటివారు మన దేశ వైభవాన్ని కీర్తించారు. 'బిచ్చగాళ్లని, దొంగల్ని చూడలేదు' అని ఆశ్చర్యం ప్రకటించారు. తురకలు మత మౌఢ్యంతో దేవాలయాలు ధ్వంసంచేసి సంపదలు కొల్లగొట్టారు. **ఆంగ్లేయులు చేసిన తీవ్రదోపిడీవల్ల భారత్ జి.డి.పి. సా.శ. 1వ సంవత్సరంలో 32 శాతం ఉండగా, బ్రిటిష్ వదిలి వెళ్లేసరికి 1950 సంవత్సరానికి 4 శాతంకి దిగజారింది. 1700 సంవత్సరంపాటు విశ్వంలోనే సూపర్‌పవర్‌గా ఉన్న మన దేశానికి 'పూర్' స్టాటస్ ఇచ్చారు. దోపిడీ చేశారు.**

గోధుమలను ఇంగ్లాండుకు తరలించటం అమానుష క్రియ!

"భారతీయులు కఱవు కారణంగా ఆకలి చావులకు గురి అవుతుంటే లండన్ భారతదేశపు రొట్టెలు తింటోంది" - మైక్ డేలిస్

"అనేక వేల శవాలను పాత బావులలో పడవేశారు. చనిపోయిన వారికి అంతిమ సంస్కారాలు జరపలేని స్థితిలో బంధువులున్నారు.

అన్నంకోసం తల్లులు పిల్లల్ని అమ్ముకొన్నారు. ఆకలితో మరణిస్తోన్న వారు తమ కుటుంబ సభ్యులను చెరువులలోకి తోసి, తాము ఆత్మ హత్యలు చేసుకొన్నారు." - లెఫ్టినెంట్ కల్నల్ రోనాల్డ్ రాస్ (1877)

ఈ రకమైన దుష్ప్రచారాలవల్ల మనం నిజంగానే పేదదేశం వారమనే ఆత్మన్యూనతా భావన ప్రజల్లో పెరిగింది. ప్రపంచదేశాల ముందుకు భిక్షాపాత్రతో వెళ్లే మనస్తత్వం మన నాయకులలో కలగటానికి కారణం ఇదే. ఈ భావన వల్ల ఆర్థికాభివృద్ధికి తోడ్పడే సామర్థ్యం ఉన్న సమాజాన్ని నాశనం చేసుకొన్నాం.

హిందూ గ్రోత్ రేట్

'స్వాతంత్ర్యానంతరం' విధివిధానాలలోపం వల్ల వృద్ధిరేటు ఎన్నడూ 3.5కి మించలేదు. దీనినే మనదేశపు ఆర్థికవృద్ధి రేటును 'హిందూ గ్రోత్ రేట్' అంటూ అవహేళన చేశారు.

ఈ రకపు అసత్యప్రచారాలు ప్రజల మానసికతపై ప్రభావం చూపాయి. అందుకేనేమో మన ప్రజలకు విదేశీయానాలపై మోజు పెరిగింది. కానీ.. పోఖ్రాను పరీక్షలు, రాకెట్ ప్రయోగాలు కారణంగా భారత ప్రజల వైభవం విదేశీయులకు అర్థమయ్యింది. సూపర్ కంప్యూటర్ల తయారీ, రోదసీ ప్రయోగాలు, మౌలిక సదుపాయాల నిర్మాణం వల్ల, కోవిడ్ వాక్సిన్ నిర్మాణంతోపాటు 190 దేశాలకి ఉచితంగా పంపిన చేసిన ఘనత వల్ల మనదేశంపై ప్రపంచ దేశ ప్రజల అభిప్రాయం వర్తమానంలో సకారాత్మకమైంది. విశ్వగురు స్థానం మళ్లీ పొందే దిశలో దేశ నాయకత్వం అడుగులేస్తోంది. భారతదేశ ప్రతిష్ట ఇప్పుడు విశ్వవ్యాప్తమవుతోంది

ప్రపంచ యుద్ధంలో చితికిపోయిన జర్మనీ తిరిగి పుంజుకుంది. 1965 ప్రాంతంలో అటల్‌బిహారీవాజ్‌పాయి గారు జర్మన్ దేశీయుడైన ఓ మిత్రున్ని

సమాజచిత్రం : నాడు-నేడు

ఈనాడు మనకు కనిపిస్తున్న దారిద్ర్యం, దుఃఖం, గతంలో కూడ మన సమాజంలో ఇలాగే ఉండేవి అనేమాట నిజమా? చరిత్రచెప్పే కథ మాత్రం దీనికి భిన్నంగా ఉంది. గతంలో ఈదేశం చూడవచ్చిన కొందరు విదేశీ యాత్రికులు తామిక్కడ చూచిన విషయాలను గురించి ప్రత్యక్ష సాక్ష్యాలను వివరంగా ఇచ్చి ఉన్నారు. ఈనాటికీ లభ్యమవుతున్న వారి వ్రాతల ప్రకారం "ఇచటి ప్రజలు సుఖం, సంతృప్తి కలవారు. ఇచట అనాథులు, బిచ్చగాండ్రు లేరు. యాత్రలకు వెళ్ళే ప్రజలు దొంగతనం జరుగుతుందేమో అన్న భయం ఛాయామాత్రమైనా లేక ఏండ్ల తరబడి తాళాలు వేయకుండా ఇండ్లను విడచిపోయేవారు. ప్రజలు నీతినితప్పి ప్రవర్తించిన ఉదాహరణలు చాలా అరుదు. వ్యవహారాలలో అందరూ కడు ధార్మికులు, ఉదారులు, విశ్వాసపాత్రులు, పరాక్రమోపేతమై, శక్తి సంపన్నమైన జాతి వారిది. వారు ధనవంతులు, మేధావంతులు" అని తెలుస్తోంది. ఇటువంటి దేదీప్యమానమైన వర్ణనలు విదేశీ యాత్రికులు చెయ్యడంలో వేరే ఉద్దేశ్యాలేమి ఉండే అవకాశం లేదు. ఈనాడు రష్యా చైనాల్లో ఉన్నటువంటి ఇనుపతెరలు మన దేశంలో లేవు. ఈ దేశమందంతటా తమ ఇష్టం వచ్చినట్లు అనేక సంవత్సరాల పాటు తిరిగారు. అటువంటప్పుడు వారు వ్రాసిన వ్రాతలు సంశయాతీతమైన సత్యాలుగా మనం విశ్వసింపక తప్పదు. దైనందిన జీవితంలోని ఇతర అంశాలన్నిటినీ వదిలివేసి, కేవలం ఆధ్యాత్మికరంగంలో మాత్రమే మనవారు ఉన్నతిని సాధించారని కొందరు చెప్పే మాటల్లో ఏ మాత్రం సత్యం లేదు. అన్ని రంగాల్లోనూ మనం అగ్రగాములమే!

కలిసినప్పుడు, ఆ దేశ పరిస్థితులను గురించి అడిగారు. అందుకు ఆ మిత్రుడు, "ఇప్పుడు వచ్చి చూడండి! ఇదివరకటికన్నా మిన్నగా నిర్మించుకొన్నాం. మేం మానసికంగా దృఢత్వం కలవాళ్లం. పరిశ్రమించటం మా వ్యసనం" అన్నాడట. అటువంటి మానసిక దృఢత మనలో పెరగాలి. సమర్థ భారతాన్ని నిర్మించుకోవాలి.

ఆత్మనిర్భర భారత్: భారతదేశం - అంగళ్లలో రత్నాలు అమ్మిన దేశం! మళ్ళీ ఆ స్థితి రావాలంటే అందరూ నిజాయితీగా పన్నులు కట్టాలి!! విశ్వంలో మనం అభివృద్ధి చెందిన దేశాల జాబితాలో చేరాలి.

J

Judicial System in India was Introduced by us (British)

ఇండియాకి న్యాయవ్యవస్థ ఇచ్చినది మేమే (బ్రిటీష్)

EFFECTS:

- Natural consensus-based solutions vanished from Indian life and society.
- Long-pending cases are the contribution of the present judiciary in India which results in 'Justice delayed being Justice denied.'
- Economic implications are harming too many families and thereby the nation, because of the extreme delays in court.
- Hundreds and thousands of innocent patriots during the freedom struggle were jailed or hanged under the guise of the British legal system and judiciary.
- British promulgated Indian Penal Code in India (drafted by Macaulay) to curb the rights of Indians and strengthen the British rule in India.

FACTS:

- The elders of the villages and communities used to resolve disputes of all kinds in a highly effective manner.
- Nyaya & Dharma-Sutras of our ancient land are comprehensive and pragmatic; not only humanitarian but also address the environment and society at large.
- Delivery of Justice was decentralized in Bharat and focused on the mutual settlement of disputes.
- Settlement of disputes used to be very quick - usually satisfying 'the punished' also.
- Sense of `repentance'- Pashchattapa is a landmark in Bharat's judicial system.
- There are many documentary proofs which show and establish the efficacy of village-based/ community- based judicial pronouncements in ancient Bharat.

Judicial system in India was
introduced by us (Britishers)

ఇండియాలో న్యాయవ్యవస్థ ఏర్పరచినది మేమే (బ్రిటిష్)!

సంస్కృతిని నిలబెట్టాల్సిన న్యాయ స్థంభం!

నేటి 'లా' పాఠ్యపుస్తకాలలో ప్రాథమిక విషయ బోధనలో న్యాయవ్యవస్థ లాటిన్, గ్రీకు దేశాల ద్వారా మనదేశానికి తెచ్చారని, బ్రిటిష్ వారి పాలనలోనే మనదేశంలో 'న్యాయ వ్యవస్థ' విస్తరించిందని బోధిస్తున్నారు. ఇది పచ్చి అబద్ధం!

భారతదేశంలో అనాదిగా న్యాయవ్యవస్థ ఉంది.

ధర్మపీఠం పేరిట, న్యాయవ్యవస్థ ప్రతి గ్రామంలోనూ ఉండేది. కక్షిదారులను స్థానిక పెద్దలు రచ్చబండకు పిలిపించి తగాదా విషయాలను పరిశీలించి, తద్వారా న్యాయ నిర్ణయం చేసి తీర్పులు ఇచ్చే వ్యవస్థ ప్రతిష్ఠించబడి ఉంది. భారతీయ న్యాయవ్యవస్థ ఆ వ్యక్తులలోని నీతినీ, నిజాయితినీ ఉద్దేశింపజేసేదిగా ఉండేది. న్యాయనిర్ణేతలు కొన్ని సందర్భాలలో మారువేషంలో పర్యటించి సత్యం తెలుసుకొని, తీర్పు ఇచ్చేవారు.

ధర్మమూలమైన న్యాయం, సత్వర నిర్ణయం, పశ్చాత్తాపం కలిగేలా చెప్పిన తీర్పులు మన దేశ న్యాయ వ్యవస్థ ప్రత్యేకత! దీన్ని సమూలంగా నాశనం చేశారు బ్రిటిష్ వారు.

పురాతన భారతీయ న్యాయ వ్యవస్థకు భిన్నంగా బ్రిటిష్ వారు రుద్దిన న్యాయవ్యవస్థ వ్యవహరించింది. ఇలా మనదేశంలో బ్రిటిష్ న్యాయ వ్యవస్థ భారతీయ మూల సంస్కృతికి వ్యతిరేకంగా, వెగటుపుట్టేలా, విశ్వాసం పోయేలా ఇస్తున్న తీర్పులు

మనదేశంలో 'లోక్ అదాలత్'లు అనే ప్రజా కోర్టులను నెలకొల్పిన సుప్రీంకోర్టు (మాజీ) ముఖ్యనాయాధీశులు శ్రీ పి.ఎన్. భగవతి – "నాకిలాంటి కోర్టులు ఏర్పడాలి అన్న ఆలోచన రావటానికి కారణం శ్రీ హరివల్లభ్" అన్నారు.

ఎవరీ హరివల్లభ్?

శ్రీ మదన్ మోహన్ మాలవ్య స్ఫూర్తితో, స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెస్ కార్యకర్తగా పనిచేసిన యువకుడు హరివల్లభ్. గాంధీజీ ఆ యువకున్ని అతని భార్యను "వనవాసిక్షేత్రంలో మారుమూల కారడవుల్లో, కొండల మీద నివసిస్తున్న నిరుపేదల మధ్యకు వెళ్లి వారి సేవ చేయండి" అని కోరారు. హరివల్లభ్ ఓ గ్రామం చేరి అక్కడ వనవాసులను కలిశాడు. వడ్డీ వ్యాపారుల ఉచ్చులోపడిన ఆమాయకుల్ని రక్షించే పనిలో నిమగ్నమయ్యాడు. వారిని అక్షరాస్యులను కావించాడు. లెక్కలు చేయటం నేర్పాడు. పలకలమీదే అప్పు, వడ్డీలపై అవగాహన కలిగించాడు. ఆ తర్వాత అప్పులిచ్చి మోసం చేస్తున్న వ్యాపారులను పిలిపించేవాడు. పెద్దల సాయంతో తీర్పు చెప్పి వారి తగాదాలను తీర్చేవాడు.

45 సంవత్సరాలలో 60,000 తగాదాలను హరివల్లభ్ పరిష్కరించాడు. కలలోనైనా ఊహించలేని న్యాయ వ్యవస్థను మారుమూల పల్లెల్లో ఏర్పాటు చేశాడు. ఇంగ్లీషువారు మన నెత్తిన కూర్చోకముందు మనకిలాంటి వికేంద్రీకృతమైన న్యాయ వ్యవస్థ, విద్యావ్యవస్థ, ఆర్థిక వ్యవస్థ ఉండేవి అన్న విషయం మన గుర్తు చేసుకోవాలి.

– శ్రీ వాకాటి పాండురంగారావు గారి రచనల నుంచి

దేశహితైషులకు వేదనను, ఆందోళనను కలిగిస్తున్నాయి.

వలసవాద ఆలోచనలను ఇంకా పట్టుకొని వ్రేలాడే అనేక వ్యవస్థలలో భారతీయ న్యాయవ్యవస్థ అగ్రగామి. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఏ విధమైన సంస్కరణలకీ ఇష్టపడని వ్యవస్థ దాని ప్రత్యేకత. కక్షిదారునికి ఏమీ అర్థం కాని భాషలో మాట్లాడటం, జడ్జీలను మీ లార్డ్ అని సంబోధించడం, 'ఆంగ్ల దొరల' సౌకర్యార్థం ప్రారంభించిన వేసవి సెలవులను ఇప్పటికి వినియోగించుకోవడం, యూరోపియన్‌ల వలె ఉన్నతాసనంపై కూర్చోపెట్టడం, కింద అడ్వకేట్లు కూర్చోవడం వీటికి కొన్ని ఉదాహరణలు.

'తనకు రాని, తనది కాని భాషలో, తన తరఫున మాట్లాడే న్యాయవాది, మన భాషే అర్థం కాని వ్యక్తి ఇచ్చే తీర్పు' ఇదీ విదేశీ న్యాయవ్యవస్థ తీరు. దీనినే మనం దిగుమతి చేసుకున్నాం.

'తీర్పు చెప్పేటప్పుడు న్యాయాధికారులు మౌలికమైన కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి' అంటుంది భారతీయ న్యాయశాస్త్రం.

1) సహజమైన న్యాయ దృష్టికోణం.
2) బాంధవ్యాల్ని పట్టించుకోని నిష్పక్షపాత బుద్ధి.
3) నిర్భయమైన తీర్పు.
4) సత్వరన్యాయం (ఆలస్యంగా ఇచ్చే తీర్పు మహాదోషం.)
5) నేరం చేసిన వానిలో పశ్చాత్తాపబుద్ధి కలిగించటం ప్రధానం.
6) న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం సడలరాదు. సంస్కారవంతమైన సాధారణ ప్రజ తృప్తిపడేలా తీర్పు ఉండాలి.
7) బలహీనునికి 'బలం' ఇచ్చేదిగా వ్యవస్థ ఉండాలి.
8) ఓడిపోయిన పక్షానికి కూడా సమగ్ర విచారణ జరిగిందని పూర్ణ సంతృప్తి కలగాలి.

పై లక్షణాలు, ప్రయోజనాలు ఏవీ బ్రిటిష్‌వారు అమలుపరచిన న్యాయ విధానంలో లేవు. వారు చేసిన అకృత్యాలకు 'న్యాయస్థాన'మనే ముసుగు తొడిగి, వారికి 'నచ్చని' స్వాతంత్ర్య సమరయోధులనెందరినో ఉరికంబాలెక్కించారు.

✿ ✿ ✿

ప్రాచీన న్యాయ వ్యవస్థ

తమిళనాడులోని వందవాసి అనే పట్టణానికి దగ్గర్లో ఉన్న ఓ గ్రామంలో ఓ శిలాఫలకం లభించింది.

దాదాపు 1400 సంవత్సరాల క్రితం నాటి ఆ శాసనంలో న్యాయం, ధర్మం విషయంలో ప్రాచీన భారతం ఎంత ఉన్నతస్థితిలో ఉండేదో తెలిపిన సంఘటన వ్రాయబడి ఉంది:

ఒక గ్రామానికి ఓ మహిళ న్యాయాధికారిణిగా వ్యవహరించేది. తప్పు చేసిన ఓ వ్యక్తిని విచారించి, శిక్ష విధించింది ఆ మహిళ. గ్రామం నడిబొడ్డున ఉన్న ఓ పెద్ద దేవాలయ ప్రాంగణాన్ని, అక్కడ ఉన్న గోశాలని ఓ మాసం పాటు శుభ్రం చేయమన్నదే ఆ తీర్పు ఆదేశం. ఆమె తీర్పు అలా ఇవ్వటం ఓ విశేషమైతే, శిక్ష

పొందిన వ్యక్తి ఆ న్యాయాధికారిణికి భర్త కావటం మరోవిశేషం. మర్నాడు 'శిక్ష' పొందిన వ్యక్తి దేవాలయానికి వెళ్లేసరికి, అతని భార్య అక్కడి పశువుల కొట్టాన్ని శుభ్రం చేస్తూ కనిపిస్తుంది. భర్త ఆశ్చర్యపడతాడు. 'రచ్చబండలో న్యాయాధికారిణి, ఇక్కడ మీకు సహధర్మచారిణిని' అంటుంది ఆ మహిళ.

✿ ✿ ✿

రామశాస్త్రి ప్రభుణే ఓ ప్రసిద్ధన్యాయాధీశుడు. మాధవరావు పేష్వా ఆస్థానంలో పనిచేసేవాడు. అన్న కొడుకు స్థానంలో రాజ్యమేలుతున్న మాధవరావుకి తన పాలనను సుస్థిరం చేసుకోవాలనే దురాశతో, దుర్బుద్ధితో అన్న కొడుకును చంపించాలని కుట్ర పన్నుతోన్న విషయం న్యాయాధీశునికి నమ్మకంగా తెలిసింది.

ధైర్యశాలి అయిన రామశాస్త్రి ఆ రాజుకి మరణశిక్ష (సా.శ. 1773) విధించాడు. ఇది ఓ సాహసవంతమైన తీర్పుగా చరిత్రలో నిలిచిపోయింది.

✿ ✿ ✿

కృష్ణస్వామి రెడ్డియార్ తమిళనాడు హైకోర్టుకు చెందిన ఓ (తెలుగు) జడ్జి. ఆయన ఇచ్చిన ఓ తీర్పు సహజమైన న్యాయ దృష్టికోణానికి ఉదాహరణగా చెప్పవచ్చు.

ఆవేశంతో అన్నను చంపిన ముద్దాయి కేసు విచారణ పూర్తయ్యింది. "నీవు చేసిన నేరానికి ఉరి, లేదా ఆజన్మఖైదు శిక్ష వెయ్యాలి కానీ..." అంటూ తీర్పు చెప్తున్నారు జడ్జి కృష్ణస్వామి. కోర్టులో ఉన్న జనం ఉత్కంఠతతో వినసాగారు.

"అన్న కుటుంబం అనాథ అయ్యింది. ఆ కుటుంబానికి ఏ లోటూ లేకుండా చూసుకోవలసిన బాధ్యత నీది. పిల్లల చదువులు, పెళ్లిళ్లకు నువ్వు పూర్తి బాధ్యతతో వ్యవహరించాలి. ఇదే నా తీర్పు" అన్నారు జడ్జిగారు.

ముద్దాయి గట్టిగా రోదిస్తూ జడ్జీ కాళ్లపై పడ్డాడు. అక్కడున్న జనుల ఆనందానికి అవధులు లేవు. అంతా నిలబడి చమర్చిన కళ్లతో హర్షం వెలుబుచ్చారు.

✿ ✿ ✿

8వ శతాబ్దంలో జరిగిన కథ. మాధవవర్మ నాటి విజయవాడను పాలిస్తున్న రోజులు. రథం క్రిందపడి మరణించిన తన కుమారుని మరణానికి కారకుడైన వారిని శిక్షించమని ఓ తల్లి రాజుని అర్థించింది. తప్పుచేసిన వ్యక్తి తన కుమారుడని తెలిసి కూడా, అతనికి మరణశిక్ష విధించాడు మాధవవర్మ.

✿ ✿ ✿

ప్రేరణ, ప్రయోజనం, ప్రాధాన్యత

అనాదిగా ఉన్న భారతీయ న్యాయవ్యవస్థకు, బ్రిటీష్ న్యాయవ్యవస్థకు ప్రధానంగా ఈ మూడు విషయాలలో తేడా ఉంది.

1. ప్రేరణ : భారతీయ న్యాయవ్యవస్థకు ప్రేరణ ధర్మశాస్త్ర గ్రంథాలు. కాలానుగుణంగా ఋషులు అందించిన స్మృతులు.

బ్రిటీష్ న్యాయవ్యవస్థ క్రైస్తవ మత విలువల (బైబిల్) ఆధారంగా అల్లిన వ్యవస్థ. ధర్మాంశాలు తిరస్కరించబడేలా వారు ప్రవేశపెట్టిన హిందూ కోడ్, ఆలయపాలనా వ్యవస్థ ఇందుకు ఉదాహరణలు.

2. ప్రయోజనం : భారతీయ న్యాయవ్యవస్థ ప్రయోజనం 'ప్రజాశ్రేయస్సు'. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ఏర్పడిన రాచరిక వ్యవస్థ ఉండేది. ధర్మానికే పెద్దపీట.

విదేశీ వ్యవస్థలో పాలకుల స్వప్రయోజనాలే ప్రధానంగా నిర్మించినవి, మత విస్తరణ, ఆక్రమిత రాజ్యాలను చెప్పుచేతలలో పెట్టుకొనేవిగా, విస్తరవాదమే ప్రయోజనంగా విధించిన చట్టాలు ఇందుకు ఉదాహరణలు. ప్రజా ప్రయోజనాలను పట్టించుకోని వ్యవస్థ.

3. ప్రాధాన్యత : భారతీయ న్యాయవ్యవస్థ - బాధ్యతలను బోధించినది. తండ్రిగా, కొడుకుగా, భర్తగా నీ ధర్మం ఏమిటి? నీ బాధ్యతలు ఏమిటని బోధించిన న్యాయసూత్రాల ఆధారంగా నిర్మించినది. విస్మరిస్తే దండన.

ఇందుకు భిన్నంగా 'హక్కుల ఆధారిత' వ్యవస్థ బ్రిటీష్ వదిలిన వ్యవస్థ. అందుకే హక్కుల సంఘాలు వెలిసాయి. వృద్ధాశ్రమాలు బయలుదేరాయి.

స్వాతంత్ర్య సంగ్రామాన్ని నిర్వీర్యం చేసే ఉద్దేశ్యంతో భారతీయులను భయభ్రాంతులను చేయడానికి ఏర్పాటు చేసినది బ్రిటీష్ న్యాయవ్యవస్థ. భగత్‌సింగ్ వంటి వేలాదిమందిని ఉరికంబం ఎక్కించటానికి ఉద్దేశించినది ఈ అ'న్యాయ' వ్యవస్థ.

✿ ✿ ✿

మనదేశాన్ని చూడటానికి వచ్చిన మెగస్తనీసు, పాహియాన్, యువాన్‌చాంగ్ ఇక్కడి న్యాయవ్యవస్థను చూసి కొయ్యబారి పోయారు. దేవునిముందు, దీపంముందు తమ తప్పు ఒప్పుకొంటున్న వారిని చూసి ఆశ్చర్యపోయారు.

పాపభీతి, దైవభక్తి ప్రజలలో నైతికతను ఎలా పెంపొందించిందో ఆశ్చర్యంగా వర్ణించారు ఆ యాత్రికులు. తప్పుడు సాక్ష్యం ఇచ్చిన వారికి పరమేశ్వరుని న్యాయస్థానంలో శిక్ష పడుతుందనే భీతిని భారతీయులలో గమనించారు. ఇక్కడి 'స్మృతుల్ని' అధ్యయనం చేశారు.

సంస్కరించడం ప్రధానం - అదే భారత న్యాయశాస్త్ర విధానం

న్యాయం, చట్టం అందరిపట్ల సమానంగా ఉండి తీర్పు చెప్పటం- రాజు కర్తవ్యమని, తీర్పు చెప్పడంలో బంధుప్రీతి తగదని, సోదరుడని, కుమారుడని చూడవద్దని 'యాజ్ఞవల్క్య స్మృతి' చెప్పింది. ఏమీ తెలియని అమాయకుడు నేరం చేస్తే వానికి ఓ శిక్ష. అదే నేరం- విద్యావంతుడు చేస్తే తీవ్ర శిక్ష. ఇది మనుస్మృతి చెప్పిన న్యాయం. తప్పు చేసిన సామాన్యుని కంటే నేరం చేసిన రాజుకు వెయ్యి రెట్ల అధిక జరిమానా మనువు విధించాడు. భారతీయ న్యాయవ్యవస్థ కేవలం పాలనలో ఎన్నడూ భాగం కాదు. అది నైతికతను పెంపొందించే వ్యవస్థ. వ్యక్తిలో 'పశ్చాత్తాప బుద్ధి' పెంపొందించే వ్యవస్థ. మనిషి నడవడికను సంస్కరించే వ్యవస్థ.

గౌతమ ధర్మసూత్రాలలో 'జడ్జి'ల అర్హతలు పేర్కొన్నారు. ఇప్పటిలా కేవలం సీనియారిటీ అర్హత కాదు. అతని ప్రవర్తనే ముఖ్యం అన్నది భారతీయశాస్త్రం. మన 'లా' కళాశాల విద్యార్థులకు ఏన్నడూ చదవని 'మనుస్మృతి'ని తగలబెట్టమనే దేశద్రోహం వామ పక్షీయులు ఉసిగొల్పారు.

విద్యార్థులకు మన స్మృతులు, చాణక్యుని అర్థశాస్త్రం పరిచయం చేస్తే సమాజం లాభపడుతుంది. వీరివల్ల న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెంచేందుకు దోహదపడే మంచి న్యాయమూర్తులు లభిస్తారు. స్వాతంత్ర్య భారతదేశంలో శాస్త్ర ప్రయోజనాలు ప్రజలకు అందే రోజు వస్తుంది.

కులసంఘాలు, కుటుంబ పెద్దలు, ధార్మిక గురువులు కలిసి ఏర్పాటు చేసుకున్న ఒక వేదిక ద్వారా చిన్న చిన్న పేచీలు పరిష్కరించుకోవాలి. అంతేకాని చిన్న చిన్న విషయాలకు కోర్టులను ఆశ్రయించే పరిస్థితి ఉండకూడదు. న్యాయ వ్యవస్థను భారతీయకరణ చేసినప్పుడే ఇది సాధ్యం! అప్పుడే దేశంలో పేరుకుపోయిన వేలాది కేసుల నుంచి విముక్తి లభిస్తుంది.

K

Knowledge of Administrative Systems - Our Gift to India (British)

భారతీయులకు 'రాజ్యతంత్రము',
'రాజ్యపరిపాలన' నేర్పించింది కూడా మేమే!

EFFECTS:

- In the name of administration, 'a white elephant' (expensive) was thrust on the country which was not people-centric, and used our own people to serve the interests of colonial masters and loot the wealth of the country.
- The administrative procedures were designed:
  - to help the British dominance over native rulers.
  - to impose heavy burden on people through heavy taxes through the introduction of the Zamindari system.
  - to plunder India's wealth (forests, mines, gems, agricultural products and other trades).
  - to support the missionaries in fulfilling their religious conversion agenda.
  - to turn Indians into glorified clerks in their administration.
- Inferiority complex developed among Indians; this impacted people adversely and made them appreciate everything dictated by European rulers as sacrosanct.
- Some Indian politicians even pleaded with the British not to leave the country.
  - They made India a raw material supply source after de-industrialization of India to serve their interests.
  - Our universities had courses on Sciences, Economics, Governance, Warfare sciences, Theologies, Medicine and Philosophies.

FACTS:

- Indian kings used to treat their subjects as their children. We have ample evidence from Indian literature.
- Discovery of the text, Kautilya's Artha Sastra came as a rude shock to western intellectuals, in which excellent administrative policies are discussed.
- Valmiki Ramayana contains governing principles and management of people, resources, and employees.
- Mahabharata is an excellent treasure-house of governing principles reflecting the genius and broadmindedness of Indian thinking of governance.
- Literary text `Raghuvamsa' written by Kalidasa contains the description of the wonderful characteristics of the emperor.
- People from all over the world came to our Universities and Centers of Learning to make their lives more prosperous, happy and organised.
- The total number of all types of cases (Civil and Criminal) at all levels rose to 5 crores, including over 1,69,000 court cases pending for more than 30 years in district and high courts (as on 2022).

Knowledge of
administrative systems
our Gift to India

భారతీయులకు 'రాజ్యతంత్రము', 'రాజ్యపరిపాలన' నేర్పించింది కూడా మేమే!

రామరాజ్య దేశానికి రాజ్యాంగం తెలియనిదా?

"పరిపాలన చేయటం మేమే విశ్వానికి నేర్పించాం. ప్రపంచ దేశాలెన్నింటిలోనో మా పాలన కొనసాగుతోంది."

'రవి అస్తమించని బ్రిటిష్ రాజ్యాన్ని స్థాపించి, అన్ని దేశాలని గుప్పిట్లో పెట్టుకోగలగడం మా ప్రతిభ' అనే భావనతో బ్రిటిష్ ఉండేది. దీన్ని నమ్మిన భారతీయ మేధావులు కొందరు బ్రిటిష్ వారు మనదేశం వదిలి వెళ్ళి పోవటానికి ఒప్పుకోలేదు. చర్చిల్ ఇలా అంటాడు. "I hate Indians. They are beastly people with beastly Religion" (నాకు భారతీయులంటే అసహ్యం. వారు మృగప్రాయమైన మనుష్యులు. వారి మతం జంతు రూపాల మయం). ఇదీ బ్రిటిష్ పాలకులకు మనపై ఉన్న అభిప్రాయం. బ్రిటిష్ అధర్మ పాలన మన సంపదలను కొల్లగొట్టటానికి, పన్నుల పేరిట పీడించటానికి, వాళ్ల పాలనా సూత్రాలు భారతీయ పాలకుల రాజ్యాలను అన్యాయంగా అపహరించటానికి పనికి వచ్చాయి. భారత జాతీయవాదులను ఉరికంబాలెక్కించటానికి వారి 'అ'న్యాయవ్యవస్థ పనికి వచ్చింది.

"వ్యక్తిగతశీలం కలిగిన భారతీయ రాజులు ప్రజలను కన్నబిడ్డల వలె చూసుకొన్నారు" అని అనేక భారతీయ గ్రంథాలలో వర్ణించబడి ఉండటం మనకి

'అర్థశాస్త్రం' పాలనా పద్ధతుల నిధి

"భారత దేశీయులకు ఎప్పుడు చూసినా పారలౌకిక చింతన మాత్రమే తప్ప ఐహికమైన రాజ్యపాలనాది విషయాల్లో ఏ మాత్రం జ్ఞానంలేదు అని ఒక నియమబద్ధమైన పద్ధతిలో పాశ్చాత్య పండితులు ప్రచారం చేస్తూ ఆనందిస్తున్న రోజులలో హఠాత్తుగా ఈ 'అర్థశాస్త్రం' బయటపడడంతో ఏమి చేయాలో తోచక, వాళ్లు నిరర్థకమైన అనేకవాదాలు లేవతీశారు. అవన్నీ అర్థరహితమైనవి. భారతదేశంలో అవిచ్ఛిన్నంగా పాలనాధర్మాలు పేర్కొనబడినవి. కౌటిల్యుడు పేర్కొన్న పూర్వ గ్రంథాలను బట్టి ఈ విషయం తెలుస్తుంది"

– ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడుగారు

తెలుసు. మన గ్రంథాలలో ఇలా చెప్పారు.

శ్లో॥ ప్రజాసుఖే సుఖం రాజ్ఞః ప్రజానాంచ హితే హితమ్।
నాత్మ ప్రియం హితం రాజ్ఞః ప్రజానాం తు ప్రియం హితమ్॥

ప్రజల సుఖంలోనే రాజు సుఖం ఉంది. ప్రజల హితంలోనే రాజు హితం ఉంది. తనకు ప్రియమైనది రాజుకు హితం కాదు. ప్రజలకు ప్రియమైనదే రాజుకు హితము. ఇది భారతీయ సిద్ధాంతం!

☞ భారతీయరాజులు ప్రజలపై ఎంతో ప్రీతితో ఉండేవారు. "తేనెటీగ, పుష్పంలోని మకరందాన్ని గ్రోలినట్లుగా పాలకుల పన్నులు ఉండాలి" (మహాభారతం) అని చెప్పిన దేశం మనది. పుష్పానికి హాని గలకుండా తేనెను గ్రహిస్తుంది ఆ కీటకం! ఆంగ్లేయులు ఇందుకు విరుద్ధం!

☞ బ్రిటిష్ వారు చేసిన పన్నుల చరిత్ర హృదయ విదారకం. "చెఱకుని యంత్రంలో పెట్టి పిప్పి చేసిన చందాన" అని వర్ణించారు చరిత్రకారులు.

☞ "రాజ్యాన్నంతటినీ ఒక్క నియమబద్ధ క్రమంలో, సుఖసంతోషాలతో నిండిన జీవన పద్ధతిలో నడిపించడమే రాజు ప్రధాన లక్షణంగా ఉండాలి" అంటాడు కౌటిల్యుడు తన 'అర్థశాస్త్ర' గ్రంథంలో!

☞ విదేశీ పాలనకు చాలాముందే ఉన్న అనేక రాజ్యాల పాలనా విధానాలు ఈ అర్థశాస్త్రానుసారమే జరిగాయని చెప్పటానికి ఎన్నో ఆధారాలున్నాయి. శివాజీ

భారతీయ రాజ్య పాలకులు ఇలా ఉండేవారు

రఘువంశరాజుల లక్షణాలను మహాకవి కాళిదాసు రచించిన 'రఘువంశం' కావ్యంలో ఈ విధంగా పేర్కొన్నారు.

1. ఉత్తమ సంస్కారాలు ఉన్న కుటుంబంలో జన్మించినవారు.
2. ఫలం లభించే వరకూ, పనిచేసే తత్త్వం ఉన్నవారు.
3. సమస్త భూమండలాన్ని పరిపాలించిన చక్రవర్తులు.
4. ఇంద్రాది దేవతల ఆహ్వానం మేరకు స్వర్గలోకానికి తమ దివ్య రథాలతో వెళ్లి వచ్చే తపఃశక్తి కలవారు.
5. యథావిధిగా యజ్ఞాదులను చేసేవారు.
6. అడిగిన వారికి ఎంతో గౌరవంగా దానాదులు చేసేవారు.
7. అపరాధానికి తగ్గట్లుగా దోషులను శిక్షించటంలో వెనుకాడని వారు.
8. ప్రతీరోజూ బ్రాహ్మీముహూర్తంలో నిద్ర మేల్కొని రాచకార్యాలను నిర్వర్తించేవారు. అలాగే సరైన సమయంలో సరియైన పని చేస్తూ, సమస్యలు వచ్చినపుడు 'జాగరూకులై' ప్రవర్తించేవారు.
9. పాలకులు తన ప్రజలకు సౌకర్యాలను కూర్చటం కోసం మాత్రమే తగిన విధమైన పన్నులు విధించి 'ధనాన్ని' సంపాదించేవారు.
10. అసత్యం మాట్లాడకుండా చాలా జాగ్రత్తలు తీసుకొనేవారు. ఎక్కువ మాట్లాడితే అసత్యం దొర్లుతుందనే స్పృహ కారణాన మితభాషులుగా ఉండేవారు.
11. సత్పురుషులు కీర్తింపదగిన పద్ధతిలోనే శత్రువులను జయింపగోరేవారు. (ఆక్రమణలు, నాగరికులను హింసించటం వంటివి లేకుండా ధర్మ సంస్థాపన కోసమే యుద్ధాలు ఉండాలి.)
12. గృహస్థ ధర్మాన్ని నెరవేర్చే ఆశయంతోనే వివాహం చేసుకొని, పితృఋణ విమోచనం కోసం పిల్లలను కనడం, వారికి విద్యా బుద్ధులను నేర్పించి, పరంపరను కొనసాగించేవారు. కామపురుషార్థం కొరకు కాదు.
13. బాల్యం అంతా అన్యదృష్టి లేకుండా క్రమశిక్షణతో విద్యాభ్యాసం గావించేవారు.
14. యవ్వనంలో శాస్త్రసమ్మతమైన విషయ సుఖాలను అనుభవించేవారు.
15. వార్ధక్య ఛాయలు రాగానే రాజ్యాన్ని సుశిక్షితుడైన కుమారునికి అప్పగించి వానప్రస్థాశ్రమాన్ని తీసుకొని హాయిగా తపస్సు చేసుకొనేవారు.
16. మరణ సమయం రాగానే యోగశక్తితో శరీరాన్ని త్యాగం చేసేవారు.

రాజ్యపాలన అర్థశాస్త్రం ప్రకారం జరిగిందని ప్రొఫెసర్ ఎస్.ఆర్. కులకర్ణి తన మరాఠీ గ్రంథం (శివకాలీన రాజనీతి ఆణి రణనీతి)లో పేర్కొన్నారు.

'రామరాజ్యం' నేటికీ ఓ ఆదర్శపాలనా పద్ధతిగా శ్లాఘించబడుతోంది. రామాయణంలో అయోధ్యకాండ 100వ సర్గలోను- (కశ్చిత్‌సర్గగా ప్రసిద్ధి), మహాభారతంలోని శాంతిపర్వంలోనూ పాలకులు ఆచరించాల్సిన ధర్మాలు ఎన్నో పేర్కొనబడ్డాయి. ప్రపంచంలోని ఏ గ్రంథాలలోనూ ఇలాంటి విజ్ఞానాంశాలు కనబడవు. రాజు అర్హతలు ఏమిటిటి? ఎలాంటి వారిని మంత్రులుగా నియమించాలి? రహస్యంగా ఏ అధికారులని ఎలా పరీక్షించాలి? మంత్రి పరిషత్తులో ఎందరు ఉండాలి? జనపదాన్ని విభజించాల్సిన పద్ధతులు, గూఢచారి వ్యవస్థ ఎలా ఉండాలి? (వీటిని ఈ రచయిత **'విజయపథం'** పేరిట పుస్తకంగా వెలువరించారు) ఇవన్నీ చూస్తుంటే "భారతీయులకు పరిపాలనా విధానమే తెలియదు" అని అంటూ కొందరు విదేశీయులు, అన్యమతస్థులు, తన్మానస పుత్రులైన కుహనా పండితులు చేసే ప్రచారం ఎంత హాస్యాస్పదమైనదో స్పష్టం అవుతుంది.

వేయి సంవత్సరాల బానిసత్వం పోయినా పాలనాపరమైన స్వాతంత్ర్యం ఇప్పటిదాకా మనకు రాలేదనే చెప్పుకోవాలి! బ్రిటిష్ వారు ప్రారంభించిన పాలనా విధానం బదులు భారతీయ పాలనా విధానాన్ని తీసుకొచ్చే ప్రయత్నాలు ఇంతవరకూ నిబద్ధతతో జరగటంలేదు. ఇప్పటికీ వలసవాదులు వదిలి వెళ్లిన విధానాలే కొనసాగుతున్నాయి. స్థానిక స్వపరిపాలనా పద్ధతి నశించింది.

ఇందుకు పునరుద్ధరింపబడాలి. అర్థశాస్త్రాది గ్రంథాలను యువత పరిశీలించి, పరిశోధించినప్పుడే మన దేశ పరమోన్నత జ్ఞానసంపదను ప్రపంచానికి పంచగలుగుతారు. "తామే జ్ఞానవేత్తలమనీ మిగతావారు అనాగరికులనీ" విదేశీ మతాల దుష్ప్రచారాలు అడుగంటుతాయి.

శ్రీరాముడు, రఘువంశ రాజులు, శివాజీ వంటి మన పూర్వపాలకుల గురించిన చరిత్రను చదివించాలి!

L

Lemurian Theory- Gave a New Direction to 'Indian History'

లెమూరియన్ మూలాల పరిశోధన
భారత చరిత్రను ఓ మలుపు తిప్పింది!

EFFECTS:

- Robert Caldwell who descended in Madras along with Christian missionaries invented this theory to divide Indians on the basis of religion and language.
- A political and general History of District of Tirunalveli (1881) was among the first attempts to divide Tamil from Hindu culture.
- Concocted stories were propagated that Christianity existed in ancient Tamil literature.
- Tamils were made to hate Sanskrit and 'Aryans'.
- The missionaries depicted Bhagwan SriRama as an Aryan invader in the south.
- Lemurian theory was used by Christian missionaries to instigate a separate Dravidian identity for Tamils to disconnect them from Bharatheeya culture.
- Tamil language was assigned the Lemurian roots. (by Pseudo Intellectual Risley).
- 'Lemuria' was presented as the main theme in the state museum of Tamil Nadu.
- This theory provoked racial hatred in Srilanka also.
- This theory was instrumental in shaping the ideologies of Justice Party & Dravidian parties, hatred against Ramayana etc leading to anti-Hindi language agitations in Tamil Nadu.

FACTS:

- According to the main protagonists of this theory, namely Robert Caldwell and Philip Lutley Sclater, there was a continent called `Lumeria' in the Indian Ocean. The inhabitants of this continent migrated to south India, when this continent was getting submerged in the Indian Ocean.
- As per the Lumerian theory, Africans and Tamilians belong to the same ethnic race.
- Christian missionary named `Devaneya Pavanar' (1902-1981) concocted many stories about Christianity in Tamil literature based on this theory.
- Demand for separate nationhood in Tamil Nadu, and in the Northeast by some radical Christians is the outcome of this falsehood.

Lemurian theory - Given
a new Direction to
'Indian History'.

లెమూరియన్ మూలాల పరిశోధన భారత చరిత్రను ఓ మలుపు తిప్పింది!

అదిగో పులి అంటే - ఇదిగో తోక!

'విభజించి-పాలించు' అనే సిద్ధాంతాన్ని ఎంతో కుట్రతో అమలుపరచారు బ్రిటిష్ అధికారులు.

- మౌంట్‌బాటన్ దేశాన్ని ముక్కలు చేయటమే లక్ష్యంగా పని చేశాడు.
- ఇక్కడున్నన్నాళ్ళు అదే పనిగా కుట్రలు చేశాడు- దానికి తన భార్య సహకారం కూడ తీసుకున్నాడు.
- మైఖేల్ అనే మరో అధికారి సిక్కులను 'హిందువులు' కాదని ప్రచారం చేశాడు. మైఖేల్ సింగ్‌గా మారి, మరీ తన కుతంత్రాన్ని కొనసాగించాడు. జనాభా లెక్కల్లో 'హిందూ-సిక్కు' అనే గణనను తొలగించాడు. 'హిందూమతం ఓ కొండచిలువ. అది మిమ్మల్ని తినేస్తుంది' అని ప్రచారం చేసి నమ్మించాడు. దాని దుష్ఫలితాలు ఇప్పటికీ మన దేశం అనుభవిస్తోంది.
- అటువంటి కుతంత్రం వలసవాద క్రైస్తవ కూటములు - తమిళనాడులో జరిపించారు. అదే 'లెమూరియన్' పథకం!

ఈ కల్పిత గాథ-పంచతంత్రంలోని 'మేకపిల్ల-బ్రాహ్మణుడు' కథలాగ ప్రజల మస్తిష్కంలోకి ఎన్నో అనుమానాలను చొప్పించింది.

లెమూరియా సిద్ధాంతం ఏమిటి?...

ఇది 1864లో ప్రతిపాదింపబడిన ఊహాజనిత అసత్య సిద్ధాంతం.

ఈ సిద్ధాంతం ప్రకారం 'లెమూరియా' అనే పెద్ద ఖండం ఉండేదిట! ఇది హిందూ మహాసముద్రం ఉన్నచోట ఒకప్పుడు ఉండే పెద్ద ద్వీపం-ట!

ఇది ఈనాటి మడగాస్కర్ నుంచి భారతదేశం, సుమిత్రా వరకు విస్తరించి ఉండేదిట! ఆ కల్పన చేసిన ఘనులు ఇద్దరు తోడుదొంగలు. 'ఒకడు రాబర్ట్ కాల్డ్‌వెల్, మరొకడు ఫిలిప్ లుట్‌లే స్క్లాటర్ (1829-1913). వీరిద్దరు కలిసి పుట్టించినదే ఈ 'కోల్పోయిన లెమోరియన్' అనే సిద్ధాంతం.

ఆ పెద్ద ఖండంలో ఉన్న పెద్ద పెద్ద నగరాలు, సకల శాస్త్రాలను అభ్యసించిన మేధావులూ ఉండేవారట. భూమధ్య రేఖకు సమీపంలో ఇది ఉండేదట.

ఈ భూఖండం హిందూ మహాసముద్రంలో మునిగిపోతున్నప్పుడు ఆ జాతివారు వలసవచ్చి భారతదేశంలో దక్షిణ భాగాన స్థిరపడ్డారట- వారే తమిళులు. ప్రాచీన తమిళ హమ్ లేదా లెమూరియా వాసులు.

యూరోపియన్ భావాలకు, క్రైస్తవ భావాలకు అనుకూలంగా ఈ అసత్య గాథను పకడ్బందీగా అల్లారు. దానికి మద్దత్తు పలికే వారిని తయారు చేసుకున్నారు.

దివ్యజ్ఞాన సమాజం సహ స్థాపకురాలు మేడమ్ హెలెనా పెత్రోవ్నా బ్లావట్స్కీ (1831-1891) ఈ లెమూరియన్ సిద్ధాంతాన్ని ప్రచారం చేసింది. (ఈమె వివేకానందుని సైతం విమర్శించింది.)

భారత సివిల్ సర్వీస్‌కు చెందిన చార్లెస్ డి మెక్లీన్ ఈ సిద్ధాంతాన్ని బ్రిటిష్ వలస పాలకుల అధికారిక పత్రాల్లోకి జొప్పించాడు. భారతీయులను ముక్కుల పరిమాణాల్ని బట్టి వర్గీకరించిన మరో కుహనా మేధావి రిస్లే "ద్రావిడ మూలాలు లెమూరియన్ నుంచి" అని ధ్రువీకరించాడు.

దున్నపోతు ఈనింది...దూడను కట్టేయండి..

ఈ కల్పిత గాథను సమర్థిస్తూ తమిళ గ్రంథాలు వెలువడ్డాయి. మరికొన్ని చిలవలు, పలవలు కల్పించి, సాధారణ తమిళుల మనసుల్లోకి ప్రవేశపెట్టడానికి ఈ గ్రంథాలను ఉపయోగించారు.

A primer of Tamil Literature, (ఎమ్.ఎస్. పూర్ణలింగ పిళ్లై)

ఓ కుత్సిత కుట్రదారుడు కాల్డ్వెల్

ఆర్యశబ్ద ప్రయోగంతో భారతీయుల్ని విభజించాలని ప్రయత్నం చేసిన వారిలో కాల్డ్వెల్ కూడా ఉన్నాడు. కాల్డ్వెల్ ఉత్తర భారతీయుల్ని 'ఆర్యులనీ' దక్షిణ భారతంలో ఉన్నవారిని 'ద్రావిడులనీ' వర్ణించాడు.

కాల్డ్వెల్ వ్రాసిన 'కంపారటివ్ గ్రామర్ ఆఫ్ ద్రవిడియన్ లాంగ్వేజస్ (ద్రావిడ భాషా వ్యాకరణాలు తులనాత్మక అధ్యయనం) అనే తన గ్రంథంలో – దక్షిణ ప్రాంత భాషలు నాలుగూ ఒక ప్రత్యేక కుటుంబానికి చెందినవని, అవి ఉత్తర భారత భాషల కన్నా తేడాగా ఉంటాయని పేర్కొన్నాడు.

కాల్డ్వెల్ దేశ దృష్టితో, జాతి దృష్టితో, ఉత్తర భారతానికి, దక్షిణ భారతానికి పూర్తిగా భేదం ఉందని వాదించేవాడు. ఇవి రెండు దేశాలనీ, రెండు జాతులనీ అన్నాడు. (ఫాదర్) కాల్డ్వెల్, విల్సన్ అనే క్రైస్తవులు ఇద్దరూ భాషల ఆధారంగా భారతదేశాన్ని విభజించాలనే కుట్ర పన్నారు. సంస్కృతభాషపై లేనిపోని అసత్యాలను ప్రచారం చేశారు. ఇతర భారతీయ భాషలవారి మనస్సులలో వ్యతిరేక భావాన్ని సృష్టించే ప్రయత్నం చేశారు. ఈ పరిణామం వల్ల తమిళం మాట్లాడే వారిలో 'భాషా శుద్ధి', పేరిట ఉద్యమం ప్రారంభమయ్యింది. ఇతని కుతంత్రం కారణంగా తమిళ భాషలోని సంస్కృత శబ్దాల్ని ఏరివేసే ప్రయత్నం జరిగింది – జరుగుతోంది.

Dravidian India (T.R. Sesha Iyengar) అనే ఈ గ్రంథాలను క్రైస్తవ సమాజం బాగా ఉపయోగించుకొంది. 'దేవనేయ పవనర్' (1902–1981) అనే ఓ భారతీయ క్రైస్తవ తమిళ పండితుడు ఈ కుట్రకు ఉత్ప్రేరకమైన రచనలు చేశాడు.

కాల్డ్‌వెల్ కుట్రకు అనుకూల రచనలు ఇతను అందించాడు. 1966లో వ్రాసిన ఓ పుస్తకం ముందు మాటలో పవనర్ ఇలా వ్రాశాడు.

"తమిళం బాగా అభివృద్ధి చెందిన లెమూరియన్ మూలం గల భాష" అని అదిగో పులి అంటే, ఇదిగో తోక అన్న సామెతలాగ.

☞ తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం ఈ అసత్య సిద్ధాంతానికి 'ఆధారాల'ను ఉల్లేఖించే

ఓ మ్యూజియం కూడా ఏర్పాటు చేసింది. లెమూరియన్ సిద్ధాంతం ప్రకారం "ద్రావిడులూ, నల్లజాతి ఆఫ్రికన్‌లూ ఒకే జాతికి చెందినవారు".

☞ "సంస్కృతభాషతో తమిళులకు సంబంధం లేదు. సింహళీస్ భాష, తమిళ భాషా ఒకే జాతికి చెందినవి" (1918లో-గుణవర్ధన రచనలు). ఈ విషబీజాలు పెరిగి మహా విషవృక్షాలై శ్రీలంకలో జాతివైషమ్యాలు పెరిగాయి.

అంతర్యుద్ధాలు వేలాదిమందిని బలిగొనేలా చేసింది. తమిళనాడు ప్రాంతంలో క్రైస్తవం, వలసవాదులు ప్రవేశపెట్టిన ఈ కుహనా సిద్ధాంతం ఆ తర్వాత వచ్చిన భాషా ఉద్యమాలకు, రామాయణ వ్యతిరేక అన్యాయాలకు, జస్టిస్ పార్టీ, నాస్తిక పార్టీల ఎదుగుదలకు పునాదిగా పనికి వచ్చింది.

సమాజాన్ని విభజించటం, ఆ వర్గాన్ని ఓ మైనారిటీగా చూపించటం, వారికి హింసాపద్ధతులను నేర్పించటం, దేశాన్నుంచి విడగొట్టేలా పురికొల్పటం- ఇదీ వలసవాదుల దుష్ప్రచారాల కుట్ర తతంగం!

తమిళనాడులోనైనా, పంజాబ్‌లోనైనా, నాగాలాండులోనైనా, గోవాలో అయినా, మిజోరామ్‌లో అయినా ఇదే ఫార్ములా! భారతీయులు ఈ నిజాన్ని గ్రహించాలి.

భారతదేశంలో ఈ వేర్పాటువాదం పెరిగేలా అంతర్జాతీయ కుట్రలు ఎలా జరుగుతున్నదీ శ్రీరాజీవ్ మల్హోత్రా తమ Breaking India అనే పుస్తకంలో వివరంగా వ్రాశారు.

M

Manusmriti- Degraded Women and Propagated Caste Discrimination

మనుస్మృతి స్త్రీలయందు న్యూనతా భావాన్ని పెంచింది.
వివిధ కులాల మధ్య విభేదాలను సృష్టించింది

EFFECTS:

- 'Manusmriti' was routinely debased as creator of caste and gender discrimination and conflicts in India. Ancient India's Varna-ashrama dharma requires an in-depth understanding of India's social order, which is not discriminatory.
- Dalit movement in India is a creation of Christian missionaries; the British took Manusmriti as a tool to divide and rule the Indian social order.
- Even today, communists and other political parties use Manusmriti as a device to play vote-bank politics and catapult themselves to power.
- They projected Manu, who was infact a great lawgiver, as a villain to suit their ulterior motives.

FACTS:

- They are many biblical references that label women as inferior beings; Christian missionaries misinterpreted and distorted Manusmriti to conceal their own sins against women.
- Manu Dharmashastra or any other dharmashastra or smriti was not binding but only guiding; all knowledge systems were subject to amendments and adaptations based on time and place.
- Vedas and Upanishads are eternal and are not subject to change; smritis change according to times.
- All ancient Indian systems are humane compared to any other social systems anywhere in the world.
- Manu says, "Wherever women are respected, there dwell the devatas", and there are many references in Manusmriti in praise of women.
- The verse that is often misquoted against women goes like this "women should be protected in childhood by father, in her youth by the husband, in old age she should be protected by sons, she should never be left unprotected." This safe-guarding is interpreted as 'all time dependent.'
- Cynical people who do political stunts and burn the sacred book should read Manusmriti first before making any prejudicial statements.
- Many constitutional provisions throughout the world are based upon ancient texts and Smritis, especially Manusmriti.
- Western society is the culprit in this propaganda; huge funds are collected from them for missionary activities in India.

Manusmriti degraded women and propagated caste discrimination

మనుస్మృతి స్త్రీలయందు న్యూనతా భావాన్ని పెంచింది. వివిధ కులాల మధ్య విభేదాలను సృష్టించింది

మనుస్మృతిని చదివిన ముఖాలేనా? ఈ విమర్శించేవాళ్లు!

మనుస్మృతిని విమర్శిస్తూ పాశ్చాత్యులు చేసిన విమర్శలకు వివేకానందస్వామి ఘాటుగా జవాబు చెప్పారు.

"ఏ భారతీయ సాహిత్యాన్ని పాశ్చాత్య క్రైస్తవ కూటములు గౌరవించారు? అలాగే మనుస్మృతిపైనా విమర్శలు చేస్తున్నారు. అసలు మనుస్మృతిని పూర్తిగా చదివిన ముఖాలేనా అవి? మనుస్మృతిలో అప్పటి కాలానికి తగినట్లుగా కొన్ని విషయాలుండవచ్చు. సనాతన ధర్మం ప్రబోధించే శాశ్వత సత్యాలు గీత, ఉపనిషత్తు, బ్రహ్మసూత్రాలు! వాటికి వ్యతిరేకంగా ఉన్న వాటిని వదిలించుకోవాలి!"

"అలా మన గ్రంథాల్ని కువిమర్శ చేసేవారు బైబిల్ పాతనిబంధనలో స్త్రీ వ్యతిరేక వ్యాక్యాలెన్ని ఉన్నాయో గమనించారా? వయస్సులో ఉన్న మహిళా బానిస పట్ల పురుషుడెలా వ్యవహరించాలో ఆ పుస్తకంలో వ్రాయబడి లేదా!"

– స్వామి వివేకానంద

మనుస్మృతి అత్యంత ప్రాచీనమైన న్యాయ ధర్మశాస్త్ర గ్రంథం. పాలకుల విధులు, ధర్మాలు, నియమావళిని అతిక్రమించిన వారికి వేయాల్సిన దండనలు గురించి విస్తృతంగా చర్చించిన గ్రంథం, మానవునికి సంబంధించిన జీవన నియమాలు, ధర్మ ప్రవర్తనలను వివరించిన గ్రంథం. మానవాళి సుఖసంతోషాలతో

"A prime minister is 24X7 surrounded by security, but can we say he is not having freedom? Any valuable thing is always protected." says world- renowned woman saint Mata Amritanandamayi Devi. She says since Manu considered women are most valuable and he proposed that they should not be left unprotected.

మనుగడ సాగించటం కోసం నియమించిన నియమాలు. వ్యక్తిగతంగా మానవుడు, తద్వారా సమాజం కోసం ఇచ్చిన ప్రవర్తనా నియమావళి!

వేదాలను ఆధారం చేసుకొని ఋషులు నిర్మించిన స్మృతులలో ఆదిగ్రంథం మనువు నిర్మించిన మనుస్మృతి (కృత యుగం). మరికొందరు ఋషులు ఆయా కాలాలకు అనుగుణంగా నిర్మించిన స్మృతులెన్నో ఉన్నాయి. యాజ్ఞవల్క్యస్మృతి, గౌతమ స్మృతి (త్రేతా యుగం), శంఖలిఖిత స్మృతి (ద్వాపర యుగం), పరాశర స్మృతి (కలియుగం) మొదలైనవి.

ఇందులో ఏముంది?...

సృష్టి ఎలా ఆవిర్భవించింది మొదలుకొని, విద్యార్థులు, భార్యాభర్తలు, దేశాన్నేలే రాజులు, మంత్రులు - అంతెందుకు, మానవ జాతి యావత్తూ (మానవ పదం కూడా మనువు నుంచి ఉద్భవించిన పదమే) ఆచరించాల్సిన ధర్మాలు, తప్పు చేసిన వారికి విధించే శిక్షలు ఇందులో పొందుపరచి ఉన్నాయి.

మనం ఆధునిక భాషలో పేర్కొంటున్న పౌరస్మృతి, నేర స్మృతి-సివిల్, క్రిమినల్ ధర్మశాస్త్రాలు ఈ ఉద్గ్రంథంలో విపులంగా, కూలంకషంగా చర్చించారు.

విశ్వగురువైన భారతదేశానికి విద్యకోసం వచ్చిన విద్యార్థులకు పాఠ్యగ్రంథంగా ఉండేదీ పుస్తకం. ఈ ప్రాచీన గ్రంథాన్ని చూసిన విదేశీయులైన మేధావులు ఎందరో ఆశ్చర్యపడ్డారు. విశ్వమానవాళికి పనికొచ్చే ఉద్గ్రంథంగా మనుస్మృతి విస్తృతిని ప్రశంసించారు. క్రైస్తవ పాలకులు కొందరు అసూయపడ్డారు.

ఈ గ్రంథాన్ని కుహనాపండితులు కుటిలనీతితో అసంబద్ధంగా, అవివేక పూరితంగా చెడు ఉద్దేశ్యంతో అనువదించటం వల్ల కొన్ని తికమకలు ఎదురయ్యాయి.

Hinduism is the only religion, which gives woman the highest place in the social ethos. Even the ultimate Shakthi is considered as a woman. Wealth is Lakshmi, education is Saraswathi and energy is Durga. Earth is called mother, so too are trees, rivers, air, soil etc. All creations are conceived as divine and sanctified. Even food is worshipped as Annapoorneswari. God is manifested or portrayed or conceived or conceptualized in thousands of forms - both male and female as well as animals.

కావాలని కల్పించి ఉండవచ్చు. ప్రక్షిప్తాలకు అవకాశం లేకపోలేదు.

అయినా స్మృతులు అవసరాన్ని బట్టి మార్చుకొనే అవకాశం ఉన్న పుస్తకాలు, ఈ సత్యాలు మరచిపోయి సంఘ వ్యతిరేక శక్తులు, విచ్ఛిన్నకర శక్తులు, మతాంతీకరణ శక్తులు 'మనుస్మృతి'ని తమ దుష్ప్రచారాలకు వక్రీకరించి ప్రచారం చేస్తున్నారు.

ఏది అసలు, ఏది నకలీ?

దాదాపు యాభై రకాల మనుస్మృతి వ్రాతప్రతులు మనకు లభిస్తున్నాయి. కొన్ని పొంతన లేనివిగా ఉండటంతో ప్రక్షిప్తాలు జరిగినట్లుగా పరిశోధకులు భావిస్తున్నారు. ప్రాచీన భారత భూభాగాల్లో, భారతీయ సంస్కృతి విస్తరించిన అన్ని దేశాలలోనూ ఈ మనుస్మృతి గ్రంథం (బ్రిటిష్ రాకకి పూర్వమే) పాలనా ధర్మాలను అందించింది.

"ధర్మవిరుద్ధమైన అర్థ కామాలను పాలకులు వదిలిపెట్టాలి. ఈ గ్రంథంలోని ప్రజాహిత సూత్రాలనే పాలకులు ఆచరించాలి. లోకం మెచ్చని, లోకానికి దుఃఖం కలిగించే సూత్రాలను వదిలిపెట్టేయాలి" (4వ అధ్యాయం -176) అని సాక్షాత్తు మనువు ఇలా చెప్పినప్పటికీ ఈ పుస్తకంపై దేశంలో దేశాంతరాల్లో రచ్చ జరుగుతూ ఉండటం దురదృష్టకరమే. "దేశ, కాలానుగుణం కానివీ, తగవులు పెట్టేవారు నాటిన ప్రక్షిప్తాలు ఈ ప్రాచీన గ్రంథంలో ఉండి ఉండవచ్చు" అంటారు విశ్లేషకులు.

ఆ హేతువాదాలను పట్టించుకోక పుస్తకాన్ని అంటరానిదిగా చెయ్యాలా?

అనేక అద్భుత, ఆచరణ యోగ్యమైన విషయాలున్న ఈ పుస్తకాన్ని తగలబెట్టటం సబబేనా? ఆలోచించాలి! అంటారు వారు.

కనిపించిన సంస్కృత గ్రంథాల్ని (తాళపత్ర గ్రంథాల్ని) తగలబెట్టడం లేదా దోచుకుపోవడం మనదేశంలో ముష్కర మూకలు వేయి సంవత్సరాలపాటు కొనసాగించిన దారుణదాడి. దాని కొనసాగింపే ఈనాడు దేశద్రోహ పక్షీయులు చేస్తున్నారు.

ఈ గ్రంథం-నిజంగా స్త్రీలను అవమానపరచేదిగా ఉందా?

మనువు స్త్రీని అవమానించాడని కొందరి అభిప్రాయం. 'జీవితమంతా స్త్రీ ఎవరి పంచనో ఉండాలి. కానీ, ఎన్నడూ స్వాతంత్ర్యం ఇయ్యరాదు' అని మనువు కోరుకొన్నాడని ఆ మను మహర్షిపై నేటి కుహనా మేధావుల అపవాదం. ఇంతకంటే అసత్యం ఏదీ లేదు. ఇంతకీ ఆ శ్లోకం ఏది?

శ్లో॥ పితా రక్షతి కౌమారే, భర్తా రక్షతి యౌవనే
రక్షంతి స్థావిరే పుత్రా న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి॥

చిన్నతనంలో బాలికను తండ్రి రక్షించాలి. వివాహిత అయిన యవ్వన స్త్రీని ఆమె భర్త రక్షించాలి. ముదుసలి వయస్సులో కుమారుడు కాపాడాలి. ఎప్పుడూ స్త్రీని దిక్కులేని దానిగా వదలకూడదు.

పై శ్లోకాన్ని అర్థం చేసుకోవడంలో విఫలమయిన వారే మనుస్మృతిపై విషం కక్కుతున్నారు. స్త్రీని అవమానపరచటానికో, అణగద్రొక్కటానికో, చిన్నచూపు చూడటానికో ఉద్దేశించినవి కావు. ఓ బాధ్యతాయుత పురుషుడు కుమార్తెనీ, భార్యనీ, ముదుసలి అయిన తల్లినీ కాపాడుకోవాలి. అది అతని కర్తవ్యం.

అంతేకానీ, స్త్రీ ఆదిలో తండ్రి దగ్గర, పెళ్ళయ్యాక పతి దగ్గర, ముదుసలి వయస్సులో కొడుకుకి బానిస అని అనుకోవడం దుర్వ్యాఖ్యానమే అవుతుంది.

ఈ శ్లోకాన్ని అన్వయిస్తూ జస్టిస్ రామాజోయస్ తను రచించిన ఆంగ్ల గ్రంథం Legal and constitutional History of Indiaలో చాలా ఉదాహరణలు చెప్పారు. అందులోని కొన్ని చూద్దాం..

స్త్రీ యెడల ప్రత్యేక బాధ్యత

"స్వభావరీత్యా స్త్రీ సుకుమారి. ఆమెకు రక్షణ అవసరం. ఉదాహరణకి తన

స్త్రీ సత్కారం - మనువు

మనువు స్త్రీలను ఎన్నడూ అగౌరవంగా చూడలేదు. "సమాజం వారిని ఎల్లప్పుడూ మాతృభావంతో, సోదరీ భావంతో ఆదరించి సత్కరించాలి" అన్నాడు.

వివాహ సమయంలో వధువుకు వరుడు, ఇతర బంధువులు ఇచ్చిన ధనం ఆమెకే చెందుతుంది. ఆమె నిమిత్తమే ఉపయోగించాలని మనువు నిర్దేశించాడు. అంతేకాదు... తండ్రి తోబుట్టువులు, మరుదులు ఈమెను పూజించి, వస్త్రాభరణాదులతో అలంకరించి భోజనాదులతో సత్కరించాలని సూచించాడు.

శ్లో॥ యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతే తత్ర దేవతాః

యత్రైతాస్తు న పూజ్యంతే సర్వాస్తత్రాఫలాః క్రియాః (3-56)

ఎచ్చట స్త్రీలు పూజించబడుతారో అచట దేవతలు ఉంటారు. ఎచ్చట వారు గౌరవింపబదరో అక్కడ చేసే సర్వకార్యాలు నిష్ఫలమవుతాయి.

స్త్రీ మూర్తికి ప్రాచీన మహర్షి అయిన మనువు ఎంత ఉత్కృష్టమైన స్థానాన్ని కల్పించాడో మనుస్మృతిలో ఇటువంటి అనేక శ్లోకాలున్నాయి. అలాంటి మనువును 'స్త్రీ'కి వ్యతిరేకమనటం అసత్యం.

మనువు స్త్రీలకు శత్రువా?

అవిశేషేణ పుత్రాణామ్ దాయోభవతి ధర్మతః।

మిథునానాం విసర్గాదౌ మనుస్స్వయంభువోఽబ్రవీత్॥

పారంపర్యంగా వస్తున్న ఆస్తిలో కుమారులకు, కుమార్తెలకు సమాన హక్కు ఉండాలని స్వాయంభువ మనువు చెప్పాడు.

- యాస్కాచార్యులు (నిరుక్తం)

కుమారుణ్ణి ఓ ట్యూషను మాస్టారు ఇంటికి పంపించి చదివిస్తున్నామనుకోండి! పరీక్షల సమయంలో మరింత ఏకాగ్రతతో చదివించాలని ఆయన ఇంట్లోనే ఓ పది రోజులు ఉంచేయటానికి మనం సంకోచించం! అదే మన అమ్మాయిని పరుల ఇంట ఉంచటానికి సంకోచిస్తాం. అలాకాక ఇతరుల ఇళ్లల్లో వదిలిపెట్టడం బాధ్యతారాహిత్యమే అవుతుంది." అంటారు జస్టిస్.

మరో ఉదాహరణ కూడా వారే పేర్కొన్నారు.

"తమ కుమారుని ఉన్నత విద్యాభ్యాసానికి సుదూర ప్రాంతాలకు పంపవలసివస్తే, ఆ ప్రదేశంలో ఉన్న ఒక పరిచయస్తునికి లేఖవ్రాసి గాని లేదా వారి స్నేహితుల ద్వారా తెలుసున్న మరో పరిచయస్తునికి పరిచయ పత్రం ఇచ్చిగాని పంపుతారు. కానీ ఇదేపని కుమార్తె విషయంలో చెయ్యరు. తల్లితండ్రులు స్వయంగా ఆమెను ఆ ప్రదేశానికి తీసుకెళ్లి అక్కడ ఆమెకు వసతి, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసి తిరిగివస్తారు". ఇటువంటి ఉదాహరణలు జస్టిస్ రామా జోయస్ ఎన్నో పేర్కొన్నారు.

అనేక సందర్భాలలో బాలికలకు అధిక భద్రత అవసరం ఉంటుంది. ఓ సామాజిక కార్యకర్త వేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యానికి తీర్పు చెప్పుతూ, "స్త్రీలకు వారు పనిచేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు జరగకుండా ఉండేలా చూడటం ప్రభుత్వ బాధ్యత" అని సుప్రీంకోర్టు పేర్కొంది.

ఈ తీర్పు మనుస్మృతిలో పేర్కొనబడిన **'పితా రక్షతి'..** అనే శ్లోకభావాన్ని దృఢంగా నిర్ద్వంద్వంగా సమర్థిస్తోంది.

- "ఏ విధంగా చూసినా మనుస్మృతిలోని ఈ శ్లోకం అభ్యంతరకరం కాదు" అంటారు జస్టిస్ రామా జోయస్. మరికొందరు ఈ శ్లోకం ప్రక్షిప్తమన్నారు. ప్రదీప్ గంగోపాధ్యాయ అనే పరిశోధకుడు తన రచనలో- మనువు, స్త్రీలను ఆకాశానికెత్తి ప్రశంసిస్తోన్న అనేక శ్లోకాలను ఉదహరించారు- "మనువు లాంటి ఋషి స్త్రీలను అవమానిస్తాడని నేను అనుకోను" అంటారాయన.

'వర్గం' - కులం

మనువుపై మరోవిమర్శ - "కుల వివక్షతకు ఆయన రచనలు మూలం" అనేది. ఇది కూడా అసత్యం. కులం అనేది మనువు తెచ్చిపెట్టింది కాదు. "ఈ కాలంలో దళిత, ఎస్.సి.లూ, వెనుకబడిన బి.సి.లు పడుతున్న అగచాట్లకు, తరతరాలుగా అనుభవిస్తున్న క్షోభకు కారణం మనువాదం కాదు" అంటారు ప్రఖ్యాత రచయిత ఎమ్.వి.ఆర్ శాస్త్రి గారు వ్రాసిన "మనుధర్మం-మనకు గిట్టని మనువు" పుస్తకంలో.

- "క్రైస్తవ మిషనరీలు పథకం ప్రకారం మెదలుపెట్టిన దుష్ప్రచారం మనకళ్లకు మాయ పొరలు కమ్మించింది" మనువు, మనుస్మృతి చెప్పింది 'వర్ణం' గురించి.

వర్ణం వేరు, కులం వేరు. వర్ణం అనేది–వృణ్ అనే ధాతువు నుంచి వచ్చింది. వరణం– ఎంచుకోవటం అని దానికి అర్థం అని.

"చాతుర్వర్ణ్యం మయాసృష్టం గుణకర్మ విభాగశః" (గీత 4/13) (గుణాలను బట్టి, కర్మలను బట్టి నాలుగు వర్ణాలను నేను సృష్టించాను" అని భగవానుడు చెప్పారు. వర్ణం అంటే క్లాస్ సిస్టమ్. ఏ సమాజంలోనైనా అవసరమయ్యేలా ఆ సమాజానికి జ్ఞానాన్ని అందించేవారు. పరిపాలన ద్వారా రక్షణ కల్పించేవారు. ప్రజావసరాలకై ఉత్పత్తి, పంపిణీలను చేసేవారు. తమ శ్రమశక్తితో సమాజానికి సేవ చేసేవారు. వీరికి పెట్టిన నాలుగు పేర్లు - బ్రహ్మ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనేవి. మనువు దృష్టిలో వర్ణమనేది ఫ్లెక్సిబుల్ అని అర్థం చేసుకోవాలి. అనంతర కాలంలో వచ్చిన వికృతులకు మనువుని బాధ్యులను చేయటం న్యాయమా?

"పుట్టుకను బట్టి కొన్నికులాలను 'అంటరానివారిగా' చూడటం అనేది తరువాత కాలంలో హిందూ సమాజానికి పట్టిన మాయరోగం" అంటారు శ్రీఎం.వీ.ఆర్. శాస్త్రిగారు తమ పుస్తకంలో.

మనుస్మృతి విమర్శకులు ఆ సమయంలో ఉన్న వర్ణవ్యవస్థను కాలక్రమేణా మారిపోయిన కులాల వ్యవస్థతో పోల్చారు. ఆ కాలంలో కొన్ని కులాలకు చదువుకొనే అవకాశం కల్పించలేదనే మాట కూడా అవాస్తవమే. శ్రీధర్మపాల్ వ్రాసిన 'ద బ్యూటిఫుల్ ట్రీ' పుస్తకంలో బ్రిటిష్ రాకకి ఎంతో ముందు, వివిధ ప్రాదేశిక స్థలాల్లో చదువుల చెట్టు ఎలా విస్తరించి ఉండేదో గణాంకాలతో సహా నిరూపించారు.

అత్యంత ప్రాచీన సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను ఇప్పటి రంగుటద్దాలలో చూడటం, విశ్లేషించటం సమంజసం కాదు. ఏ నాగరికతకైనా అప్పటి దేశకాల పరిస్థితులే ఆధారభూతాలు!

ఇంతటి ముఖ్యమైన విషయాన్ని ఉద్దేశ్య పూర్వకంగా విస్మరించి, తమకు కావలసిన రీతిలో అన్వయించుకోవడం - అసమంజసం, దౌష్ట్యం, దుర్మార్గం కూడా!

- అలాగే ఈ మహర్షి వాడిన శూద్ర శబ్దాన్ని కూడా పరిశోధించాలి. "2-238, 4-61,8-104 శ్లోకాలలో విద్యాధికారం, రాజ్యాధికారం అన్ని వర్ణాలకీ సమానంగా ఉండేదని అవగతమవుతుంది".
- మనుస్మృతిని అగ్నికి ఆహుతి చేసిన కార్యక్రమాన్ని గురించి ప్రశ్నించినప్పుడు

గురవింద చందాన...

ఇటీవల కాలం వరకూ 'స్త్రీ' మానవజాతికి చెందినట్టుగా అంగీకరించని బైబిల్ గ్యాంగ్, స్త్రీకి ఓటు హక్కు ఇవ్వడానికి తటపటాయించిన పాశ్చాత్య మూక మనల్ని విమర్శించటం విడ్డూరం.

బైబిల్‌లో కొత్త నిబంధనలోని వాక్యాలు మహిళల విషయంలో వాళ్ల నిజస్వరూపాలని చూపిస్తాయి.

- "ఆడది మౌనంగా, లొంగి ఉండటం నేర్చుకోవాలి. ఆడది బోధించకూడదు. మగవాడిమీద అధికారాన్ని చెలాయించకూడదు. అణగిమణగి ఉండాలి. ఎందుకంటే ముందు ఆదాము రూపొందాడు. తరువాత హవ్వ సృష్టించబడింది. ఆదాము మోసపోలేదు. హవ్వ మోసపోయి, దారి తప్పింది" **(బైబిలు, 1 తిమోతి 2:11-14).**
- Thou shalt not suffer a witch to live - "ఒక్క మంత్రగత్తెను కూడా బ్రతక నివ్వద్దు" అనే ఒక్క బైబిలు వాక్యం చర్చివారు రాక్షసత్వంతో లక్షలాది మంది స్త్రీలను వేటాడి, సజీవ దహనం చేయడానికి కారణమైంది.

ఇందుకు భిన్నంగా - భారతీయులకు స్త్రీ ఆదిశక్తి!

గార్గీ, సీత, సావిత్రి, దమయంతి... మొదలైన ఎందరో నారీమణుల చరిత్రలు భారతీయ మహిళా వైభవానికి కొన్ని ఉదాహరణలు!

గాంధీజీ 1928, మే 4న శ్రీ పి.టి. పిళ్లైకి ఉత్తరం వ్రాశారు. "స్వాతంత్ర్యపు పోరాటంలో విదేశీ వస్తువుల్ని, వస్త్రాల్ని అంటించడాన్ని మనుస్మృతిని అగ్నికి ఆహుతి చేయటంతో పోల్చడాన్ని నేను ఒప్పుకోను. ఇందులో మొదటిది మనకు ప్రమాదకరమైన దాన్ని అంటించటం అయితే, రెండవది విదేశీ వస్తువుల ప్రకటన కాగితాన్ని అంటించటం వంటిది మాత్రమే! అదొక పిల్లచేష్టగా నేను భావిస్తున్నాను. ఎన్నో మంచి విషయాలు ఉన్న ఆ గ్రంథంలోని మంచిని గ్రహించవచ్చు. ప్రమాదకరమైన సందేహాత్మకమైన విషయాలను తొలగించవచ్చు కదా!" అంటారు గాంధీజీ.

మనువుకు స్త్రీల పట్ల గౌరవం

మనుధర్మశాస్త్రంలో తొమ్మిదవ అధ్యాయంలోనే - 4వ శ్లోకంలో వివాహ వయస్సు వచ్చినప్పుడు పెళ్లి చేయాల్సిన బాధ్యత తండ్రి ధర్మమని, భార్యని సుఖపెట్టడం భర్త కర్తవ్యమని, అలాగే తండ్రి చనిపోయాక తల్లిని రక్షించుకోవటం కుమారుని బాధ్యత అని మనువు చెప్పాడు.

శ్లో॥ కాలేఽదాతా పితా వాచ్యో వాచ్యశ్చాను నయనే పతి: ।
మృతే భర్తరి పుత్రస్తు వాచ్యో మాతురరక్షితా ॥ (9-4)

సకాలంలో కూతురుకు వివాహం చెయ్యకపోతే లోకులు తండ్రిని నిందిస్తారు. యౌవనంలో భార్యను సుఖపెట్టని భర్తను నిందిస్తారు. తండ్రి మరణానంతరం తల్లిని రక్షించుకోలేని పుత్రులను సమాజం నిందిస్తుంది.

స్త్రీలను జాగ్రత్తగా చూసుకొంటే ఉభయవంశాలకు సుఖం కలుగుతుందని మనుస్మృతి చెప్పిన మరో శ్లోకం.

శ్లో॥ సూక్ష్మేభ్యోఽపి ప్రసంగేభ్యః స్త్రియో రక్ష్యా విశేషతః
ద్వయోర్హి కులయో శ్శోకమావహేయురరక్షితాః॥ (9-5)

దుర్మార్గుల నుండి స్త్రీని రక్షించుకోవాలి. అలా కాపాడుకోకుంటే ఉభయ వంశాలకు దుఃఖాన్ని కలిగిస్తారు.

☞ డా॥ సురేంద్రకుమార్ అనే ఆర్యసమాజానికి చెందిన మేధావి, మనుస్మృతిని క్షుణ్ణంగా పరిశోధించారు. ఆయన ఇలా అంటారు– "మనుస్మృతిలో ఎన్నో ప్రక్షిప్తాలున్నాయనటానికి ఎన్నో నిదర్శనాలు ఉన్నాయి. ఆంగ్లేయ 'మేధావులు'– మాక్స్‌ముల్లర్ వంటివారు కావాలని కొన్ని వర్గ వ్యతిరేక వాక్యాలను ఈ గ్రంథంలో చొప్పించి ఉండవచ్చు" అంటారాయన. సంస్కృత భాషలో ఉన్నాయన్న కారణంగా అన్నీ స్వీకరించాల్సిన అవసరం లేదు.

రచ్చకెక్కిన మనువు

జైపూరు హైకోర్టులో ఉన్న మనువు విగ్రహాన్ని తొలగించాలని విచ్ఛిన్నవాదులు చేసిన వాదనలకు జవాబుగా 1989 జూలై 28న డా॥ సురేంద్ర కుమార్ కోర్టుకు సమర్పించిన ప్రధాన అంశాలు –మనువును గురించిన, మనుస్మృతికి సంబంధించిన

విషయాలపై, పాఠకులకు అవగాహన పెంచుతాయి. (వీటిని ఎమ్.వి.ఆర్ శాస్త్రి గారి 'మనుధర్మం మనకు గిట్టని మనువు' పుస్తకంలో అనుబంధంగా ఇచ్చారు.)

1. మనుమహర్షి ధర్మసూత్ర సంహితను రాసిన మొట్టమొదటి మహనీయుడు.
2. మనువు మతాచార్యుడు, ధర్మబోధకుడు.
3. మనుస్మృతి పవిత్ర గ్రంథం.
4. మనువు మొట్టమొదటి న్యాయప్రదాత.
5. ఆధునిక విద్వాంసుల దృష్టిలో మనువుకు, మనుస్మృతికి పరమ ప్రామాణికత ఉంది.
6. మనువు విగ్రహం సుప్రీంకోర్టులో కూడా ఉంది.
7. దేశం వెలుపల మనువుకు గొప్ప గుర్తింపు ఉంది.
8. మనువు మానవాళికి పితృ సమానుడు.
9. మనువు అందించిన వర్ణవ్యవస్థ హేతుబద్ధమైనది.
10. మనువు దృష్టిలో అస్పృశ్యులు అనేవారు లేరు.
11. మనువు శిక్షాస్మృతి శూద్రులకు వ్యతిరేకం కాదు.
12. వర్ణాన్ని మార్చుకోవడం సాధ్యమే అనడానికి చరిత్రలో అనేక ఉదాహరణలు, రుజువులు ఉన్నాయి (వర్ణాన్ని మార్చుకోవడం ఆధునిక కాలంలో సర్వసాధారణం).
13. మనుస్మృతిలో అభ్యంతరకరమైనవి అని తరచు వినబడే శ్లోకాలు బూటకపు బనాయింపులు. (అవి ప్రక్షిప్తాలని పరిశోధనలో నిర్ద్వంద్వంగా రుజువైంది.) పక్షపాతబుద్ధి లేకుండా వ్రాసిన వ్యాఖ్యానాలు, అనువాదాలు పరిశీలించాలి. స్మృతులను కాలానుగుణగా తీర్చిదిద్దుకోవాలి.

ఓ ప్రాచీన గ్రంథాన్ని వివాదంలోకి లాగుతున్నవారు ఒక్కసారైనా మనుస్మృతి మూలాన్ని పక్షపాతం లేకుండా చదివి, అర్థం చేసుకోవాలి. పరిశోధన చేయాలి. డా॥ అంబేద్కర్‌ని అభినవ మనువుగా వర్ణించిన విషయం మరచిపోకూడదు.

N

No Historical Knowledge in Indians

భారతీయులకు చరిత్ర జ్ఞానం లేదు!

EFFECTS:

- British induced Indians to believe that India had no recorded history except the period in which the British ruled.
- British/westerners wrote Indian history, fitting the vast ancient Bharat's timescale into their 'Biblical belief' that God made the creation in 4004 BCE.
- Westerners also dubbed all Bharat's inspiring 'National icons' like Harischandra, SriRama and SriKrishna etc as imaginary characters, and therefore, there is none who could be emulated.
- Indians became unaware of Indian history and lost their sense of pride.
- The post-independent Indian rulers also followed the distorted British History of India without rewriting it.
- Generations of Indians stopped learning from the lives of our ancestors.

FACTS:

- For us Indians, SriRama and SriKrishna are our national heroes and are not myths.
- The word Itihasa means 'as it happened'. Ramayana and Mahabharata are historical texts of India.
- Carbon dating, excavations and NASA pictures gave us accurate shreds of evidence to prove our ancient texts are historical and authentic. Submerged Dwaraka and Ramasethu, Saraswathi river and Ayodhya are examples of this.
- The civilizational continuum about our 'way of life' with its values and views as presented in our ancient texts of different periods are integral parts of Indian culture, which we could and can witness even now.

No historical
Knowledge for Indians

భారతీయులకు చరిత్ర జ్ఞానం లేదు!

'చరిత్ర'కు అందనంత చరిత మనది

భారతీయులకు చరిత్రను చెప్పే గ్రంథాలు లేవని బ్రిటిష్ పాలకులు చెప్పినది శుద్ధ అబద్ధం. భారతదేశం అత్యంత పురాతనమైన నాగరికత కల దేశం!

ఈ భూమిపై సృష్టి అవతరించి 197 కోట్ల, 29 లక్షల, 49 వేల, 118 సంవత్సరాలు అయ్యిందని మన ఋషులు అందించిన లెక్క

భూమి, సృష్టి, వయస్సుని గురించి ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఖగోళశాస్త్రవేత్త స్టీఫెన్ హాక్కింగ్ వ్రాసిన A brief History of Time అనే గ్రంథంలో, మనదైన సిద్ధాంతాన్ని సమర్థించారు.

భారతీయ సాహిత్యాన్ని, చరిత్రను నాశనం చేసేందుకు మాక్స్‌ముల్లర్, మెకాలేలు ఎన్నో కుతంత్రాలు పన్నారు. వేదాలను, సంస్కృత గ్రంథాలను వికృతంగా అనువదించిన వారొకరు, విద్యావిధానానికి భారతీయతతో గల సంబంధాన్ని త్రుంచి వేయటమే పనిగా పెట్టుకొన్న దుర్మార్గుడు మరొకరు– దేశచరిత్రకు పట్టిన చీడపురుగులు వీరిరువురు.

వారి పాలనా కాలమంతటా పాఠ్యపుస్తకాలలో ఆ అసత్యాలనే బోధింపజేశారు. అవి చదివిన బ్రిటిష్ మానస పుత్రులను తయారుచేసుకొన్నారు. భారతదేశానికి వచ్చే ప్రతీ ఆంగ్లేయునికీ బోధించేందుకు గాను క్రైస్తవ అనుకూలమైన పుస్తకాలను

తయారు చేసుకొన్నారు.

భారతదేశాన్ని ఎప్పుడూ దర్శించని, ఏ భారతీయ భాషతోనూ పరిచయంలేని, ఏ భారతీయుణ్ణీ ఎప్పుడూ కలవని జేమ్స్ మిల్ అనే ఓ కుహనా చరిత్రకారుని చేత ఈ రచనలను చేయించుకొన్నారు. భారతీయుల మనస్సులలో హీనభావం ఉత్పన్నం చేయటమే ఆంగ్లేయుల ధ్యేయం.

మనదేశంలో పుట్టి పెరిగిన కొందరు మెకాలే మానసిక పుత్రులు ఈ జేమ్స్ మిల్‌కి వారసులే వారే మన 'సెక్యులరిస్టులు'! వీరే అసత్య చరిత్ర పుస్తకాలను ముద్రింపించి మన విద్యార్థుల చేత చదివింపజేస్తున్నారు.

మనకున్న చరిత్ర గ్రంథాలు :

మన దేశాన్ని పాలించిన ఎందరో చక్రవర్తులు చరిత్రను వివరంగా చెప్పిన పురాణాలు ఎన్నో ఉన్నాయి.

"సర్గశ్చ, ప్రతిసర్గశ్చ వంశో మన్వంతరానిచ వంశానుచరితం చేతి పురాణం పంచలక్షణం" అనే సూత్రం ప్రకారం అష్టాదశ పురాణాలన్నీ చరిత్ర గ్రంథాలే!

"పూర్వవృత్తం, కథారూపం ఇతిహాసం ప్రచక్షతే" పూర్వం జరిగిన కథను తెలియజెప్పేదే ఇతిహాసం. ఇతిహాసం అంటే ఇలా జరిగింది అని అర్థం. రామాయణం, మహాభారతం జరిగిన కథలు. ఇవి చరిత్ర గ్రంథాలు కావా?

కాళిదాసు అందించిన "రఘువంశం" 19 సర్గల మహాకావ్యం. ఇది ఓ బృహత్ చరిత్ర గ్రంథం. ఇందులో రఘువంశానికి చెందిన 29 రాజులకథను అందించారు కవికుల గురువు కాళిదాసు. ఇందులో ఏడుగురు రాజుల జీవిత విశేషాలే కాక, ఆ కాలంలో ఉన్న పాలనా వ్యవస్థలు, విద్యాభ్యాస పద్ధతులు అత్యంత వివరంగా అందించారు. అంతేకాక ఖగోళశాస్త్రం, జ్యోతిషశాస్త్రం, సాముద్రిక శాస్త్రం వంటి విజ్ఞానాల గురించి, వివిధ మందిరాల, వివిధ తీర్థాల వర్ణన ఈ పురాణాలలో ఇవ్వబడింది.

ఉదాహరణకు- అగ్నిపురాణంలో 118-120 అధ్యాయాలలో భారతదేశం, దాని ఎల్లలు, ఆయా ప్రదేశాల వైశాల్యం దగ్గర్నుంచి అన్ని విషయాలు చెప్పారు. ఇవి చరిత్ర పుస్తకాలు కావా?

మహాభారతం భారతీయ సమాజ చరిత్రకు నిలువుటద్దం. ఈ పవిత్ర

సుమారు 195 కోట్ల సంవత్సరాల కాలానికి విస్తరించియున్న భారతదేశ చరిత్రను 6000 సంవత్సరాలకి పరిమితం చేసే ప్రయత్నం క్రైస్తవ పరిశోధకులు చేసినందువల్ల కలిగిన అనర్థం వర్ణనాతీతం.

దానివల్ల మన వేదాలు మొన్నటివయ్యాయి. రామాయణ భారతాదులు కల్పిత గ్రంథాలయ్యాయి. పురాణాలన్నీ కట్టుకథలయ్యాయి.

అలెగ్జాండరు దండయాత్రతోనే భారతదేశానికి యవనసంబంధం కల్గిందనీ, రామాయణ భారతాదులతోనే యవనులను గురించిన ప్రసక్తి అంతా క్రీ॥పూ మూడవ శతాబ్దికి తరువాతనే వ్రాసారని నమ్మించారు. కానీ... అశోకుడు యవనాది రాజులను తన శాసనాలలో పేర్కొనటాన్ని గమనించాలి. అశోకుని కాలం క్రీ॥పూ॥ 1472 – 1436 అనీ శ్రీ కోట వెంకటాచలం నిరూపించారు.

– శ్రీ జటావల్లభుల పురుషోత్తం

భారతదేశంలో సంచరించిన ఎందరో పురాణ పురుషుల చరిత్రను అందించిన లక్ష శ్లోకాల గ్రంథ రాజం!

హరిశ్చంద్ర చరిత్ర, శ్రీరాముని చరిత్ర, నలమహారాజు చరిత్ర, శ్రీకృష్ణుని చరిత్రలను అందించిన చరిత్ర(ల) పుస్తకం కాదా ఈ మహాభారతం!

రామాయణ, భారతాది ఇతిహాసాలలో పేర్కొనబడిన అనేక నగరాలు, పర్వతాలు, నదులు ఇప్పటికీ ఉండటం కన్నా 'చారిత్రిక ఆధారాలు' ఏం కావాలి?

మహాభారత కాలంలో మనదేశం దక్షిణాన నర్మద వరకు, పశ్చిమాన మహానది వరకు, తూర్పున చైనా వరకు విస్తరించింది.

మంచి జాతి అశ్వాలకీ, నాణ్యమైన ఉన్ని బట్టలకీ ప్రసిద్ధి చెందిన కాంభోజ దేశం – నేటి హిందూకుష్ పర్వత ప్రాంతం నుంచి నిన్న టిబెట్ నుంచి నేటి లధాక్‌ల వరకు వ్యాపించిందని మహాభారతంలో చెప్పబడిన చరిత్ర.

మహాభారత యుద్ధంలో పాండవుల, కౌరవుల పక్షాన చేరిన వివిధ రాజుల వర్ణన చరిత్రలో భాగం కాదా?

సీతాన్వేషణ సమయంలో వానర బృందాన్ని అన్ని దిక్కులకు పంపిన

భారతీయ వాఙ్మయాన్ని నాశనం చేయడానికి, వాటిలో అనేక లోపాలు కనబడేటట్లు చేసి వాటిని అప్రామాణికంగా చేయటానికి, పాశ్చాత్యులు (వలసవాదులు) 500 సంవత్సరాలపైగా పాటుపడుతున్నారు. వారి ప్రయత్నం కొంతవరకు ఫలించడం వల్ల వారికీ దేశంలో నిలువనీడను కల్పించే భారతీయవర్గం ఏర్పడింది. పాశ్చాత్య పండితుల వ్రాతకంటే వారికి మానసిక పుత్రులైన మన హిందూ పండితుల వ్రాతల వల్లనే మన ప్రాచీన నాగరికత, వాఙ్మయాలకు హెచ్చునష్టం జరుగుతోంది. బుద్ధిమంతులు ఇప్పుడైనా మేల్కొని తమ ప్రాచీన వాఙ్మయాన్ని అధ్యయనం చేసి **సత్యపథంలో** ప్రయాణం చేసెదరు గాక!

– శ్రీ జటావల్లభుల పురుషోత్తం

సందర్భంలో.. శ్రీరామచంద్రుడే ఆశ్చర్యపడేలా సుగ్రీవ మహారాజు వర్ణించిన భూఖండం-వివిధ ప్రాంతాలు ఇప్పటికీ ఉండటం చరిత్ర ఆధారాలు కావా?

(చరిత్రను తుడిచే ప్రయత్నంలో ఎన్నో నగరాల పేర్లని మార్చేశారు దుండగులైన ఆక్రమణ వలస దోపిడీ పాలకులు.)

ఇటీవల లభిస్తూన్న చారిత్రిక ఆధారాలైన సరస్వతీ నది గురించి, నీట మునిగిన ద్వారక, శ్రీరామసేతువు, మొదలైనవి. భారతదేశ ఉజ్జ్వల వైభవానికి సాక్ష్యాధారాలైన విగ్రహాలు, దేవాలయాలు, ఇతర ఆనవాళ్ళు మనదేశంలోనే కాదు ప్రపంచంలో పలుచోట్ల లభించటం – కుహనా చరిత్రకారులను అవాక్కయ్యేలా చేసింది (ఇవన్నీ కచ్చితంగా ఆరువేల ఏళ్ల కన్నా ఎక్కువ కాలానికి చెందినవే!).

ఆధునిక శాస్త్రం ప్రక్రియలైన కార్బన్ డేటింగ్, నాసాచిత్రాలు మన పురాణాలన్నీ చరిత్ర గ్రంథాలని స్పష్టంగా చెప్పుతున్నాయి.

కల్హణుని రాజతరంగిణిలో పేర్కొన్న రాజాధిరాజుల చరిత్ర మనకి గర్వకారణమైన గాథలు!

జరుగుతోన్న నష్టం– శ్రీరాముడు, హరిశ్చంద్ర ప్రభువు, శ్రీకృష్ణాది మహాత్ములను ఊహాజనిత పాత్రలుగా వర్ణించి ప్రచారం చేయటం వల్ల, అట్టి ఆదర్శ పురుషులను అనుసరించే వారు తగ్గిపోయే ప్రమాదం కలుగుతుంది. స్వాతంత్ర్య అనంతర పాలకులు

అసలు చరిత్ర

- చంద్రగుప్తుని కాలం : క్రీ.పూ. 1500 సంవత్సరాలు.
- గ్రీకులు పేర్కొన్న 'శాంద్ర కోటస్' చంద్రగుప్త మౌర్యుడు కాదు.
- క్రీ.పూ. 800 సంవత్సరం ప్రాంతంలో గ్రీసు చరిత్ర ప్రారంభం అయ్యింది. భారతదేశం నుంచి వెళ్లిన యవనులు (క్షత్రియ శాఖ) అక్కడ రాజ్యమేలారు.

భారతదేశంలోనే మానవ సృష్టి ప్రారంభం అయ్యిందని వేదశాస్త్రం పురాణ ప్రమాణాలచే నిరూపించారు. (కలకత్తా విశ్వవిద్యాలయ ప్రొఫెసర్ డా॥ అవినాశ చంద్రదాస్ తన Rigvedic India అనే గ్రంథంలో భూగర్భశాస్త్రాన్ని అనుసరించి ఆది మానవ సృష్టి 'భారతఖండం' పైననే అని నిరూపించారు.)

(నెహ్రూ వంశం) బ్రిటిష్ పద్ధతులు పాటించటం వల్ల విద్యావ్యవస్థలో తప్పుడు చరిత్రే అనేక తరాలుగా బోధింపబడుతోంది.

గుప్తుల కాలం తర్వాత జరిగిన వేయేళ్ల విదేశీ ఆక్రమణలు మన దేశానికి జరిగిన అపారనష్టాలు మన విద్యార్థులకు ఎప్పుడైనా చెప్పామా? ఏడు దశాబ్దాల క్రితం చరిత్ర అయిన దేశం ముక్కలైన విషాద ఘట్టాలు ఈ తరానికి అసలు తెలుసా?

- చంద్రశేఖర ఆజాద్, వీరసావర్కర్, ఛత్రపతి శివాజీల గురించి సరైన రీతిలో విద్యార్థులకు బోధిస్తున్నామా?
- విధర్మీయులు, విధ్వంసకారులను వీరులుగా చరిత్ర పాఠాలలో వ్రాసారు. కానీ చోళుల పాలన, కాకతీయ రాజుల పాలన, విజయనగర వైభవాలు మొదలైనవి బోధించబడటం జరగలేదు.

చరిత్ర ఎందుకు చదవాలంటే..

"చరిత్ర అధ్యయనం చేయనివారు వర్తమానంలో జీవించలేరు. భవిష్యత్తులో స్థానం ఉండదు" అని సూక్తి.

నేటి భారతీయ విద్యార్థికి సరైన చరిత్రను నేర్పించాలి.

ఒకరు జీవితకాలంలో చదవలేనన్ని చరిత్ర గ్రంథాలు మనకి ఉండగా తప్పుడు తడకల అంశాలు ఉన్న పుస్తకాలని విద్యాలయాల్లో బోధించటం శోచనీయం.

ఈ పురాణ, ఇతిహాసాలు అనే చరిత్ర గ్రంథాలను లోతుగా అధ్యయనం చేసి, పరిశోధించి మన ఉజ్జ్వల నాగరికతను వెలికితీసి అందించిన మహనీయులు ఎందరో! వారిలో అగ్రగణ్యులైన శ్రీ కోట వెంకటాచలంగారు, శ్రీ శ్రీరామ్ సాఠే గారు అందించిన పుస్తకాలు పఠనీయాలు.

చరిత్రను చదవడం ఆ మహాపురుషుల స్ఫూర్తితో ఉత్తమమైన పౌరులుగా తయారవడం కోసమే కాదు, మనకు చరిత్రే లేదనే అసత్యాన్ని ఖండించాలి. లక్షలాది సంవత్సరాల చరిత్ర మనకు గర్వకారణం అని వక్కాణించాలి.

మెకాలేలు, దేశద్రోహ వామపక్షీయులు అందించిన అబద్ధాల, వక్రీకృత 'చరిత్ర'ను ఎండగట్టి శ్రీ ఎమ్వీఆర్ శాస్త్రి అందించిన 'ఏది చరిత్ర', 'ఇదీ చరిత్ర' వంటి గ్రంథాలు దేశ హితైషులు చదవాలి. అంతేకాదు తర్వాత తరాలకు అందించాలి.

భారత వైజ్ఞానిక జాతీయతా పునర్నిర్మాణ ప్రథమ శిల్పి శ్రీ కోట వేంకటాచలం పరిశోధనలను ఈతరం కొనసాగించాలి. ఇతిహాస సంకలన సమితి (భారతీయ), ఇతిహాస సంకలన యోజన (కొత్త ఢిల్లీ)ల ద్వారా మనదైన చరిత్రను తెలియజెప్పే విశేష కృషి జరుగుతోంది.

https://www.abiy.org

'ఏ జాతి అయితే తన గతాన్ని విస్మరిస్తుందో ఆ జాతికి భవిష్యత్ ఉండదు.'

O

Organized Style of Working is Unknown to Indians

కలిసి పనిచేయటం భారతీయుల
జీవన విధానంలో లేదు!

EFFECTS:

- All family- based cottage industries were deliberately destroyed by establishing power and machinery based industries.
- Organization means working collectively, but British divided Hindu society into many groups, only to rule India.
- They divided Indians based on religion, caste, region, culture, various trades, and in every possible way.
- They destroyed all our time-tested institutions.
- They made us slaves to their way of thinking, and Indians became their glorified clerks.

FACTS:

- The Indian way of life is the most organized way consisting of traditions and rituals, ashram dharmas, varna dharmas, life goals (Purusharthas), 16 samskaras (from birth to death).
- Our sages designed our evolution for a gradual transition, i.e., individual welfare (Vyakti), without compromising the family welfare (kutumbam), the family interests limited by community welfare (Kulam/ samajam), and community welfare within the boundaries of village, city, country and world.
- Our organizational philosophy is Unity in Diversity, i.e., working together without curbing the individual expressions. However, we are also aware that variety and diversity is the nature of creation.
- 'Centralized way of Organization' cannot sustain in the long run. Complete decentralized way of organization results in chaos. Hence Indians adopted the middle-path of unity in diversity ages ago as the principle of living and organizing themselves.
- Indians are experts in 'multi-tasking' - British branded this as an un-organized way of living.

Organised style of working is
unknown to Indians

కలసి పనిచేయటం భారతీయుల జీవన విధానంలో లేదు!

సంఘటనా మంత్రం బోధించిన యజ్ఞస్థలం భారతదేశం!

ఐకమత్యమనే ప్రపంచానికే పరిచయం చేసింది భారతీయ ఋషులే. ఐకమత్యం అంటే ఏమిటి? ఎలా ఉండాలి? అని అతి ప్రాచీన సాహిత్యమైన ఋగ్వేదంలో ఉన్నది.

ఆంగ్లేయులు వాళ్ళని వాళ్ళు ప్రశంసించుకొంటూ ఇలా అంటారు. "ఓ ఆంగ్లేయుడు ఒంటరిగా ఉంటే ఓ పోకిరీ. ఇద్దరు కలిస్తే వ్యాపారస్తులు.. ముగ్గురు కలిస్తే ఓ సామ్రాజ్య నిర్మాతలు" అని.

వ్యవస్థీకృతంగా పనిచేయటం వారికి మాత్రమే తెలుసునని భావించిన అహంకారంతో అలా అన్నారు. ఇందుకు భిన్నంగా భారతీయులకు ఐకమత్యంగా పనిచేసే విద్య తెలియదని ప్రచారాలు చేశారు. మనపై ఎన్నో హాస్యోక్తులను వదిలారు.

"హిందువు ఒక్కడుంటే వేదాంతం మాట్లాడతాడు. ఇద్దరు హిందువులు కలిస్తే వాదులాడుకొని రోడ్డెక్కుతారు. ముగ్గురు కలిస్తే ఇతరుల్ని తికమక పెడతారు.

నలుగురు హిందువులు ఒకే మార్గంలో నడిచేదెన్నడు? వారి భుజాలపై 'శవం' ఉన్నప్పుడే" అంటూ వెటకారమాడారు. 'శ్మశానానికి' వెళ్ళేటప్పుడు మాత్రమే భారతీయులు నలుగురు ఒకే మార్గంలో నడుస్తారట.

ఐకమత్యం మనలో లేదనే మరో హాస్యోక్తి కూడా ప్రసిద్ధం.

ఓ వేటగాడు సముద్రం దగ్గర 'పీతలు' పడుతున్నాడట. పట్టిన వాటిని ఓ డబ్బాలో వేస్తున్నాడట. భారతీయ పీతలున్న డబ్బాకి మూత అవసరం లేదట- ఎందుకంటే పైకి ప్రాకుతోన్న పీతను మరో పీత కాళ్ళు పట్టుకొని క్రిందికి లాగుతుందట. దీనికి 'ఇండియన్ క్రాబ్ మెంటాలిటీ' అని నామకరణం చేశారు. భారతీయులకు ఆత్మన్యూనతను కలిగించే ఇటువంటి అవాస్తవ ప్రచారాలు ఎన్నో చేశారు.

ప్రపంచంలోని ఎన్నో ప్రాచీన నాగరికతలు నామరూపాలు లేకుండా పోయినప్పటికీ, భారతీయ నాగరికత నిలిచి ఉన్న కారణంగానే మన హిందు రాజులు సంఘటితంగా ఎదిరించినందు వలననే హూణులు, శకులు, ఇస్లాం తీవ్రవాదులను హైందవ సమాజం మట్టుపెట్టింది. అలాంటిది హిందూ రాజులకు సంఘటిత వ్యవస్థ లేదనడం సత్యదూరం. శ్రీకృష్ణదేవరాయలు, ఛత్రపతి శివాజీ వంటి వీర చక్రవర్తులు అమలు జరిపిన పాలనా ధర్మాలు సంఘటిత వ్యవస్థకు ఉదాహరణగా నిలిచాయి.

సహజంగానే హిందూ సమాజం సంఘటిత శక్తికి పేరు గాంచినది. ఇందుకై మన కుటుంబ వ్యవస్థను ఉదాహరణగా పేర్కొనవచ్చు. అగ్రరాజ్యాలుగా పేర్కొంటున్న దేశాలలో అధ్వాన్న స్థితిలో ఉన్న వారి కుటుంబ వ్యవస్థపై మనం ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. "నీ పిల్లలు, నా పిల్లలు కలిసి మన పిల్లల్తో పోట్లాడుతున్నారు" అనే సంస్కృతి వారిది. భారతీయ సంస్కృతి ఇందుకు భిన్నం. వ్యక్తి అభివృద్ధికై వారి వారి వయస్సును బట్టి ఏర్పాటు చేసిన నాలుగు ఆశ్రమ ధర్మాలు వ్యవస్థీకృత సమాజానికి ఋషులిచ్చిన వరాలు.

బ్రహ్మచర్యం, గృహస్థాశ్రమం, వానప్రస్థాశ్రమం, సన్న్యాస ఆశ్రమం అంటూ ఏర్పాటు చేసిన వ్యవస్థలు వ్యక్తికి నిర్దేశించిన నియమాలు, బాధ్యతలు. ఈ వ్యవస్థ ఏ దేశ నాగరికతల్లోనూ కనబడవు.

వ్యక్తికి ఉన్న వృత్తి, ప్రవృత్తి, సామర్థ్యం, రుచులను బట్టి భారతీయ ఋషులు ఏర్పాటు చేసిన చాతుర్వర్ణ వ్యవస్థ (వేర్వేరు రూపాలతో, పేర్లతో) మన పూర్వజులు ప్రవచించిన సంఘటనా శాస్త్రం. ఇది ఎంతో విశిష్టమైనది. వ్యక్తి నుంచి సమష్టిగా ఆలోచించే దిశలో నడిపే ఈ వ్యవస్థ భారతీయ ఋషుల అమోఘ సృష్టి.

నదుల పేరిట 12 సంవత్సరాలకి ఓసారి జరిగే కుంభమేళాలు, పుష్కరాల వంటి బృహత్ ఉత్సవాలు - అక్కడకు అసంఖ్యాకంగా విచ్చేసే జనసమూహం

హిందూ రాజులు ఐక్యత వల్ల విజయం సాధించిన చారిత్రక సంఘటనలను తెలుసుకొందాం!

- 650-870 వరకూ 20 సంవత్సరాల పాటు హిందూరాజులు అరబ్బుల (ఇస్లాం) దురాక్రమణలను రణబల్ వంటి హిందూరాజులు విజయవంతంగా త్రిప్పికొట్టారు.
- 921లో భీమదేముడు 40 ఏళ్ళు రాజ్యపాలన చేశాడు. కాబూల్ రాజధానిగా పాలించాడు. 'గదాహస్త పరమ భట్టారక మహారాజాధిరాజు రాజ పరమేశ్వర సాహిశ్రీ భీమదేవ' అని ఈయనను ప్రశంసిస్తూ ఓ సంస్కృత శాసనం లభించింది. ఆ తర్వాత రాజ్యమేలిన జయపాలుడు కూడా టర్కీ ముస్లింలను ఎదిరించి పోరాడాడు.
- గజనీ మహమ్మద్‌ను ఎదిరించిన మూడవతరం రాజు త్రిలోచనపాలుడు జరిపిన వీరోచిత పోరాటం గురించి (1013-1021) రాజతరంగిణి గ్రంథంలో వర్ణించారు. ఆయనను 'ప్రళయకాల త్రినేత్రునిగా అభివర్ణించారు. ఆయన పుత్రుడు భీమపాలుడు కాశ్మీర్ రాజైన సంగ్రామ రాజాలతో కలిసి 1021-1026 వరకు గజనీ మహ్మద్‌ని ఎదిరించి ముప్పుతిప్పలు పెట్టారు.

వ్యవస్థీకృతం లేని సమాజానికి సాధ్యమయ్యేదేనా? చాతుర్మాస దీక్షల పేరిట నైమిశారణ్యాల వంటి పవిత్ర స్థలాలలో జరిగే సమాజ హితైషుల సదస్సులు- మేధావులైన మన ఋషులు ఒక చోటకి చేరటం, సమాజంలోని ఆచారాలను, వ్యవహారాలను సమీక్షించటం- విశ్వానికే సరైన మార్గనిర్దేశనం చేయటం-భారతీయుల వ్యవస్థీకృత ఏర్పాటుకి అద్దం పడుతుంది.

ఇటువంటి దేశంలో వలసవాదులు 'విభజించి పాలించే' దుర్మతితో ప్రవేశించారు. 'సర్' బిరుదులు, రాజ బహద్దూర్ సన్మానాలతో ఎరవేసి కొందరు వ్యక్తులను లోబరుచుకొన్నారు. 1857 వరకూ సంఘటితంగా పనిచేసిన భారతీయులలో 'అనైక్యత' బీజాలు నాటారు. కొందరు ప్రతిష్ఠిత వ్యక్తులు, సమర్థులైన నాయకులు 'రాణి' ముందు మోకరిల్లి తెచ్చుకొన్న బిరుదులతో పరాయి ప్రభుత్వ అనుకూలురయ్యారు. అనైక్యమనే విషవృక్షం దేశంలో పెంచి పోషింపబడింది. (స్వాతంత్ర్యం పిదప కాంగ్రెస్

- 1043లో ఢిల్లీ పాలకుడు మహీపాలుడు హిందూ రాజులందరినీ జాగృతపరచాడు. "తురకలను త్రిప్పి కొట్టడానికి హిందూ రాజులు సంఘటితమై పోరాడాల"ని పిలుపునిచ్చాడు. వివిధ రాజవంశాల రాజులు ముందుకు వచ్చారు. పారమార వంశానికి చెందిన రాజు భోజుడు, కలచురీ వంశరాజు కర్ణుడు, చాహమాణ వంశ నరేశుడు అణ హిల్లుడు మొదలగు హిందూరాజులు, సామంతరాజులు కలిసి కట్టుగా పోరాడి తురక సైన్యాన్ని తరిమి కొట్టి, వాళ్ళు ధ్వంసం చేసిన మందిరాలను పునర్నిర్మాణం గావించారు.
- గఢీవాల్ హిందూరాజ్య వంశానికి చెందిన రాజు చంద్రదేవుడు– అయోధ్య, కాశీ, ఉత్తర కోసల ప్రాంతాలని ముస్లిం పాలన నుండి విముక్తం చేశాడు.
- 1191లో జరిగిన మొదటి స్థానేశ్వరయుద్ధం హిందూ సంఘటిత శక్తిని ప్రదర్శించింది. గోరీ ఘోరంగా పరాజితుడయ్యాడు.
- రెండవ స్థానేశ్వర యుద్ధంలో పృథ్వీరాజుకి దాదాపు 150 మంది చిన్న పెద్ద రాజులు తోడుగా వచ్చారు.
- కుటీలయుద్ధం, హిందూ సంఘటనలను విడదీసే ప్రయత్నం, జయచంద్రుని వంటి వారి వెన్నుపోటులు మనల్ని దెబ్బతీశాయి. మళ్ళీ సంఘటనకై కృషి చేసిన ఛత్రపతి శివాజీ, శ్రీకృష్ణదేవరాయలు చరిత్రలో నిలిచిపోయారు.

దాన్ని కొనసాగించారు). 'వయం పంచాధికం శతం' అని ధర్మరాజు చెప్పిన సంఘటిత శక్తి అందుకే క్షీణించిపోయింది. ఇలా విభజించి పాలించటంలో నేర్పరులే మన దేశాన్ని ఐక్యం చేశారనీ, కోట్లాది మందిని చంపిన వారిని ఆరాధ్య దేవతలనీ కొలిచే మూక తయారైంది. ఎందరో మేధావులు దేశ ఐకమత్యానికి కారణం బ్రిటిష్ వారని నమ్మారు. ఊడిగం చేశారు. ఇలా చెదిరిన ఐక్యత మళ్లీ స్వామి వివేకానందులు, స్వామి దయానందుల ద్వారా పునరుద్ధరింపబడింది.

ఎందరో మహనీయుల స్ఫూర్తితో హిందువులలో సంఘటనను తీసుకొని రావడంలో ఆర్య సమాజం, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘం వంటి సంస్థల పాత్ర శ్లాఘనీయం. https://www.rss.org

P

Punctuality is Lacking Among Indians (Indian Punctuality)

భారతీయులకు సమయ పాలన తెలియదు!

EFFECTS:

- Indians were made to believe that they lacked sense of time and punctuality in their regular life.
- Our time-calculation and the sense of time for doing certain things like 'Muhurta,' 'Sunrise,' 'Sunset' have been forgotten by the present generation.
- British forced our people to be present much before the British officers' arrivals on their official duties by terming it as `protocol' and in the process, our people's valuable time was wasted and abused.
- Even today, if someone turns up late or trains arrive late, we make fun of ourselves by calling it as 'Indian Punctuality.'
- In the same process, not only ordinary people, highly respectable people were also insulted.
- In the anxiety of pleasing `the rulers', many people neglected their own domestic responsibilities.

FACTS:

- In reality, we Indians always had an acute sense of time, the beginning, the conclusion and closing of nithya karmas, even so-called illiterates are always aware of time. We never deviated from timescale in any scenario.
- All our personal day-to-day lives and duties were well-planned, effectively scheduled and performed well; almost every individual followed duties and activities from dawn to dusk in a prescribed manner. For ex : rising early before sunrise etc.
- British were amazed to see Indians fixing a 'Muhurtha' (Time) for executing any form of work, to the precision of seconds.
- Indians always discharge their duties irrespective of working hours, even in the most adverse situations.
- Britishers, on the other hand, were particular of time only in political or materialistic matters but they were always casual in all the daily works.
- Sense of `discharging duties within given time' is punctuality. We Indians have known this for ages.
- Our scriptures speak about the best utilization of time and our social institutions designed our way of life based on time.

Punctuality is lacking among Indians (Indian Punctuality)

భారతీయులకు సమయ పాలన తెలియదు!

భారతీయుల 'ముహూర్త పద్ధతి' ఓ అద్భుతం!

ప్రపంచదేశాలలో భారతీయులకు మాత్రమే సుముహూర్తం అనే శాస్త్రీయ పద్ధతి ఉంది. ఓ పనిని కచ్చితంగా నిర్ధారించిన సమయానికి సెకన్లతో సహా చేసే అలవాటు, ఆచారం ఉన్న మనల్ని చూసి తొలుత ఆశ్చర్యపోయి ఆంగ్లేయులు Indian Punctuality అన్నారు. ఆ తర్వాత అవహేళన కోసం అదే పదాన్ని వ్యంగ్యంగా వాడారు వలసవాద పాలకులు.

అహంకారంతో, ఆత్మన్యూనతతో బ్రిటిష్ మన సమయపాలనను ఆక్షేపణ చేయటం మొదలుపెట్టారు. ఇదే రాను రాను మనకు సమయం అంటే లక్ష్యం లేదనే భావనకు పర్యాయపదంగా తయారయ్యింది.

భారతీయుల జీవన విధానంలో నిత్యం చేసే కార్యక్రమాలని క్రమబద్ధంగా, విశ్లేషించుకొని దాన్ని ఉదయం నుంచి సాయంత్రం దాకా చేయవలసిన పనులు విభజించుకుంటారు. తన కార్యాచరణలో క్రమశిక్షణ పాటించటం భారతీయులకు ఆనువంశికంగా వచ్చిన లక్షణమే. సమయపాలన అనే క్రమశిక్షణకు భారతీయులు అలవాటుపడి ఉన్నారు.

ఏ సమయంలో లేవాలి? ఏ సమయానికి వ్యాయామం చేసుకోవాలి? ఏ సమయానికి పూజాదికాలు చేసుకోవాలి – యోగా, ధ్యానాదులు ఏ సమయానికి చేయాలి? ఏ సమయానికి భోజనం చేయాలి? నిద్రకు ఏ సమయంలో ఉపక్రమించాలి? వ్యవసాయదారులు ఏ సమయానికి లేచి, పొలానికి వెళ్లాలి? వ్యాపారస్తుడు కొట్టు ఎప్పుడు తెరవాలి? అన్నీ క్రమశిక్షణతో ఆచరిస్తారు. ఏ ఋతువులో ఏం చేయాలో అనాదిగా భారతీయులకు తెలుసు. ఈ విధంగా సమయాన్ని వినియోగించుకోవటం

ఎలాగో భారతీయులకు తెలుసున్నంత ఎవ్వరికి తెలుసు?

నిత్యమూ చేసే సంధ్యావందనంలోని అర్ఘ్యాన్ని సమయానికి చేయలేకపోతేనే ప్రాయశ్చిత్తం చేసుకొనే సంస్కృతి మనది. సమయానికి ఏ పనైనా చేయాలనే ఉద్భోధించే శ్లోకాలు సంస్కృతభాషలో మనకు కనిపిస్తాయి.

ఆరు కాలాల జ్ఞానం, సూర్యోదయ, సూర్యాస్తమయ జ్ఞానం లేని విదేశీయులు వచ్చాక పరిస్థితులలో మార్పులు వచ్చాయి. జీవన విధానంలో లక్ష్యం లేని విదేశీ వలసవాదులు దారి వేరు– క్రమశిక్షణతో కూడిన 'భారతీయ జీవన విధానం' వేరు. వారు చెప్పిన సమయానికి రావటమే 'సమయపాలన'గా బోధించారు. దానివల్ల మనకంటూ ఉన్న క్రమశిక్షణాయుతమైన, యోజన చేసుకొన్న పనికి అంతరాయం ఏర్పడింది. నిత్య కర్మలు, అనుష్ఠానం లేని 'అనాగరికుడు' పాలకుడు కావటం వల్ల ఈ అనర్థం జరిగింది. సంస్కృతుల తేడాల వల్ల వచ్చిన పరిణామం అది.

మన సంప్రదాయంలో 'చాతుర్మాస దీక్షలు'– దైవం పేరుతో తీసుకొన్న వివిధ దీక్షల వల్ల క్రమశిక్షణకు మరింత పదును ఏర్పడుతుంది. దీక్షా కాలంలో అభ్యాసం వేరేవిధంగా ఉంటుంది. అటువంటి క్రమశిక్షణాయుతమైన జీవన విధానానికి 'ఆంగ్లేయుల' వల్ల భంగం కలిగింది. "బ్రాహ్మీ ముహూర్తే ఉత్తిష్ఠే స్వస్థో రక్షార్థమాయుషం" (సూర్యోదయానికి ముందే లేచి ఆరోగ్యాన్ని రక్షించుకోవాలి) అని ఆయుర్వేద గ్రంథాలలో తొలి పేజీలలోని ఉద్బోధ! సోమరితనాన్ని దరిచేరనీయని భారతీయులకు 'సమయపాలన' తెలియదని అపవాదు వేయటం అసమర్థనీయం!

మహాభారతంలోని ఈ శ్లోకభాగం మనకున్న సమయపాలనను తెలియజేస్తుంది.

శ్వః కార్యమద్యకుర్వీత – పూర్వాహ్ణే చాపరాహ్ణికమ్ ॥

(రేపటికి చేద్దామన్న పని ఈ రోజు చేయాలి. మధ్యాహ్నం చేద్దాంలే అనుకొన్న పని ప్రొద్దున్నే చేయాలి). హితోపదేశకారుడు పలికిన ఈ హితం మనం కాలాన్ని ఎంత విలువైనదిగా లెక్క పెట్టామో చెప్తుంది.!

శ్లో॥ క్షణశః కణశశ్చైవ విద్యాం అర్థంచ సాధయేత్.

(విద్యను సంపాదించేవాడు ప్రతి నిమిషాన్ని, డబ్బు సంపాదించేవాడు ప్రతీ పైసాను లెక్కపెట్టుకోవాలి.)

'ఇండియన్ పక్చువాలిటి' అని మనపై విదేశీయులు పేల్చిన జోక్‌ను మనమీద మనమే వేసుకోవటం ఆత్మన్యూనతకు పరాకాష్ఠ!

Q

Quality Consciousness is Lacking among Indians - Mediocrity Prevailed

నాణ్యతను గురించిన ఆలోచన
భారతీయులకు లేనేలేదు!

EFFECTS:

- The world was kept in the dark about India's quality products due to this false labeling and false propaganda.
- In the name of large-scale production, the British belittled our unparalleled fine quality individual efforts.
- With the lack of recognition of our quality products and promoting large-scale British industrial products, Indian industry suffered.
- Due to this negligence and destruction, India lost great traditions of skilled, artistic and quality products. For example, fingers of skilled weavers who produced magnificent textiles and handlooms were chopped-off. The Britishers also banned the entry of Indian ships known for their quality into European ports.
- Our society which took pride in the specialty and uniqueness of their products lost that sense of pride.

FACTS:

- The Iron-Pillar housed in Qutub Minar complex at Delhi, dates back to 4th Century CE which is more than 1600 years old, it never rusted or decayed inspite of being exposed to elements. This pillar originally hailed from Udayagiri (Madhya Pradesh) indicating advancement of Bharat's metallurgical knowledge and industry.
- It is the British products that lacked quality; for example, when fine-textured Indian textiles arrived in the London market, there were no buyers for the rough cloth produced in Manchester mills.
- Industrial revolution produced cheap factory products, but they remain inferior to custom-made manually produced artistic Indian goods.
- Great innovators in family occupations, who were wholly dedicated to their professions and produced excellent work, disappeared due to deliberate negligence. For example, Swarnakars/goldsmiths, woodwork and carpentry, iron-smiths, sculptors, artists & fine- arts like dance and music, etc.
- The nation has produced world-class products of incomparable standards and great skilled performances in arts.
- All international and national museums house great Indian quality products and art pieces.

Quality consciousness is lacking among Indians- mediocracy prevailed.

నాణ్యతను గురించిన ఆలోచన భారతీయులకు లేనేలేదు!

విదేశీ వస్తువులే నాణ్యత గలవా?

'నాణ్యతను గురించిన ఆలోచన భారతీయులకు లేనేలేదు'. ఏ వస్తువులోనూ నాణ్యత ఉండదనేది వలసవాదుల స్వార్థపూరితమైన దుష్ప్రచారాల్లో మరొకటి.

అందుకే, భారతదేశంలో తయారైనవి తక్కువ నాణ్యత కలిగినవనీ, 'ఇంపోర్టెడ్' మంచిదనే మనస్తత్వం మన నరనరాల జీర్ణించుకుపోయింది. మనదేశంలో నాణ్యత లేదా? మంచి నీళ్ళు కూడా తయారుచేసుకొనే స్థితిలో మన దేశ విజ్ఞానశాస్త్రం ఉందా? విదేశీ బ్రాండు నీళ్ళనే కొనాలనుకోవటం ఎందుకు వచ్చింది?

విదేశీ విశ్వవిద్యాలయాలలో చదువుకోసం ఎందుకు యువత అర్రులు చాస్తోంది?

విదేశీ మందులే మంచి నాణ్యత కలవనే ప్రచారంలో ఎంత మేరకు సత్యం ఉంది?

చెక్కు చెదరని ఆనవాళ్లు

'బ్రిటిష్ ఇండియా' సమయంలో భారతదేశం తయారుచేసిన నాణ్యమైన నూలువస్త్రాలకు ఉన్న గిరాకీకి బ్రిటన్ ఆశ్చర్యపోయింది. భారత వస్తువుల ఎగుమతులపై ఆంక్షలు కూడా పెట్టింది. మన నాణ్యతను తక్కువ చేసి మాట్లాడింది.

భారతీయ వస్తువులకు నాణ్యత తక్కువని అందరి మెదళ్లలోకి అనుమాన

Amazingly 'made in India' products are currently generating a lot of buzz..

To-day Indian products are highly competitive and excellent in quality.

Indian tea, coffee, Ayurveda, cosmetics and organic grains are popular in other countries.

There are many other companies in India that have been making products since ages like Dabur, Ajantha, Atlas cycles, Bajaj, Voltas, Blue star, Reliance etc.

బీజాలు నాటింది.

మనదేశంలోనే కాక, వివిధ దేశాల్లో ప్రదర్శనశాలల్లో కొలువై ఉన్న తుప్పు పట్టని ఉక్కు, ఇనుము ఖడ్గం, బంగారు సామాగ్రి మన భారతీయుల పనితనానికి మచ్చుతునకలు కాదా! అనాదిగా భారతదేశం నాణ్యతకు పెట్టింది పేరు.

మన ఇళ్ళల్లో ఉన్న పాత ఇత్తడి సామాగ్రిని ఒక్కసారి పరిశీలించితే ఆశ్చర్యం కలగదూ!

పాత్రలు, గ్లాసులు మాత్రమే కాదు-ఉద్ధరిణె వంటి చిన్న వస్తువు తయారీలో ఎంత సృజనాత్మకత చూపేవారు మనవారు! ఇత్తడి మర చెంబుల టెక్నాలజీ మన సొంతం కాదా! అప్పటి కర్రసామాగ్రి ఎంతకాలమైనా పాడవకుండా ఉండటం భారతీయుల నాణ్యతకు ఉదాహరణ కాదా!

సిమెంట్ కనిపెట్టక ముందు సమయంలో నిర్మించిన బృహత్ దేవాలయాలు, అజంతా ఎల్లోరా గుహలు, వేల సంవత్సరాలు అయినా చెదరని కట్టడాలు మన దేశ కార్మికుల నాణ్యమైన పనికి ఆనవాలు కదా!

భారతీయ సంగీతం, భారతీయ నృత్యం, చలనచిత్రాలు.... ఏవి తీసుకొన్నా తీసిపోని నాణ్యతతో కూడి ఉన్నవే కదా!

అలనాడు మనదేశం బానిస దేశమనే చిన్నచూపుతో వలసవాదులైన పాలకులు అన్యాయం చేశారు గానీ నోబుల్ బహుమతి పొందదగిన నాణ్యమైన భారతీయులు

'ఉక్కు' లాంటి చరిత్ర

వలసరాజ్యాల కాలం చివరిలో భారతీయ ఉక్కు పరిశ్రమ ఎలా దోపిడీకి గురైనదో తెలుసుకొంటే వేదన కలుగుతుంది. అణచివేత, వివక్షతకు ఉదాహరణగా చరిత్రలో ఉండిపోతుంది. భారతదేశం తన సొంత ఉక్కు పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడాన్ని బ్రిటిష్‌వారు ఓర్వలేక వ్యతిరేకించారు. భారతదేశం, వాస్తవానికి ఉక్కుకు మార్గదర్శక దేశం. ఆరవ శతాబ్దానికి ముందే 'క్రూసిబుల్ ఫార్మే డీస్టీల్' (వూట్జ్) తయారు చేసిన దేశం.

భారతీయ ఉక్కు ప్రపంచ ఖ్యాతిని పొందింది!

ఆ తర్వాత ఈ సాంకేతికత అరబ్బులకు చేరింది. 12వ శతాబ్దంలో భారతీయ పద్ధతులపై ఆధారపడిన ఉక్కు పరిశ్రమ ప్రపంచానికి 'డెమాస్కస్' ఉక్కును అందించింది. భారతీయ నిర్మిత కత్తుల చరిత్ర పురాణగాథలలో వేల సంవత్సరాల నుంచి ఉన్నవే!

ఆంగ్లేయ సైనికులు యుద్ధసమయంలో తరచూ తమ కత్తులను మార్చుకోవలసి వచ్చేది. బ్రిటిష్ వలసరాజ్యాలు మనదేశంలోని 'ఉక్కు కత్తుల' నాణ్యతకు ఆశ్చర్యపడ్డారు. వారు మన భారతీయుల సాంకేతికత పరిజ్ఞానాన్ని నేర్చుకొని 18వ శతాబ్దం చివరికి మన మెటలర్జికల్ పరిశ్రమలను మూయించారు. మళ్లీ తెరిచే ప్రయత్నం చేసిన వారిని అణచివేశారు.

భారతదేశంలో ఉక్కుకి ఇద్దరు పెద్ద వినియోగదారులు. ప్రభుత్వం, రైల్వే. ఈ రెండు కుటిల బ్రిటిష్ అధీనంలో ఉన్నాయి. బ్రిటిష్ 'నాణ్యత' వంకతో మన ఉక్కు కొనేది కాదు.

జంషెట్జీ టాటా ఉక్కు కర్మాగారం కోసం 1883లో దరఖాస్తు చేసుకొంటే, 30 సంవత్సరాల తర్వాత 1912లో అనుమతి లభించింది. "భారతీయులు తయారు చేసిన ఈ నాణ్యత లేని ఉక్కుని నేను నోటితో కొరికేస్తాను" అన్నాడు ఓ బ్రిటిష్ ఇంజనీరు గర్వంతో! (అలా విమర్శించిన ఇంజనీరు చూడలేక పోయాడు గాని 2006లో బ్రిటిష్ వారి CORUS అనే ఉక్కు కర్మాగారాన్ని టాటా వారు కొన్నారు. మనకెంత గర్వకారణం).

స్వదేశీ వస్తువులపై నమ్మకం

భారతీయమైన వస్తువులు, మందులు 'నాణ్యత' తక్కువ అనే ప్రచారం ఊపందుకోవడంతో 'విదేశీ' కంపెనీలు విజృంభించాయి. 'స్మగుల్డ్ గూడ్స్'కై ప్రజలు వెంపర్లాలాట ఊపందుకుంది.

విదేశీ మందుల కంపెనీలు తాము తయారుచేసిన మందులను 'నాణ్యత' పేరుతో 'విపరీతమైన రేటుకు అమ్ముకొన్నారు. స్వదేశంలో తయారు చేసిన మందులు ఎంత చవకైనా 'నాణ్యత'పై అనుమానంతో వినియోగదారులు తటపటాయిస్తున్నారు. చాలామంది వైద్యులు కూడా విదేశీ మందులే నాణ్యతవని భావిస్తున్నారు.

దేశంలో ప్రతి ఉత్పత్తిదారుడు ఎదుర్కొన్న సమస్య ఇది. దీనికి మూలకారణం 'నాణ్యత' గురించి జరిగిన దుష్ప్రచారం.

ప్రముఖ పారిశ్రామికవేత్త, వదాన్యులు, పద్మ విభూషణ్ పురస్కార గ్రహీతలు శ్రీకె.ఐ. వరప్రసాద్ రెడ్డి 'పరిణత వాణి' ప్రసంగంలో తనకు ఎదురైన వ్యాపారపరమైన చిక్కులు గురించి చెప్పారు. విదేశీ వాక్సిన్ 520 రూపాయలకు కాగా, శాంతా బయోటెక్నిక్స్ తయారు చేసిన స్వదేశీ వాక్సిన్ రూ. 52కి అందిస్తున్నారు. "మా వాక్సిన్‌కి వ్యతిరేకంగా విదేశీ కంపెనీలు పెద్ద ఎత్తున దుష్ప్రచారం చేసేవారు! మేము ఔషధ పరిశోధనలు సరిగ్గా చేయలేదని, క్లినికల్ పరీక్షలు సరిగ్గా నిర్వహించలేదనీ, నాణ్యత గురించి పట్టించుకోలేదనీ అందువల్లనే తక్కువ ధరకు ఇవ్వగలుగుతున్నారనీ ఈ దుష్ప్రచారం!"

"విదేశీ మార్కెటింగ్ ప్రభావం వల్ల కొందరు వైద్యులు సైతం ఈ ప్రచారానికి లోబడ్డారు. వాక్సిన్‌పై డాక్టర్‌కి విశ్వాసం చిక్కకపోతే అది ప్రజలకు చేరదు. అప్పుడు దారేది? దేశభక్తి ఉన్న వైద్యులు, ప్రభావవంతమైన ప్రజల వల్లనే ఇది సాధ్యం. స్వదేశీ వస్తువులపై నమ్మకంతో కొనుగోలు చేయటం- పౌరుల ధర్మం." అంటారు శ్రీ వరప్రసాద్ రెడ్డి.

లలిత కళలపై పాశ్చాత్యుల చిన్న చూపు

మతము, కవిత్వము, సంగీతము... వీటితోపాటు హైందవ చిత్రవిద్యయు పాశ్చాత్యుల నిర్లక్ష్యానికి లోనయ్యింది. లలిత కళలు మనదేశంలో 'శైశవ దశ'లో ఉన్నాయని పాలకులైన ఆంగ్లేయులు భావించేవారు. "మనదేశం నుండి పంపబడిన చిత్తరువులు పాశ్చాత్య చిత్రలేఖన నిబంధనలను అనుసరించి లేవు" అనుకొనేవారు. మన చిత్రకళను వింతగా చూసేవారు. ఏ ప్రదేశంలోనైనా నాగరికతతో పాటు లలితకళల అభివృద్ధి ఉంటుంది. అలాంటివి హిందూదేశంలో వారి కళ్లకు కనబడకుండేవి. అందుకని భారతదేశం ఓ అనాగరిక దేశంగా ఆంగ్లేయులు ప్రచారం చేశారు. చిత్రలేఖనానికి సంబంధించిన కళలలో విమర్శకుడని పేరుపొందిన సర్ జార్జి బర్డ్‌వుడ్ 'హిందూ దేశపు చిత్రలేఖనము, శిల్పమును కళలుగా పరిగణించటానికి తగవ'ని చెప్పాడు.

రాయల్ సొసైటీ ఆఫ్ ఆర్ట్స్ వారిచే హిందూ దేశానికి చెందిన శిల్పాలలో ఉత్తమమైనదిగా కీర్తించబడిన 'జావా'లోని బుద్ధ విగ్రహం కూడా క్రైస్తవుడైన జార్జి బర్డువుడ్ కన్నులకి వికారంగా కనబడటం విచిత్రం.

డాక్టర్ ఎండర్సన్ అనే మరో పాశ్చాత్యుడు, కలకత్తాలో చిత్ర కళాభవనానికి అధికారిగా ఉండేవాడు. "హైందవ శిల్పులు సర్వ సామాన్యమైన ప్రతిమలనే నిర్మించగలిగారు" అని అన్నాడు.

వెస్టు కామట్ అనే మరో పాశ్చాత్యుడు మన శిల్పకళను తృణీకరించాడు. ఈ శిల్పరాజములు, చిత్తరువులను "క్రైస్తవేతరుల దేవతలవి" అని హేళన చేసేవారి పాలనలో మనం ఉన్నాం (1930).

హిందూ మతావలంబకులమైన మనం పాశ్చాత్యుల సంకుచిత దృష్టిని చూచి ప్రత్యుత్తరంగా లోలోపల నవ్వుకొంటూంటాం.

– శ్రీ తలిశెట్టి రామారావు, (1906–1960) తొలి తెలుగు కార్టూనిస్టు, చిత్రకళపై తొలి తెలుగు గ్రంథమైన, 'భారతీయ చిత్రకళ' నుంచి (1930)

ఎందరు లేరు?

హోమీభాభా, జగదీశ్ చంద్రబోస్, శ్రీనివాస రామానుజం, యల్లా ప్రగడ సుబ్బారావు వంటి మేధావులను కన్న భారతావని ధన్యురాలు!

నాణ్యతకు పెట్టినది పేరు భారతీయమైన సామాగ్రి. వర్తమానంలో మన వ్యాపారవేత్తలు అనేక దేశాలలో నాణ్యమైన విమానాశ్రయాలు, వంతెనలు నిర్మించి పేరు తెచ్చుకొంటున్నారు.

విదేశాలలో మనవాళ్లు ప్రారంభించిన తినుబండారాల అంగళ్ళు నాణ్యత కలిగినవని ప్రపంచ ప్రజలు ఎగబడుతున్నారు. మన ఔషధాలు విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

కరోనాపై పోరాటంలో ఆయుష్ ముఖ్యమైన పాత్ర పోషించింది. ప్రపంచవ్యాప్తంగా **నాణ్యమైన** ఆయుర్వేద ఔషధాలను అనేక దేశాలకు పంపించింది. **నాణ్యమైన** వైద్య సేవలను పొందేందుకు భారతదేశం ఓ మెడికల్ హబ్‌గా విశ్వవిఖ్యాతి పొందుతోంది. అమెరికా నుంచి ఇరాక్, కెన్యా, పాక్, బాంగ్లాల నుంచి భారతదేశంలోని 10 నగరాలకు వేల సంఖ్యలో రోగార్తులు వచ్చి వైద్య సేవలను ఇక్కడ పొందుతున్నారు. మన **నాణ్యమైన** వైద్య సేవలకు ఇది ఉదాహరణ.

అందుకని మన మనస్సులోంచి మనం నాణ్యతను గురించి ఆలోచించలేమనే భావన పారద్రోలుదాం. విదేశీవస్తువులపై మోజు తొలగించుకొంటూండడం ఆర్థిక స్వాతంత్ర్యానికి తొలిమెట్టు.

'బ్రాండెడ్' వస్తువుల్నే కొనాలని అనుకొని, దానికై ఎంతో ధనం వృధా చేస్తున్నారు. విదేశీ వస్తువులే 'నాణ్యత' అని భావిస్తున్నారు.

ఇదో స్టేటస్ సింబల్‌గా అనుకొంటున్నారు.

స్వదేశీ వస్తువులను వాడాలి!

కోవిడ్ వాక్సిన్ ఆవిష్కరణ భారతీయ శాస్త్రజ్ఞుల విజయం!!

దీని నాణ్యతను విశ్వమంతా మెచ్చింది.

R

Ramayana and Mahabharata are only Works of Fiction with No Historical Background- They are Myths (Mythology)

రామాయణభారతాలు ఊహాజనిత కల్పనలే గాని
వాస్తవ చరిత్ర కాదు!

EFFECTS:

- Believing in British-created myths about our 'Itihasas,' no serious study of our historical epics was ever undertaken by elite English-educated people in the country.
- British kept young inquisitive minds entirely in the dark about the great Itihasas of Ramayana and Mahabharata, a source of eternal values and wisdom, which to-date are not being taught in Indian schools.
- The Itihasas, which were the cementing and unifying elements of our society, were systematically targeted and demeaned to weaken the structure of our community.
- The Westerners also presented distorted and perverted versions of these epics to the world as 'mythologies'; Ideal personalities, real heroes, practical ethics, morals, and philosophies found in these Itihasas were belittled and degraded.
- Even in the present day Bharat, the British created delusions on Indian epics continue. For example, the Congress Govt during 2007 presented an affidavit in the court that Ramasethu and Srirama are a myth.

FACTS:

- Bharat was always unified through its spiritualism, through culture and its belief and superiority over materialism.
- The geographies that are mentioned in both the epics extend beyond today's India. We can trace them back to places such as Uttarakuru, Madra Desha, Kamboja, Kapistana which are all in present Afghanistan, Kirgistan and Tajikistan etc.
- These two Ithihasas have shaped the thought processes, philosophies and behavior of the ordinary people of this nation for thousands of years. Ramayana and Mahabharata are not only treasure-houses of knowledge and ethics but sources of our inspiration, and they infuse life into India's society.
- Over the ages, thousands of books, dramas, cinemas, literature, poetry and songs have been produced, drawing inspiration from these two great epics.
- There are numerous places in the country associated with incidents from these two epics.
- Ramaeshwaram and Bhet Dwaraka are standing examples of the historicity of Ramayana and Mahabharata.
- Several family lineages trace back their origins to families and characters mentioned in the epics like Surya and Chandra Vamshas.
- It is not a coincidence that places (kshetras) associated with even minor characters of those epics can be identified to this day.

Ramayana & Mahabharata are only fiction created with no historical background they are 'Myths' (Mythology).

రామాయణభారతాలు ఊహాజనిత కల్పనలే గాని వాస్తవ చరిత్ర కాదు!

రామాయణ, మహాభారతాల సాక్ష్యాలు దేశమంతా ఉన్నాయి!

వలసవాదుల వారసత్వం.. కాంగ్రెస్ పాలన

అది 2007వ సంవత్సరం.

అవి కాంగ్రెస్ పార్టీకి చెందిన విదేశీ క్రైస్తవ వనిత యు.పి.ఎ. అధినేతగా దేశంపై పెత్తనం సాగిస్తోన్న రోజులు.

రామేశ్వరం నుండి శ్రీలంకకి సముద్ర మార్గానికి అడ్డుగా ఉందని, 'సేతు సముద్రం' ప్రాజెక్ట్ పేరిట శ్రీరామసేతువును కూలగొట్టే దుస్సాహసం ముమ్మరంగా జరుగుతోన్న రోజులు. ఈ పవిత్ర స్థలంపై యంత్రాలు దాడిచేసి ఓడిపోతోన్న నేపథ్యం.

రామాయణ ఇతిహాసానికి సాక్షిగా నిలిచిన ఆ పునీత రామసేతును రక్షించాలని ప్రతిన బూనిన దేశభక్తుడు శ్రీసుబ్రహ్మణ్య స్వామి ప్రజాహితవాజ్యం (PIL) ద్వారా సుప్రీంకోర్టును ఆశ్రయించిన శుభక్షణాలు.

దీనికి జవాబుగా అప్పటి 'అహిందూ' ప్రభుత్వం తరఫున ఆర్కియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ASI) సెప్టెంబర్ 13, 2007 నాడు ఒక అఫిడవిట్ దాఖలు చేసింది. దాని సారాంశం – 'రాముడూ లేడు, అది రామసేతువూ కాదు' అని.

"రామసేతు (ఆడమ్ బ్రిడ్జ్) మానవ నిర్మితమని చెప్పే శాస్త్రీయమైన, చారిత్రాత్మక

రామాయణకాలం నాటి జాతులు

ఢిల్లీ విశ్వవిద్యాలయంలోని ఈస్ట్రోలియన్ బయోసెంటర్‌లోని 'ఆంత్రోపాలజీ' శాఖ వారి పరిశోధనల్లో రామాయణాన్ని గురించిన ఆధారాలు, రామాయణాన్ని గురించిన సత్యాలు వెలుగు చూశాయి.

ప్రఖ్యాత శాస్త్రవేత్త డా॥ వడ్లమూడి రాఘవేంద్రరావు సారథ్యంలో ఈ పరిశోధనలు జరిగాయి.

జన్యుపరమైన ఈ పరిశోధనలో రామాయణంలోని అయోధ్య, అరణ్య, కిష్కింధ కాండలలో వర్ణించిన వనవాసులపై ఈ పరిశోధన జరిగింది.

గోండ్లు, భిల్లులు, కోయలు మొదలైన వనవాసుల జన్యువులకు సంబంధించిన ఈ పరిశోధన ఫలితాలు రామాయణాన్ని 12 వేల సంవత్సరాల క్రితం నాటి చారిత్రిక గాథగా ఋజువు చేస్తుంది.

ఈ వనవాసుల జనాభా దాదాపు 40 లక్షలుగా ఉండేదనీ, వీరు ఆదిలాబాద్ (తెలంగాణ) మొదలుగా అనేక రాష్ట్రాలకు విస్తరించి ఉన్నారని డా॥ వడ్లమూడి రాఘవేంద్రరావు గారి బృందం పేర్కొంది.

రామాయణం నిజంగా జరిగిందా, లేదా అనే చర్చ ఇటీవల ఎక్కువవుతోన్న నేపథ్యంలో ఈ పరిశోధనకు ప్రాముఖ్యత ఏర్పడింది.

ఆధారాలు ఏమీ లేవు" అని అంటూ సి.దోర్జీ అనే అధికారి సుప్రీంకోర్టుకి ఇలా తెలియజేశాడు.

"వాల్మీకి రామాయణం, తులసీదాస్ విరచిత రామచరిత మానస్‌లను సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇవి లోకప్రియమైన సాహిత్యమైతే కావచ్చుగానీ, అందులోని పాత్రలు కవి కల్పనలేగానీ చరిత్రకు సంబంధించిన విషయాలు కావు. రామ- రావణ యుద్ధం జరిగిందనటానికి, సేతువు మానవ నిర్మితమనడానికి ఏ ఆధారాలూ లేవు."

అప్పటి ప్రభుత్వంలోని హిందూ ద్వేషి కపిల్ సిబల్ ఇదే విషయాన్ని మాటిమాటికీ చెప్పేవాడు.

ప్రజల తీవ్ర ఆగ్రహానికి గురైన కాంగీ ప్రభుత్వం ఆ అఫిడవిట్‌ను ఆ తర్వాత వెనక్కు తీసుకుంది.

వలసవాదుల ఆలోచనలకూ, కాంగ్రెస్ పార్టీ పాలనకూ, దేశద్రోహ వామపక్షీయుల ఆలోచనలకూ ఏమీ తేడా లేదనటానికి నిదర్శనంగా ఈ ఉదంతం చెప్పుకోవచ్చు.

✿ ✿ ✿

చర్చి చేసిన దుర్మార్గం!

క్రీ.పూ. 4004లో సృష్టి జరిగిందనే బైబిల్ సిద్ధాంతాన్ని నమ్మటం వలనే ఈ రాద్ధాంతం.

మన పురాణ ఇతిహాసాలను వక్రీకరించి అందించటం, వాటిల్లో పనికొచ్చే విషయాలు ఏమీ లేవనే భావనను ప్రయత్నపూర్వకంగా ప్రజలలో ప్రచారం చేయటం బ్రిటిష్ వలసవాదుల విశేష కుట్ర. చర్చి ద్వారా 'రామాయణం రంకు – భారతం బొంకు' అనే విషపు పాటలు కూడా నేర్పారు. రామాయణ, భారతాలు కేవలం కథలు మాత్రమే; చరిత్ర కావని ప్రచారం చేశారు.

ఈ దుష్ప్రచార ప్రభావం మెకాలే ఇంగ్లీషు చదువులకు అలవాటుపడిన వారు నమ్మారు. ఈ మహద్గ్రంథాలకు దూరంగా ఉండిపోయారు. ఎంతో విలువైన మానవధర్మాలు, శాస్త్రీయ విషయాలు, ధర్మ సూక్ష్మాలు మొదలైన వాటికి ఆలవాలమైన రామాయణ – భారతాల అమృతసారము కొన్ని తరాలకు పరిచయం కాకుండా పోయాయి. (స్వాతంత్ర్యం అనంతరం కూడా ఇదే ధోరణి 'సెక్యులరిజం' అనే హిందూ వ్యతిరేకత పేరిట కొనసాగుతోందనటానికి రామసేతు ఉదంతం ఓ ఉదాహరణ.)

ఓ ఆదర్శ మానవుని చరిత్రను మనముందు నిలిపిన ఇతిహాసం రామాయణం!

రామాయణం ఈ జాతి హృదయస్పందన. మానవజాతికి చుక్కాని. అభ్యుదయ పథంలో సాగాలనుకొనే వారికి దిక్సూచి. అటువంటి రామాయణంపై కువ్యాఖ్యలను చేస్తూ అప్పటి క్రైస్తవ మిషనరీలు పుస్తకాలు ప్రచురించాయి. (అదే బాటలో వామపక్షీయులైన 'నాయకమ్మన్యులు' విషాన్ని వెదజల్లారు).

"రామాయణం మానవుని హృదయ పక్షానికి పరిపుష్టిని చేకూర్చే గ్రంథమైతే, మహాభారతం శిరఃపక్షానికి చెందినది" అంటారు ఆచార్య పుల్లెల. ప్రాచీన చరిత్రను

బోధించే గ్రంథాల్ని ఇతిహాసాలు అంటారు.

ఇతి హ పారంపర్యోపదేశః ఆస్తే అస్మిన్నితి ఇతిహాసః రామాయణం ఇతిహాసం అని చెప్పేందుకు ఈ పుణ్యభూమిలో వేలాది ఉదాహరణలున్నాయి.

- రామపరివారం నడయాడిన ప్రదేశాలెన్నో అఖండ భారతమంతా వ్యాపించి ఉన్నాయి.
- రామజన్మ స్థలమైన కారణంగానే సప్తమోక్ష క్షేత్రాలలో మొదటిదిగా అయోధ్య ప్రఖ్యాతి గాంచింది. అయోధ్య చరిత్ర భారతీయ సంస్కృతి చరిత్ర.
- విదేశీ చరిత్రకారులు, పర్యాటకులు వ్రాసిన డైరీలలో అయోధ్య వర్ణనలున్నాయి.
- విశ్వవ్యాప్తంగా రామాయణ పాత్రల పేర్లతో ఉన్నవాళ్లు కోట్ల సంఖ్యలో ఉంటారంటే అతిశయోక్తి కాదు.

క్రైస్తవ ప్రభావం సోకని పాశ్చాత్యులు ఎందరో రామాయణాన్ని వేనోళ్ల పొగిడారు.

"రామాయణాన్ని పఠించిన వారికి హోమర్ కవి రచించిన 'ఇలియడ్' గ్రంథానికి మూలం ఏమిటో తేటతెల్లమవుతుంది. రామాయణం నుంచే 'ఇలియడ్' సృష్టింపబడిందని నా విశ్వాసం" అంటారు శ్రీహిపోలిట్ బోష్.

"ఒక తండ్రికి కొడుకు మీదున్న ప్రేమ, ఒక కొడుక్కి తండ్రి మీద గౌరవం, ఒక అన్నకి తమ్ముడు మీదున్న విశ్వాసం, ఒక తమ్ముడికి అన్నమీదున్న మమకారం రామాయణం చూపిస్తుంది." అంటారు డా॥ బోష్.

ఓ ఆదర్శ మానవుని యువతకు చూపిస్తూ, ఓ ఉత్తమ పాలకుని, ఓ మంచి కొడుకుని, ఓ ఆదర్శమైన సోదరుని, భర్తను, ఓ ఉత్తమ స్నేహితుని తయారుచేసేందుకు రామాయణం స్ఫూర్తిగా నిలుస్తుంది. మతాలన్నవి పుట్టకముందు జరిగిన కథను గ్రంథస్థం చేసిన వాల్మీకి రామాయణాన్ని "మత గ్రంథం"గా ముద్రవేసి, సెక్యులరిజం పేరిట వీటి బోధనను దూరం చేయటంవల్ల సమాజం నష్టపోతోంది.

"ఉత్తమ పౌరులను–ముఖ్యంగా పాలకులను తయారు చేసేందుకు రామాయణాన్ని విద్యార్థులకు బోధించాలి" అని భావించారు గాంధీ మహాత్ముడు.

'రామరాజ్యం' ఆయన కన్న కల! భారతీయ గృహ జీవితాన్ని సమగ్రంగా

> వానరులని సీతాన్వేషణకై నాలుగు దిక్కులకీ పంపే సందర్భంలో మొత్తం భూమండలాన్ని వర్ణించి సుగ్రీవుడు చెప్తాడు. ఆ ప్రాంతాలన్నీ ఈనాటికీ కనిపిస్తూ ఉండటంతో రామకథ ఎంతో ఆత్మీయంగా అనిపిస్తుంది.

అందించి, అందులోని సభ్యులు ఎలా ఆదర్శప్రాయంగా ఉండాలో వర్ణించి చెప్పిన **'ప్రేమకు ఆదర్శం'** రామాయణం.

తల్లిదండ్రులపై రామునికున్న భక్తి, భరత-లక్ష్మణుల సోదర ప్రేమ, హనుమంతునికున్న స్వామిభక్తి, సీతమ్మ పాతివ్రత్య వైభవం, శబరీ, గుహుల భక్తి, విశ్వామిత్రునికున్న శిష్యవాత్సల్యం, జటాయువుకున్న కృతజ్ఞత... ఇలా ఉత్తమ గుణాలు అందించే రామాయణాన్ని విద్యార్థులకు అందించాలి. ఆత్మగౌరవం, ఆత్మాభిమానాన్ని పెంచే ఔషధం 'రామాయణం'. మత మార్పిడులు జరగకుండా మన కుటుంబాలను కట్టుదిట్టంచేసే కోట 'రామాయణం'.

మూలకారణం బైబిల్‌లోని అసత్య వాక్యమే!

ఆరువేల ఏళ్ళకు పూర్వం సృష్టి అనేది భూమి మీద లేనే లేదనే క్రైస్తవ మతవ్రాతల ద్వారా ప్రచారం జరుగుతున్నది. ప్రాచీన సంస్కృతిగల భారతదేశం క్రైస్తవ చరిత్రకారులకు కొరకబడేది కాదు. వేల వేలాది వత్సరాల క్రితం జరిగిన రామాయణ, భారత గాథలను అందుకే (బ్రిటిష్) 'అసత్యాలుగా' వలసవాదులు దుర్నీతితో ప్రచారం గావించారు.

'భారతీయత'కు ఆత్మ రామాయణ-భారతాలు

ఈ భారతీయతకు మూలాధారాలు శ్రీమద్రామాయణ, మహాభారత గ్రంథాలు. భారతీయతను నాశనం చేసే కుట్రలు ఇస్లాం పాలనాకాలంలో, బ్రిటిష్ కాలంలో ఊపందుకొన్నాయి. హిందూ సమాజానికి ఆరాధ్య గ్రంథాలను తగలపెట్టడం, వ్యతిరేకించడం, వాటిని అవమానపరుస్తూ వ్రాసిన తప్పుడు వ్యాఖ్యాన పుస్తకాలకు రివార్డులు, అవార్డులు ప్రకటించడం (ద్రౌపది నవల ఉదాహరణ) కుహనా లౌకికవాద ప్రధానమైన మన పాలకులకు బ్రిటిష్ నుంచి సోకిన వ్యాధి. క్రైస్తవ ప్రేరిత మీడియా, కాంగ్రెస్, వామపక్షీయులకు ఇది ఒక వేడుక.

క్రైస్తవ మిషనరీలు తమ తమ ఏజెంట్లుగా కరడుగట్టిన మతతత్త్వవాదులను ఖరీదు చేసి (అవును) భాషాపరిశోధకులుగా, రచయితలుగా, సంస్కృతం, ఇతర

భాషానురక్తులుగా మారీచవేషాలతో భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు పంపాయి. వీరి 'మిషన్' మన దేవీదేవతలపై విశ్వాసాన్ని తగ్గించడం, మనదొక మూఢమైన మతమని ప్రచారం గావించడం. వీరి నిజస్వరూపం తెలియని అమాయకులైన విద్వాంసులు కొందరు ఆ పండితమ్మన్యులకు నీరాజనాలు పట్టారు.

వారిలో కామెల్ బుల్కె (1909-1982) ఒకడు. ఇతను హిందీ ఆధారంగా తన పనిని కొనసాగించాడు. క్రైస్తవాన్ని వ్యాప్తి చేసేందుకు 'కుదిరిన' ఈ ఆంగ్లేయ అధికారి బుల్కె - శ్రీమద్రామాయణానికి, వేదమాతపట్ల ఇక్కడి ప్రజలకు ఉన్న ఆదరణను చూశాడు. సృష్టిలోని అన్ని ధర్మాలు 'వేద జనితాలు' అన్న హైందవ విశ్వాసం గమనించాడు. కామెల్ బుల్కె ఈ విశ్వాసాల్ని నిలువరించాలనే లోలోపలి సంకల్పంతో 'రామ కథా' అనే గ్రంథం అందించాడు.

"వాస్తవానికి క్రైస్తవం వ్యాప్తి చేసే ప్రధాన ఉద్దేశంతో బుల్కె రామకథ రాశాడు. రామకథ వేదాలలో లేదు" అన్న ప్రతిపాదన బుల్కె చేశాడు ఈ గ్రంథం ఆధారంగా.

ఈ క్రైస్తవ పక్షపాతి చేసిన దౌష్ట్యాన్ని ఎండగట్టిన ఓ వ్యాసం రాధాకృష్ణ ధానుకా ప్రకాశన్ సంస్థవారు ముద్రించిన 'రామాయణ మీమాంస' అనే గ్రంథంలో చోటుచేసుకుంది. ఈ గ్రంథ రచయిత ఎవరో కాదు-సర్వజనహితైషి, తత్త్వదర్శి అయిన స్వామి కరపాత్రీజీ మహరాజ్ (1905-1980). ఈయన అఖిలభారతీయ రామరాజ్య పరిషత్ స్థాపకుడు. కాశీవాసి. (శ్రీరమణమహర్షి వీరి పేరును ప్రస్తావించేవారు). వేయి పేజీలున్న 'రామాయణ మీమాంస' (హిందీ) గ్రంథం రెండవ అధ్యాయంలో (34 పేజీలలో) కామెల్ బుల్కె వ్రాసిన రామకథపై విశ్లేషణ చేశారు స్వామీజీ!

ఈ సందర్భంగా మాక్స్‌ముల్లర్‌ను ప్రస్తావిస్తూ, "ఋగ్వేదాన్ని ఆంగ్లంలోకి అనువదిస్తూ తనదైన వ్యాఖ్యానాన్ని రాయడం ద్వారా హిందూ ధర్మాన్ని బలహీనపరచి, క్రైస్తవ వ్యాప్తికి అనుకూలతను నిర్మించుకొన్న విధంగానే, కామెల్ బుల్కె రాసిన 'రామాయణ కథ' నిర్మాణంలో కూడా ఏదో కుత్సితత్త్వం ఉంది" అంటారు స్వామీజీ.

వేదాల్లో రామాయణం లేదనడం రామాయణంలోని పాత్రల ప్రస్తావన వేదాలలో ఉండడాన్ని అర్థం చేసుకోలేక "వేదాలు రాసిన పూర్వం" అంటూ వ్యాఖ్యానించడాన్ని స్వామీజీ ప్రస్తావించారు. (వేదాలు అపౌరుషేయాలనే సత్యాన్ని

24 నవంబర్ 1949 గురువారం నాటి ఆంధ్రప్రభ మరియు ఆంగ్ల దినపత్రిక 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్'లో ప్రచురించబడిన వార్త:

కొల్హాపూర్, నవంబర్ 22, 1949:

ఇక్కడకు 40 మైళ్ల దూరంలోగల విశాలగడ్ వద్ద ఒక 'రాక్షస అస్థి పంజరం' కానవచ్చింది. దీని పొడవు 16 అడుగులు ఉంది. పుర్రె చాలా పెద్దదిగా ఉంది. ఇది కొన్ని వేల సంవత్సరాల పూర్వపు జీవిగా భావించబడుతోంది.

(దీనిని బట్టి పురాణ వర్ణనలు అసత్యములు గాని, అతిశయోక్తులు గాని కావని తెలియ వస్తోంది)

– శ్రీ కోట వేంకటాచలం వ్రాసిన 'జంబూద్వీపము – దాని విభాగాలు' (గ్రంథంలో చివరి పేజీ నుంచి)

విస్మరిస్తూ) ఋగ్వేద మంత్రాలను తప్పుగా ఉదహరించడం, తప్పుగా వ్యాఖ్యానించడాన్ని కరపాత్రీజీ స్వామి విమర్శించారు. ఇక్ష్వాకుల పేరు, దశరథుని పేరు వేదాలలో ఉండడాన్ని కూడా సరిగా అర్థం చేసుకోక వ్రాయడాన్ని స్వామీజీ విమర్శించారు.

తప్పుడు అనువాదాలు - అన్వయాలు

గోల్డ్‌మాన్ అనే విదేశీయుడు రామాయణాన్ని ఆంగ్లంలోకి అనువదించాడు. ఇతని రచనలో ఆద్యంతం (ఫలశ్రుతిలో కూడ) వ్యాకరణపరంగా, అన్వయపరంగా దోషాలు ఉన్నాయి. హిందూ సమాజాన్ని విడదీయడానికి ఉద్దేశించిన దుర్బుద్ధి గోల్డ్‌మాన్ రచనలో కనిపిస్తుంది. వాల్మీకి మహర్షి చెప్పిన మాటలకు తన కువ్యాఖ్యానం జోడించిన సందర్భాలు ఎన్నో కనిపిస్తాయి.

'బ్రహ్మ' శబ్దంపై అవగాహన లేకపోవడం, సంస్కృత భాషపై పూర్తి పట్టులేకుండా అనువాదం సాగించడం ఈ బుల్కె, గోల్డ్‌మాన్‌లు చేసిన ధర్మద్రోహం!

వీరి వారసులు, మెకాలే మానసిక పుత్రులు, దేశద్రోహ కమ్యూనిస్టుల వాదనలు టీవీలలో, పుస్తకాలలో చూస్తుంటాం. "రామాయణ భారతాలు కవి కల్పితాలు అని వాదించేవారే.... వాలి, శంబూకులకు వకాల్తా పుచ్చుకొని మాట్లాడుతూండడం విచిత్రమే! ఎవరెన్ని కువిమర్శలు చేసినా, శ్రీరాముని చరిత్ర ప్రజల్లో ప్రచురితమై ఉంటుంది–జానపదుల్లో, నిరక్షరాస్యులలో, పండితులలో రామకథ వేల విధాలుగా

'ఎప్పటి రామాయణమో ఇప్పుడెందుకు'

"తండ్రి మాట కొడుకు వినాలా? వద్దా?"

"ఒక మనిషికి ఒకే భార్య నియమం ఉండాలా? వద్దా?"

"అన్నదమ్ములు ధర్మం ప్రకారం ఒకరి కష్టసుఖాలలో మరొకరు పాలుపంచుకోవాలా? వద్దా?"

"తన క్రింది ఉద్యోగులు (యజమానికి) ధర్మం, అధర్మం అని చెప్పే స్వేచ్ఛ కలిగి ఉండాలా? వద్దా?"

ఇలా ఎన్నో ప్రశ్నలకు మనం ఇచ్చుకొనే సమాధానాన్ని బట్టి రామాయణంలోని ఆదర్శం ఎలాంటిదో తెలుస్తుంది!

అందుకే రామాయణం పారాయణ గ్రంథం – అన్ని వేళల్లోనూ నెమరు వేసుకోదగిన ధర్మాలున్న గ్రంథం.

– స్వర్గీయ ఏలూరుపాటి అనంతరామయ్యగారు, సంస్కృత విద్వాంసులు

వ్యాపించి ఉండి ధర్మ జాగృతిని కలిగిస్తోంది.

కవి సమ్రాట్, కల్పవృక్ష కావ్య నిర్మాత – బ్రహ్మశ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు ఇలా అన్నారు.

అచ్చమైన అమృతమమరులు త్రావినా – రోయి దానికే నసూయపడను

పరమ మౌనియైన వాల్మీకి కృత రామ – సత్కథా సుధారసంబు త్రావి

ఈ అమృతరసాన్ని ప్రపంచానికి పంచిపెట్టాలి. శ్రీరామచంద్రునివంటి ప్రజారంజకుడైన రాజు కావాలంటే రామాయణం పారాయణ గ్రంథం కావాలి.

'ఆరాధనాయ లోకస్య' అనగలిగినవాడు, అనుకోగలిగినవాడు ప్రజాస్వామ్య యజ్ఞం నుంచి ఆవిర్భవించాలంటే రామాయణ కథానాయకుని ప్రేరణయే మార్గం.

వర్తమాన భారతంలోని యువత ఆత్మస్థైర్యం కోల్పోయి, ఆత్మ హత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో రామాయణంలోని విభిన్న పాత్రలు ధైర్యాన్ని నేర్పిస్తాయి. పసి హృదయాలలో ప్రతిష్ఠించదగిన లోకారాధ్యుడు శ్రీరామచంద్రుడు వంటి ఆదర్శవ్యక్తుల ద్వారా కొత్త తరం నిర్మించబడాలి.

మహాభారత కథ

ఇటీవల మహాభారతం వార్తల్లో చోటు చేసుకుంది.

అది దేశద్రోహి కమ్యూనిస్టు నాయకుడొకడు మహాభారతం 'హింస'ను ప్రోత్సహించే గ్రంథంగా అభివర్ణించిన వార్తను టి.వి. మాధ్యమాలు అతిగా ప్రసారం చేసాయి. కోతికి కొబ్బరికాయ దొరికిన సామెతగా.

పాశ్చాత్య ఇండాలజిష్టులైన వెండీ డోనిగర్, షెల్డన్ పోలక్ అనే ఇరువురు కుహనా మేధావులు, క్రైస్తవ మతప్రచారకులు మహాభారతాన్ని 'క్రూరమైన కథ'గా వర్ణించారు. సనాతన ధర్మానికి చెందిన పవిత్ర గ్రంథాలను అవమానించడం క్రైస్తవ సమాజానికి కొత్త కాదు. అసహిష్ణత (intolerance)తో ఒకటవ శతాబ్దం నుంచి ఎన్నో వేల గ్రంథాలను అగ్నికి ఆహుతి చేసిన కుసంస్కృతి వారిది.

వారి మానసిక పుత్రులైన కొందరు నస్మరణీయులు ఇప్పటికీ మహాభారతంపై అట్టి వ్యాఖ్యలు చేయడం సహజం.

"చదవని వాళ్లు కూడా చదివానని చెప్పుకుంటే ఆ పుస్తకం విజయవంతమైనదని భావించవచ్చు" (A book is a success when people who haven't read pretend they have) అన్న సామెతకు మహాభారతాన్ని ఉదాహరణగా చెప్పవచ్చు.

శ్రీమత్ మహాభారతం లక్ష శ్లోకాలున్న మహాగ్రంథం. భారతానికి భారతమే సాటి. ప్రపంచంలో ఉన్న ఏ గ్రంథం కూడా మహాభారతానికి సాటిరాదు.

"జన సామాన్యానికి మహాభారతం చదవడమంటేనే భయం. అందువల్లనే రామాయణ పాఠకుల్లో దశమాంశం కూడా భారత పాఠకులుండరు" అంటారు సంస్కృత పండితులు శ్రీ చలమచర్ల వేంకటశేషాచార్యులు.

"మహాభారతం (లక్ష శ్లోకాల గ్రంథం) చదవాలంటే పండితులకు కూడా కష్టసాధ్యమైనపని" అంటారాయన. "చాలా మందికి ఉన్న మహాభారత జ్ఞానం చలన చిత్రాలు – టీవీ సీరియల్స్ ద్వారానే లభించింది" అంటారు. రామాయణ – భారత గ్రంథాలు మత గ్రంథాలు కావు. ఈ గ్రంథాలు హిందువులకే కాదు యావత్ ప్రపంచానికి నీతి నేర్పే గ్రంథాలు. పురాతన, సనాతన భారత చరిత్రకు అద్దంపట్టిన ఈ ఇతిహాసాలను ప్రజలకు దూరం చేయడం వల్ల తీవ్రమైన నష్టం

జరిగింది. ఆత్మగౌరవం, ఆత్మాభిమానం నశించిన తరాలు తయారయ్యాయి. ఇంగ్లీష్ చదువులకు అలవాటుపడినవారు ఎంతో విలువైన విజ్ఞానం ఉన్న ఈ అపురూప గ్రంథాలకు దూరమయ్యారు. జీవితంలో ఆదర్శంగా నిలుపుకునే అనేక పాత్రలు నేటి తరానికి పరిచయం కాకుండాపోయాయి.

మహాభారతంలో ఏముంది?

ఇతిహాసం అంటే ప్రాచీన చరిత్రను బోధించే గ్రంథం అని కూడా అర్థం. (ఇతి పారంపర్యోపదేశః ఆస్ ఇతిహాసః).

ప్రపంచ వాఙ్మయంలోనే సాటిలేని అత్యద్భుత ఇతిహాసం మహాభారతం.

మహాభారతం మన జాతీయకావ్యం.

వ్యాస మహర్షి ధర్మం, అర్థం, కామం, మోక్షం అనే చతుర్విధ పురుషార్థాలను సాధించేందుకు కావలసిన విజ్ఞానాన్ని ఈ ఇతిహాసంలో నిక్షిప్తం చేశారు. వేదాలసారం ఇందులో చోటు చేసుకొన్నందువల్ల ఈ గ్రంథం పంచమవేదంగా కొనియాడబడినది. లక్ష శ్లోకాలున్న బృహత్‌గ్రంథం – **'యదిహాస్తి తదన్యత్ర, యన్నేహాస్తి న తత్ క్వచిత్'.** (what is in Mahabharatha is everywhere, what is not in Mahabharatha is nowhere) – 'ఏది ఇందులో ఉన్నదో అదియే అంతటా ఉన్నది. ఏది ఇందులో లేదో అది ఎచ్చటనూ లేనిది' అని వ్యాస మహర్షి అంటారు.

మహాభారతం వేలాది పాత్రలు ఉన్న ఉత్కంఠభరితమైన కథ. ఇందులో పాయసంలో జీడిపప్పు మాదిరి వ్యాస మహర్షి అందించిన ధర్మ సూక్ష్మాలు ఉంటాయి. జంతువుల పాత్రలు ఉన్న ఆసక్తికరమైన కథలు అన్ని వయసుల వారిచేత చదివింప జేసేవిగా ఉంటాయి. ఈ కథలు కేవలం కాలక్షేపం కోసం కాదు. జీవితానికి ప్రయోజనం చేకూర్చే నీతి పాఠాలు.

శాంతిపర్వంలో నీతి కథలు, ధర్మసూక్ష్మాలు, ధర్మసూత్రాలు ఎన్నో ఉన్నాయి. 'సోమరితనం పనికి రాదు' అని చెప్పే ఒంటె కథ, దేశకాల పరిస్థితుల్నిబట్టి అవసరమైతే రాజు తన శత్రువుతో కూడా సంధి చేసుకోవాలని చెప్పే ఎలుక–పిల్లి కథ స్ఫూర్తినిస్తాయి. వ్యక్తి అయినా, రాజ్యపాలకుడైనా ముందుచూపు కలిగి ఉండాలని ప్రబోధించే 'మూడు చేపల కథ' ద్వారా రాబోయే ఆపదలను ఊహించమని, సమయస్ఫూర్తితో, ఉపాయంతో వాటి నుండి బయటపడమని సందేశం లభిస్తుంది.

పనులను వాయిదా వేసే మనస్తత్వం ఉన్న మూడో చేప దీర్ఘసూత్రుడు ప్రమాదంలో పడింది. ఇది మానవాళికి వ్యాసుల వారి సందేశం. శరణుజొచ్చిన వారిని రక్షించడం ఉత్తమమైన రాజ ధర్మం అని తెలియజెప్పే జంటపావురాల కథ.. ఇలా ఎన్నో మనోరంజకమైన, మనోవికాసం కలిగించే కథలు మహాభారతంలో చోటు చేసుకున్నాయి.

కష్టసుఖాలు అనేవి ఓ చక్రంలోని ఆకులు (spokes) మాదిరి వస్తూ పోతూంటాయి అని చెప్తూ ఊరట కలిగించే ఈ శ్లోకం మహాభారతాంతర్గతం.

సుఖస్యానన్తరం దుఃఖం దుఃఖస్యాఽనన్తరం సుఖం ।

సుఖం దుఃఖం మనుష్యాణాం చక్రవత్పరివర్తతే ॥

– సుఖం తరువాత దుఃఖం, దుఃఖం తరువాత సుఖం వస్తుంది; మానవుడు నిత్యమూ సుఖమే పొందడు, నిత్యమూ దుఃఖమే పొందడు. ఇటువంటి శ్లోకాలు, నల చరిత్ర వంటి గాథలు (ఉపాఖ్యానాలు) దుఃఖంలో నిలదొక్కుకొమ్మని సందేశం ఇస్తాయి. యువతకు ధైర్యాన్ని నింపుతాయి. అవేశాలు, ఆత్మహత్యలు ఆగుతాయి.

మహాభారతం సభాపర్వంలో ధర్మరాజుకు నారదమహర్షి ఉపదేశించిన పాలనాధర్మాలు, రాజనీతి పాఠాలు, నాగరికతలో ఎంతో అభివృద్ధి చెందిన దేశాలలోనే లభిస్తాయి.

ధర్మరాజును కుశలప్రశ్నలు వేస్తూ సాగిన 111 శ్లోకాలు పాలకులకు, నాయకులకు నీతిపాఠాలు (సభాపర్వం, 5.35–5.145).

మహాభారత వైభవం తెలియజెప్పే ఈ పాలనాధర్మాలలో కొన్నింటిని తెలుసుకొందాం.

- పండితులను ఆదరించాలి. ఏదైనా క్లిష్టసమస్య ఏర్పడితే పరిష్కరించేది, సలహాలు చెప్పేది వీరే!
- యుద్ధంలో వీరమరణం పొందిన సైనికుల కుటుంబ సభ్యులకు రాజు సహాయం చేయాలి.
- ప్రభుత్వ ఆదాయంలో సగం లేదా ముప్పావు మాత్రమే ఖర్చు చేయాలి.
- నాయకుల కుమారులు, చోరులు, ధనాశగల అధికారులు ప్రజలను దోచుకోకుండా జాగ్రత్త తీసుకోవాలి.



ప్రఖ్యాత శాస్త్రవేత్త జగదీశ్ చంద్రబోస్ వృక్షాలలో ప్రాణం ఉందన్న విషయంలో పరిశోధన చేశారని మనం చదువుకున్నాం. ఇటువంటి పరిశోధన ఎందుకు చేయాలని అని పించింది?

ఈ ప్రశ్నకు ఆయన చెప్పిన జవాబు మనల్ని ఆశ్చర్యపరుస్తుంది.

"మహాభారతంలోని శాంతిపర్వంలో 184వ అధ్యాయంలో 17వ శ్లోకం నాకు స్ఫూర్తినిచ్చింది" అంటారు జగదీశ్ చంద్రబోస్.

ఆ శ్లోకాన్ని చూద్దాం -

శ్లో॥ సుఖ దుఃఖయోశ్చ గ్రహణాత్ ఛిన్నస్య చ విరోహనాత్ ।
జీవం పశ్యామి వృక్షాణామ్ అచైతన్యం న విద్యతే ॥

చెట్లకు సుఖదుఃఖాలు ఉంటాయి. నరికినా మరలా చిగురిస్తాయి. కాబట్టి చెట్లకు ప్రాణముంది. అవి అచేతనాలు కావు.

ఈ విధంగా మన సంస్కృత గ్రంథాలపై పరిశోధనలు చేస్తే సైన్సుకు ఇంకా తెలియని విషయాలెన్నో ఆవిష్కరింపబడతాయి.

క్లోనింగ్‌పై పరిశోధన చేసిన మన భారతీయ వైద్యులు దా॥ బాలకృష్ణ గణపతిరావు మాతాపూర్‌కర్ ఇలా అంటారు -

"నేను చేసిన దాంట్లో కొత్తదేమీ లేదు. మన పూర్వీకులు ఈ పద్ధతిని మహాభారత కాలంలోనే ప్రయోగించినట్లు తెలుస్తోంది. గాంధారీదేవి 101 మంది సంతానం ఎలా కన్నది అనే అంశం నన్ను ఆలోచింపచేసింది. దీనికి ఆదిపర్వంలో 115వ అధ్యాయంలో సమాధానం దొరికింది. అది చదివి నేను ఆశ్చర్యంలో మునిగిపోయాను. అప్పుడు అనిపించింది- 'నేను కొత్త విషయాన్ని ఏదీ కనుక్కోలేదు' అని.

- వ్యవసాయదారులను ఆనందంగా ఉంచాలి.
- వర్షం మీద మాత్రమే ఆధారపడేలా వ్యవసాయం ఉండకూడదు. పెద్ద పెద్ద చెరువులు వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయాలి.
- సేవకులకు జీతం సరియైన సమయానికి ఇవ్వాలి. ఉద్యోగస్థుల దుఃఖం ప్రభువుకి క్షేమం కాదు.
- (సమాజంలో నిజమైన అల్పసంఖ్యాకులు అనదగిన) కుంటివాళ్లను. మూగవాళ్లను, గుడ్డివాళ్లను, అంగవిహీనులైన వాళ్లను, బంధువులు లేనివాళ్లను దయతో పోషించాలి.
- మేలు చేసిన వ్యక్తిని సభాపూర్వకంగా ఉచిత రీతిని సత్కరించాలి.
- సమర్థమైన గూఢచారి వ్యవస్థ ఉండాలి.

ఇంతేకాక రాజు విడిచిపెట్టవలసిన 14 రాజదోషాలను నారద మహర్షి ధర్మరాజుకు విశదీకరించి చెప్పారు.

అవి :

1. నాస్తికత (వేదాలను నిరసించడం, దైవదూషణ గావించడం–కమ్యూనిస్టులవలె),
2. ప్రజలకు అబద్ధాలు చెప్పడం,
3. రక్షణ విషయంలో అజాగ్రత్త,
4. సోమరితనం –పొద్దుపోయి లేవడం,
5. తెలివితక్కువ వారిని సలహాదారులుగా నియమించుకొని వారి మాటలు వినడం,
6. అతికోపం –అందరిని కసురుకొనే నైజం,
7. జరిగిన పొరపాటుకు అధిక కాలం దుఃఖిస్తూ ఉండిపోవడం (నిష్క్రియతతో),
8. నిర్ణయం ఆలస్యంగా తీసుకోవడం,
9. పనులను వాయిదా వేయడం (దీర్ఘసూత్రత),
10. నేర్పరితనం ఉన్న జ్ఞానులను గుర్తించకపోవడం,
11. ఆశ్రితులను ఎగతాళి చేయడం,
12. రహస్య విషయాలను బయటకు చెప్పడం,
13. శుభకార్యాలను, పండుగలను ఆచరించకపోవడం (ఆచరించనీయకపోవడం

– ఉదా॥ దీపావళి, వినాయక చవితి, హోలీలపై కోత),

14. దురలవాట్లకు బానిస కావడం (మద్యపానం, మాదకద్రవ్యాలకు బానిసలైన కొందరు 'ప్రసిద్ధ' నాయకులవలె).

పాలకులుగా పనికిరాని లక్షణాలు అన్నమాట!

విద్యార్థి దశ నుంచి మహాభారతంలోని ఈ పాఠాలను నేర్పినపుడే కొత్తతరం ఆవిర్భవిస్తుంది. వారే ఉత్తమ పాలకులవుతారు.

కానీ రామాయణ, మహాభారతాలు మత గ్రంథాలని వాటిని ప్రభుత్వం తాకరాదనే వలసవాద అనుయాయులు వల్ల ఈ జ్ఞానానికి దూరమవుతున్నాం. మన హిందూ సంస్కృతి వైభవం భారతీయులలో ఎక్కువ మందికి తెలియకపోవడమే మతమార్పిడులకు మార్గం సుగమమవుతోంది. శ్రీమద్రామాయణ, మహాభారతాలను కొన్ని ఛానళ్లలో దూషిస్తూ అడపాతడపా సాగే చర్చలు వలసవాదుల మనస్తత్వానికి ఉదాహరణ.

ఈ దుష్ప్రచారాల కారణంగా వాటిని వృద్ధులు కాలక్షేపం కోసం చదివేవని, యువతరానికి వాటితో సంబంధం లేదనే భావన విస్తరిస్తోంది.

దీని ఫలితంగా భారతీయ ప్రజలలో ఆత్మగౌరవం, ఆత్మాభిమానం నశించి సమాజం నిర్వీర్యమైంది.

శ్రీమద్భగవద్గీతలో ఉన్న వ్యక్తిత్వ వికాస పాఠాలు అందవలసిన వారికి అందజేయక పోవడంవల్ల విద్యార్థుల్లో నిరాశ నిస్పృహలు పెరిగాయి. ఆత్మహత్యల సంఖ్య పెరుగుతోంది.

వలసవాదుల అడుగుజాడల్లో వ్యవహరిస్తూ, 'స్వాతంత్ర్యానంతరం' కూడా సెక్యులరిజం పేరిట ప్రభుత్వ విద్యావిధానాలు శ్రీమద్రామాయణ మహాభారత గ్రంథాలను విద్యార్థులకు దూరంగానే పెట్టడం దౌర్భాగ్యం.

వలసవాదుల, వారి వారసుల కుట్రలను భగ్నం చేయాలి!
రామాయణంపై విషం కక్కేవారిని, భారత పాత్రలపై కువ్యాఖ్యలు చేసేవారిని వెలి వేయాలి!!

S

Samskrit is a Dead Language

సంస్కృతం ఓ 'మృతభాష'

EFFECTS:

- People with knowledge of Sanskrit and literature had no scope of financial benefits from the British.
- Teaching and studies of Samskrit have been discouraged.
- All formal and non-formal Samskrit teaching centers were closed.
- People pursuing higher studies stopped opting for Samskrit.
- When misinterpretations were deliberately done with ulterior motives to distort India's history, epics, scriptures and ancient texts, these distortions continued without being questioned.
- The British deprived many generations of people the chance to peep into our ancient treasures of knowledge and creativity. Samskrit, a repository of our knowledge and culture, was deliberately neglected and called a 'dead language.'
- Several church-supported scholars translated ancient literature to give distorted meaning to several concepts thus creating frictions in Hindu society regarding polytheism, casteism, gender Injustice etc.

FACTS:

- Samskrit is the mother of all languages, the oldest prevailing language globally.
- It was never a 'dead language' as hundreds of Samskrit words are common in all Indian and many foreign languages.
- Samskrit is the perfected language hence no changes happened in its vocabulary in course of time.
- For ages, Samskrit was a medium of communication and played an important connecting role.
- Samskrit remains a knowledge repository that inspired modern scientists.
- Samskrit has preserved our culture and withstood all foreign onslaughts.
- Samskrit sounds musical because of its built-in structure and syntax.
- Samskrit mantras emit positive energies; many types of researches have proved this.
- Samskrit is easy to memorize.
- Samskrit enhances our creative potential. Sanskrit Sutras can concise extensive narration into a few words.
- Modern scientists say that for Artificial Intelligence and Machine Learning, Sanskrit structure is most suitable for creating algorithms.
- Even today there are large numbers of people who can converse in Samskrit with ease.
- Recitation of 'Samskrit Mantras' has become an order in many foreign countries like Britain, Germany.

సంస్కృతం ఓ 'మృతభాష'

సంస్కృతం ఓ 'అమృత' భాష

వలసవాదులు మన దేశానికి చేసిన వేల వేల ద్రోహాలలో అతి తీవ్రమైన ద్రోహం సంస్కృతభాష పట్ల చేశారు.

సంస్కృత భాష భారతీయ ఆత్మ – భారతీయుల పేర్లు ఎక్కువ శాతం సంస్కృత భాషలోనే ఉంటాయి. అనేక శాస్త్రాల గని సంస్కృత భాష. అందుకోసమే శత్రువుల గురి సంస్కృత భాషపై.

అమృతభాష అయిన సంస్కృతభాషను 'మృతభాష'గా ప్రచారం గావించారు.

ఒక భాషను 'మృతభాష' అనడానికి ఏది ఆధారం? ప్రపంచంలో 5000మంది కన్నా తక్కువ ఆ భాషను ఉపయోగిస్తే అది 'మృతభాష' అని వారి నిర్వచనం. కోట్లాదిమంది ఉపయోగించే సంస్కృతం ఆ జాబితాలో ఎలా చేరుతుంది? వీరికి జవాబుగా ఆర్షవిద్యాభూషణులు శ్రీ జటావల్లభుల పురుషోత్తం ఇలా అన్నారు.

శ్లో॥ యా భాష్యతే లక్ష జనైః అసంఖ్యైః
యా జ్ఞాయతే యల్లిఖిత ప్రబంధైః ।
క్రీతశ్చ లక్షైః ప్రతి వర్షమద్య
భాషా మృతా సేతి మృషైవ వాదః ॥

నేటికీ లక్షలమంది సంస్కృతం మాట్లాడేవారున్నారు. అనేక లక్షలమంది

> **18**22-25లో రాజమండ్రిలో ఉన్న విద్యాలయాలలో విద్యార్థులకు నేర్పబడిన పాఠ్యపుస్తకాల జాబితాలో (బ్రిటిష్ అధికారుల ద్వారా పంపబడిన రిపోర్టుల ఆధారంగా) సిద్ధాంతకౌముది, తర్కశాస్త్రం, జ్యోతిషశాస్త్రం, ధర్మశాస్త్రం, పంచకావ్యాలు, ఆగమశాస్త్రం మొదలైనవి ఉన్నాయి.
>
> సర్వజ్ఞపుర అగ్రహారం (మైసూరు జిల్లా - అరిసికెరెగా ప్రసిద్ధి)లో దొరికిన శాసనాలవల్ల నాటి విద్యా విధానం గురించిన అనేక విషయాలు తెలిశాయి. వేదాలతో పాటు, పురాణాలు, తర్కం (లాజిక్) అక్కడ నేర్పించేవారు.

అర్థం చేసుకోగలుగుతున్నారు. సంస్కృత పుస్తకాలు లక్షలకొద్దీ అమ్ముడవుతున్నాయి. అలాంటి భాషను మృతభాష అనడం ఓ కుట్ర.

- క్రైస్తవ పాలకుల కాలంలో సంస్కృత పఠన, పాఠనాలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఎన్నో సంస్కృత విద్యాలయాలు మూతబడ్డాయి. ఆంగ్లభాషను వృద్ధిలోకి తెచ్చే సంకల్పంతో, ప్రభుత్వ ఉద్యోగాలను పొందటానికి సంస్కృతం పనికిరాదనే మనస్తత్వం ప్రజల్లో వ్యాప్తి చేయించారు. స్వాతంత్ర్యం లభించినప్పటికీ ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దానిని సరిదిద్దుకోలేదు.
- ఇండియన్ ఎడ్యుకేషన్ ఆక్ట్‌ను ప్రవేశపెట్టిన బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశంలో నడుస్తున్న గురుకుల పాఠశాలలను చట్టబద్ధం కానివిగా ప్రకటించింది. పాఠశాలల నిర్వహణకు ఆర్థికంగా సహాయపడే వారిపై కఠినచర్యలు తీసుకుంది. దీనితో సంస్కృతం నేర్పించే అనేక పాఠశాలలు మూతబడ్డాయి.
- సంస్కృత పాఠశాలలు నడుపుతున్న వారికి హిందూ రాజులు బహుమతిగా ఇచ్చిన భూములన్నీ బ్రిటిష్ హస్తగతం అయ్యాయి. దాని ఫలితంగా క్రమేణా అనేక పాఠశాలలు, గురుకులాలు, అగ్రహారాలు (నేటి విశ్వవిద్యాలయాలు వంటివి) మూతబడ్డాయి.
- నలందా సా॥శ॥ 5-12 శతాబ్దాల మధ్య అతి గొప్ప విశ్వవిద్యాలయం. సా॥శ॥ 1194లో దుర్మార్గుడైన బఖ్తియార్ ఖిల్జీ తగలబెట్టేంతవరకు అదో అద్వితీయ పుస్తక భాండాగారం.
- యువాన్‌చాంగ్ తన యాత్రా గ్రంథంలో నలందా గ్రంథాలయాన్ని శ్లాఘిస్తూ

సంస్కృతం లక్షకు పైగా సంవత్సరాల ప్రాచీనమైనది. కానీ, వెయ్యి సంవత్సరాల విదేశీయపాలనలో విదేశీ భాషలు రాజ భాషలు అయ్యాయి. ఉర్దూ కొన్నాళ్లు, ఇంగ్లీషు కొన్నాళ్లు మనమీద రుద్దబడ్డాయి. ఆంగ్లేయుల పాలనలో సంస్కృత పాఠశాలలను మూసేశారు. క్రొత్తగా ఆంగ్ల పాఠశాలలను అధిక సంఖ్యలో తెరిచారు.

ఆంగ్లం నేర్చుకున్నవారికే ఉద్యోగాలు-హెచ్చుజీతాలు! జీవనోపాధికి ఆంగ్లభాష మాత్రమే అవసరం అన్న ప్రచారం జరిగింది. బి.ఏ.లో కృతార్థులైన వారిని సన్మానించటం, గజారోహణాది ఉన్నత సత్కారాలు చేయటం వారి పాలనలో జరిగాయి. ఆ తోడ్పాటుతో ఆంగ్ల అధ్యయనం ఊపందుకుంది. స్వ-భాష వెనకబడింది.

వ్రాశాడు. తంజావూర్ సరస్వతీమహల్‌లో 45 వేల తాళపత్ర గ్రంథాలు ఉన్నాయి. ఎన్నో ఉత్తమమైన గ్రంథాలను పాశ్చాత్యులు దోచుకొని, దాచుకొన్నారు. ఇస్లాం తీవ్రవాదులు, క్రైస్తవులూ తమ కసితీరా వేలాది సంస్కృత గ్రంథాలను అగ్నికి ఆహుతి చేశారు.

- మాక్స్‌ముల్లర్ తన భార్యకు వ్రాసిన లేఖలో ఇలా అంటాడు.
  "మనకు ఆఫ్రికా దేశీయులను క్రిష్టియన్లుగా మతం మార్చటానికి పట్టినకాలం కేవలం 200 సంవత్సరాలు, కానీ 400 సంవత్సరాల తర్వాత కూడా మనం భారతీయులను అలా మార్చలేకపోతున్నాం. దీనికి కారణం సంస్కృతభాష అని నా నమ్మకం. దీనిని వమ్ముచేయడానికి నేను సంస్కృతం నేర్చుకుంటున్నాను."
- 2-2-1835 నాడు రికార్డు అయిన మెకాలే ప్రసంగభాగం ఇలా ఉంది..
  "ఇంతవరకు భారతదేశంలో పెంచి పోషించబడిన సంప్రదాయాన్ని కూకటివేళ్లతో పెకిలించివేస్తాను. దాని కోసం తక్షణమే సంస్కృత పుస్తకాలను ముద్రించటం నిలిపి వేస్తాను. సంస్కృత పాఠశాలలను మూయిస్తాను".
  ఈ దుష్ట చింతన కారణంగా సంస్కృతభాష విషయంలో, సంస్కృతగ్రంథాల

విషయంలో పాశ్చాత్యులు గావించిన దుష్ప్రచారాలకు, కువ్యాఖ్యానాలకు దీటుగా జవాబు చెప్పే పండితులు సహితం కొరవడిపోయారు. కొత్త తరం పండితుల తయారీ తగ్గిపోయింది.

రుచి చూస్తేనే తెలిసేది

ఇప్పటికీ సంస్కృతభాషను ఓ మతభాషగా, బ్రాహ్మణభాషగా వర్ణించటం వెనుక బ్రిటిష్ ప్రభుత్వం కుట్రలే పునాది. మన సంస్కృతీ సంప్రదాయాల విరోధులైన వామపక్షవాదులు సంస్కృతభాషపై ఇప్పటికీ వలసవాదుల తీరుగానే విషం వెదజల్లుతున్నారు. కాని సత్యమేమిటంటే, ఈ అమృత భాషను రుచి చూసినవారెవ్వరైనా ఆశ్చర్యంతో ఉప్పొంగి పోవాల్సిందే! సంస్కృతభాష భారతీయులందరికీ పరిచయమైన భాష! నామకరణాది సంస్కారాల ద్వారా సంస్కృతం బాల్యం నుంచీ మన చెవులను సోకినభాష. ఇంట్లో జరిగే వివిధ పూజాది కార్యక్రమాలలో, దేవాలయాలలో సంస్కృత వాక్కులు మన చెవులకు పరిచయమే. 'సంస్కృతం అత్యంత సులభ భాష' అనే వాక్యంలో ఉన్న నాలుగు పదాలూ సంస్కృతం కావటంవల్ల భారతీయులందరికీ తమ మాతృభాషే అనిపించేలా అర్థమవుతుంది.

భారతదేశంలోని ప్రాంతీయభాషలు అన్నీ సంస్కృతజన్యాలే కావటం వల్ల అన్ని భాషలవారూ సంస్కృతభాషను అర్థం చేసుకోగలుగుతారు. ఉదాహరణకు: 'జలం' అనే శబ్దం, 'భోజనమ్' అనే శబ్దాలు దాదాపు దేశమంతటా సమానమే. అంతేకాదు, ఆంగ్లభాషలోని చాలా పదాలకు మాతృక సంస్కృతం భాషయే.... ఫాదర్= పిత్రు, మదర్ = మాతృ మొదలైనవి.

సంస్కృత గ్రంథాలలో ఉన్న పాత్రలు ఎన్నో లోక ప్రియాలయ్యాయి. ఎందరికో స్ఫూర్తినిచ్చాయి. శ్రావణ కుమారుని కథ, హరిశ్చంద్ర కథలు గాంధీజీ వ్యక్తిత్వాన్ని మలచాయని ఆయనే స్వయంగా చెప్పారు.

సంస్కృతంలో సంగీతం ఉంది. అర్థం తెలియకున్నా వీనులకు విందు కలిగించే శ్లోక వాఙ్మయం ఎంతో ఉంది. వినాయకస్తుతి, శ్రీవేంకటేశ్వర సుప్రభాతంవంటివెన్నో ఇందుకు ఉదాహరణలు.

జయదేవుని అష్టపదులు, నారాయణతీర్థుల తరంగాలు మొదలైనవి చెవులకింపుగా, లోతైన భావంతో ఉండడం మనకు తెలుసు. దేశజనాభాలో

సంస్కృత భాష ఏ ప్రాంతంలోనూ నిత్య వ్యవహార భాష కానంత మాత్రం చేత కొందరు దీన్ని 'మృతభాష' అనటం అసమంజసం. భారతదేశంలో సంస్కృత భాష జీవభాష అనేది స్పష్టమైన సత్యం.

మృతభాషలైన గ్రీకు, లాటిన్‌లతో సంస్కృత భాషను పోల్చదగదు. గ్రీకు భాషలో ఉపన్యాసం జరిగితే గ్రీకు దేశంలో ఏ పట్టణంలోనూ నూరుమంది కూడా అర్థం చేసుకోలేరు. అందుకు భిన్నంగా, సంస్కృత భాషను అర్థం చేసుకునేవారు ఎందరో ఉన్నారు. పుట్టినప్పటి నుంచి జరిగే 'సంస్కారాల' ద్వారా సంస్కృత భాష చెవిని సోకినదే. మందిరాలలో, వివాహాది క్రతువులలో సంస్కృత భాషను మంత్రాల ద్వారా విన్న వారెందరో. సంస్కృతం నేర్వని వారికి కూడా లోకోక్తి రూపంలో, సుభాషితంలో సంస్కృత శ్లోకాలు వచ్చే ఉంటాయి. భారతదేశంలో జనాభాలో ఎందరివో పేర్లు సంస్కృత జన్యాలే! పైన చెప్పిన లక్షణాలు ఏవీ 'మృత' భాషలకు ఉండవు.

సంస్కృతం మృతభాష కాదు-మాధుర్యభరితమైన 'అమృత భాష' అని చెప్పదగియున్నది.

– శ్రీజటావల్లభుల పురుషోత్తం

కోట్లాదిమందికి సంస్కృతపదాలతో ఉన్న పేర్లు లేదా దేవీదేవతల పేర్లే ఉంటాయి. ఉదా: జయ-లలిత, కరుణా- నిధి, మమత మొదలైనవి.

అన్ని భాషల్లాగ సంస్కృతం కేవలం మరోభాష కాదు. ఇది సంపూర్ణ జ్ఞానఖని. వేదాలలో ఉటంకించిన పరమాణువు నుంచి ఖగోళ శాస్త్రం ద్వారా పురాతన భారతదేశ చరిత్రను అర్థం చేసుకొనేందుకు పనికొచ్చే ఓ మాధ్యమం.

సంస్కృతభాష ద్వారానే భారతవైభవం, సాంస్కృతిక వారసత్వం తేటతెల్లమవుతాయి. కానీ, బ్రిటిష్ వారి శాపం వల్ల ఈ అమరవాణి కొన్ని తరాలకు దూరమైపోయింది. పాఠశాలలో, విశ్వవిద్యాలయాలలో సంస్కృతం ప్రధాన బోధనా భాషగా లేకపోవడంవల్ల ఆ భాషలో ఉన్న విజ్ఞానాంశాలు విద్యార్థులకు అందకుండా పోయాయి.

ఇప్పుడిప్పుడే విశ్వమంతా మార్పు చోటుచేసుకొంటోంది. విదేశీ విద్యాలయాల్లో

ప్రపంచ భాషలన్నీ వేగంగా మారిపోతున్నాయి అంటారు భాషాశాస్త్రజ్ఞులు. నిజమే! షేక్స్‌పియర్ వ్రాసిన ఇంగ్లీషుకి నేటి ఇంగ్లీషుకి ఎంతో తేడా! అలాగే అనేక భాషలు. కానీ సంస్కృత భాషలో వేల సంవత్సరాల క్రితం వ్రాయబడిన గ్రంథాలు ఇప్పటికి అర్థమయ్యేలా ఉండడం సంస్కృతం 'అమృత భాష' అనడానికి ఉదాహరణ.

సంస్కృతభాషకి పెద్దపీట వేస్తున్నారు. మన దేశంలో 16 సంస్కృత విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఒకటవ తరగతి నుంచి 12వ తరగతి వరకు సంస్కృతం బోధించే స్కూళ్లు ఎన్నో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సెకండరీ విద్యా బోర్డు ద్వారా త్రిభాషా సిద్ధాంతాన్ని అనుసరించి 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు ఉన్న పిల్లలు అమృతవాణిని నేర్చుకొంటున్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సంస్కృతం రెండవ ఐచ్ఛికభాషగా అవతరించింది. నర్సరీ నుండి తప్పనిసరిగా సంస్కృతం నేర్పించే విద్యాలయాలు కొన్ని ఉన్నాయి. కొన్ని రాష్ట్రాలలోని స్కూళ్లలో మాతృభాషతోపాటు సంస్కృతాన్ని నేర్పిస్తున్నారు. పరంపరాగతమైన సంస్కృత పాఠశాలలు దాదాపు 5000 పైగా మన దేశంలో ఉన్నాయి

ఇవికాక వెయ్యికి పైగా వేదపాఠశాలలు ఉన్నాయి. కొన్ని రాష్ట్రాల్లో 'సంస్కృత సెకండరీ ఎడ్యుకేషన్ బోర్డు', 'డైరక్టరేట్ ఆఫ్ సంస్కృత ఎడ్యుకేషన్' ఉన్నాయి. 120 వరకూ విశ్వవిద్యాలయాల్లో సంస్కృతం బోధిస్తున్నారు (యుజి–పిజి). అన్ని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో సంస్కృత విభాగం తప్పనిసరిగా ఉండాలని పార్లమెంటులో తీర్మానం చేశారు. సంస్కృత భాషలో 60కి పైగా వార, పక్ష, మాస పత్రికలు ఉన్నాయి. సంస్కృత భాషావ్యాప్తికై కృషి చేస్తున్న ప్రభుత్వేతర సంస్థలు, సంఘాలు వందల్లో ఉన్నాయి. అకాడమీలు, 16 పరిశోధనా సంస్థలు ఉన్నాయి.

ఆకాశవాణి, దూరదర్శన్‌ల ద్వారా సంస్కృత వార్తలు, అమరవాణి పేరిట సంస్కృత కార్యక్రమాలు ప్రసారమవుతున్నాయి. 'దివ్యవాణి సంస్కృతం' పేరిట (24×7) నిరంతరం ప్రసారమయ్యే ఇంటర్‌నెట్ సంస్కృత రేడియో కార్యక్రమాల ద్వారా 165 దేశాల్లో ఉన్న సంస్కృత అభిమానులు ప్రయోజనం పొందుతున్నారు.

కర్ణాటక రాష్ట్రంలో షిమోగా జిల్లాలోని మత్తూరు సంస్కృత గ్రామంగా

అల్పాక్షరాలలో ఎంతో లోతైన భావాల్ని అందించే సంస్కృతంలోని భావసంపద ఎన్నో సంస్థల ధ్యేయవాక్యాలుగా శోభిస్తున్నవి. అందుకే సంస్కృతం అమ్మభాష

క్ర.సం.	ధ్యేయవాక్యం	మూలం	సంస్థ
1	యోగక్షేమం వహామ్యహం	భగవద్గీత	జీవితబీమా సంస్థ
2	స్వధర్మే నిధనం శ్రేయః	భగవద్గీత	మదరాసు రెజిమెంట్ (భారతసైన్యం)
3	సత్యమేవ జయతే	మాండూక్యోపనిషత్	భారత ప్రభుత్వం
4	యతో ధర్మస్తతో జయః	మహాభారతం	సుప్రీంకోర్టు
5	బహుజన హితాయ బహుజన సుఖాయ	బౌద్ధ గ్రంథం	ఆకాశవాణి
6	సర్వేజనాః సుఖినోభవంతు	శాంతి మంత్రం	కార్పొరేషన్ బ్యాంక్
7	ధర్మచక్ర ప్రవర్తనాయ	లలిత విస్తరము	లోక్‌సభ
8	సా విద్యా యా విముక్తయే	విష్ణుపురాణం	హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ
9	విద్యాయాఽమృతమశ్నుతే	ఈశావాస్యోపనిషత్	కాశీ విశ్వవిద్యాలయం
10	ఆనో భద్రాః క్రతవో యాంతు విశ్వతః	ఋగ్వేద మంత్రం	భారతీయ విద్యాభవన్
11	అతిథి దేవోభవ	తైత్తిరీయోపనిషత్	భారత పర్యాటక అభివృద్ధి సంస్థ
12	పరిత్రాణాయ సాధూనాం వినాశాయచ దుష్కృతాం	భగవద్గీత	ఉత్తరప్రదేశ్ పోలీసు

ప్రసిద్ధి చెందిన విషయం ఎందరికో తెలిసినదే. (సంస్కృత భారతి అనే సంస్థ ద్వారా లక్షలాదిమంది సంస్కృత భాషను నేర్చుకుంటున్నారు.)

ఇది కాక దేశంలో ఇటువంటి గ్రామాలు మరో ఆరు ఉన్నాయి.

సంస్కృతం నేర్చుకొని, మన గ్రంథాలను చదివి, వక్ర భాష్యాలు చెప్పి, మన సంస్కృతిని దెబ్బతీయాలనుకొనే క్రైస్తవ మతాలు దేశ, విదేశ విశ్వ విద్యాలయాలలో తయారయ్యాయి. వీరికి దీటైన జవాబు చెప్పేందుకైనా భారతీయులు సంస్కృతాన్ని అధ్యయనం చేయాలి.

– డా॥ కె. అరవింద రావు

సంస్కృత భారతి కృషి ద్వారా వీటి నిర్మాణం సాధ్యమైంది. దేశవిదేశాలకు చెందిన అనేక ప్రసిద్ధ విశ్వవిద్యాలయాల్లో సంస్కృతభాషను 'కంప్యూటర్ భాష'గా తయారు చేసే సాధ్యాసాధ్యాలను గురించిన పరిశోధనలు జరుగుతున్నాయి.

బాలసాహిత్యాన్ని సంస్కృతభాషలో నిర్మించటానికై ఉద్దేశించిన ఏకైక సంస్థ 'సంస్కృత బాలసాహిత్య పరిషత్' దీని ద్వారా ప్రాథమికస్థాయి విద్యార్థులకు ఉద్దేశించిన కథలు-గాథలు పుస్తకాలను ప్రచురిస్తున్నారు. గత జనాభా లెక్కల సమయంలో 25 వేలమందికి పైగా ప్రజలు సంస్కృతభాషను తమ మాతృభాషగా నమోదు చేసుకోవటం ముదావహం. బ్లాగ్ ద్వారా, ఈ-మెయిల్ ద్వారా, యూ-ట్యూబ్ ద్వారా సంస్కృత భాష పఠన పాఠనం చేస్తున్న వారెందరో ఉన్నారు. ప్రతీ సంవత్సరం అనేక సంస్కృత గ్రంథాలు పునర్ముద్రితమవుతున్నాయి. ఎందరో వ్రాసిన స్వీయ పరిశోధనలు, రచనలు పుస్తక రూపుదిద్దుకుంటున్నాయి. సంస్కృతం నేర్చుకోవాలనే ఆసక్తి చూపిస్తున్న వారెందరో ప్రపంచవ్యాప్తంగా ఉన్నారు.

సంస్కృత వైభవాన్ని గ్రహించాలి!

- సంస్కృతం (శ్లోకాలద్వారా) నేర్పడం వల్ల జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుందనీ, ఉచ్చారణ బాగుపడుతుందనీ, ఏకాగ్రత కలుగుతుందనీ చిన్నతనం నుంచి సంస్కృతం నేర్పించడానికి తల్లిదండ్రులు ఆసక్తి చూపిస్తున్నారు.
- సంస్కృత భాషాభ్యాసంవల్ల మేధస్సు వృద్ధిపొందుతుందని పరిశోధకులు పేర్కొనడంతో అనేక పాశ్చాత్య దేశాలలో కూడా సంస్కృతం నేర్చుకోవడం మొదలైంది.
- మన దేశం నుంచి తరలించుకుపోయిన తాళపత్ర గ్రంథాలలో ఏముందో తెలుసుకోవాలంటే సంస్కృత పండితులు వాళ్లకే కావాలి. దానికోసం ప్రయత్నాలు

హిందూమతం - సంస్కృత భాష అవిభాజ్యాలు

మహాత్మాగాంధీ సంస్కృతం గురించి చెప్పిన మాటలు

"సంస్కృత రహితమైన హిందూమతం ఊహకు అందనిది. హిందువులకు పవిత్రమైన జ్ఞానరాశి- వేదాలు, పురాణ ఇతిహాసాలు, భాష్యాలు అన్నీ సంస్కృతంలోనే ఉండటం వల్ల, నిత్య కర్మలు, నిషేధకాది కర్మలు, శ్మశానాంత కర్మలు, శ్రౌత పౌరాణిక యజ్ఞాలు, పారాయణ గ్రంథాలు- అన్నీ సంస్కృతంలోనే ఉన్నందువల్ల హిందువులకు సంస్కృత భాషతో విడదీయలేని బంధం ఉంది.

సంస్కృతం లాంటి అమూల్యరత్నాన్ని హిందువులు విడిచి పెట్టుకొంటారనుకొంటే వీరికి జరిగే అన్యాయం మరొకటి లేదు.

✿ ✿ ✿

"ప్రతి హిందూ బాలుడు, బాలిక కూడా సంస్కృత భాషా జ్ఞానమును సంపాదించాలి. ప్రతి హిందువు అవసరం వచ్చినప్పుడు సంస్కృతంలో మాట్లాడగలిగి ఉండాలి."

(Mahatma Vol . II, P.361)

ముమ్మరం చేస్తున్నారు.

- రానున్న సంవత్సరాలలో సంస్కృతాన్ని సహజభాషగా ఉపయోగించి తయారు చేసిన కంప్యూటర్లపై పరిశోధనలు వేగవంతం కానున్నాయి.
- కృత్రిమ భాషానువాదంపై జరుగుతున్న పరిశోధనలలో విజయం సాధించితే, కోడింగ్‌కు సంస్కృతం మాధ్యమం అయితే భాషతో సంబంధం లేకుండా ఇద్దరు వ్యక్తులు ఒకరితో ఒకరు ఏ భాషలోనైనా అర్థం చేసుకొంటూ మాట్లాడుకోవచ్చు.
- వర్తమానంలో విశ్వభాషగా సంస్కృతం తన సత్తా చాటుకోబోతుంది.
- సంస్కృత శ్లోకాలను, మంత్రాలను పఠించడంవల్ల, ద్వాదశ నామాలు, అష్టోత్తర శతనామావళి, సహస్రనామాలు అంచెలంచెలుగా పిల్లలకి నేర్పించడంవల్ల వారిలో జ్ఞాపకశక్తి వృద్ధి చెందుతుంది.
- సంస్కృతం మాతృభాష–జీవభాష –రాష్ట్రభాష–వైజ్ఞానికభాష.

గీర్వాణవాణి ప్రాముఖ్యతను వివరిస్తూ ఆర్ష విద్యాభూషణులు శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు రచించిన 'చిత్రశతకం'లో ఇలా అన్నారు:

సుధాస్రవన్తీ సురభాషితా యా

సూచ్చారణా సూక్తిసురత్నవార్ధిః

సుకావ్య సందోహ నిధిశ్చ వాణీ

సా సంస్కృతాఖ్యా సుకృతైకలభ్యా!

– సంస్కృతభాష సూక్తిరత్నాలతో కూడిన అమృత సముద్రం (పీయూష జలధి). దేవతల నిత్యకృత్యాల భాష. పూర్వజన్మలో పుణ్యం చేసుకుని పుట్టిన వారికి మాత్రమే ఈ భాష ప్రీతిపాత్రమౌతుంది.

- సంస్కృతం లేని భారతం ఆత్మలేని దేశం.
- సంస్కృతభాషలో ఉన్న అనంత శబ్దభాండారం ప్రపంచంలో ఏ భాషలోనూ కనబడదు.
- మూలభాషలైన జర్మన్, ఫ్రెంచ్, డచ్, స్పానిష్‌లకు మాతృక సంస్కృతభాష.
- కాల ప్రవాహంలో ప్రపంచభాషల్లో పెనుమార్పులు సంభవించినప్పటికీ సంస్కృతభాష వ్యాకరణ బద్ధంగా అలరారుతోంది.

పై కారణంగా సంస్కృత గంధం అబ్బనివారికీ, గ్రంథ పరిచయం కానివారికీ 'అనాధ్యాయం విషం శాస్త్రం' అన్న సామెతవలె సంస్కృతంపై అపోహలు కలుగుతాయి.

ఆంగ్లభాషా వ్యామోహకుల అధికారి ఒకరు ఇటీవల "సంస్కృతం ఈ తరానికి అనావశ్యక భాష"గా వర్ణించడం, అమృతభాషపై విషం కక్కడం అజ్ఞానానికి పరాకాష్ఠ

సంస్కృతభాషను క్రైస్తవ పాలకులు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ద్వేషించినప్పటికీ, క్రైస్తవ ప్రభావం లేని, జిజ్ఞాసులైన కొందరు తెల్లవారు సంస్కృత భాషను రుచిచూసి ఆశ్చర్యచకితులయ్యారు. ప్రపంచంలోని భాషా వాఙ్మయాలలో అతి ప్రాచీనమైన సంస్కృతభాషలో రచించబడిన ఈ సంస్కృత భాండాగారాన్ని కనులారా చూసిన డా॥ ఎన్‌ఫిన్‌స్టన్ అనే ఆంగ్ల పండితుడు తన ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ–

"ఈ సంస్కృత గ్రంథాల సంఖ్య గ్రీకు, లాటిన్ భాషాసాహిత్యాల కంటె ఎన్నో రెట్లు ఎక్కువ" అన్నాడు.

 

అసలు చరిత్రను వెలికి తీయాలంటే సంస్కృతం నేర్వాలి!

సంస్కృతభాష మతపరమైనభాష కానేకాదు. యుగాల క్రితమే విశ్వంలో ఉద్భవించిన వైజ్ఞానిక భాష. సంస్కృత పఠనం ఆవశ్యకత గురించి స్వామి వివేకానంద (వివిధీశానంద) యువతకు బోధిస్తూ ఇలా అన్నారు. **"సంస్కృత భాషను అభ్యసించండి! దానితో పాటు పాశ్చాత్య విద్యలను కూడా నేర్వండి! దేనినైనా కూలంకషంగా తెలుసుకోండి! ఎందుకో తెలుసా? తగిన సమయం వచ్చినప్పుడు, బాగా సంస్కృతం వచ్చిన మీరే, మన చరిత్రను సశాస్త్రీయంగా వ్రాయగలరు. ప్రస్తుత పరిస్థితుల్లో భారతీయ చరిత్ర తారుమారై ఉంది".**

పాశ్చాత్యులు రచించిన చరిత్రనే స్వతంత్ర భారతదేశీయులు చదువుతున్నారు. దానిని సవరించే ప్రయత్నం చేస్తే "కాషాయీకరణ' అనే గగ్గోలు పెట్టే జాతి వ్యతిరేకులున్నారు. స్వతంత్రం తర్వాత మనకు పాలకులై వచ్చిన తొలి నాయకులకు సనాతన ధర్మంపై ఏ మాత్రమూ గౌరవం లేదు. హిందూమతంపై ఏహ్యాభావం ఉన్న నాయకులు నిన్న మొన్నటివరకు మనల్ని పాలించారు. వీరి వల్లనే మనధర్మం దెబ్బతిన్నది. పాశ్చాత్యులకు భజన చేస్తూ, ఆ పాలనా విధానాలే మన దేశానికి తేవటానికి ప్రయత్నించిన అటువంటి నాయకులవల్ల ఈ ఘోరం జరిగింది. వారు వివేకానందున్ని అధ్యయనం చేసిన వారు కాదు. వివేకానందుడు ఆనాడే చెప్పిన మాటలను ఒక్కసారి విని ఉన్నా బాగుపడే వాళ్లం!

"సంస్కృతం నేర్చుకోండి. మనదైన వాఙ్మయాన్ని అధ్యయనం చేయండి! భారతీయ చరిత్రను భారతీయ దృష్టితో చదవండి!" భారతదేశంపై గౌరవం

లేక 'మేము పాలిస్తున్నాం కనక మీరు తక్కువ వారు 'అన్న' భావనతో, విపరీత కోణంతో పరిశీలించటం వల్ల మన చరిత్ర తారుమారయ్యింది. ఆ తారుమారు చరిత్రనే మీరంతా చదువుతున్నారు. అదే సత్యమని భావించే భ్రాంతి, బలహీనత మన వారికి ఏర్పడింది. వాళ్లు రచించిన చరిత్ర చదివితే మనకు దుర్బలత మాత్రమే వస్తుంది. ఎందుకంటే వారు మన పతనం గురించే వ్రాశారు తప్ప మన ఔన్నత్యం గురించిన సత్యం వ్రాయలేదు. మన ఆచార వ్యవహారాలు, నాగరికత, సంస్కృతి, వారసత్వం, మతం, ధర్మం, తత్త్వం అవి ఏవీ తెలియనివారు, వీటన్నింటికీ విపరీత కోణంలో, అనాగరిక జాతిగా మనల్ని వర్ణించారు. కనుక బాగా సంస్కృతం చదవండి! సత్యాన్ని పరిశీలించండి! వారికి మీరే సమాధానం చెప్పాలి. పాశ్చాత్య భాషను కూడా అధ్యయనం చేయాలి". గత చరిత్రను ఎలా పరిశోధించాలో కూడా స్వామి వివేకానంద మార్గాన్ని సహితం చెప్పారు. ఆ మార్గం అనుసరించి, స్వతంత్రంగా మన చరిత్రను పరిశోధించాలి. **"వేదాలు, పురాణాలు, ఇతర శాస్త్రాలు అధ్యయనం చేయండి! వాటి ఆధారంతో నిజమైన ఆత్మతృప్తి కలిగించే చరిత్రను మీరు రచించాలి. మెకాలే విద్యాబోధన వల్ల వారి తలకాయలతో రచించిన చరిత్రను మనం చదువుతున్నాం.**

ఇంకా ఆర్య- ద్రవిడ దండయాత్రలు అనే మాటల్లో చిక్కుకుపోయిన మూర్ఖులు చాలామంది ఉన్నారు. ఆర్యులు దండయాత్ర చేశారు అనే తప్పుడు చరిత్రను పాఠశాలల్లో బోధిస్తున్నారు."

"కనుమరుగైపోయిన, కప్పబడిపోయిన" మన చరిత్రను అధ్యయనం చేయటంలో ఎంత తపన పడాలంటే.. అంటూ గొప్ప ఉపమానం వాడారు స్వామీజీ! "బిడ్డను పోగొట్టుకొన్న వ్యక్తి ఆ బిడ్డ లభించేవరకూ ఎలాగ పిల్లవాణ్ణి వెతుకుతూ.. అవిశ్రాంతంగా తపన పడతాడో, అంత తపన మీరూ పడాలి!" మనదైన అసలు చరిత్రను వెలికి తీయాలి! జాతీయ విద్య వ్యాప్తి చేసినప్పుడే 'జాతీయ భావన' జాగృతమవుతుంది! తన జాతీయతపై భక్తి, గౌరవం లేని దేశం ఎదగదు సుమా!"

- స్వామి వివేకానందునిపై

బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ గారు చేసిన ఉపన్యాసం నుంచి

- సంస్కృత భాష సర్వదా ఈ భారతభూమిలో లోకభాషగా విరాజిల్లిందనటానికి అనేక ఉదాహరణలున్నాయి. సామాన్యులు సహితం సంస్కృత భాషను మాట్లాడేవారు.
- ప్రాకృతంలో, ఇతర భాషలలో అనేక పదాలు సంస్కృత జన్యాలు కావటం వల్ల భారతీయులెవ్వరూ సంస్కృతాన్ని కొత్త భాషగా భావించనే భావించరు.
- వందేమాతర గీతం, 'జయజయజయ ప్రియ భారత' వంటి దేశభక్తి గీతాలు ఆయా ప్రాదేశిక భాషలలో వ్రాసినట్లు అనిపించినా ఇవి సంస్కృత పదాలున్న గీతలు.
- సంస్కృత భారతీ సంస్థ – కోట్లాదిమంది భారతీయుల్లో ఉన్న సంస్కృతాన్ని వెలికితీసి, 10 రోజులలో (20 గంటలల్లో) మాట్లాడే శక్తిని కలిగిస్తున్నారంటే ఈ భాష వైశిష్ట్యం అర్థమవుతుంది.
- సంస్కృత గ్రంథాలలో ఉన్న 'వ్యక్తిత్వ వికాస' విషయాలు – అనేక విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలు అవుతున్నాయి. అవ్వాలి!

శ్రీ హరిప్రసాదశాస్త్రి, శ్రీ రాహుల్ సాంకృత్యాయన్‌వంటి పరిశోధకులు చేసిన అన్వేషణల కారణంగా సంస్కృత గ్రంథాల సంఖ్య లక్షకు మించి ఉన్నాయని తేలింది. వారి వారి అభిరుచులకు అనుగుణంగా అధ్యయనం చేసే అవకాశం సంస్కృత సాహిత్యంలో ఉంది.

నిఃశ్రేణికా మోక్ష పదస్య సా వాక్
స్వర్గస్య సోపాన తతిశ్చ రూఢా
శృంగారవీరాది రసాలవాలం
సేవ్యా సమం భిన్న రుచేర్జనస్య ॥

ముక్తి కోరుకునేవారి (ముముక్షువులు)కీ, స్వర్గసోపానం ఎక్కే ఆకాంక్ష ఉన్నవారికీ, కవిత్వం విని ఆనందించే రసప్రియులకు సంస్కృతం పనికొస్తుంది.

అమరవాణికి ఎంతో సేవలు చేసి అమరులైన ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు సంస్కృత వాఙ్మయాన్ని 12 భాగాలుగా విభజించారు.

- Our Vedas, our Puranas, our sastras, our poetry, our dramas, our arts, our literature, our knowledge systems - all are soul-stirring, energizing, inspiring soothing Samskrit words.
- When Samskrit is lost, Indian identity and prestige are lost, says Swami Vivekananda.
- Samskrit makes India proud of its ancestors and shows a way to future generations.
- Samskrit words are passwords to connect to the divine vibrations. (ex: Japa)
- Recent attempts by Samskrita Bharathi to popularise spoken Samskrit has received wide welcome, admiration, and acceptance.

అవి : 1. వైదిక వాఙ్మయం 2. వేదాంగాలు 3. పురాణ ఇతిహాసాలు 4. ధర్మ-అర్థ-కామ శాస్త్రాలు 5. దర్శనాలు 6. బౌద్ధ-జైన సాహిత్యాలు 7. ఆయుర్వేద-వృక్ష-అశ్వ-గజ-ఇతర ఉపవేదాలు 8. కావ్యాలు-నాటకాలు, చంపూ, కథా సాహిత్యాలు 9. అలంకార శాస్త్రాలు 10. వ్యాఖ్యానాలు-నిఘంటువులు మొదలైనవి. 11. తంత్ర గ్రంథాలు, భక్తి వాఙ్మయం 12. శిలా, తామ్రపత్రాది లిఖిత సాహిత్యం-ఇతర విషయాలు.

నష్టపోయిన విజ్ఞానం

సంస్కృత వాఙ్మయం, వైదిక సంస్కృతి అజరామరంగా ఉండాలని ఆకాంక్షించిన వారు అధ్యయన, అధ్యాపనాలు చేసినప్పటికీ ఎంతో వాఙ్మయం కాలగర్భంలో కలిసిపోయింది.

"పులులు, సింహాల సంఖ్య తగ్గుతున్నందుకు బాధపడుతున్నట్లే శాస్త్ర పండితులు కనుమరుగు అవుతున్నందుకు కూడా విచారించాలి. ఎందరో పండితుల వద్ద క్షేమంగా

ఉన్న విజ్ఞానభారతి, వారు వృద్ధులై గతించడంవల్ల ఆయా విద్యలు దూరమౌతున్నాయి. ఇది బాధాకరవిషయం" అంటారు సంస్కృతప్రియులైన డా॥ కె.అరవిందరావు.

శాల్యాది సస్యస్య కదాఽపి దేశే
క్షయ్యోస్తి చేత్కాతరతాం గతాః స్మః
దినే దినే వైదిక సంస్కృతి ర్యా
క్షయం గతా తాం ప్రతి కుత్ర చింతా? (చిత్రశతకం)

"ఒక సంవత్సరంలో వరిపంట తగ్గితే గోల పెడుతుంటాం. రోజురోజుకి క్షీణిస్తోన్న వైదిక సంస్కృతి గురించిన చింతలేదేమి?" అంటారు శ్రీజటావల్లభుల పురుషోత్తం గారు. అపౌరుషేయాలైన వేదవాఙ్మయం ఎప్పటిదో చరిత్ర పరిశోధకులు ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు.

అంత ప్రాచీన వాఙ్మయం పరంపరాగతంగా, ఆనువంశికంగా రక్షింపబడుతోన్న వేదరాశి ఈనాడు ప్రమాదంలో ఉంది. వైదిక సాహిత్యంలో సంహిత, బ్రాహ్మణము, ఆరణ్యకములు అని మూడు భాగాలు మనకు తెలుసు. ఇప్పుడు అనేక బ్రాహ్మణములు లుప్తమైపోయాయి. ఉపనిషత్తులు ఎన్నో అదృశ్యమయ్యాయి. వేదాంగాలలో మొదటిదైన శిక్షాగ్రంథాలలో చాలావరకు అలభ్యంగా ఉన్నాయి.

'పాణిని వ్యాకరణం' ఎనిమిది అధ్యాయాల గ్రంథం–అందుకే అష్టాధ్యాయి. దీనిపై దాదాపు యాభైకి పైగా వ్యాఖ్యానాలు వెలువడ్డాయి. వీటిలో చాలావరకు లుప్తమైపోయాయి.

పాణినికి పూర్వజుడైన యాస్కుడు అనే పండితుడు నిరుక్తాన్ని (వేదార్థాన్ని గ్రహించే నిఘంటువు) వ్యాఖ్యానించాడు.

ఇతని నిరుక్తం కంటే పూర్వం ఉన్న గ్రంథాలు ఈనాడు అలభ్యాలు. అర్థశాస్త్రానికి సంబంధించిన అనేక సిద్ధాంత గ్రంథాలు ఉండేవి. కౌటిల్యుని అర్థశాస్త్రం అదృష్టవశాత్తు లభించింది. అంతకుముందు, వెనుక వ్రాయబడిన అనేక గ్రంథాలు మనకు ఇప్పుడు లభ్యం కావడంలేదు. బౌద్ధమతానికి చెందిన ఆచార్యులు ఎన్నో గ్రంథాలు పాళీభాషలోకాక సంస్కృత భాషలో వ్రాశారు. కానీ, చాలావరకు గ్రంథాలు మతంతోపాటు విదేశాలకు వెళ్లిపోవడంవల్ల మనకు లభ్యం అవడంలేదు.

ఆయుర్వేదంలో బృహత్త్రయిగా పేరొందిన చరక సంహిత, సుశ్రుత సంహిత,

అష్టాంగహృదయ గ్రంథాలు సాటిలేనివి. వీటి పిమ్మట రచింపబడిన గ్రంథాలు ఎన్నో లుప్తమయ్యాయి. వీటి టిబెట్ భాషానువాదాల ద్వారా ఈ సంగతి మనకు తెలుస్తోంది.

భరత ఋషి నాట్యశాస్త్రానికి పూర్వకాలంలోనే ఈ విషయంపై గ్రంథాలు ఉండేవి. సంస్కృతభాషలో శిల్పశాస్త్రం, రసాయన శాస్త్రం, విమానశాస్త్రం, ఖగోళశాస్త్రం... ఇలా ఎన్నో శాస్త్రాలపై గ్రంథాలు లభ్యమౌతున్నాయి. వీటిని ఆంగ్ల విద్యాధికులైన శాస్త్రజ్ఞులు పరిశీలించాలి. నూతన ఆవిష్కరణలకు సంస్కృత మాత దారి చూపిస్తుంది.

సంస్కృత భాషా వైభవం

శ్రీమద్రామాయణ, మహాభారతాలు, మనుస్మృతి, చాణక్య నీతి వంటి సంస్కృత గ్రంథాలలో-మానవుడు ఉత్తమునిగా ఎలా జీవించాలో చెప్పిన శ్లోకాలు కోకొల్లలు. ఇవి సర్వకాలాలకు పనికివచ్చే అమృతపు గుళికలు. వీటిని గురించిన అవగాహన చిన్నతనం నుంచి కలిగించని కారణాన 'ఉన్నత పదవులలోకి ఎగబ్రాకిన మెకాలే మానసిక పుత్రులు' సంస్కృత భాష గొప్పతనాన్ని గ్రహించలేకున్నారు - చెప్పుతినెడి కుక్క చెఱకు తీపి ఎరుగదని వేమన చెప్పినట్లు.

'సంస్కృతభాషను భారతదేశ సాంస్కృతికభాష'గా పేర్కొనడం సమంజసం. సంస్కృతభాష ఓ వైజ్ఞానిక భాష. విజ్ఞాన సర్వస్వం అంతా సంస్కృతభాషలో ఉంది కాబట్టి ఈ భాష అవసరం లేని మేధావి ఉండడు. కొందరు సంస్కృత ద్రోహులు, కుహనా మేధావులు అకారణంగా దుమ్మెత్తి పోసినప్పటికీ ఈ భాష అమృతభాషగా అలరారుతోంది. సంస్కృతజ్ఞులందరిని భాగ్యవంతులను కావిస్తున్నది.

జిహ్వాయాం సంస్కృతం యస్య
హృద్యాస్తిక్యమకుంఠితమ్
వేదశాస్త్రవిచారశ్చ
మానసే స హి భాగ్యవాన్. (చిత్రశతకం- శ్రీ జటావల్లభుల పురుషోత్తం)

"సంస్కృతభాషా జ్ఞానం ఉండడం, దైవంపట్ల, వేదం పట్ల హృదయంలో అకుంఠితమైన గురి, వేదశాస్త్రాలపై ఆసక్తి ఉన్నవాడు భాగ్యవంతుడు."

ఏ వృత్తిలో ఉన్న వారికైనా తన జ్ఞానాభివృద్ధికి సంస్కృతాన్ని

భారత కేంద్ర ప్రభుత్వానికి అధికార భాషకి కావలసిన పదాలను స్వీకరించవలసినప్పుడు ముఖ్యంగా సంస్కృతం నుంచి, ఇతర భారతీయ భాషలనుంచి స్వీకరించాలని 'భారత రాజ్యాంగ ప్రణాళిక'లో ఉన్నది. (.. by drawing, where ever necessary or desirable, for its vocobulary, primarily on Samskrit...")

- Part XVII, Chapater IV, 315

ఆశ్రయించవలసిందే. సంస్కృత భాష దూరం కావడం వల్లనే విద్యార్థులు సంస్కృతికి దూరమయ్యారు. కొత్త తరంలో క్రమశిక్షణ, దేశభక్తి, తల్లిదండ్రులపై అనురక్తి, గురువులపట్ల భక్తి కలగాలంటే సంస్కృతాన్ని వారికి దగ్గర చేయాల్సిందే.

అప్పుడే భారతదేశం పరమవైభవ స్థితిని సాధిస్తుంది. సంస్కృతభాషలో ఉన్న వివిధ శాస్త్ర గ్రంథాలను కనుక ఆయా వృత్తులలో ఉన్నవారు అధ్యయనం చేస్తే ఎన్నో లాభాలు పొందుతారు. నోబెల్ బహుమతి సహితం లభించే అవకాశం ఉంది.

మానవాళి మేలుకోసం సంస్కృతం:

కోటి గ్రంథాల సారాంశం, అర్ధశ్లోకంలోనే చెప్తాననే ఈ ప్రసిద్ధ శ్లోకంలో సంస్కృత గ్రంథాల గొప్పదనం తెలియబడుతుంది.

పరోపకారం చేయాలని ఉద్బోధించే శ్లోకం ఇది.

శ్లో : శ్లోకార్థేన ప్రవక్ష్యామి యదుక్తం గ్రంథకోటిభిః।
పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనం ॥

పరోపకారం కోసం బ్రతికేవారిని ప్రశంసిస్తూ భర్తృహరి చెప్పిన ఈ శ్లోకం ఎందరికో స్ఫూర్తిదాయకం అయ్యింది.

శ్లో : పరోపకారాయ ఫలంతి వృక్షాః
పరోపకారాయ వహన్తి నద్యః ।
పరోపకారాయ దుహన్తి గావః
పరోపకారార్థమిదం శరీరమ్ ॥

పరులకు ఉపకారం చేయడం కోసమే నదులు ప్రవహిస్తున్నాయి. గోవులు పాలు ఇస్తున్నాయి. చెట్లు ఫలాలను అందిస్తున్నాయి. సత్పురుషుల ఐశ్వర్యం పరోపకారం

కోసమే!

విద్యార్థులకు స్ఫూర్తిని కలిగించే మరో శ్లోకం. భర్తృహరి అందించిన ఈ శ్లోకం విద్యాధనానికి ఉన్న అపరిమిత లక్షణాన్ని ఇలా చెప్తోంది.

శ్లో : న చోరహార్యం న చ రాజహార్యం
న భ్రాతృభాజ్యం న చ భారకారీ ।
వ్యయే కృతే వర్ధత ఏవ నిత్యం
విద్యాధనం సర్వధన ప్రధానమ్ ॥

ఇతర ధనాలకున్న పరిమితులు విద్యాధనానికి లేవు. 'విద్యాధనం' దొంగలచేత హరింపబడదు. ప్రభుత్వాలు స్వాధీనపరుచుకోవు. అన్నదమ్ములు పంపకాలు చేసుకోలేరు. భుజాలకు బరువు కాదు. ఖర్చు చేసేకొద్దీ పెరుగుతూ ఉంటుంది.

సంస్కృతభాషలో విద్యకు నిర్వచనమిచ్చిన వాక్యాలు, విద్యకున్న ప్రయోజనాలు తెలియజెప్పిన ఇటువంటి శ్లోకాలు విద్యార్థులు చదివితే ఎంత స్ఫూర్తి పొందుతారో కదా!

విద్యకు ప్రపంచభాషలలో దేనిలోనూ లేని నిర్వచనం, విద్యా ప్రయోజనాన్నిచ్చిన శ్లోకం ఇది.

శ్లో : విద్యా దదాతి వినయం, వినయాత్ యాతి పాత్రతామ్
పాత్రత్వాత్ ధనమాప్నోతి, ధనాత్ ధర్మం తతః సుఖమ్

వైద్య పరిశోధనలకు స్ఫూర్తి :

వైద్యరంగంలో ఉన్నవారికి సంస్కృతం ఏ విధంగా పని కొస్తుంది? మహర్షులైన చరక, సుశ్రుతాదులందించిన వైద్య గ్రంథాలను నేటి ఆధునిక వైద్యులు అధ్యయనం చేస్తే కొత్త విషయాలను ఆవిష్కరించే ఆలోచనలు కలుగుతాయి. వైద్యుల్లో నైతిక విలువలు పెంపొందించేలా ప్రబోధించే ఈ శ్లోకం అన్ని వైద్యకళాశాలల్లోనూ ప్రదర్శిస్తే, వైద్య విద్యార్థులలో ఎంతో ప్రభావాన్ని తీసుకొస్తుంది. ధనమే ఎల్లవేళలా ప్రయోజనం కాకూడదని చెపుతుంది ఈ శ్లోకం.

మంచి వైద్యులను తయారు చేసే విధానం:

వేల సంవత్సరాల క్రితం సుశ్రుత మహర్షి అందించిన ఈ సూక్తి ఎప్పటికీ ఉపయోగపడుతుంది.

పాఠశాలల్లో పిల్లలకి దైవభక్తి, దేశభక్తి, నైతిక విలువలు చెప్పకుండా సెక్యులరిజం అనే పెక్యులరిజం భయపెడుతోంది. Max Muller, Macauly అనే రెండు M లు అప్పుడు, Missionaries, Marxists, Mullahs అనే మూడు Mలు ఇప్పుడు అమరభాషకి వ్యతిరేక గీతాలు పాడుతూనే ఉన్నారు. మతాలు పుట్టనినాడు వ్రాయబడిన హిందూ గ్రంథాలను మత గ్రంథాలుగా ముద్రవేసి, దాన్ని విద్యార్థులకు దూరం చేయటమే వీరి కుయత్నమే.

శ్లో : క్వచిత్ ధర్మః క్వచిత్ మైత్రీ
క్వచిత్ కీర్తిః క్వచిత్ ధనమ్ ।
కర్మాభ్యాసః క్వచిత్ చేతి
చికిత్సా నాస్తి నిష్ఫలా ॥ (సుశ్రుత సంహిత)

– వైద్యునిగా మరో మనిషికి చేసిన చికిత్స ఎన్నటికీ వృథా కాదు. తోటివారికి చికిత్స చేయడం మీ ధర్మం. అది మీకు పుణ్యం సంపాదించి పెడుతుంది. ఒక్కొక్కప్పుడు మీరు చేసిన చికిత్స ద్వారా కొత్త వ్యక్తులతో స్నేహం ఏర్పడుతుంది. మరోసారి మీకు కీర్తిని సంపాదించి పెడుతుంది. మీకు ఆదాయాన్ని సమకూర్చవచ్చు కూడా. (అంతకు మించిన) ప్రయోజనమైన అనుభవాన్ని ప్రతి పర్యాయం మీకు తప్పక కలిగిస్తుంది.

ఈ ప్రతిపాదన 'సంపాదన పిచ్చి లేని వైద్యుల్ని' నిర్మించడానికి ఉపయోగపడుతుంది.

చలనచిత్ర నిర్మాతలు, రచయితలకు స్ఫూర్తినిచ్చింది సంస్కృతభాష.

"ఏది ఇందులో ఉన్నదో అదియే అంతటా ఉన్నది" అని మహాభారతం గురించి అన్నది సంస్కృత భాషకు వర్తిస్తుంది. రామాయణం ఆధారంగా వెలువడిన చిత్రాలకు లెక్కలేదు. సంస్కృత నాటికల ప్రభావం, సౌందర్యలహరి, శివానందలహరి వంటి ఆధ్యాత్మిక రచనల ప్రభావం సినీరచయితలపై ఎంతో ఉందంటే అతిశయోక్తి కాదు. పంచతంత్రం, కథా సరిత్సాగరం (11వ శతాబ్ది), గుణాఢ్యుని బృహత్ కథాసాగరం, భేతాళ కథలు – ఇలా ఎన్నో సంస్కృత గ్రంథాలు కథా, గేయ రచయితలకు స్ఫూర్తిదాయకాలయ్యాయి, అవుతున్నాయి. ప్రసిద్ధి పొందిన వ్యక్తిత్వ వికాస పుస్తకాలకు స్ఫూర్తి సంస్కృతం.

సంస్కృతం V/s ఆంగ్లం

ఒక దుష్ట పాత్ర లేకుండా, శాకుంతల నాటకాన్ని మనకు కాళిదాసు అందించాడు. 19 సర్గల రఘు వంశంలో ఒక్క దుష్టపాత్ర కూడా లేదు. ఇది యాదృచ్ఛికం కాదు. భారతీయ జీవితం సహజంగానే పరమార్థ పరాయణం కావటం ఇందుకు కారణం. అంతేకాదు, భారతీయ కవులు బుద్ధి పూర్వకంగానే లోక కళ్యాణ దృష్టి కలిగి ఉండి, మాంగళ్య వాతావరణానికి ప్రాధాన్యం ఇస్తారు. పాశ్చాత్య సాహిత్యంలోని విషాదాంత గ్రంథాలలోనూ, సుఖాంత గ్రంథాలలోనూ దుష్టవాతావరణం విశేషంగా కనబడుతుంది.

వైజ్ఞానికులు, పరిశోధకులు

సంస్కృతభాషలో ఉన్న వేలాది శాస్త్ర గ్రంథాలను ఆయా శాస్త్రవిజ్ఞానం ఉన్న పరిశోధకులు పరిశీలిస్తే ఎన్నో అద్భుత అంశాలు ఆవిష్కరించగలుగుతారు. ఇటీవల నోబెల్ బహుమతి పొందినవారు, భారతీయ పద్ధతి అయిన 'ఉపవాసాలు' మానవులలో రోగరక్షణను ఎలా కలిగిస్తుందనే ప్రయోగం చేసినవారే.

బ్రిటిష్‌వాడి కోరల నుండి బయటపడిన తరువాత సంస్కృతభాష సెక్యులరిజం అనే రాక్షసుల చేతుల్లో చిక్కింది.

'భాష'కి మతం రంగు పులమడం సంస్కృతమాత విషయంలో జరిగింది. ఇందువల్ల దేశం ఎంతో నష్టపోయింది. రామాయణ, మహాభారత, భాగవతాది గ్రంథాలలో ఉన్న వ్యక్తిత్వవికాస పాఠాలకు కొన్ని తరాలు దూరమయ్యాయి. 'ఎమర్జెన్సీ' కాలంలో భారత రాజ్యాంగంలోకి ప్రవేశపెట్టబడిన ఈ సెక్యులరిజం అనే కాలరక్కసి భారత వ్యతిరేకులకు ఊతంగా పనికి వస్తోంది. విలువలులేని విద్యావిధానంవల్లనూ, విలువలు వదలిన సినీరంగం, ఇతర మీడియాలవల్ల యువతరంలో వికృతులు ప్రవేశిస్తున్నాయి. వేలాదిమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. అంతేమంది అత్యాచారాలు, హత్యలు చేస్తున్నారు. వెర్రితలలు వేస్తున్న నాగరికత దుష్ఫలితాలు మరెన్నో మనం చూడబోతున్నాం.

ఇందుకు కారణం– సంస్కృత భాషను వదలుకోవడమే.

సంస్కృతానికి రాజకీయ క్రీనీడ సోకింది; సంస్కృత ద్వేషం బ్రిటిష్ వారి నుండి మన పాలకుల మెదళ్లలోకి ప్రాకింది.

2019లో ఓ సెక్యులర్ వ్యాధిగ్రస్తుడు ఒకడు సుప్రీంకోర్టులో ప్రజా వాజ్యం (PIL) వేశాడు. అది వింటే మనకు ఆశ్చర్యం కలుగుతుంది. "కేంద్రీయ విద్యాలయాలలో విద్యార్థులచేత చేయించే ప్రార్థనలోని రెండు సంస్కృత మంత్రాలు-సెక్యులరిజానికి, భారత రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉన్నాయి'' అని అతని ఆరోపణ.

ఈ కేసు దాఖలు చేసిన వాడు అక్షరాలు రానివాడు కాదు. కరడుగట్టిన మరో మతస్థుడు కాదు. వినాయక్ షా అనే అడ్వకేటు, జబల్‌పూర్ నివాసి. ఇంతకీ ఆ 'సమాజ హితైషుడు' అభ్యంతరం పెట్టిన ఆ సంస్కృత మంత్రాలు ఏమిటో తెలుసుకుందాం.

అసతో మా సద్గమయ - తమసో మా జ్యోతిర్గమయ
మృత్యోర్మా అమృతం గమయ - ఓం శాంతిః శాంతిః శాంతిః

సహ నా వవతు - సహ నౌ భునక్తు - సహ 6వీర్యం కరవావహై
తేజస్వి నావధీత మస్తు - మా విద్విషావహై ॥
ఓం శాంతిః శాంతిః శాంతిః

ఎవరో అజ్ఞాని చేసిన ఈ అసమంజస ఫిర్యాదుని సుప్రీంకోర్టు

స్వాతంత్ర్య పోరాట సమయంలో అందరూ స్వాతంత్ర్యం రాగానే స్వభాష, స్వభాషలకు ప్రాధాన్యత ఇచ్చే దేశావిర్భావాన్ని కలగన్నారు, కాంక్షించారు. కానీ విధి వక్రించింది. రాజ్యాంగ నిర్మాతలలో కొందరి ఆలోచనలు ఫలించలేదు.

1949వ సంవత్సరంలో అక్టోబర్ 11వ తేదీ వార్తాపత్రికలలో శీర్షికలెక్కిన సంస్కృత భాష-వెనుకకు వెళ్ళిపోయింది. ఆరోజు ప్రధాన పత్రికలలో శీర్షిక 'భారత దేశానికి సంస్కృతం రాజభాష' కాబోతోంది అని అప్పటి న్యాయశాఖామాత్యులు, రాజ్యాంగ నిర్మాతలలో ఒకరైన బి.ఆర్. అంబేద్కర్, మరోమంత్రి డా॥బి.వి.కేస్కర్, శ్రీనజీర్ అహ్మద్ కలసి వెలువరించిన ప్రకటనలు-ఎందరికో సంతోషాన్ని కలిగించాయి.

స్వీకరించనవసరంలేదు. కాని స్వీకరించారు. నిష్పాక్షికంగా ఉండాలని భావించారు కాబోలు. అదీ ఒకందుకు మంచిదే!

జస్టిస్ నారిమాన్ అనే జడ్జి ఈ కేసుని 'చాలా మౌలికమైనది, మహత్త్వపూర్ణమైనది' అని భావించారు. భారత ప్రభుత్వం తరపున శ్రీతుషార్ మెహతా (సొలిసిటర్ జనరల్) చాలా అద్భుతంగా వాదించాడు. కోర్టులో పోరాడాడు. ఈ రెండు మంత్రాల అర్థాలను వివరించారు ఆయన. విశ్వజనీనమైన వాస్తవాలు సంస్కృత భాషలో ఉన్న కారణంగా దానికి మతం రంగుపులమడం అన్యాయమన్నారు ఆయన. భారతీయ జ్ఞానసంపదైన ఉపనిషత్తులకు 'మతం రంగు' పులిమితే సుప్రీంకోర్టు ధ్యేయ వాక్యం సంగతి ఏమిటని ప్రశ్నించారు.

కోర్టు చిన్నబోయింది. సుప్రీం అని పిలువబడుతోన్న కోర్టు హాలులో **"యతో ధర్మస్తతో జయః"** అనే మహాభారత వాక్యం ఉన్నట్లు మరిచిపోయిన ఆ జడ్జి నీళ్ళు నమిలాడు.

"Honesty is the best policy అని ఆంగ్లంలో చెబితే అది మతం అవుతుందా?" అని సున్నితంగా సోలిసిటర్ జనరల్ వేసిన ప్రశ్నకి అంతలోతుగా ఆలోచించాల్సి వస్తోంది.

"ఇది తేలాలంటే దీన్ని పెద్ద బెంచికి మార్చాలి" అని అంటూ ఆ న్యాయమూర్తి భావించారు.

కాని అనుకున్నదొక్కటి, జరిగింది మరొకటి. అప్పటి 'భారత వ్యతిరేక' నాయకుల నిర్వాకం వల్ల భాషాద్వేషాలు ఇంకా రగులుతూనే ఉన్నాయి.

భాషలకు మతం రంగుతోపాటు ఆర్య-ద్రావిడ అనే అభూత కల్పనా సిద్ధాంతాన్ని అంటించారు. దక్షిణ ప్రాంతంలోని భాషలైన కన్నడ, మళయాళం, తెలుగులలో 80 శాతం సంస్కృత పదాలు ఉన్నాయి. తమిళ భాషలో 40 శాతం సంస్కృత పదాలు ఉన్నాయి. కానీ ఈ భాషలు ద్రవిడ భాష వర్గాలకు చెందినవిగా వర్గీకరించారు. (75 సంవత్సరాల స్వతంత్ర భారతంలో యం.ఎ. సంస్కృత పాఠ్యాంశాలలో ఇప్పటికీ ఇలాగే ఉండటం దురదృష్టకరం.) దీనికీ వలసవాదుల తీవ్ర కుతంత్రం దాగి ఉంది.

ఇంగ్లీష్ జాతికి చెందిన ఓ క్రైస్తవుడు-బిషప్ కాల్డ్‌వెల్ ఈ కుతంత్రానికి

సూత్రధారి. దేశమంతా ఒకే భాషగా సంస్కృతాన్నో, హిందీనో ఉంచేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు గండికొట్టే ప్రయత్నాలు ప్రారంభించిన దుర్మార్గుడు కాల్డ్‌వెల్.

భాషల ఆధారంగా 'ద్రవిడ' పదాన్ని సృష్టించారు. భాషాశాస్త్రం అంటూ ఓ భ్రమను కల్పించాడు. నల్లజాతి సిద్ధాంతం పేరుతో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో స్వచ్ఛంద సంస్థలు భారత్‌లో చిచ్చుపెట్టాయి. స్వాతంత్ర్యానికి ముందు మొలకెత్తిన ఈ విత్తనం విషవృక్షమయి కూర్చొంది. పాశ్చాత్య విద్యాలయాలలో తమిళం, సంస్కృతం విడదీసే ప్రయత్నాలు మొదలయ్యాయి. హార్వార్డ్ విశ్వవిద్యాలయంలో మొదలైన SARVA అనే సంస్థ (South Asia Residual Vocabulary Assemblage) జాతీయతను సర్వనాశనం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నది.

రాజీవ్ మల్హోత్రాగారు వీరి గుట్టులను రట్టు చేశారు.

మారిసన్‌లోని విస్కాన్సిన్ విశ్వవిద్యాలయంలో 35 సంవత్సరాలుగా జరుగుతున్న సెమినార్లు, సమావేశాలు సంస్కృతం వేరు, తమిళం వేరు అని చెబుతూ వచ్చాయి. దీని ఫలితంగా స్వాతంత్ర్యానంతరం కూడా ఆంగ్లానికి పెద్దపీటను వేయడం జరిగింది. ఆంగ్లేయుల ఉచ్చులో పడిన పెరియార్ రామస్వామి వంటి వారు చేసిన పనికి ఫలితాలు అనుభవిస్తున్నాం. హిందీ అనుసంధాన భాషగా పనికొస్తుందని ఓ గుజరాత్ వ్యక్తి (శ్రీ అమిత్‌షా) అన్నందుకు గంగవెర్రులెత్తిన అర్బన్ నక్సల్స్‌కి తెలియాల్సింది ఒకటి ఉంది – **ప్రాంతీయ భాషల్ని నమలకుండా మ్రింగే కొండచిలువ ఆంగ్ల భాషయే–సంస్కృతం, హిందీ కావు, కావు.**

సంస్కృతం వైపు ఆశగా...

గత 25–30 సంవత్సరాలుగా సంగణక విజ్ఞానులు (కంప్యూటర్ ఇంజనీర్లు) సంస్కృత భాషను కంప్యూటర్‌తో జోడించే ప్రయోగాలు చేస్తున్నారు. రాజభాషను సంగణకానికి జోడించే పనికి సంస్కృత భాష పనికొస్తుందని వారు నిరూపిస్తున్నారు.

1985లో అమెరికా దేశానికి చెందిన డా॥ రిక్ బ్రిగ్స్ అనే శాస్త్రజ్ఞుడు తన వ్యాసంలో ఈ ప్రతిపాదన చేశాడు.

కృత్రిమ మేధ (Artificial Intelligence), శబ్దార్థజాలం (Word-Meaning) అనే ప్రక్రియలను ఈయన ప్రస్తావించారు. శబ్దార్థజాలాన్ని సంస్కృత భాషలో శబ్దబోధప్రక్రియ అంటారు– దీన్ని నిర్మించిన పాణిని ఎంత మేధావో అని కంప్యూటర్

శాస్త్రజ్ఞులు ఆశ్చర్యచకితులవుతున్నారు.

కొంత వ్యవధి పట్టినా ఈ ప్రయోగాలు త్వరలో సఫలీకృతమౌతాయి. భారతీయ వైభవం ప్రపంచమంతా విస్తరించే రోజు కోసం అందరం ఎదురుచూద్దాం.

హిందీ / సంస్కృత భాషలను ప్రాదేశిక భాషల్లోకి మార్చేందుకు కూడా ఐఐటీ, కాన్పూర్‌లో Paninian Parser పేరుతో పరిశోధనలు ఊపందుకున్నాయి.

కర్ణాటక రాష్ట్రంలో సిరిగెరిలో డా॥శివాచార్యస్వామి అనే పేరు గల పరిశోధకుడు గణకాష్టాధ్యాయి అనే ప్రక్రియ సిద్ధపరచారు. దీని ద్వారా శబ్దరూపాలు, ధాతురూపాలు, అమరకోశ శబ్దాలు, పాణినీయ సూత్రాలను కంప్యూటర్‌కి అనుసంధానం చేశారు.

పూణె, బెంగళూరులలో సి.డాక్ సంస్థ కూడా సంస్కృతం కంప్యూటర్‌లను అనుసంధానం చేసే పని మొదలుపెట్టింది. విదేశాలలో ఉన్న ఇండియానా విశ్వవిద్యాలయం, పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలోనే కాక, నార్వే, జర్మనీ, ఫిన్‌లాండ్, ఫ్రాన్స్ దేశాలలో కూడా సంస్కృతంపై దృష్టి సారించారు.

ఇందుకు కావలసిన సంస్కృతజ్ఞులను మనమే అందించాల్సి ఉంటుంది. అందుకుగాను భారతీయులందరూ సంస్కృత భాషను అధ్యయనం చేయాలి. సంస్కృతంలో మాట్లాడడంలో సమర్థులు కావాలి. ముక్తాయింపుగా.... సంస్కృత భాషా వ్యాప్తికి, సంస్కృత ప్రచార-ప్రసారాలకు ఏం చేయాలో ఆలోచిద్దాం.

"సంస్కృత వైశిష్ట్యం గురించి మాట్లాడడం చాలు. ఇక సంస్కృత భాషలో మాట్లాడుదాం" అంటూ సంస్కృత భారతి ప్రచారం చేస్తోంది.

వారు నడుపుతూన్న శిబిరాల, పరిశోధనాత్మక పుస్తకాల ద్వారా సంస్కృతం నేర్చుకుందాం. సంస్కృతం మాట్లాడేవారిని ప్రోత్సహిద్దాం.

తెలుగు మొదలగు ప్రాంతీయ భాషలు మాట్లాడేటప్పుడు దొర్లే ఆంగ్ల పదాలకు బదులు సంస్కృత శబ్దాలను ప్రయోగిద్దాం. సంస్కృత భాష అనే అమృతాన్ని గ్రోలుదాం. అమరులమవుదాం.

జయతు సంస్కృతమ్. జయతు భారతమ్.

సంస్కృత భారతి https://samskritabharati.in

ద్వారా సంస్కృతాన్ని అభ్యసించండి.

T

Trains and Public Transportation System is Our Contribution to India (British)

ప్రయాణ సౌకర్యార్థం భారతీయులకు
'రైలు సదుపాయం' కల్పించాం!

EFFECTS:

- The British used materials from historical and archaeological sites in the construction of railways in our country. For example, bricks found in ancient sites of Mohenjo Daro and Harappa were used in railway lines in Sindh region.
- The Portuguese used material from Hindu heritage sites for their infrastructure constructions in Goa.
- The funds, sources and resources for construction of railways were all raised from Bharat, but the profits and benefits accrued to the British; benefits to Indians, if any were only incidental.
- Indians fell prey to the false propaganda that the British were developing infrastructure for Indians.
- British rulers had effectively exploited and looted India and all its natural resources with the help of railroads.
- Cutting down giant trees and transporting them through railways in India for European needs resulted in environmental hazards and depletion of the forest cover in India.
- British reduced India to utter poverty and impoverishment when they left India in 1947.

FACTS:

- British did everything from a selfish motive and not for the benefit of Indians. The funds for the construction of Railways were raised from Bharat.
- British Governor-General Hardinge and later Dalhousie wrote that railways were for British convenience, to import British goods into India, to rob and transport India's grains and other material wealth from India to Britain.
- The British used Railway lines to transport India's vast immeasurable wealth to Britain.
- Ordinary overcrowded 3rd class compartments with hard benches were for Indians, whereas first and second class compartments were for the British.

Trains and public
transportation system is
our (British) contribution to India.

ప్రయాణ సౌకర్యార్థం భారతీయులకు 'రైలు సదుపాయం' కల్పించాం!

వనరుల దోపిడీకి రైలు మార్గం వలసవాదులకు ఓ మార్గం

"భారతదేశంలో, బ్రిటిష్‌వారు వేస్తున్న రైలు మార్గం వెనుక ఓ స్వార్థపూరితమైన, అనైతికమైన కుట్ర దాగి ఉంది. ఇది ఇంగ్లాండులోని వ్యాపారస్థులకు, పెట్టుబడిదారులకు ప్రయోజనం చేకూర్చేది. భారత్‌లోని ప్రకృతి వనరులను తరలించుకొనిపోయే కుట్రలో భాగం."

– శ్రీ బిపిన్ చంద్రపాల్

Never do any good things to others. In your selfish acts, somebody else may get benefit, dosen't matter.

"ఇతరులకి పనిగట్టుకొని మంచి చేయవలసిన అవసరం లేదు. నీ స్వార్థపూరిత ప్రయాణంలో భాగంగా ఎవరైనా లబ్దిపొందితే పొందనీ" – అన్నది పాశ్చాత్య సూత్రం. దీనికి ఉదాహరణలే బ్రిటిష్ వారు చేసిన "సేవలు".

'రైల్వేను వేసి బ్రిటిష్ వారు మేలు చేశారు' అన్నది ఓ అసత్య ప్రచారం. "ఒకే కోర్టు, ఒకే రైల్వే, ఒకే భాషను మీకు కల్పించిన మమ్మల్ని పొమ్మంటారా?" అని వాదించటానికి ఈ సేవలు పనికి వచ్చాయి. స్వాతంత్ర్య సమర యోధులకు

న్యాయవ్యవస్థ అనే ముసుగు ద్వారా ఉరిశిక్షల్ని అమలు చేయటానికి కోర్టులు పనికొచ్చాయి. మన సొత్తు కాజేయటానికి, మనదేశ సంపదను ఓడల ద్వారా తరలించేందుకు రైలుమార్గాలు పనికొచ్చాయి. 1853లో క్రైస్తవపాలకులు రైల్వేను ప్రారంభించారు. అది కూడా 'రవాణా'కి పని కొచ్చే 'గూడ్స్‌రైళ్లు' మాత్రమే ఆపైన 43 సంవత్సరాల తర్వాతనే అంటే 1897లో ప్రయాణీకులను ఎక్కించుకొనేందుకు అనుమతి లభించింది. లార్డ్ హార్డింజ్ (అప్పటి గవర్నర్ జనరల్) ఇలా అంటాడు– "రైలు మార్గం బ్రిటిష్ ప్రభుత్వానికి ఆర్థికంగా, వ్యాపారపరంగా ఉపయోగిస్తుంది. ఇది వారి మిలిటరీ అవసరాలను తీరుస్తుంది. ఇది భారతీయుల ప్రయోజనం కోసం కానే కాదు".

"బ్రిటన్ నుంచి వచ్చే సరుకుకి భారతదేశం పెద్ద మార్కెట్. అలాగే భారత్‌లో పండిన ఆహార పదార్థాలు లండన్‌కు తరలించేందుకు రైలు మార్గం ఎంతో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది" అంటాడు డల్హౌసీ. "బ్రిటిష్ షేర్ హోల్డర్స్ లబ్ధి పొందడానికి రైలు మార్గ నిర్మాణం ఉపయోగించింది" అంటాడాయన.

భారతదేశం నలుమూలలా ఉన్న వనసంపద, సుగంధ ద్రవ్యాలు, ఖనిజ సంపదలు, ఆహారపదార్థాలను ఓడల ద్వారా తమ దేశానికి తరలించటమే ప్రధాన లక్ష్యంగా వలసవాదులు రైళ్లను ప్రారంభించారు.

రైళ్లు మన కోసమా?

ఏ విధమైన సౌకర్యాలు లేని చెక్క బెంచీల మూడవ తరగతి మనకోసం, పశువులకన్నా హీనంగా కుక్కిన బోగీలు మనకోసం. రవాణాలకు అధికమైన పెట్టెలు, బ్రిటిష్ అధికారుల కోసం ప్రథమ తరగతి డబ్బాలు!!

సరకుల రవాణాకి అయ్యే ఖర్చులను ప్రయాణీకుల నుంచి రాబట్టడం వారి చాతుర్యం!!

రోడ్లు, బ్యారేజీలకు కావలసిన సామాగ్రి, ముడిపదార్థాల రవాణాకు ఈ రైలుమార్గం పనికొచ్చేది. అందుకే మనం గమనిస్తే 'పోర్టు'లకు మాత్రమే రైళ్లు ఉండేవి.

బందరు, కాకినాడ, కలకత్తా, బొంబాయి, చెన్నపట్నం మొదలైన సముద్రరేవుల నుంచి మన సంపద తరలింపబడేది. ఈస్ట్ ఇండియా కంపెనీ తొలిగా ప్రతిపాదించిన

ఈ రైలుమార్గంలో వాళ్లకు పనికొచ్చే స్థలాలను ఎంపిక చేశారు. ఉదాహరణకు సుగంధద్రవ్యాలు తరలించుకుపోయేందుకు తమిళనాడులోని బోడినాయకన్‌పాల్యా అనే చిన్న ఊరికి రైలుమార్గం వేశారు.

ప్రపంచ యుద్ధాలు తెచ్చిపెట్టిన వ్యాధులు, కరువులు, కల్పించిన మత అల్లర్లు, జలియన్‌వాలాబాగ్‌లు, ఏరివేతల పేరిట జరిగిన ఉరితీతలు, వెరసి మూడున్నర కోట్లమందికి పైగా భారతీయుల్ని బలిగొన్నది వలసవాద రాజ్యం. వీటిని మరచిపోయే మార్గం రైలు మార్గం!!

ఈ 'రైలు ప్రచారం'వల్ల ఇప్పటికీ అల్ప సంతోషులైన మనం పాఠ్యపుస్తకాల ద్వారా 'బ్రిటిష్‌వారు' చేసిన 'మహోపకారాలను' చదువుతున్నాం. వారు చేసిన అకృత్యాలు-మారణహోమం సంగతి మర్చిపోయాం.

మన చేతిపనివారి వ్రేళ్లు తెగగొట్టినా, గ్రామీణ భారతాన్ని పేదరికంలో ముంచెత్తినా, ఉద్యమాలని అణచే ప్రయత్నంలో వేలాదిమందిని ఉరికంబాలకెక్కించినా, కృత్రిమ కరువు సృష్టించి లక్షలాది మందిని చంపించినా... బ్రిటిష్‌ని క్షమించేశాం!! ఇప్పటికీ వారికి దాసులుగా పనిచేసేవారికి మన దేశంలో కొదవలేదు.

1765 నుంచి1815 వరకు ఒక కోటి 80 లక్షల పౌండ్లకు పైగా విలువైన మన సంపదను బ్రిటిష్ కొల్లగొట్టింది.

ఇంగ్లాండులోని ఉక్కు కర్మాగారానికి ఇండియాలో వేసిన రైల్వే లైను దోహదపడింది. రైల్వేకి కావలసిన సరుకు అంతా ఇంగ్లాండు నుంచి వచ్చింది. పట్టాలు, బోగీలు, వాగన్లు.... అన్నీ అక్కడి నుంచే వచ్చేవి. ఓ రకంగా చెప్పాలంటే, "ఇండియాలో రైల్వేని ఇండియన్స్-ముఖ్యంగా పన్ను చెల్లించినవారు, కార్మికులు కలసి కట్టుకొన్నారు."

ఇంగ్లాండు కన్నా రెట్టింపు రేట్లలో ఇండియన్ రైల్వే షేర్లు భారతీయులు కొన్నారు. దేశీయ కార్మికులను అనేక విధాలుగా వ్యధకి గురిచేసేవారు. భారతీయ ఉద్యోగులకు విచక్షణ లేదనీ, వారికి ఏకాగ్రత లేదని చెప్పి తక్కువ పోస్టులను, తక్కువ జీతాన్ని ఇచ్చేవారు. వాళ్లచేత చాకిరీ చేయించుకొనేవారు. పదోన్నతికి అర్హులయినా భారతీయులపై వివక్ష కొనసాగుతూనే ఉండేది. బ్రిటిష్ ఉద్యోగుల నిర్లక్ష్య ధోరణితో జరిగిన ప్రమాదాలకు మనవారినే బాధ్యులను చేసి, శిక్షించిన

ఉదంతాలు ఎన్నో ఉన్నాయి.

బోగీలు మీరు చేయకూడదు

బ్రిటిష్ వారి మరో ద్రోహం మన దేశ పరిశ్రమలపై పెట్టిన ఆంక్షలు! బెంగాల్, రాజపుటానాలోని రైల్వే వర్కుషాపులు 1862లో ప్రారంభమయ్యాయి. ఇక్కడ పనిచేస్తున్న భారతీయ ఇంజనీర్లు తమ ప్రతిభను ఉపయోగించి 1878లో స్వయంగా రైలుపెట్టెలు తయారు చేయటం మొదలుపెట్టారు. దీన్ని చూసి సహించలేని ఆంగ్లేయులు పార్లమెంటులో చేసిన చట్టం ద్వారా రైలుపెట్టెల నిర్మాణం భారతీయులు చేయకుండా నిరోధించారు. భారతీయుల ప్రతిభకు తార్కాణంగా ఈ రైలు బోగీలు ఉండేవి. ఈ నిషేధం కారణంగా 1854 నుంచి 1947 వరకు 14,400 బోగీలను ఇంగ్లాండు నుంచి కొనవలసి వచ్చింది.

స్వాతంత్ర్యం తర్వాత కూడా దాదాపు 35 సంవత్సరాలపాటు బ్రిటిష్‌పై ఆధారపడాల్సి వచ్చింది. వాళ్ల సాంకేతిక పరిజ్ఞానం అరువు తెచ్చుకొని మన కర్మాగారం ఏర్పాటు చేయటం దానివల్లనే! 'ఇండియాకి ఇనుప పట్టాలంటే ఇనుప సంకెళ్లే' (Iron rods mean Iron chains for India) అంటారు శ్రీ శశిథరూర్.

ఇది 30-4-1884 నాటి బెంగాలీ పత్రిక 'సమాచార'లో వార్తా వ్యాఖ్య:

"రైల్వే ద్వారా విదేశీ వస్తువులు ఏరులై పారతాయి. దేశీయ పరిశ్రమ నడ్డి విరుగుతుంది. భారతదేశం మరింత పేద దేశం కాబోతోంది."

గోపాలకృష్ణ ఘోఖలే, జి.ఎస్.అయ్యర్, జి.వి.జోషి, దాదాభాయ్ నౌరోజీ వంటి జాతీయవాదుల మాట అది. అనుకున్న కన్నా ఎక్కువే దోపిడీ జరిగింది.

ఈ రైల్వే ఏమో గానీ అన్నింటికంటే ఎక్కువ లబ్ధి పొందినవారు బ్రిటిష్ అధికారులు- పాలకులు. వారు చేసిన అకృత్యాలు మరచి, రైలు పట్టాలు పట్టిన భారతీయ మేధావులు వారికి భజన చేశారు; బాకాలూదారు.

U

Unification of India as One Country is Our Contribution (British)

భారత్ ఎప్పుడూ ఒక దేశంగా లేదు. మేము వచ్చాకనే
దీన్ని ఒక దేశంగా రూపుదిద్దాం!

EFFECTS:

- British have spread the false propaganda that unification of India was done by British and if the British leave, India will disintegrate.
- Several English-educated elites in the country swallowed these untruths and served the British in various capacities becoming their agents.
- Those Indians received awards and rewards with titles like 'Rajbahadur'.
- Communists and other colonialist minds defended this falsehood by spreading this false theory through academics, writers, and performing artists or in public discourses.
- 'India was never a single country' - this theory instigated separatist tendencies in local power-mongers.

FACTS:

- Hundreds of rivers and mountains were described in our Vedic literature extending from Caspian Sea and Mediterranean sea to the West, to Thailand Laos and Cambodia to the east, from Kazakhstan and Kyrgyzstan in North, to Java and Borneo in South. Bharat extended to vast territories of the world. It had many Gana Rajyas, though practically independent they shared cultural, material, trade, and civilizational connections.
- From ancient times, Bharat was always 'one nation' with natural boundaries of the Himalayas and the seas.
- India was always one, culturally and spiritually.
- Uttaram Yat Samudrasya Himadreschaiva Dakshinam, Varsham Tad Bharatam Nama Bharati Yatra Santatih- which means the country that lies north of the ocean and south of the snowy mountains is called Bharata; there dwell the descendants of Bharata. However, it extended even beyond the Himalayas in some regions.
- Bharat has always been one - Hinduism as the binding force in a spiritual sense, in a cultural sense, and with an emotional oneness.
- Sri Adishankaracharya set up the four Peethas in four geographical directions of India. All the 108 Sakthi-peethas, 7 Mokshapuris and 12 Jyotirlingas are spread all across Bharat.
- Instead of 'Unification of Bharat,' the British divided Bharat on religious lines by partitioning the country and created a Muslim Pakistan and a Buddhist Burma.
- The conspiracy of Winston Churchill was to divide India before 1947; his secret correspondence with Jinnah came to light later.

భారత్ ఎప్పుడూ ఒక దేశంగా లేదు. మేము వచ్చాకనే దీన్ని ఒక దేశంగా రూపుదిద్దాం!

వలసవాదులు ముక్కలు చేసిన అఖండ భారతదేశం!

'భారతదేశాన్ని ఒక దేశంగా మలిచినది మేమే' అనేది బ్రిటిష్ వలసవాదులు గావించిన మరో పరమ అసత్య ప్రచారం. బ్రిటిష్‌వాళ్ల వల్లనే మన దేశం ఒకటి అయ్యిందనే నమ్మే అమాయకులు ఇంకా ఉన్నారు. ఇప్పటికీ మీడియాలో జరిగే చర్చా కార్యక్రమాలలో 'దేశద్రోహ' కుహనా మేధావులు, అర్బన్ నక్సల్స్ ఈ తప్పుడు కూత కూస్తూనే ఉన్నారు

పెట్టనికోటలున్న భారతదేశాన్ని ముక్కలుచేసి పోయి ఆరని చిచ్చురగిల్చాడు తెల్లవాడు

ఈ దేశ ప్రజలను ప్రాంత, భాష, కుల, మతాలుగా చీల్చడానికి ఈ సిద్ధాంతమే ఊతమయ్యింది. 'బ్రిటిష్‌వారే దేశ ఐకమత్యానికి కారణం, వారు వెళ్లిపోతే ఈ దేశాన్ని పాలించడం మనవల్ల కాదు' అనే భావన 'ఇంగ్లీషు చదువులు' చదివిన మన మేధావుల్లో కలిగింది. ఇటువంటి ఆలోచనలు కలిగిన కొందరు బ్రిటిష్ తొత్తులుగా, ఏజంట్లుగా పని చేశారు. ఇలా భావించి, బ్రిటిష్‌కి ఉపకారం చేసినవారికి రాజబహదూర్‌లూ, 'సర్ బిరుదులు' గట్రా లభించాయి.

కొందరు భారతీయ మేధావులు బ్రిటిష్ వారిపై, వారి భాషపై, వారి సంస్కృతిపై వల్లమాలిన భక్తి ఏర్పరుచుకున్నారు. ఈ ప్రచారాన్ని నమ్మేవారే బ్రిటిష్‌కి ఊడిగం చేశారు. ప్రజలలో వచ్చిన ఈ 'చీలిక' ఆనాటి పాలకులకు బాగా పనికివచ్చింది.

"మేం వచ్చేసరికి 500పైగా సంస్థానాలతో, వివిధ రాజుల మధ్య యుద్ధాలతో

ఉన్న ఇండియాను ఐక్యం చేసిన ఘనత మాదే” అనేది వారి వాదన.

“అధునాతన యూరప్ ఖండం మాదిరిగానే ఇండియా కూడా తమ తమ ప్రత్యేక జాతీయ సాంస్కృతిక, భాషాగత విశిష్ట లక్షణాలు కల అనేక దేశాల సమూహం. ఇక్కడ అనేక జాతులవారు నివసిస్తూ ఉన్నారు.” అని వారి ప్రతిపాదన.

“పరస్పర సమైక్యతా లక్షణాలకన్నా పరస్పర విభిన్నతా లక్షణాలు అధికంగా ఉన్న అనేక జాతుల కలగూర గంప ఈ ద్వీపకల్పం! ఇది ఒక దేశం కాదు. విభిన్న దేశాల సమూహం. విభిన్న జాతులు కలసి ఉన్నాయి ఇక్కడ” అన్నది వారి సిద్ధాంతం. అదే తిరోగమ వామపక్షీయులు, వారి సాంగత్యంలో పెరిగిన ఇంగ్లీషు చదువరులు భావిస్తారు. భారతదేశం ఓ ఉపఖండమని, అనేక దేశాల కలయిక అనీ భావించడానికి ఈ సిద్ధాంతమే కారణమయ్యింది.

విభజించి పాలించడమే లక్ష్యంగా ఉన్న బ్రిటిష్ పాలకులు దేశాన్ని ఐక్యం చేశారంటే నమ్మడమెలా? అసలు చరిత్ర ఏమిటి?

వ్యాపారం కోసం ఈస్టిండియా కంపెనీ పేరిట భారత్‌కి వచ్చిన బ్రిటిష్ వలసవాదులు, సుసంపన్నమైన మనదేశంలో రాజకీయాధిపత్యం కోసం పావులు కదిపారు. సా.శ. 1765లో ముగిసిన పానిపట్టు యుద్ధం తర్వాత వారి పాలనకు బీజాలుపడ్డాయి.

- ఔరంగజేబు కాలంలో మతాలు మార్చబడ్డ బలహీనవర్గ ప్రజలు, ఆతని పాలన అంతం కాగానే తిరిగి హిందూ సమాజంతో మమైకం అయ్యారు. బ్రిటిష్ వలసవాదుల నుంచి ముక్తి పోరాటానికై హిందూ, ముస్లిం రాజులు చేతులు కలిపారు.
- 1857 స్వాతంత్ర్య సంగ్రామంలో హిందూ-ముస్లిం రాజులు, సాధారణ ప్రజలు సైతం సమైక్యంగా నిలిచి బ్రిటిష్ వారిపై సమరశంఖాన్ని పూరించారు.
- హిందూ- ముస్లిం సమాజాలు ఒకటవుతే వారిపని గల్లంతే.
- అప్పటి వైస్రాయ్ ‘లార్డ్’ కానింగ్ తన పై అధికారులకు వ్రాసిన లేఖ సారాంశం ఇది.

“పిడికెడు మంది ఆంగ్లేయుల సహాయంతో 17కోట్ల మంది ప్రజలను మనం పరిపాలించాలి. అందుకు యోజనాబద్ధంగా వారిని విభజించడమే మార్గం. మన

దేశవిభజన ఆర్థికంగా ఎంతో నష్టాన్ని కలిగిస్తోనే ఉంది

ప్రపంచంలోని వివిధ దేశాల ఆర్థిక వ్యవస్థలను అధ్యయనం చేసే బాధ్యత గల ఓ అంతర్జాతీయ సంస్థ తన నివేదికలో ఇలా పేర్కొంది.

"1950-70ల మధ్యలో భారతదేశాన్ని తమ సరిహద్దుల రక్షణకై విపరీతంగా ధనం వెచ్చించవలసి వచ్చింది. 1962లో 2 బిలియన్ డాలర్ల మిలటరీ ఖర్చు, 2022కి అది 70 బిలియన్‌ల డాలర్లు అయింది. ఈ ధనం గనుక వేరే విధంగా వినియోగింపబడి ఉంటే సామాన్యుడి జీవనస్థాయి ఆ దేశంలో 3 నుండి 4 శాతం పెరిగి ఉండేది. పాకిస్తాన్‌లో అయితే ఇంకా పెరిగి ఉండేది". కేవలం భారత-పాకిస్తాన్ విభజన దీనికి కారణం. బ్రిటిష్ పెట్టిన ఈ చిచ్చు రెండు దేశాలను దహించి వేస్తోంది.

అసలు ఉద్దేశాలను బైటపడనివ్వకుండా, మన అధికార బలంతో వారిని ఆకర్షించాలి" అని పేర్కొన్నాడు. 1857 స్వాతంత్ర్య సంగ్రామం బ్రిటిష్ వారికి పెద్ద గుణపాఠం నేర్పింది. "విభజించి- పాలించు" అస్త్రం ప్రయోగించారు. ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం నుంచి తదుపరి 1947వ సంవత్సరము వరకు ఆంగ్లేయులు పరిపాలనా నీతి ఈ విభజించి పాలించే సూత్రం ప్రాతిపదికగానే నడిచింది. 1947లో దేశం ముక్కలు కావడానికి ప్రధాన కారణాలలో ఆంగ్లేయుల యొక్క ఈ వికృతనీతి ప్రధానమైనది.

- ఆంగ్లేయులు బహదూర్ షాను నిర్బంధించి బర్మా పంపారు. వారి పిల్లల్ని అతడి ముందే ఉరివేసారు. ఈ విధంగా తమను వ్యతిరేకించిన ముస్లింలలో భయోత్పాతం కలిగించారు.
- అప్పటి నుంచి 'హిందూ-ముస్లిం' యుద్ధాన్ని చాకచక్యంగా పోషించారు. ఆవును చంపి, గుళ్లలో వేయడం, పందిని చంపి మసీదుల్లో వేయడం ఇలా ఇరువర్గాల మధ్య తగాదాలు పెంచారు.
- మత సంఘర్షణలు జరగని నెల ఉండేదికాదు. ఉంటే... పై అధికారుల నుంచి 'చివాట్లుపడేవి. 'ఎందుకు మత కలహాలు లేవు' అని.
- ముస్లిం మేధావి వర్గాన్ని తమ చెప్పుచేతులలో పెట్టుకున్నారు. అహ్మద్‌ఖాన్ వంటి ప్రముఖులను బుట్టలో వేసుకున్నారు. 'సర్' బిరుదు విసిరి సొంత

మనిషిని చేసుకొవడమే కాక చతురతతో, 200రూ॥ గౌరవవేతనంతో ఆతన్ని 'కొనుక్కొన్నారు'

- అలీఘర్ విశ్వవిద్యాలయం ముస్లిములకు వరంగా ఇచ్చారు.
- అలీఘర్ విశ్వవిద్యాలయం నుంచి బ్రిటిష్ వారు చెప్పినట్లు నడుచుకొనే మహమ్మద్ అలీ, షౌకత్ ఆలీ వంటి వేర్పాటువాద సైన్యం తయారయింది.
- బ్రిటిష్ వారికి పరమ విధేయుడైన 'మహ్మద్ ఆలీ'ని కాంగ్రెస్‌లోకి పంపారు. కాంగ్రెస్‌లో 'హిందూ–ముస్లిం' భేదాలు కల్పించే బాధ్యత అతనికి అప్పగించిన పని.
- బ్రిటిష్‌కి వ్యతిరేకంగా హిందువులతో కలవటం పొరపాటు అనిపించారు.
- బ్రిటిష్ నాయకత్వం చెప్పినట్లే చేసే 'సయ్యద్ అహ్మద్‌ఖాన్ ఏకంగా Loyal muhammadans of India అనే సంస్థను పెట్టారు (పెట్టించారు.)
- బ్రిటిష్ వారి కనుసన్నల్లో 1885లో కాంగ్రెస్, 1888లో 'United Indian Patriotic Association' అనే జేబు సంస్థలు తయారయ్యాయి.
- కాంగ్రెస్‌లో ఉన్న జిన్నాను – 'ముస్లింలీగ్' నేతగా చేయటంలో బ్రిటిష్ విజయులయ్యారు. హైందవేతరులు కాంగ్రెస్‌లో చేరకుండా జిన్నా అడ్డుగోడలా నిలిచాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్‌ను వారి 'ఏజెంటు'గా కాంగ్రెస్‌లోనే ఉంచుకొన్నారు. 'దేశభక్త' వేషంలో కాంగ్రెస్‌ను చెప్పుచేతుల్లో ఉంచుకోవటం అతనికి అప్పగించిన పని. (ఇతనే 'స్వాతంత్ర్యం' వచ్చాక తొలి విద్యాశాఖ మంత్రిగా మనకు చరిత్ర పాఠాలు 'నేర్పించాడు'.) 'సారేజహాఁసే అచ్ఛా – హిందుస్థాన్ హమారా' అన్న ఇక్బాల్ మతం మారిన కాశ్మీరీ హిందువే. ఆ తర్వాత పాకిస్థాన్ పాట పాడేలా మారిపోయాడు.
- ఇంత 'ముందస్తు' ప్రయత్నం, కుతంత్రం తెరవెనుక నుంచి నడిపించిన బ్రిటిష్ పాలకులు – 'విభజించి–రా' అని మౌంట్ బాటన్‌ని పంపారు. వచ్చేముందు ఆతనికి అందరి మనస్తత్వాలపై అవగాహన కలిగించే శిక్షణ ఇచ్చి ఉంటారు. సామ, దాన, భేద, దండోపాయాలతో ఎవరిని ఎలా లొంగదీసుకొని, తన 'మిషన్'ను పూర్తి చేసుకోవాలో తెలిసిన చతురుడు మౌంట్ బాటన్.

✿ ✿ ✿

బ్రిటిష్ విసిరిన వల - ముస్లిం సంతుష్టీకరణ

స్వాతంత్ర్య పోరాటం నడిపిస్తున్న కాంగ్రెస్ నాయకులు ముస్లిం 'సంతుష్టీకరణ' మొదలుపెట్టారు. బ్రిటీష్‌వారు విసిరిన వలలో పడ్డారు. దేశ ప్రజలను పడేశారు.

1923 సంవత్సరంలో కాకినాడలో కాంగ్రెస్ సభ జరిగింది. దానిలో వందేమాతరం పాడడానికి (పూర్తి గీతం) ప్రఖ్యాత సంగీత విద్వాంసులు శ్రీ విష్ణు దిగంబర్ పులాస్కర్ విచ్చేశారు. కానీ, కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్న మౌలాన మహ్మద్ ఆలీ దీనికి అభ్యంతర పెట్టాడు. గాయకుడు వందేమాతర గీతాలాపన మానలేదు. ఆలీ వేదిక దిగి, గీతం వినపడనంత దూరం వెళ్లిపోయాడని చరిత్ర చెప్తోంది.

అది మొదలు... ముస్లిం సంతుష్టీకరణ మరో మలుపు తిరిగింది. వందేమాతర మంత్రం- అందరు స్వాతంత్ర్య యోధుల నోట ఉన్న మహామంత్రాన్ని- వదులుకోవడానికి కాంగ్రెస్ నాయకులు సిద్ధపడ్డారు.

1922లోనే వందేమాతర గీతాన్ని పక్కనపెట్టి మహ్మద్ ఇక్బాల్ వ్రాసిన "సారే జహాసె అచ్ఛా" గీతాన్ని స్వీకరించాలనే ప్రతిపాదనలు ఊపందుకొన్నాయి.

మధ్యేమార్గంలో, వందేమాతర గీతాన్ని ఖండితం చేశారు - "కోటి కోటి కంఠ...." నుంచి ఉన్న అర్థవంతమైన గీతాన్ని ఖండించి, మొదటి రెండు చరణాలనే పలకడం నేర్చుకొన్నాడు భారతీయ హిందువు.

ఈ విధంగా 1937లో వందేమాతరం, 1947లో భారతఖండం ఖండితమైనాయి

జాతీయజెండాకు కూడా సంతుష్టీకరణ రంగులొచ్చాయి.

1931 సంవత్సరంలో ఏడుగురు- సర్దార్‌పటేల్, మౌలానాఅజాద్, డా॥ హార్డికర్, నెహ్రూ, తారాసింగ్, డా॥పట్టాభిసీతారామయ్య, కారెకర్ - సభ్యులతో ఏర్పాటు చేసిన జెండా కమిటీ "కాషాయ, జెండాను" జాతీయపతాకగా ఉండాలని తీర్మానించారు. ఇందులో సభ్యుడు కాని గాంధీజీ దీన్ని 'వీటో' చేసి, ఇప్పుడున్న మూడురంగుల జండాని గీయించి, అందులో నీలి రంగులో చరఖా (రాట్నం) పెట్టారు. 1947లో చరఖా స్థానంలో అశోకచక్రం తెచ్చారు.

ముస్లింల కోసం కలిపిన ఆకుపచ్చ రంగుకి, క్రైస్తవులకు తెలుపు, హిందువులకు కాషాయం బౌద్ధ మతానికి చెందిన నీలి చక్రం అని తెలియకుండా వేరే వేరే భాష్యాలు కల్పించారు.

శివభవానీ ప్రార్థనను తీసేసి 'రఘుపతి రాఘవ రాజారాం'ను, 'ఈశ్వర అల్లా తేరే నామ్'ని కలిపి ముస్లింలను సంతుష్టి చేసే విఫల ప్రయత్నం చేసింది కాంగ్రెస్.

గోహత్యను యథేచ్ఛగా జరుపుకునేలా నెహ్రూ 1938లో జిన్నాకి వరం ఇచ్చారు. సంతుష్టీకరణకు పరాకాష్ఠ ఇది.

దీని పరిణామమే జిన్నా ప్రతిపాదించిన ప్రత్యక్ష చర్య (Direct Action) 1946 ఆగస్టు 16వ తేదీ నాడు జిన్నా హిందువులపై జిహాద్ ప్రకటించాడు.

దీనికి బ్రిటిష్ వారి అండదండలు లభించాయి. ఆ రోజు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. బెంగాల్, సింధు ప్రాంతాలలో పనిచేస్తున్న 70 శాతం పోలీసులు ముస్లిం మతానికి చెందినవారు కావడంవల్ల మారణ హోమం ఆపేవారు లేరు. పది వేలమంది హిందూ స్త్రీ-పురుషులు చంపబడ్డారు. అతి క్రూరంగా నరకబడ్డారు. (ఇదే పద్ధతిని హైదరాబాద్‌కు చెందిన ఓ ముస్లింనాయకుడు అనుసరిస్తానన్నాడు.)

1946 అక్టోబర్ రెండవవారంలో జరిగిన దారుణాలను గురించి మిస్ మూరియల్ లెస్టర్ ఈ విధంగా వర్ణించారు. **"హిందూ పురుషులను దారుణంగా చంపారు. చంపినవాడే వారి వారి భార్యలను మతం మార్చి అక్కడికక్కడే వివాహమాడిన సంఘటనలు ఊహకి అందవు. ముల్లాలు, మౌల్వీలు దగ్గర ఉండి ఈ మత మార్పిడికి, పెళ్ళికి ఏర్పాట్లను జరిపించడం ఇంకా దారుణం."**

ఆచార్య కృపలానీ ఈ జరిగిన దారుణాలపట్ల చలించిపోయాడు. ఈ మారణహోమాన్ని అక్కడి ఆంగ్లేయ గవర్నర్‌కి ఫిర్యాదు చేస్తే, ఆ అధికారులు అన్న మాటలు ఇంకా దారుణం. "ముస్లిం స్త్రీల కన్న హిందూ స్త్రీలు చాలా అందగత్తెలు కావడం వల్ల వారు అలా ప్రవర్తించడం సహజం." అది బ్రిటిష్ వారికి భారతీయులపై ఉన్న ఆదరణ. ఈ సత్యాలను కప్పిపెట్టినందువల్లనే భారతీయులు బ్రిటిష్‌వారిపై ఆదరణ చూపడం, వారే దేశాన్ని ఏకం చేశారనే అసత్యాన్ని నమ్మడం జరిగింది, జరుగుతోంది. "రక్తం చిందించకుండా అహింసా పద్ధతుల్లో స్వరాజ్యం సంపాదించా"మనే పచ్చి అబద్ధాన్ని మన రక్తంలో నింపారు. వేలాది మందిని ఉరికంబాలకు, తుపాకులకు బలి చేశారు. బెంగాలులో మొదలైన ప్రత్యక్ష చర్య అనబడే హిందూ సంహారం కాశ్మీరు లోయకు పాకింది. భారతదేశాన్ని ముక్కలు చెక్కలు చేయాలనే కుతంత్రం పన్నిన చర్చిల్ నిజస్వరూపం 1982లో దొరికిన కొన్ని

లేఖల ద్వారా బహిర్గతమైంది.

చర్చిల్, జిన్నా రహస్య పేర్లతో రాసుకున్నట్లుగా ఇంగ్లాండ్ రాజు, రాణులు పాకిస్తాన్‌కి అనుకూలంగా ఉన్నట్లుగా ఈ లేఖలు తెలిపాయి.

గద్దె ఎక్కే హడావుడి

1948 జూన్‌లో ఇవ్వవలసిన స్వాతంత్ర్యం మన నాయకుల ఆత్రుత కారణంగా పది నెలలు ముందుకు నెట్టబడి, అయోమయ స్థితి దాపురించింది. ఏ ప్రాంతం ఏ దేశంలో ఉండనుందో తెలియక విశాల భారతం అల్లకల్లోలమయింది.

75 శాతం హిందువులు ఉన్న లాహోర్ భారతదేశంలో భాగంగా ఉంటుందని భావించిన హిందువులు బలవంతంగా తరిమివేయబడ్డారు, చంపబడ్డారు. నాలుగు వేల కోట్ల ఆస్తులు వదులుకుని, అరచేత ప్రాణాలతో బయటపడ్డారు. అలాగే చిట్టగాంగ్ పర్వత ప్రాంతం కూడా ఊహించని రీతిలో తూర్పు పాకిస్తాన్ అయింది.

ఏ విధమైన రక్తపాతం లేకుండా స్వాతంత్ర్యం ఇస్తామని బీరాలు పలికాడు మౌంట్‌బాటెన్. కానీ జరిగింది వేరొకటి.

మొసలి కన్నీరు- ముదుసలుల కన్నీరు

"నేను సైనికుణ్ణే కాని ఇటువంటి మారణహోమం ఎప్పుడూ చూడలేదు. ఢిల్లీ నగరం శరణార్థులుగా వచ్చిన వారితో నిండిపోయింది. దారిలో వారు దోచుకోబడ్డారు, అత్యాచారాలకు లోనయ్యారు" అంటూ మౌంట్‌బాటెన్ లాంటి క్రూరుడే అన్నాడంటే ఎంతటి విషాదకర సంఘటనలు జరిగాయో ఊహించవచ్చు. 1949లో న్యూయార్క్‌లో మాట్లాడుతూ నెహ్రూ ఇలా అంటారు- "ఇంతటి జననష్టం, ఆస్తినష్టం జరుగుతుందని తెలిసి ఉంటే దేశవిభజనకు ఒప్పుకునే వారం కాదు."

అదే నెహ్రూ 1960లో డాక్టర్ మోస్లీతో మాట్లాడుతూ ఇలా అంటాడు- "నిజానికి స్వాతంత్ర్య పోరాటంతో మేము అలసిపోయాం. పెద్దవాళ్లం అయిపోతున్నాం. మళ్లీ పోరాటం, మళ్లీ జైలుకు వెళ్లడం మా వల్లకాక విభజనకు అంగీకరించాం. మా ముందు మరో గత్యంతరం లేదు." (The 'British Raj' by Leonard Mosley).

అధికారకాంక్ష అనే మాయ కమ్మింది, తల్లి ముక్కలయింది, తనయుల కష్టాలు చూసి కన్నీరు పెట్టింది. గొర్రె కసాయిని నమ్మిన చందాన దేశం మౌంట్‌బాటన్‌ను నమ్మి మోసపోయింది.

భారతవర్షంలో భాగాలైన వివిధ ప్రాంతాలని బ్రిటిష్‌వారు ఎప్పుడు, ఎంత విడదీశారో తెలియజేసే పట్టిక			
క్ర.సం.	విడిపోయిన ప్రాంతం (ప్రస్తుత నామం)	విడదీయబడిన సంవత్సరం	వైశాల్యం (చ.కి.మీ.లలో)
1	గాంధార దేశం (ఆఫ్ఘనిస్తాన్)	1739	6,52,100
2	లంక (శ్రీలంక)	1935	65,600
3	బ్రహ్మదేశం (బర్మా-మయన్మార్)	1937	6,76,600
4	పంజాబ్, సింధు, వంగ (పాకిస్తాన్-బంగ్లాదేశ్)	1947	8,80,300+ 1,42,600
5	నేపాళం (నేపాల్)	1947	1,47,200
6	భూటాన్	1947	46,700
7	టిబెట్ (త్రివిష్టపం)	1960	12,21,000
8	పాక్ ఆక్రమిత కశ్మీర్	1947	78,000
9	చైనా ఆక్రమిత లదాఖ్	1962	37,600

మొత్తం 39,47,700 చ.కి.మీ.ల వైశాల్యం పోగొట్టుకున్నాం.

(ఇపుడు మిగిలిన ఉన్న భారతదేశం వైశాల్యం 37,77,650 చ.కి.మీ.లు.)

Source : The Tragic Story of Partition of India by Sri H.V. Seshadri

కానీ ఏది సత్యం?

భారతదేశం అనాదిగా ఒక్కటే దేశం.

భారతదేశ విస్తీర్ణాన్ని తెలుపుతూ మన ఋషులిలా చెప్పారు.

"పృథివ్యాస్సముద్రపర్యంతాయ ఏకరాట్"

సముద్రం వరకు వ్యాపించిన ఈ భూమి అంతా ఒకే రాష్ట్రం.

ఉత్తరం యత్ సముద్రస్య హిమాద్రేశ్చైవ దక్షిణమ్ ।

వర్షం తద్ భారతం నామ భారతీ యత్ర సంతతిః ॥

సముద్రానికి ఉత్తరాన, హిమాలయ పర్వతాలకు దక్షిణాన వ్యాపించిన భూమి భారతవర్షం (భారతభూమి). దాని సంతానం భారతీయులు అని చెప్పారు.

మన జాతీయకవి, కవికుల గురువులైన కాళిదాసు తాను రచించిన 'కుమార సంభవం'లో హిమాలయాలను ఇలా వర్ణించారు–

అస్త్యుత్తరస్యాం దిశి దేవతాత్మా – హిమాలయో నామ నగాధిరాజః ।

పూర్వాపరౌ తోయనిధీ విగాహ్య– స్థితపృథివ్యా ఇవ మానదండః ॥

రాజనీతి కోవిదుడైన చాణక్యుడు భారతదేశ విస్తీర్ణాన్ని వర్ణిస్తూ ఇలా అంటాడు–

హిమవత్సముద్రాంతరముదీచీనాం యోజన సహస్ర పరిమాణమ్ – సముద్రానికి ఉత్తరంగా హిమాలయ పర్వతాల వరకు వేయి యోజనాల పొడవు వ్యాపించిన భూమి.

ఏకఛత్రాధిపతి

మన దేశం సాంస్కృతికంగా ఒక్కటే. సహజమైన ఎల్లలుగల భూమి. చిన్న చిన్న సామంత రాజులు, చిన్న రాజ్యాలుగా ఉన్నప్పటికీ మనదేశంలో ప్రముఖ చక్రవర్తులలో దేశాన్ని ఒకే ఛత్రం క్రిందకి తీసుకొని రావాలనే తపన, తహతహ కూడా ఎల్లప్పుడూ ఉండేదని మర్చిపోకూడదు. రాజసూయ, అశ్వమేథ యాగాల లక్ష్యం భారతదేశాన్నంతటినీ ఏకఛత్రాధిపత్యం క్రిందికి తీసుకొని రావడమే. సర్వోచ్ఛమైన ఒకే కేంద్రీయ అధికారి(చక్రవర్తి) ముందు చిన్న రాజ్యాలన్నీ విధేయంగా ఉండాలనేది ఈ యాగ లక్ష్యం. చిన్నరాజులు అక్రమం, అధర్మం చేయకుండా ఓ రక్షణ – ఈ చక్రవర్తి!

జగద్గురు శంకరాచార్య (క్రీ.పూ. 509–477) దేశంలో నెలకొల్పిన నాలుగు పీఠాలు (శృంగేరి, పురీ, ద్వారక, బదరి) మన దేశ భౌగోళికతను తెలియజేస్తున్నాయి.

వేల సంవత్సరాలుగా మనది ఒకటేదేశం

దక్షిణాదిన కాలడిలో పుట్టిన శంకరాచార్య కశ్మీరంలో దేశం నలుమూలల నుంచి వచ్చిన పండితులతో పోటీపడి, సర్వజ్ఞ పీఠాన్ని అధిష్ఠించిన చరిత్రను మనం మర్చిపోకూడదు.

✿ ✿ ✿

విశాల భారతంలో 108 శక్తి పీఠాలున్నాయి (ప్రధానమైనవి 18). ఇవి ఉన్న స్థలాలని గమనిస్తే నిజమైన భారతభూమి ఏమిటో తెలుస్తుంది. (ఉదాహరణకు హింగుళ – పాకిస్తాన్‌లో, శాంకరీదేవి–శ్రీలంక).

భారతీయులు అనూచానంగా స్నాన సమయంలో పఠించే – **'గంగేచ యమునేచైవ....'** శ్లోకం భారతదేశం అనాదిగా ఒకటే అని చెప్తుంది. సంపూర్ణయాత్రగా ప్రసిద్ధి చెందిన 'కాశీ– రామేశ్వర యాత్ర' దేశ సమైక్యతను చాటుతుంది.

భారతీయులు పవిత్రంగా భావించే నగరాలు – అయోధ్యా, మథురా, మాయా, కాశీ, కాంచీ, అవంతికా, వైశాలీ, ద్వారికాశ్చైవ పురీ తక్షశిలా గయా॥ వీటి దర్శనమే పరమ పవిత్రంగా భావించేదే మోక్షపురీయాత్ర.

ఇదంతా ఒకే దేశమనే భావనను తెలియజేస్తుంది.

హిందూ పూజా కార్యక్రమాలు జరిగేటపుడు చెప్పే సంకల్పం – మన దేశం ఒక్కటేనని చెప్తుంది. "జంబూద్వీపే, భరతవర్షే, భరతఖండే" అని చెప్పుకొంటాం. (ఇదే ఆచారం రాజకీయ భారత్‌లోనే కాదు–పాకిస్తాన్, బంగ్లా, నేపాల్ వంటి ప్రాంతాలలో కూడా ఇదే సంకల్పం చెప్పుకొంటారు). భారత్‌లో ఎక్కడ ఉన్నవారైనా కాశీకి వెళ్లాలనుకొంటారు. గంగను పవిత్రంగా భావిస్తారు. ఓ ప్రాంతానికి, మరో ప్రాంతానికి విడదీయరాని, విడదీయలేని అనుబంధం ఉంది.

'వందే మాతరమ్' అంటేనే ఈ భరత భూమి అంతటినీ తల్లిగా భావించడం. ఈ మంత్రాన్ని ఆసేతుహిమాచలం ప్రజలు జపించారు. "భారత్ మాతాకీ జై" అనే నినాదం బ్రిటిష్‌వారు నేర్పింది కాదు కదా! కలకత్తాలో పుట్టిన ఈ మంత్రం కేరళలోనూ జపించబడినది కదా! ఇంతకన్నా దేశం ఒక్కటి అనడానికి ఋజువు కావాలా?

గతాన్ని మరచిన వారికి భవిష్యత్తు ఉండదు. గత చరిత్రను విస్తరించినవారు దానిని పునరావృత్తికి బాధ్యులవుతారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు జరిగిన The Tragic story of Parition of Indiaని మరువకూడదని ప్రధాని శ్రీ మోదీ పిలుపునిచ్చింది అందుకే.

V

Vedas are the Blabberings of the Uneducated Folk

చదువురాని పశువుల కాపరులు చెప్పుకునే
లల్లాయి పదాలు వేదాలు!

EFFECTS:

- The Westerners attacked the Vedas in a few significant ways:
  - Physical attacks on Vedas and Vedic scholars prevalent since Islamic invasions continued during the British rule.
  - Vedic schools were closed; the British stopped the funds.
  - Intellectual misinterpretation and distortions of the Vedas by Europeans was with an ulterior motive.
  - British fixed the timeframe of the Vedas within the Bible chronology.
  - They wrote commentaries on the Vedas putting on the western lens.
  - Neglect of the Vedas due to lure of modern lifestyle, Indians didn't learn them by being servile clerks of British.
- Research and understanding of the Vedas with a modern outlook in a contemporary context never took place.
- Max Mueller and others who translated the Vedas had distorted and misinterpreted its meaning by writing commentaries with an ulterior motive, which adversely influenced Indian intellect.
- Moral, spiritual and material guidance from Vedic literature stopped reaching common people in the country.

FACTS:

- Veda means knowledge. The fantastic realization is that the Rishis associated with the Vedas were of superior caliber and have propounded on human life, self-knowledge and cosmos.
- There is great curiosity and interest in Vedic knowledge, its theories, and propositions in India and world over.
- The Vedas are not mere sounds of chanting, but divine vibrations that purify and connect us to the Divine.
- From the Vedas, many sciences and knowledge systems evolved- geometry, astronomy, astrology, mathematics, physical sciences, logic, language, medicine, war-craft, music, ethics, and knowledge of Self and many more.
- The Vedas revealed through Ritambara Pragnya (Ultimate knowledge revealed beyond sense perceptions) teach the truth of the Oneness of creation and creator.
- Vedas are a source of knowledge and inspiration. Today, many people are interested in exploring the many unknown insights that the Vedas contain on Science, Technology and Universal ethics.

Vedas are the blabberings of
un-educated folk

చదువురాని పశువుల కాపరులు చెప్పకునే లల్లాయి పదాలు వేదాలు!

భారతీయులు ఋషులు విశ్వానికి అందించిన విజ్ఞాన సర్వస్వం వేదవాఙ్మయం!

"వేద మంత్రాలు మానవ బుద్ధితో ఆలోచించి రచింపబడినవి కావు. వేదాలు అపౌరుషేయాలు. అంటే ఇవి ఎవ్వరూ రచించినవి కావు. విశ్వంలో నిక్షిప్తమైన ఈ వాక్కులు ఋషులకు వినపడ్డాయి. అలా విన్న సత్యము ఋషులు హృదయం నుండి బయటపడ్డాయి. ఋషులు వేద రచయితలు కారు. మంత్రదష్టలు."

శ్రీ అరవింద యోగి (Essays on Gita 12)

"వేదాలలో ప్రకృతి ఆరాధనకు సంబంధించిన మంత్రాలు, అర్థంపర్థంలేని కర్మకాండ (rituals) తప్ప మరేమీ లేదు" అని 19వ శతాబ్దంలో క్రైస్తవ పాలకులు ప్రచారం గావించారు. పాశ్చాత్య పాలకులు ఎక్కించిన ఈ విష(య)ం భారతీయులైన కొందరు కుహనా మేధావులకు, వామపక్ష నాస్తికుల మెదళ్లకు ఎక్కింది. అందుకే వీరు వేదవిద్యను అవహేళన చేశారు, చేస్తున్నారు.

తోడు దొంగలు– మెకాలే అనే ఇంగ్లండ్ దేశ 'మేధావి', జర్మన్ దేశానికి చెందిన మాక్స్‌ముల్లర్‌ని కలిశారు. ఆయనకు ఋగ్వేదాన్ని ఇంగ్లీషులోకి అనువదించే పనిని అప్పగించాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ ఇందుకు లక్ష రూపాయలు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని చెప్పాడు. అయితే, ఆంగ్ల అనువాదం చదివిన హిందువులకు వైదిక ధర్మం మీదున్న శ్రద్ధ, నిష్ఠ నశించాలనే తన మనసులోని కుట్ర బయటపెట్టాడు.

మాక్స్‌ముల్లర్ తన భార్యకు వ్రాసిన లేఖ (సుప్రసిద్ధం)లో తన బుద్ధిని బయటపెట్టాడు- "నేను చేస్తున్న ఈ వేదాల అనువాదంవల్ల, ప్రవేశపెట్టిన సంస్కరణల మాధ్యమంగా భారతీయ వైభవ వికాసానికి పెద్దదెబ్బ తగులుతుంది".

వేయి సంవత్సరాల బానిసత్వ ఫలితంగా ఏం జరిగింది?

- పాశ్చాత్య ప్రపంచమే కాదు - ఇంగ్లీష్ చదువులు చదివిన భారతీయులు కూడా వేదవాఙ్మయంపై ధిక్కారధోరణిని అలవరచుకున్నారు.
- బ్రిటిష్ వారికి ఊడిగం చేయడమే గౌరవంగా భావించే మనస్తత్వం కలిగి ఉన్న వారివల్ల భారతీయుల మేధస్సు పాలకులకు బాగా పనికి వచ్చింది.
- వేదవాఙ్మయంలోని శాస్త్రీయ విషయాలపై పరిశోధనలు ఆగిపోవడంవల్ల జర్మనీ వంటి ఇతర దేశస్థులు వాటిని ఉపయోగించుకుని లబ్ధి పొందుతున్నారు.
- వేదాలలో ఉన్న శాస్త్రీయ విషయాలపై పరిశోధనలు జరుగుతున్న కొద్దీ నూతన విజ్ఞానానికి బలం చేకూరుతోంది.
- వేదాలు పనికి రానివని, వాటి అధ్యయనం వృథా అని ప్రచారం చేయడం వలన వేదాలపట్ల సమాజంలో ఆసక్తి సన్నగిల్లింది.
- వేదాధ్యయనశీలుర కుటుంబాలలో పుట్టినవారు సహితం తమ పిల్లలకు వేదవిద్యను నేర్పించడానికి వెనుకంజ వేశారు, వేస్తున్నారు.
- వనరులు లేక, విద్యార్థులు రాక ఎన్నో వేదపాఠశాలలు మూతపడ్డాయి.
- పతంజలి తన మహాభాష్యంలో ఋగ్వేదంలో 21, యజుర్వేదంలో 101, సామవేదంలో 1000, అథర్వ వేదంలో 9-అలా 1131 శాఖలు ఉన్నాయని వ్రాశాడు. కానీ ప్రస్తుతం అందుబాటులో ఉన్న శాఖలు 12 మాత్రమే ఎందరో వేదపండితులను చంపేశారు. 1195వ సంవత్సరంలో బఖ్తియార్ ఖిల్జీ నలంద విశ్వవిద్యాలయంపై దండెత్తి మూడు గ్రంథాలయాల్ని దగ్ధం చేశాడు. ఎన్నో లక్షల తాళపత్ర గ్రంథాలు దగ్ధమయ్యాయి. మ్లేచ్ఛుల రాకకి పూర్వం- విశ్వగురువు స్థానంలో ఉన్న భారత దేశం-బ్రిటిష్‌వాళ్ళు చేసిన కుతంత్రాలకు బలి అయ్యింది.

వేదాలు ఎప్పటివి?

వేదాలు అపౌరుషేయాలు-ఎవరి చేతనో వ్రాయబడినవి కావు. ఆధునికులు సిద్ధాంతీకరించినట్లు వేద కాలాన్ని నిర్ణయించలేం. విలియమ్ జోన్స్, జాకోబి,

అవినాశచంద్రదాస్, లక్ష్మీధరఖల్లా మొదలగు పరిశోధకులు 'వేదకాలాన్ని' క్రీ.పూ. 1500 సంవత్సరం నుండి ప్రారంభించి లక్షలకొద్ది సంవత్సరాల వెనుకకు తీసుకుపోయారు.

మనం ఇతర సాధనాల చేత తెలుసుకోలేని విషయాల్ని వేదం అందిస్తుంది.

పుణ్యం, పాపం, ధర్మం, అధర్మం, స్వర్గం, నరకం, కర్మానుభవ రహస్యం, పరమేశ్వర స్వరూపం మొదలగు విషయాలు మన బాహ్యేంద్రియాలకు తెలియవు. వాటిని తెలియజెప్పేది కాబట్టి అది వేదం అయింది.

ప్రత్యక్షేణాఽనుమిత్యా వా యస్తూపాయో న బుధ్యతే
ఏతం విందంతి వేదేన తస్మాద్వేదస్య వేదతా

వేదమాత మనకు అనేక ఉపాయాలను తెలుపుతుంది. సంతానప్రాప్తి, సమాజంలో ఐకమత్యం, దేశక్షేమం, సర్వప్రాణి సౌఖ్యం, దాంపత్యానుకూలత మొదలగు ఎన్నో ఉపాయాలు వేదం ద్వారా లభిస్తాయి. విశ్వంలో ఏ దేశానికీలేని గొప్పతనం మనదేశానికి ఉన్నందుకు గర్వించుదాం!

శ్రుతిమాత

తల్లి సర్వవిధాల బిడ్డలను ఎలాగ కాపాడుతుందో, తండ్రిని పరిచయంచేసి ఆయన అనుగ్రహానికి ఎలా పాత్రుల్ని చేస్తుందో అలాగే వేదమాత మనందరికి తండ్రి అయిన ఆ పరమేశ్వరుని చూపిస్తుంది.

The secret of the Vedas అనే శీర్షికక్రింద అరవిందులవారు వేదమంత్రాలలో ఉన్న ఆధునిక రహస్యాలను, తాత్త్విక రహస్యాలను వివరించారు. అనంతమైన వేదవాఙ్మయంలో ఉన్న విషయాలను తెలుసుకోవాలంటే ఎన్ని జన్మలు ఎత్తినా సరిపోదంటారు ఆయన. వేదాలు ప్రపంచంలోని అతిపురాతనమైన సాహిత్యంగా చెప్పబడుతున్నాయి. అటువంటి సాహిత్యం మానసిక పరిపక్వత, అసామాన్య విద్వత్తు నుండి మాత్రమే వెలువడగలదు. అంత పురాతన కాలంలో ఇంత వికసిత నాగరికత ఉన్న భారతదేశం–విశ్వగురువు.

విచిత్రమేమంటే, భారతీయ వేదపండితుల సహవాసం చేసిన జిజ్ఞాసులైన కొందరు పాశ్చాత్య పండితులు నాడూ, నేడూ వేదంలో ఆత్మవిద్యతోపాటు ఎంతో శాస్త్రవిజ్ఞానం ఉందని గ్రహించారు. వర్తమానంలో డా॥ డేవిడ్ ఫ్రాలే, డా॥ ఫిలిప్ గోల్డ్‌బర్గ్, డా॥ ఫ్రాన్స్వా గౌతియా వంటి భారతీయ విజ్ఞాన పిపాసులు ఇందుకు ఉదాహరణలు.

భారతీయ జ్యోతిష్య శాస్త్రం

"భారతీయ జ్యోతిష్యశాస్త్రాన్ని బట్టి మానవ జీవిత చరిత్రాంశాలు ఎంత చక్కగా తెలుసుకోవచ్చునో ఎందరికో స్వీయానుభవాన్ని బట్టి తెలిసే ఉంటుంది. అయినప్పటికీ జ్యోతిష్యంలో నమ్మకం లేదనే వారెందరో ఉంటారు. అది శాస్త్రమా? అశాస్త్రీయమా? అని సర్వదా చర్చ నడుస్తూ ఉంటుంది. వారికి జ్యోతిష్యాన్ని తప్పుగా చెప్పినవాడు దొరికి ఉండవచ్చు. శాస్త్రజ్ఞుని తప్పిదమేమో గాని జ్యోతిష్యం శాస్త్రమే" అని అంటూ **ఆచార్య జటావల్లభుల పురుషోత్తం గారు తన స్వీయానుభవాన్ని భారతీయ విజ్ఞానం** అనే పుస్తకంలో వివరించారు.

"ఒక వేసవిలో నేను విజయవాడలో మా ఇంటికి ఈశాన్యభాగంలో బావి త్రవ్విస్తూ ఆ పని పూర్తి కాకుండానే 200 మైళ్ల దూరంలో ఉన్న మరో ఊరికి వెళ్లవలసి వచ్చెను. ఆ ఊరిలో ఒక గుప్త విద్యా నిపుణుడు నన్ను చూసి 'మీరు నుయ్యి తవ్వించుచు అది పూర్తి కాకుండానే ఈ ఊరికి వచ్చారు' అని చెప్పారు. నేను ఆశ్చర్య చకితుడయ్యాను.

ఏ శాస్త్రంవల్ల ఆయన ఇది చెప్పగలిగారు?

అది ఆధునిక సైన్సు ద్వారా అయితే కానేకాదు." (ఇలాంటి అనుభవాలు పాఠకులకు కూడా ఉండే ఉంటాయి!)

గత శతాబ్దంలో కూడా ఎందరో శాస్త్రజ్ఞులు సంస్కృత భాషాధ్యయనం, పతంజలి యోగదర్శనాభ్యాసం, దార్శనికుల ప్రవచన ప్రభావం, వేదపండితులైన వారివద్ద శిష్యరికం కారణంగా వేదమాతకు భక్తులయ్యారు. భారతీయ వేదాంతాన్ని రుచి చూసి ఉప్పొంగిపోయారు.

ప్రఖ్యాత జర్మన్ శాస్త్రవేత్త వెర్నర్ హైసన్‌బర్గ్ (నోబెల్ బహుమతి గ్రహీత) ఇలా అంటారు– "భారతీయ వేదాంతంపై కొంతమందితో చేసిన చర్చల ఫలితంగా అప్పటి వరకూ తికమకపెట్టిన క్వాంటం ఫిజిక్స్ సూత్రాలు నాకు అర్థవంతంగా కనిపించాయి."

2500 సంవత్సరాలకు పూర్వం గ్రీకు శాస్త్రజ్ఞుడు పైథాగరస్ ఎంతో దూరం ప్రయాణించి భారతదేశానికి వచ్చారంటే ఇక్కడున్న వేద విజ్ఞాన సంపదను ఊహించుకోవచ్చు. *(Source: http://en.wikiquote.org/wiki/Warner-Heisenberg.)*

వేదగణితం

'సున్న' ఆవిష్కరణ, దశాంశ వ్యవస్థ, పెద్ద పెద్ద అంకెలతో పరిచయం, బీజరేఖా గణితాలు (బ్రహ్మగుప్తుని కృషి), కలన గణితం, త్రికోణమితి, వినోద గణితం... ఇలా ఎన్నో భారతీయులకు 3000 సంవత్సరాలకు పూర్వమే తెలుసు. (మనం మరచిపోతున్న 'వేదగణితం' కొన్నేళ్లకు విదేశస్థులు తమ ఆవిష్కరణగా చెప్పే ప్రమాదం లేకపోలేదు).

ప్రముఖ అమెరికా రచయిత శ్రీరాల్ఫ్‌వాల్డో ఎమర్సన్ ఇలా అంటారు - "వేదాలు నన్ను విడవక వెంటాడుతున్నాయి. వాటివల్ల నేను నాలోని ప్రశ్నలకు శాశ్వత సమాధానం కనుక్కొన్నాను. ఎడతెగని శాంతిని, అంతులేని బలాన్ని పొందాను." *(Source: letter by Thomas cartile.)*

హెన్రీ డేవిడ్ థోరో (1817-1862) అనే ప్రఖ్యాత అమెరికన్ రచయిత భారతీయ వాఙ్మయాన్ని అధ్యయనం చేసిన వేదాంతి. 'ది జర్నల్ ఆఫ్ హెన్రీ డి. థోరో' అనే పత్రికలో వీరు వ్రాసిన ఓ వ్యాసంలో వేదమాతను వేనోళ్ల ప్రశంసించారు. "లోకానికి భారతీయులు అందించిన వేదవాక్కులకు విలువ కట్టగలమా? అవి మన అమెరికాలోని మసాచుసెట్స్ రాష్ట్రపు విలువకు పదిరెట్లు అధికం" అంటారాయన.

విజ్ఞాన గని :

వేదమంటే విజ్ఞానం. 'వేదే వేదే పఞ్చ కల్పా భవన్తి' అంటే ప్రతి వేద వాక్యానికీ అయిదు రకాల అర్థం ఉంటుంది. వేదాన్ని అర్థం చేసుకోవటం కోసం వేదాంగాలు క్షుణ్ణంగా తెలిసి ఉండాలి. నర్మగర్భంగా ఈ అర్థాలుంటాయి. వేదం అంటే ఏమిటో తెలియనివారు వీటిని విమర్శించటం చోద్యం! మనం గర్వించదగిన- నేటి సైన్సుకి ఇంకా గోచరించని విషయాలు వేదాల్లో ఉన్నాయి. 1912లో మాత్రమే మనకు తెలిసిన న్యూక్లియస్, ప్రోటాన్, ఆటమ్, క్వార్క్ వంటి 45 విషయాల ప్రస్తావన మన వేదంలో వర్ణించబడింది.

1670లో న్యూటన్, 1920లో ఐన్‌స్టీన్, ఆ తర్వాత స్టీఫెన్ హాకింగ్ (1942-2018) ప్రతిపాదించిన విశ్వశక్తి, ప్రాణశక్తి సిద్ధాంతాలు 9000 సంవత్సరాల క్రితం నాటి వేద ప్రవచనాల్లో ఉన్నాయి. ఆధునిక శాస్త్రజ్ఞులు, వేద పండితుల సమన్వయంతో



పాశ్చాత్య పండితులు వేదాలను, భారతచరిత్రను ఎంతగా వక్రీకరించారో నేను గ్రహించాను. వారి మిషనరీ మరియు వలసవాదపు పక్షపాతాల కారణంగా ఆధ్యాత్మిక పత్రికలలోని అంతరార్థం (ఇన్‌సైడ్) లోపించడం వల్ల ఆధ్యాత్మోపదేశాలను వారు అపహాస్యం చేసారేగాని, వారికి నిజమైన ఒక అవగాహన అంటూ లేదు. వారి పనులను చూస్తే మందిరద్వారం వద్ద గోళీలతో ఆడుకుంటూ గర్భగుడిలో ఏముందో తెలియని చిన్నపిల్లల్లా అనిపిస్తారు.

– శ్రీఅరవింద యోగి

భారతదేశం ఎన్నో 'నూతన' విషయాలను ఆవిష్కరించవచ్చు. 'నోబెల్' పురస్కారాలు పొందవచ్చు.

హిందూ సమాజమంతా వేద విజ్ఞానాన్ని ఎంతో భక్తి ప్రపత్తులతో గౌరవిస్తుంది. లెక్కకట్టడానికి అందని కాలం నుంచి ఈ వేదవిజ్ఞానం తరాలతరాలుగా విస్తరిస్తూ వస్తోంది. ఎందరో పండితుల త్యాగంవల్ల ఈ విద్య నిలబడింది. ఎన్నో ఒడుదొడుకుల్ని తట్టుకుని, ఈ నాలుగు వేదాలలో కొంత భాగం వేదపండితుల ధారణ ద్వారా పరిరక్షింపబడుతోంది. ఒక తరం నుండి మరో తరానికి బాల్య దశ నుంచి పనసలుగా వల్లె వేసే విధానంతో వేదం విస్తరించింది.

ఈ విశిష్ట విధానం వల్లనే ఒక్క అక్షరంగాని, దాన్ని పలికే శబ్దరీతిగాని ఎలాంటి మార్పులేకుండా, వేదవిజ్ఞానం భారతావనిలో అలరారుతోంది. విశ్వానికి సందేశం ఇస్తోంది. వేదమాతను ప్రశంసిస్తూ స్వామి వివేకానంద ఇలా అంటారు – "ఈ వేదాలు ఎన్నటికీ తరగని మన విజ్ఞాన సంపద. ఈ విజ్ఞానం ప్రపంచం మొత్తాన్ని శక్తిమంతం చేయగలదు – ఉత్తేజంతో నింపగలదు."

అజ్ఞానంతో, అసూయతో క్రైస్తవ పాలకులు వేదాన్ని చులకన చేశారుగాని, ఎంతో లోతైన విజ్ఞానం ఉంది ఈ వేదసాగరంలో.

ప్రపంచంలోనే ప్రాచీన సాహిత్యంగా గౌరవం పొందిన ఋగ్వేదంలో బంగారం, రత్నాదుల వర్ణన ఉంది. ఆ సమయంలో ప్రపంచంలోని అనేక దేశ

ఒర తార మెరిసే!

శ్రీ రమణ మహర్షి 14-4-1950 రాత్రి 8.47 ని॥లకు తిరువణ్ణామలై ఆశ్రమంలో దేహముక్తిని పొందారు. అది ఆధ్యాత్మిక సాధకులకు విపత్తు అనటంలో సందేహం లేదు. అదే సమయంలో తిరువణ్ణామలైలో తోకచుక్క కనపడింది. (మద్రాసు నగరంలో కూడా తోకచుక్క కనిపించిందని అప్పటి హిందూ సంపాదకులు వ్రాయటం గమనార్హం.)

ప్రజలు ఇంకా బట్టలు కట్టడం కూడా తెలియని అనాగరికులుగా ఉన్నారు.

"హిరణ్య కర్ణం మణిగ్రీవమ్" (ఋగ్వేదం, 1-122.14)

- చెవులకు బంగారు ఆభరణాలు, మెడలో మాణిక్యాలమాల

"హిరణ్యేన మణినా శుంభమానః"

-బంగారు నగలతో, రత్నాలతో మెరిసిపోతోంది. ఇది బంగారు భారత చరిత్ర.

లోహచరిత్ర :

అథర్వ వేద సంహితలో ఆసక్తికరమైన మంత్రం ఒకటి ఉంది. ఇందులో అనేక లోహాల వర్ణన ఉంది. "విశ్వానికి ఓ ఆకారం ఇస్తే - ఆ విరాట్ పురుషుని శరీరం 'ఇనుము' రంగులో ఉంది. రక్తం 'రాగి' రంగులో ఉంది. శరీరం తగరంలా ఉంది - ఆ శరీరం సీసపు గంధాన్ని వెదజల్లుతోంది" అన్నది ఆ మంత్రార్థం. ఇనుము మనకు తెలియదని కథలల్లిన బ్రిటిష్ అసత్యవాదుల నోరు మూయించే మంత్రం ఇది.

అంతా రామమయం :

సృష్టి అంతా భగవత్ స్వరూపమే అని చెప్పే **ఈశావాస్యోపనిషత్**లోని ఈ తొలిమంత్రం స్ఫూర్తిదాయకమైనది.

"ఈశావాస్య మిదగ్ం సర్వం యత్కించ జగత్యాం జగత్
తేన త్యక్తేన భుంజీథా మా గృధః కస్య స్విద్ధనమ్"

-సృష్టిలోని చరాచరములు... కదిలేవి, కదలనివి... అంతా ఈశ్వరుని రూపమే.

సర్వజనక్షేమం కోరేది వేదమాత :

రుచం నో దేహి బ్రాహ్మణేషు రుచగ్ రాజసునస్కృధి
రుచం విశ్వేషు శూద్రేషు మయి దేహి రుచా రుచం

(శుక్లయజుర్వేదం,18-48)

- The Vedas are not manmade (Apaurusheyam);
- The Vedas are Infinite (Anantah vai Veda);
- The Vedas are timeless (Anadi);
- The Vedas are divine authority (Prabhu samhitham);
- The Vedas are Apta vakyas (friendly adages);
- The Vedas are Yagnas(fire rituals to invoke Divine energies to fulfill desires).
- The Vedas are suktas (hymns sung and chanted in praise of the Divine).

- ఓ దేవా! బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులకు తేజస్సునిమ్ము - అని కోరుతున్న మంత్రం అది.

వైదిక యజ్ఞాలన్నీ ప్రధానంగా సంఘక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆచరించబడేవే.

వినాశాయ చ దుష్కృతాం :

"యోనః స్వో అరణో యశ్చ నిష్ట్యోజిఘాసతి దేవాస్తం సర్వే ధూర్వన్తు"

- మమ్మల్ని హింసింపకోరే శత్రువులు ఎవరైననూ వారిని దేవతలు నెట్టి వేయుదురు గాక!

సామరస్యం :

సంఘ సామరస్య భావాన్ని గుర్తుచేసే మంత్రాలు వేదమాత అందించింది.

"....సమానీవ ఆకూతిః సమానా హృదయాని వః

సమానమస్తు వో మనో యథా వః సుసహాసతి" (ఋగ్వేదం)

- అందరికీ మంగళకరమైన కలయిక జరగాలి!

అందరి సంకల్పం ఏక విధముగా ఉండుగాక!

మనస్సులు, అంతఃకరణములు ఏకమగుగాక!.... ఎంత ఉదాత్త భావన!!

కాస్మాలజీ

విశ్వవిజ్ఞానం (కాస్మాలజీ) అనేది వేదానికి అత్యంత ప్రీతి అయిన విషయం అనిపిస్తుంది. వైదిక సంహితలు, బ్రాహ్మణాలు, ఆరణ్యకాలు ఉపనిషత్తులలో వందలాది

> "ఆధునిక విజ్ఞాన రహస్యాలు, ఇంకా సైన్సు ఆవిష్కరింపబోయే విషయాలు వేదంలో ఉన్నాయి."
>
> శ్రీ అరవింద యోగి 'The Secret of the Vedas' అనే గ్రంథంలో.

మంత్రాలు విశ్వవిజ్ఞానానికి సంబంధించినవే. ఉచ్ఛిష్ట బ్రహ్మసూక్తం, నాసదీయసూక్తం, పృథ్వీసూక్తం, హిరణ్యగర్భ సూక్తములలోని మంత్రాలు కాస్మోజెనిక్ మంత్రాలనవచ్చు. ఏ పరికరాలు లేని కాలంలో విశ్వాన్ని దర్శించిన ద్రష్టలు మన ఋషులు. ఆదిత్యులు, నక్షత్రాలు, గ్రహాలను గురించిన ప్రస్తావన ఆధునికులకు ఆశ్చర్యం కలిగిస్తుంది. భూమి బల్లపరుపుగా ఉంది అని భావించి, గుండ్రంగా ఉందన్నవారిని శిక్షించిన బైబిల్ పాలకులకు, భూగోళాన్ని వర్ణించిన భారతీయ ఋషులకు ఎంత భేదం ఉందో కదా!

ఋషుల నక్షత్ర జ్ఞానం :

"నక్షత్రాల గురించి హిందువులు బాబిలోనియన్ల నుండి తెలుసుకొన్నారు" అని అభిప్రాయాన్ని ఆదిలో వ్యక్తం చేసిన జర్మన్ పండితుడు డా॥ వెబర్, "గ్రహాల పేర్లను బట్టి గ్రహాలను హిందువులు స్వతంత్రంగా కనుగొని ఉండవచ్చు" అని ప్రకటించాడు. అథర్వణ వేద సంహితలోని 19-9 వచనాల్లో ఉల్క, ధూమకేతువుల ప్రస్తావన ఉంది. అన్నింటికన్నా ఆశ్చర్యం-ఋషుల నక్షత్ర జ్ఞానం. ఉదాహరణకు జ్యేష్ఠ నక్షత్రానికి ఆ పేరు పెట్టిన ఋషుల పరిజ్ఞానానికి నతమస్తకులమవుతాం. ఈ నక్షత్రం సూర్యుని కన్నా వందల రెట్లు పెద్దది. అందుకని జ్యేష్ఠ అనే పేరు పెట్టారు. అలాగే ఆర్ద్ర నక్షత్రంలో నీరు ఉందని ఆ పేరు పెట్టారట - (వివరాలకు వేదభారతి ద్వారా ప్రచురించబడిన 'భారతీయ గణితశాస్త్ర చరిత్ర' (జ్యోతిషశాస్త్ర విభాగం) 1023 పేజీల ఉద్గ్రంథం - ఇది మరాఠీలో శ్రీ శంకర బాలకృష్ణ దీక్షిత్ వ్రాసిన పుస్తకానికి డా॥ రేమెళ్ల అవధానులుగారి అనువాదం.)

'విశ్వావిర్భావం' - ఖగోళ రహస్యాలు, భారతీయ గణిత శాస్త్రజ్ఞులను గురించి తెలియజేసిన జ్యోతిషశాస్త్ర సర్వస్వం. మహర్షులకు ఈ శక్తి తపస్సు ద్వారా లభించింది.

యోగాభ్యాసం చేత జ్యోతిర్విజ్ఞానాన్ని సాధించవచ్చని పతంజలి యోగ సూత్రాలలో విభూతి పాదంలో కనిపిస్తుంది.

"భువనజ్ఞానం సూర్యే సంయమాత్" – సూర్యమండల ధ్యానంవల్ల 14 భువనాల జ్ఞానం లభిస్తుంది. **"చంద్రే తారా వ్యూహజ్ఞానమ్"** – చంద్రమండల ధ్యానం వల్ల నక్షత్రమండల జ్ఞానం లభిస్తుంది. **"ఋషీణాం పునరాద్యానాం వాచమర్థోఽను ధావతి"** పూర్వ మహర్షుల వాక్కును అనుసరించి సంఘటనలు పరుగెడతాయి.

మంత్రద్రష్టలైన ఋషులు దర్శించినవి :

ఋషీశ్వరులకు ధ్యానంలో వినబడిన విజ్ఞానం వేదం!

(శ్రుతి) వేదమాత అందించిన ఈ స్వస్తి మంత్ర వచనాలు ఎంత ఉన్నతమైన ఆలోచనతో ఉంటాయో పరికిద్దాం.

భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః
భద్రం పశ్యే మాక్షభిర్యజత్రాః
స్థిరై రంగైః తుష్టువాగుం సస్తనూభిః
వ్యశేమ దేవహితం యదాయుః (ఋగ్వేదం, 1-89-8)

– మనము చెవులతో శుభమునే వినెదముగాక!
కళ్లతో మనము శుభమునే చూచెదము గాక!
మంత్రాలచే దేవతలను స్తుతించి, తగిన ఆయువును పొందెదముగాక!

సహ నా వవతు సహ నౌ భునక్తు
సహ వీర్యం కరవావహై,
తేజస్వి నా వధీతమస్తు మా విద్విషావహై (తైత్తిరీయోపనిషత్)

– ఆ పరమాత్మ మమ్మల్ని (గురు, శిష్యుల్ని) కాపాడుగాక. మాకు పోషణను ఇచ్చుగాక. మా ఇరువురకు విద్యాభ్యాసంలో సామర్థ్యం కలుగుగాక. మేం ఇద్దరం కలిసి పనిచేయుదుముగాక. మేం ఇరువురం ఒకరినొకరు ద్వేషించకుండా ఉందుము గాక.

మహా వాక్యాలు – విశ్వశాంతికి సోపానాలు :

- ఋగ్వేదంలోని ఐతరీయ ఆరణ్యకంలోని 'ప్రజ్ఞానం బ్రహ్మ',
- యజుర్వేదంలోని బృహదారణ్యకంలో 'అహం బ్రహ్మాస్మి',
- సామవేదాంతర్గతమైన ఛాందోగ్యమునందు 'తత్త్వమసి',
- అథర్వణీయమైన 'అయమాత్మా బ్రహ్మ'.... అను ఈ వేదాంత మహావాక్యాలు

ఇటీవల బయట పడుతున్న భారతీయ సంస్కృతీ చిహ్నాలు మన దేశ సంస్కృతి వైభవాన్ని చాటిచెప్తున్నాయి. ఇండోనేషియా, మలయా, బలిద్వీపం, సింహళం వంటి దేశాలకు భారతదేశం సాంస్కృతికభిక్ష పెట్టడంతోపాటు, అమెరికాలోని మెక్సికో మొదలైన అనేకదేశాల్లో భారతీయ సాంస్కృతిక చిహ్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

విని అర్థం చేసుకుంటే, సాధన చేస్తే అన్ని జీవులలోను ఒకే చైతన్యం ఉందన్న జ్ఞానం కలుగుతుంది.

✿ ✿ ✿

లెక్కకు మించిన విద్యలు మనవి :

ఛాందోగ్యోపనిషత్తులో కొన్ని విద్యలు పేర్కొనబడ్డాయి. సందర్భం ఏమిటంటే నారదుడు సనత్కుమారున్ని 'ఆత్మజ్ఞానం' ప్రసాదించమని కోరగా, "నీవు ఏమేమి విద్యలు అభ్యసించావని" అడుగుతాడు. అప్పుడు నారదమహర్షి తాను చదివిన విద్యలను ఏకరువు పెడతాడు. అవి: నాలుగు వేదాలు, ఇతిహాసపురాణాలు, పంచమ వేదం, వేదాంగాలు, గణిత శాస్త్రం, దేవ విద్య, బ్రహ్మ విద్య, భూత విద్య, క్షత్రవిద్య నక్షత్ర విద్య, సర్పదేవజన విద్యలను నేను అధ్యయనం చేశాను." అని జవాబు చెప్పాడు.

బాణుడు రచించిన కాదంబరిలో ఆనాటి రాజకుమారులు సాధారణంగా అభ్యసించే విద్యలు వర్ణించబడ్డాయి. అవి:-

1. వ్యాకరణం
2. మీమాంస
3. తర్కము
4. ధర్మశాస్త్రము
5. రాజనీతి
6. వ్యాయామ విద్య
7. ఆయుధ విద్య
8. రథ చర్య
9. గజ విద్య

‘షష్ఠే అన్నప్రాసన’ అని మన శాస్త్రాలలో ఉన్న విషయం విని నేను ఆశ్చర్యపడ్డాను. Liquid diet నుంచి Solid diet ఏ వయస్సులో మార్చాలన్న విషయంపై అనేక జాతీయ, అంతర్జాతీయ సమావేశాలు జరిగాక ‘ఆరవ నెల’ (Sixth Month) అందుకు తగిన సమయమని వైద్యశాస్త్రం ప్రతిపాదించింది. వేదమాత ఈ విషయాన్ని ఏనాడో ప్రస్తావించిందన్న మాట.

– **స్వర్గీయ డా॥ పి. సుదర్శన్ రెడ్డి, ప్రసిద్ధ పిల్లల వైద్యనిపుణులు** (Where ancient sciences and new inventions meet అనే ఉపన్యాసం నుంచి)

10. తురంగ విద్య
11. వీణ, వేణు మృదంగాది వాద్య విద్య
12. భరతాది ప్రణీత నృత్య శాస్త్రాలు
13. నారదాదులు రచించిన సంగీత విద్యలు
14. పక్షి ధ్వని జ్ఞానం
15. యంత్ర ప్రయోగం
16. విషమును పోగొట్టటం
17. సొరంగాలను త్రవ్వటం
18. ఈత
19. దూరంగా దూకటం
20. ఎత్తుగా దూకటం
21. పర్వతారోహణం
22. సర్వలిపులను వ్రాయటం – చదవటం
23. సర్వదేశ భాషాజ్ఞానం
24. ఇతర కళా విశేషాలు.

ఇవేకాక పురాణాలలో అనేక విద్యలు పేర్కొనబడ్డాయి. మోహన విద్య, వంశ విద్య, ఆకాశ గమనం, విష చికిత్స, నీటిని ఇంకింపచేయటం, గర్భస్థ శిశువును పురుషునిగా చేసే విద్య, వర్షం కురిపించే విద్య, విషము, అజీర్తి పోగొట్టే విద్య, అదృశ్యత కల్గించే విద్య, పాములను పిలిచే విద్య, సంజీవనీ విద్య, మృత్యుంజయ

విద్య మొదలగు విద్యలు స్కందపురాణంలో పేర్కొనబడ్డాయి.

అణిమ (రూపాన్ని కుదింపచేసుకోవటం), మహిమ (రూపమును పెంచుట), గరిమ (బరువులో పెరుగుట), లఘిమ (బరువు తగ్గుట), ప్రాప్తి (కోరినదాన్ని పొందగల్గుట), ప్రాకామ్యం (నిర్విఘ్నసంచారశక్తి), ఈశత్వం, దూరదర్శన, దూరశ్రవణాదులు భారతీయ ఋషులందించిన మహత్తర విద్యలు.

✿ ✿ ✿

వేదాలలో కంప్యూటర్?

"నేను పూర్వమీమాంసను గురువుల దగ్గర అధ్యయనం చేస్తున్నప్పుడు అంతకు ముందు ఎం.టెక్. విద్యార్థులకు చెప్పిన కంప్యూటర్ శాస్త్ర పాఠాలు గుర్తుకొచ్చాయి" అంటారు డా॥ రేమెళ్ల అవధానులుగారు (శ్రీవేదభారతి). జైమిని మహర్షి రచించిన 'పూర్వమీమాంస' శాస్త్రానికి ఆపదేవుడు అనే మీమాంసకుడు సుమారు మూడువందల సంవత్సరాల క్రితం 'మీమాంసా న్యాయప్రకాశ' అనే గ్రంథాన్ని రాశారు. "బ్రహ్మశ్రీ రేమెళ్ల సూర్యప్రకాశ శాస్త్రిగారి దగ్గర ఆ గ్రంథాన్ని అధ్యయనం చేస్తూంటే అందులో ఆధునిక కంప్యూటర్‌లోని 72 భావాలు (concepts) యథాతథంగా కనిపించాయి" అంటారు డా॥ రేమెళ్ల.

ఈ 72 అంశాలనీ, ఆధునిక కంప్యూటర్ విజ్ఞానంతో సమన్వయీకరిస్తూ, డా॥ రేమెళ్ళ అవధానులు గారు (శ్రీ వేదభారతి) ఆంగ్లంలో "Vedas and Computers (Computer Science in Vedas)" అనే 300 పేజీల పుస్తకాన్ని అందించారు. తమ గురువులైన మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ డోంగ్రే, వీరేశ్వర కృష్ణ శాస్త్రి గారితో విస్తృతంగా చర్చించి, నిర్ధారించిన ఈ గ్రంథంలో మొదటి 19 అధ్యాయాలలో అతి ప్రాచీనమైన మీమాంసా శాస్త్రంలోను, అత్యంత ఆధునిక కంప్యూటర్ విజ్ఞాన శాస్త్రంలోను ఉన్న అనేక అంశాలలో సమానత్వం, సాదృశ్యం (పోలిక) ఉన్న వాటిని స్పష్టంగా వివరించారు. చివరి 20వ అధ్యాయంలో, కంప్యూటర్‌లో ఇంకా రానివి, మీమాంసలో అప్పటికే ఉన్న అంశాలను వివరించి, ప్రాచీన మీమాంస, కంప్యూటర్ విజ్ఞాన అభివృద్ధికి ఎట్లా తోడ్పడగలదో వివరంగా తెలియజేశారు.

అదే సమయంలో, డా॥ రేమెళ్ళ అవధానులు గారు వేదాలలో ఉన్న మిగిలిన

విజ్ఞాన అంశాలను ఎత్తి చూపుతూ ఇంకో గ్రంథాన్ని "Science and Technology in Vedas and Sastras" అనే పేరుతో వ్రాసి ప్రచురించారు. అందులో, వేదాలు అంటే ఏమిటి? ఎప్పటివి? యజ్ఞాలంటే ఏమిటి? కాలగర్భంలో కలసిపోయిన వేద సంపద వివరాలు, వేదవిజ్ఞానంపై జరుగుతున్న పరిశోధనలు, వేదంలో గణితశాస్త్రం, ట్రిగొనామెట్రీ, పై (π) విలువ, రసాయనశాస్త్రం, లోహశాస్త్రం, వ్యవసాయం, వ్యోమశాస్త్రం, పర్యావరణశాస్త్రం, విశ్వవిజ్ఞానం (cosmology) వంటి శాస్త్రాలతోపాటు ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న కృత్రిమ మేధో విజ్ఞానం (Artificial Intelligence) వంటి విజ్ఞాన విషయాలను, మేరుపర్వత సాదృశ విజ్ఞాన సర్వస్వాన్ని అద్దంలో చూపిన చందాన అందించిన పుస్తకం ఇది. ఈవిధంగా విద్యార్థులు, ముఖ్యంగా పరిశోధన రంగంలో ఉన్నవారు - అధ్యయనం చేయదగ్గ గ్రంథాలు ఇవి. **(ప్రతులకు - శ్రీవేదభారతి, 040-2381 2577).**

- ☞ వేదాలలో ఉన్న వివిధ శాస్త్రీయ విషయాలను కంప్యూటర్‌లో భద్రపరచడం- లుప్తమవుతున్న వేద భాగాలను, పాఠాలను దేశంలో ఉన్న పండితుల ద్వారా సేకరించడం శ్రీ వేదభారతి చేస్తోన్న బృహత్కార్యం.
- ☞ **వేదగణితం :** అందరిని అబ్బురపరచేలా ఉండే విజ్ఞానశాస్త్రం - వేదమాత ప్రసాదం. గణితంలో స్నాతకోత్తరం పూర్తిచేసిన - డాక్టరేట్‌లకు కూడా వేదగణితం గురించి (కొన్ని తరాల వారికి) తెలియదు. మన పూర్వీకులు అందించిన ఈ జ్ఞానాన్ని ప్రచారం చేయాలి.
- ☞ నర్మగర్భంగా అందించిన వేదార్థాలను శోధించిన ఈ తరం మేధావులు 'శ్రీవేదభారతి' (https://shrivedabharathi.in) పేరిట గత రెండు దశాబ్దాలుగా చేస్తున్న కృషి ఫలితాలు ఇప్పుడిప్పుడే ప్రజలకు అందుతున్నాయి.

మన పూర్వులు ఋషివాక్యాలకు వేదవాక్యాలతో సమాన స్థాయిని కల్పించారు. వేదమాతను ఆరాధించటం, వేదపండితులను గౌరవించటం, వేద పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం, వేద పాఠశాలలకు ఇతోధికంగా సాయపడడం మన కర్తవ్యం. వేదవాక్కులపై పరిశోధనలు జరిగితే ఆధునిక ఆవిష్కరణలలో భారతదేశం ముందు ఉంటుంది. విశ్వగురువుగా మళ్లీ భారతమాత వెలుగొంది తీరుతుంది.

W

White Man's Holy Burden - Destined to Rule and to Civilize the World

ప్రపంచంలోని జనాలని నాగరికులుగా మలచడం
తెల్లవారికి దేవుడిచ్చిన గురుతరమైన పవిత్ర బాధ్యత!

EFFECTS:

- British claimed that they have a right to rule India and drastically changed India's traditions, culture, and lifestyle to suit their selfish motives.
- Some of Bharat's semi-educated people believed that British are here to redeem the society from 'ignorance'.
- The British rulers enjoyed much support from some of India's leaders who believed in British's might and right to rule. Some `Dravidian party' leaders even pleaded with British not to leave India.
- Our people at the helm of affairs started looking up to British for everything like administration, policy making, priorities etc.

FACTS:

- The activities of the British Raj were never intended to emancipate the society; in fact, they forced the ordinary people to be at the mercy of the rulers.
- British education system never produced original thinkers, scientists or engineers, but only technicians and clerks with a servile attitude towards British.
- Bharat's society was far ahead of British in culture, ethics, morals and knowledge systems despite 1000 years of foreign rule of plunder and atrocities.
- Even today crime rate is minimum in India than in Western countries.
- Spontaneous stretching of helping hands in crisis was and is a natural act in India.

W hite man's holy burden-destined
to rule & to civilise the world

ప్రపంచంలోని జనాలని నాగరికులుగా మలచడం తెల్లవారికి దేవుడిచ్చిన గురుతరమైన పవిత్ర బాధ్యత!

కృణ్వంతో విశ్వమార్యం! నాగరికతను విశ్వానికి పంచినదేశం!

మాక్స్ ముల్లర్‌కి మిత్రుడైన రెగ్నాడ్ అనే ఫ్రెంచి రచయిత, ఆర్యశబ్దాన్ని ఫ్రాన్సులో బాగా వ్యాప్తిచేసిన డి గోబిన్యూ అనే ఫ్రెంచి సాహిత్యవేత్త ద్వారా సమస్త మానవ సమూహాన్ని శరీర వర్ణం (రంగు)బట్టి తెల్లవాళ్లు, నల్లవాళ్లు, పసుపువాళ్లుగా విభజించాడు. ఆతని అభిప్రాయం ప్రకారం శ్వేతజాతి సర్వోన్నతమైనది. వారే ప్రపంచాన్ని నాగరికతను నింపే బాధ్యతను స్వీకరించారు. ఈ సిద్ధాంతాన్ని "శ్వేత జాతి భారం" (White man's burden)గా చెబుతారు.

19వ శతాబ్ద ప్రారంభంలో 'వైట్‌మాన్స్ బర్డెన్' అనే ఈ పదం మన దేశంలో వాడుకలోకి వచ్చింది. ఆఫ్రికా, ఆసియాలకి చెందిన వారంతా అనాగరికులు కావున వారిని 'బాగు' చేయడం తెల్లవారి కర్తవ్యం అంటూ 1899లో రిచర్డ్ రుడ్‌యార్డ్ కిప్లింగ్ కవితలు అల్లాడు కూడా.

ఆంగ్లేయులు ప్రపంచదేశాల్లో ఒక్కో రాజ్యాన్ని తమ కుటిలత్వంతో చేజిక్కించుకుంటున్నప్పుడు చేసిన ప్రచార నినాదం ఇది. వారు తప్ప మిగతా ప్రపంచదేశాల ప్రజలు అనాగరికులనే అహంకారపూరిత వాక్యమది. "భారతీయ ప్రజలారా! మిమ్మల్ని ఉద్ధరించేందుకు దేవుడు మమ్మల్ని పంపాడు" అనే సిద్ధాంతం దేశంలో ఊపందుకుంది.

ఒక మిషనరీ ప్రేరేపిస్తున్నది ప్రేమనో, భగవంతుడినో, మానవత్వ ప్రేమనో కాదు. ఒక అసహనశీల విశ్వాసం. అది ప్రపంచమంతటినీ తన మతానికి మార్చే దాకా ప్రశాంతంగా బ్రతుకనివ్వదు. వారు సామాన్య హిందువులనే కాదు. జ్ఞానులకు, యోగులకు కూడా కాఫిర్లు అని పేరు పెట్టి తాము "వారిని ఉద్ధరించకపోతే వారు శాశ్వత నరకానికే పోతారు" అనుకుంటూ వస్తున్నారు. వారు హిందువుల ఆధ్యాత్మిక మహిమను అర్థం చేసుకోలేరు.

కర్మ, పునర్జన్మలను అంధవిశ్వాసాలని ప్రచారం చేయటం, హిందువుల దేవుళ్ళు, దేవతలను సైతానులని నమ్మటం, చెప్పటం చూస్తే వారి మతం ఎంతటిదో తెలుస్తుంది.

-డా॥ డేవిడ్ ఫ్రాలే (వామదేవశాస్త్రి)

How I became a Hindu నుంచి..

"ఈ దేశం (ఇండియా)లో మా సార్వభౌమాధికారం ((బ్రిటిష్ వలసవాద పాలన) భగవద్దత్తం. అందుకే మేము సుస్థిర, న్యాయసహిత, దయాభరిత, ప్రగతిశీల ప్రభుత్వాన్ని ఇక్కడ సమకూర్చాం. ఇక్కడున్న విఘటనాత్మక శక్తులన్నింటి (తురకపాలన)నీ అదుపులో పెట్టాం. నిరంతరం హింస, రక్తపాతాల నుండి, ఆంతరంగిక యుద్ధాల నుండి అడపాతడపా వచ్చిన అంతఃకలహాల నుండి రక్షించి భారతీయుల మానాలకు, ప్రాణాలకు, ఆస్తిపాస్తులకు రక్షణ కల్పించాం. ఇది భగవంతుడు మాకు అప్పగించిన బృహత్తర బాధ్యత" అంటూ క్రైస్తవ పాలకులు ప్రచారం చేసుకున్నారు.

మన దేశస్థులను లొంగదీసుకొనే లక్ష్యసాధన కోసం పన్నిన చతురోపాయాలలో ఇదొకటి – 'తెల్లోడి కర్తవ్య కట్టు కథ'. దీన్ని ఆధారంగా ఎన్ని అకృత్యాలను చేశారో ఈ వలసవాద రక్కసులు – తలచుకుంటే కడుపు తరుక్కు పోతుంది. క్రైస్తవ మతప్రచారం ముమ్మరం చేసి అనేకమందిని మతం మార్చారు. ఎందరినో చంపారు. ఇక్కడున్న సనాతన ధర్మాన్ని 'సైతాను మతం'గా ప్రచారం చేశారు.

దేవుడి పేరుతో ఏమి చెప్పినా నమ్మే అమాయకులున్న దేశం అనుకొన్నారో, ఏమో – వారి రాజ్యకాంక్ష, దురహంకారాలకు దేవుడి ('మతం') ముసుగు తొడిగారు.

ఫలితం?

ఎందరో అమాయకులు బ్రిటిష్ పాలకుల వలలో పడ్డారు, మతాలు మారారు.

'సృష్టి ఆరంభం' గురించిన బైబిల్ వాక్యం ఓ బూటకం

20-9-1947 శనివారం నాడు ప్రచురించబడిన 'జన్మభూమి' తెలుగు దిన పత్రికలో మొదటి పేజీలో వచ్చిన వార్త ఇది.

లండన్, 20, సెప్టెంబరు 1947:

అమెరికాలోని కొలరాడో గుహలో 9.5 అడుగుల పొడుగుగల అస్థి పంజరాలు కన్పించాయి. ఈ అస్థిపంజరాలు సుమారు 85,000 సంవత్సరాల క్రిందట జీవించిన మనుష్యులవై ఉంటాయని తెలుస్తూ ఉంది.

గుహలగోడల మీద ఉన్న బొమ్మలను బట్టి వీరి జీవితానికి సంబంధించిన వివరాలు తెలుస్తాయని నిపుణులు భావిస్తున్నారు.

– శ్రీ కోట వేంకటాచలం (ఆంధ్రుల పుట్టుపూర్వోత్తరాలు మరియు జంబూద్వీపం దాని విభాగాలు అనే గ్రంథం)

నిష్ఠూరమైన నిజం.. నిజమే..

వేద ధర్మాన్ని త్యజించి, దస్యులై దేశాంతర్గతులై, వైదికవిద్య లేనందున, నాగరికతా హీనులై ఇప్పటివరకూ ముఖప్రక్షాళన, గుద ప్రక్షాళనాదులను ఎరుగక ఎట్లో జీవయాత్ర నడిపేవారు మనకెట్టి నాగరికతను ఈయగలరు?

– శ్రీ కోట వేంకటాచలం

('కలిశక విజ్ఞానం' ప్రథమ భాగం – 1949 ప్రచురణ)

కొందరు విద్యావంతులు సైతం వీరి ప్రచారాలకు లోబడ్డారు. "మీరు మా దేశాన్ని వదలిపోవద్ద"ని బ్రిటిష్‌వారిని బ్రతిమాలుకున్న ప్రబుద్ధులు కూడా ఉన్నారు. తమిళనాడులో ఓ రాజకీయ పార్టీ ఇలానే బ్రతిమలాడింది – "మిగతా ప్రాంతాల సంగతి ఎలా ఉన్నా మా ప్రాంతాన్ని వదలవద్దని" ఆ పార్టీ నాయకులు ద్రవిడ కజగమ్ పార్టీకి చెందిన రామస్వామి నాయకర్ (పెరియార్) బ్రిటిష్ అధికారుల్ని ఓ తీర్మానం ద్వారా అర్థించాడు. తెల్లవారిని 'తెల్ల దొర'లన్నారు, వారికి ఊడిగం చేసే మనస్తత్వం పెరిగింది. దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని రావాలని పోరాడుతున్న వారిలో చీలిక ఏర్పడింది. ప్రసిద్ధ నాయకులు కూడా వారి వలలో పడి 'సర్'లుగా, 'రావు బహదూర్'లుగా గుర్తింపు పొందారు. స్వాతంత్ర్య పోరాట సమయంలో మితవాదులకు, జాతీయవాదులకు పెద్దచర్చ జరిగింది. నెహ్రూ మార్కు నాయకులు మన దేశం స్వాతంత్ర్యానికి 'అర్హత'

సాధించుకోవాలని నమ్మారు Whiteman's burden ప్రభావంవల్ల.

"వేల ఏళ్లుగా విశ్వంలోనే నాగరికతలో ఉన్నత స్థానంలో ఉన్నాం.... స్వాతంత్ర్యం మా జన్మహక్కు" అని నినదించిన వారు జాతీయవాదులు తిలక్, అరవింద్, సుభాష్‌చంద్రబోసు... ఇలా స్వాతంత్ర్యం పొందే అర్హత ఉందన్న వారిని 'అతివాదులు'గా ముద్రవేశారు - బ్రిటిష్ ప్రభావంలో పడ్డ నాయకులు.

రైల్వే వ్యవస్థ, న్యాయ(?) వ్యవస్థ, రక్షణ వ్యవస్థలను ప్రవేశపెట్టి మహోపకారం చేసినట్లు, వారి దయాధర్మ భిక్షతోనే దేశప్రజలు బ్రతుకుతున్నట్లు భావించారు (భావిస్తున్నారు). ఒక్కొక్క దేశాన్ని కబళిస్తూ వచ్చిన క్రైస్తవ పాలకులు ఈ Whiteman's burden ప్రచారాన్ని మొదలుపెట్టారు.

✿ ✿ ✿

ఎందుకు పుట్టినది?

- మానవ జాతిలో తాము శ్రేష్ఠులమని స్థిరీకరించుకొనే తపన.
- తమను తాము సుసంపన్నమైన నాగరికత, చరిత్ర, దర్శనతత్వ జ్ఞాన పరంపరతో కలుపుకోవాలన్న ఆకాంక్ష.
- తమ శ్వేతజాతి సమున్నతమైందనే అహంకారాన్ని చాటుకోవాలన్న తృష్ణ.

ఒక ఇంగ్లీషు చరిత్రకారుడు ఇలా వ్రాశాడు. "ఇంగ్లాండులో ఉన్న దేహదారుఢ్యంగల వ్యక్తులందరికీ ఆయుధాలనిచ్చి సైన్యంగా రూపొందించినప్పటికీ సొంతశక్తితో వారు భారతదేశాన్ని జయించలేరు. శాంతియుతంగా పాలన సాగించడం మరింత అసంభవం. నిజానికి ఆ దేశీయులే తమ అంతఃకలహాల మూలంగా మనకొక రాజ్యాన్ని సృష్టించారు. ఈనాటికీ ఇంగ్లాండుకు తొత్తులుగా పడి ఉండడమే వాళ్లకు తృప్తి." అదీ మన దేశీయులపై బ్రిటిష్ చరిత్రకారులకున్న అవగాహన.

ఇదే నినాదం ప్రథమ ప్రపంచ యుద్ధం (1914-1918)లో భారతీయులని పాల్గొనేలా ప్రోత్సహించింది. ఆనాటి అఖండ భారతం నుండి సుమారుగా 13 లక్షల మంది సమరంలోకి దూకారు. ఇందుకు ప్రతిఫలంగా స్వాతంత్ర్యం ఇస్తామని ఆశ చూపింది. తీరా యుద్ధం అయ్యాక మొండి చెయ్యి చూపించారు. భారతసైన్యం వీరోచితంగా పోరాడింది. 74,187 మంది ప్రాణాలు అర్పించారు. 11 మంది సైనికులకు 'విక్టోరియా క్రాస్ (వి.సి.)' లభించింది (ఇదే స్వాతంత్ర్యం తర్వాత (వి.సి.) - వీరచక్ర అయిందన్నమాట).

ప్రాణాలతోపాటు ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేసిన ధనరాశి 838

కోట్ల రూపాయలు. బ్రిటిష్‌వారి పాలనలో ఏ చర్యా కూడా భారతీయులకు ఉపకరించలేదు. సాధారణ ప్రజలు ఆర్థికంగా చితికిపోయారు. సమాజంలో తారతమ్యాలను పెంచారు. అన్నపూర్ణ వంటి దేశంలో "అన్నమో రామచంద్ర!" అంటూ భారతీయులు ఆక్రందించారు. 1766-1900 వరకు ఎన్నో కరువులను మన దేశం చవి చూసింది. ఈ కాలంలో ఆకలి బాధతో భారత్‌లో చనిపోయిన వారి సంఖ్య మూడున్నరకోట్ల పైమాటే. బెంగాల్, బీహార్, ఒరిస్సా, ఆగ్రా, ముంబాయి కరవులు చరిత్రలో నిలిచిపోయాయి. ఇదంతా బ్రిటిష్ కృత్రిమంగా సృష్టించినదే!

1838లో ప్రకటించిన 'ది ఓరియంటల్ హెరాల్డ్' ప్రకారం 1766, 1770, 1782, 1792, 1803, 1804, 1819, 1820, 1824, 1829, 1833, 1836, 1837, 1838 సంవత్సరాలలో కరవులు వచ్చాయి. విలయం డిగ్బీ అనే చరిత్రకారుడు 107 సంవత్సరాల చరిత్రను చెప్తూ, 1793-1900 మధ్య ప్రపంచంలో వివిధ యుద్ధాలలో చనిపోయినవారి సంఖ్య 50 లక్షలైతే, 1891-1900 వరకూ ఉన్న పది సంవత్సరాల కాలంలో రెండు కోట్ల మంది కరువు కారణంగా చనిపోవడం (లేదా చంపబడడం) విషాదం! ఇది బ్రిటన్ ప్రభుత్వం చేసిన నిర్వాకం!

అత్యంత నాగరిక దేశానికి నాగరికత నేర్పారా వీరు?
బ్రిటిష్ వల్చర్స్ నేర్పిన కల్చర్ ఏమిటి?

- బ్రిటన్‌వారు మన దేశాన్ని అధోగతిపాలు చేశారు.
- దేశ విస్తీర్ణాన్ని కుంచింపజేశారు.
- ఆర్థికంగా క్రుంగదీశారు.
- వీరశూరులైన లక్షలాదిమంది భారతీయ యువతను ఉరికంబా లెక్కించారు.
- ఇక్కడి వనరుల్ని, పంటల్ని తరలించి, కరవు రక్కసిని ఉసికొల్పారు.
- వీటికితోడు క్లబ్‌లపేరిట ఆడా-మగా తేడా లేక తాగి తందనాలాడే విశృంఖలతను నేర్పిపోయారు.
- కావ్య-శాస్త్ర వినోదాలతో ప్రొద్దుపుచ్చే నాగరికులను ధూమపానం, చీట్లపేకలాడే స్థలాలకు పంపారు. వీటికి "క్లబ్-కల్చర్" అని నామకరణం గావించారు. యువతను తమకు బానిసలుగా చేసుకొన్నారు. లంచగొండి తనాన్ని నేర్పారు.

ఇంతేకాదు.. భారతీయ మేధావుల్ని పట్టుకొని 'క్లబ్బులు-దాన్సులకు' బానిసలుగా

చేసి, వారి పక్షానికి లాక్కొనిపోయారు. విభజించి-పాలించే కుయుక్తులకు గురిచేసి, దేశద్రోహం గావించిన వ్యక్తుల కథలు ఎన్నో చరిత్రలో ఉన్నాయి. అరవీరభయంకర యోధులైన ప్రతి హిందూ రాజుని ఇలాంటి వెన్నుపోటుదారుల సహాయంతోనే బ్రిటీషు వారు ఓడించారు లేదా బంధించారు లేదా సంహరించారు చాలావరకు. (కిత్తూరురాణి చరిత్రలో మల్లప్పశెట్టి మాదిరి)

నాగరికత అంటే ఏమిటో?

ప్రపంచ ప్రజలకు నాగరికతను నేర్పిస్తామని ఢంకా భజాయించుకొని చెప్పే తెల్లవాడు మనకు నేర్పిన సంస్కృతి ఏమిటి? Slavery is the mother of all sins. సూటూ, బూటు, హ్యాటూ సంస్కృతా? - "మాతృవత్ పరదారేషు- పరద్రవ్యాని లోష్టవత్"- (ఇతర స్త్రీలను తల్లిగా భావించడం- ఇతరుల సంపదను మట్టిగా భావించడం) - ఇదీ భారతీయ సంస్కృతి.

కానీ, భారతీయులలో కామ, క్రోధ, లోభాలను ఎక్కించి, తమకు అనుకూల మనుషులను తయారుచేసుకొన్నాడు తెల్లవాడు. బ్రాహ్మీ ముహూర్తంలో లేచే సంస్కృతి స్థానంలో, పొద్దుపోయి లేవడం, 'బెడ్ కాఫీ కల్చర్' నేర్పాడు. స్నానం-శౌచం తీసేసి, స్ప్రేలు కొట్టుకోవడం ఫ్యాషన్ అన్నాడు. శుభ్రమైన వస్త్రాలు ధరించడం గౌరవంగా భావించే భారతీయులకు చిరిగిన గుడ్డలు (కుచేలాలు), రోజులు తరబడి ఉత్తక్కుండా ధరించే వస్త్రాలను కట్టడం అలవాటు చేశాడు. ఆరోగ్యకరమైన 'నమస్తే' సంప్రదాయం నుంచి, అనారోగ్యపు 'షేక్ హాండ్'ను అలవాటు చేశాడు.

బానిస భావాలు విడిచిపెట్టాలి..

స్వామి వివేకానంద చెప్పినట్లు - హిందువుగా గర్వించాలి!

X

Xtians (Christians)Only shall go to Heaven- Rest are all Sinners and shall go to Hell

క్రీస్తుయందు విశ్వాసం కలవారు పరలోకమునకు పోవుదురు. అట్లు క్రీస్తుని విశ్వసించని వారు పాపులు. వారు నరకమునకు చేరుదురు.

EFFECTS:

- British transmitted ancient literature to give distorted meanings to several concepts thus creating friction in the Hindu society. Polytheism, casteism, gender inequality, Brahminism and slavery were attributed to Hindus and Bharat without any basis.
- The Britishers brought Church evangelism into India to create a conducive environment to enslave our country for a very long time in our history
- The church evangelists played on the minds of common people of this country and compelled them to accept British invaders as superior ones and converted millions.
- Church played its role as the fourth-wing of the British army (as quoted by Sri J.C. Kumaran).
- Their very game is to convert millions of Indians into a pool of enslaved people by developing a taste towards English and changing the opinions of Indian people towards English culture by disconnecting their lives from their roots.
- Unfortunately, the converted people's loyalty and 'faith' (shraddha) towards the country has tremendously weakened. The church is dangerously misguiding the Christians of the North East to get separated from India.

FACTS:

- Church and its evangelists were never interested in spirituality but were spreading their political power through conversions, manipulation and distortion of India's faith.
- For them, spirituality and religion is a number game.
- Many western scholars who read the Bible thoroughly have said, "the Bible has many unholy, cruel, derogatory, anti-human verses, which are never highlighted, be it on slavery, on belittling women, on violence, on prostitution and on human rights violations".
- If 'Jesus is the only savior and those who don't believe in him shall go to hell' is true then what about the people born before 4004 BCE, when the creation started according to bible? Were they consigned to hell?
- Atrocities committed on humanity in the name of Christianity and Islam across the globe in the last two thousand years is countless.
- It resulted in slavery in ancient Rome and Greece; enslaved Africans were sold in European colonies; genocide in Latin American countries; inquisitions of the church in Rome, Portugal, Spain and Goa, holocaust of Nazis inspired by anti-Semitism; racial discrimination in churches in America etc.
- Churches have pushed many races in the world from their living Heaven to abysmal Hell like Red Indians, Mayans, Aborigines of Australia etc.,

Xtians (christians) only shall go to heaven-
rest are all sinners and shall go to hell

క్రీస్తుయందు విశ్వాసం కలవారు పరలోకమునకు పోవుదురు. అట్లు క్రీస్తుని విశ్వసించని వారు పాపులు. వారు నరకమునకు చేరుదురు!

మత మార్పిడి దేశ ఐక్యతకు ప్రమాదకరం!

1600 సంవత్సరం, డిసెంబర్ 31 తేదీన వ్యాపారమిషతో ఈస్ట్ ఇండియా కంపెనీ పవిత్ర భారత్‌లోకి తమ అపవిత్ర పాదాన్ని మోపింది. అప్పటి నుండి మతమార్పిడి మాయావలలో సనాతన ధర్మీయులు పడ్డారు. ఆ తర్వాత వచ్చిన బ్రిటిష్ పాలకులు క్రైస్తవాన్ని ఓ పనిముట్టుగా వాడుకొన్నారు. ఆర్తులపై, అజ్ఞానులపై, అర్థార్థుల (అధికారాలపై కోరిక ఉన్నవారు)పై పాశం వేశారు.

అడుగుపెట్టిన ప్రతిచోటా స్థానికులను ఎలాగోలా లొంగదీసుకున్నారు. సామ, దాన, భేద, దండోపాయాలను మతమార్పిడికి వాడుకొన్నారు. అందులో భాగమే ఈ మతప్రచార వాక్కు "క్రైస్తవులే స్వర్గానికి అర్హులు" అన్న అసత్యం. అశాస్త్రీయ అవైజ్ఞానిక వాక్యం ఇది- మంచి చేస్తేనే స్వర్గం అన్నది భారతీయ సిద్ధాంతం. క్రీస్తుమతం(?) పుట్టి 2022 సంవత్సరాలు అయింది. అంతకుముందు ఈ నేలపై ఎందరు నడయాడలేదు? ఎందరు పురాణ పురుషులు, చారిత్రక పురుషులు భారతదేశాన్ని పాలించలేదు? బొందితో స్వర్గానికి వెళ్లిన వారెందరు లేరు?

ఈ వాస్తవాలను ప్రక్కకు తోసి, తమ 'కొత్త మతం' మాత్రమే స్వర్గానికి పంపిస్తుందనే దుష్ప్రచారం చేశారు. దీనిని వెనుక పెద్ద కుట్ర దాగి ఉంది. సువిశాల భారత్‌ను పాలించడానికి వారి మనుషులను తయారుచేసుకునే కుట్ర అది.

అమాయకులను, చదువురాని వారిని, ఆసుపత్రులలో చేరిన రోగులను, కుష్ఠువ్యాధిగ్రస్తులను లొంగదీసుకొని మతం మార్చే ప్రక్రియ నాలుగు వందల సంవత్సరాల నుండి కొనసాగుతోంది. మత మార్పిళ్ల ద్వారా బ్రిటిష్ తమ అనుయాయులను తయారు చేసుకున్నారు. ఉద్యోగాల నెపంతో, ధనాశ చూపి క్రైస్తవాన్ని స్వీకరింపజేస్తున్నారు.

దీని దుష్ఫలితాలు:

- తేలికగా స్వర్గం చేర్చే ఉపాయంగా తలచిన భారతీయ అమాయక ప్రజలు పాపం చేసిన పర్వాలేదు - క్షమించబడుతారు అంటూ క్రైస్తవాన్ని స్వీకరించారు.
- క్రైస్తవాన్ని స్వీకరించినవారు బ్రిటిష్ పాలకులకు అనుకూల వర్గంలో చేరారు.
- మతం మారినవారు ఉన్నతమైన భారతీయ సంస్కృతికి దూరం అయ్యారు, అవుతున్నారు.
- ఇతర మతాలను ద్వేషించమని, వారిని చంపమని చెప్పే బైబిల్ 'మత'గ్రంథాలు పాఠకులలో (విశ్వాసులలో) అసహనాన్ని పెంచాయి.

ఈ మారీచ మాయల మత వాస్తవాలు ఏమిటి?

థామస్ పెయిన్ అనే రచయిత బైబిల్‌ను గురించి ఇలా అంటాడు: "బైబిల్‌ను దేవుడి వాక్యం అనడం కంటే దయ్యం వాక్యం అనడం సమంజసం." బైబిల్ చేతితో పట్టుకొని తిరిగేవారు కచ్చితంగా చదివి ఉండరు. చదివి ఉంటే క్రైస్తవంలో ఉండ(లే)రు.

ఛార్లెస్ డికెన్స్ అనే ప్రఖ్యాత రచయిత మిషనరీలు చేస్తున్న ఆకతాయి పనులను విమర్శిస్తూ "వాళ్లు అడుగుపెట్టిన చోట విధ్వంసం తప్పదు" అన్నాడు.

పైపైన ఆలోచించేవారికి క్రైస్తవుల వల్ల ఏ ప్రమాదం లేదు అనిపిస్తుంది. అంతేకాదు, మానవజాతిపట్ల మూర్తీభవించిన ప్రేమాభిమానులవలె కనబడతారు. సేవాధర్మానికి ప్రతిరూపంగా అనిపిస్తారు. వారి ఉపన్యాసాలలో సేవ, ప్రేమ, పరలోకం, స్వర్గం వంటి మాటలు కోకొల్లలుగా దొర్లుతుంటాయి. చాలాచోట్ల పాఠశాలలు, కళాశాలలు, వైద్యశాలలు, అనాథ శరణాలయాలు నడుపుతుంటారు. విదేశాల నుండి వచ్చిన

క్రైస్తవ దేశాల్లో ఏం జరుగుతోంది?

స్థానిక మతాలను హరించి, విస్తరిల్లిన క్రైస్తవం ఈనాడు సంక్షోభంలో ఉంది. ప్రపంచ జనాభాలో తొలిస్థానంలో క్రైస్తవం; రెండవది ఇస్లాం; మూడవది హిందూమతం. అత్యధిక సంఖ్యగల దేశాలు క్రైస్తవాన్ని పాటించేవే. కానీ అనేక దేశాలలో క్రైస్తవ జనాభా తగ్గిపోతూ ఉండడం ఒక గమనించదగిన పరిణామం. ప్రత్యేకంగా యూరప్‌లోకి అనేక దేశాల (మొరాకో, సిరియా, పాక్, బంగ్లాల నుంచి) ప్రజలు పెద్ద సంఖ్యలో వలసలుగా వెళ్లడం ఇందుకు కారణం.

మరో విషయం - సామాజిక కోణం. ఎన్నో క్రైస్తవ దేశ ప్రజలు- ముఖ్యంగా యువత, క్రైస్తవులుగా నమోదు చేసుకోవటానికి ఇష్టపడటంలేదు. మత విశ్వాసాలను ఆచరించడం లేదు. చర్చికి వెళ్లటం లేదు.

క్రైస్తవ మత విశ్వాసాలపట్ల నమ్మకం సన్నగిల్లుతోంది. ఇటీవల పోప్ Re-purposing of churches- గురించి మాట్లాడారు.

Re-purposing అంటే ఏమిటి?

20 సంవత్సరాలుపైగా ప్రార్థన కోసం నిర్దేశించిన చర్చిని వివిధ ప్రయోజనాలకు వాడుతున్నారు. అవి పిజ్జా గృహాలుగా, స్కేట్ పార్కులుగా, నగ్ననృత్యాలు చేసే క్లబ్బులుగా, బార్స్‌గా మారుతున్నాయి. భారతీయ ఆధ్యాత్మిక సంస్థలైన ఇస్కాన్, స్వామి నారాయణ వంటి సంస్థలు కొన్ని చర్చిలను కొనుగోలు చేసి వాటిని హిందూ ప్రార్థనామందిరాలుగా వాడుకొంటున్నారు.

జర్మనీలో 500కి పైగా కేథలిక్ చర్చిలు, 2000 సంవత్సరం నుంచి మూతపడ్డాయి. కెనడాలోని 20శాతం చర్చిలు గత 20 సంవత్సరాలుగా మూతపడుతున్నాయి. చాలా చోట్ల చర్చిలలో పనిచేసే ఉద్యోగస్థులను జీతాలిచ్చుకోలేక తొలగించారు.

1970 నుంచి ఆసియా, ఆఫ్రికాలలో మతం మీదనే నమ్మకం పోయేలా క్రైస్తవం తయారైంది. Nun-Runners అనేది చదవాల్సిన పుస్తకం. సోనియా డౌగల్ వ్రాసిన ఈ పుస్తకంలో ఆసియా దేశాలు- మరీ ముఖ్యంగా కేరళ నుంచి 'సిస్టర్స్'గా తీసుకెళ్లినవారిని ఇతర పనులకు గానీ, లైంగిక వేధింపులకుగానీ గురి చేస్తున్న విషయం ఈ పుస్తకంలో బయటపెట్టారామె.

- Killing of non-believers by Christian rulers and Islamic invaders by forceful conversions; plundering the property, destroying temples, burning libraries, torturing men, and raping women.
- Can we call these inhuman activities sacred acts? Will they earn them a holy place in heaven? Can we call their religious books holy?
- Missionaries projected India in a very bad light, spread lies, and sought money in Europe and America only with ulterior motives. They plan to dismantle Hindu dharma and make India a Christian nation subjugated to British masters.
- Hindu dharma believes in the doctrine, "Truth is one, paths are many." We accepted their faith and belief systems, welcomed them into India, and accommodated them. But invaders (Muslims and Christians) came to India to destroy our dharma, loot our wealth, and enslave us. British rule spread Christianity, and Moghul rule spread Islam. As a result, both of them made us poor.
- Many famous western thinkers, philosophers, and scientists have openly stated that Indian spiritual works of literature and texts have given the clarity of thought and confidence. Eg: Einstein, David Frawley, etc.

డబ్బుతోపాటు దేశీయుల నుండి (వారు ద్వేషించే మతాల నుండి కూడా) చందాలు వసూలు చేస్తారు. చాపక్రింద నీరు మాదిరిగా పనిచేస్తూ ఉంటారు. దీనికి వెనుక ఉన్న కుట్ర ఒక్కటే – భారతదేశంలో హిందువులందరినీ క్రీస్తు అనుయాయులుగా మార్చడమే.

పాపులకు నచ్చేమాట పాపమే

"ఒకసారి నేను ఒక క్రైస్తవ ప్రచారకుని కలిశాను. ఆయన నాకో పుస్తకం ఇచ్చాడు. నేను దాన్ని చదివాను. అందులో– "దేవుణ్ణి చేరుకునేందుకు రోజుకి రెండుసార్లు ప్రార్థన చేస్తూ, ఆదివారం నాడు చర్చికి వెళ్లివస్తుంటే చాలు. ఇతర సమయాల్లో ఎలాంటి భౌతిక సుఖానుభూతులలో మునిగినా పర్వాలేదు" అని ఉంది. ఈనాటి క్రైస్తవ ప్రచారకులు తమ కుతంత్రాలను కొనసాగించడానికి ఈ వాక్యం పనికి వస్తోంది.

– శ్రీ గురూజీ (బంచ్ ఆఫ్ థాట్స్)

మతమార్పిడి తమ లక్ష్యమన్న విషయాన్ని అనేక ప్రముఖ క్రైస్తవ ప్రచారకులు సుస్పష్టంగా ఎన్నోసార్లు ప్రకటించారు. ఆర్టికల్ 30 వల్ల జరుగుతోన్న నష్టాల గురించి, భారత ప్రభుత్వం నియమించిన నియోగి కమీషన్ మతమార్పిళ్ల కుట్రను గురించి గొప్ప పరిశోధననే చేసింది (వాయిస్ ఆఫ్ ఇండియా – ఈ కమీషన్ రిపోర్టును ప్రచురించింది). "క్రైస్తవ ప్రచారకుల ఔదార్యమంతా మతాలు మార్చటానికి పనికివచ్చే ముసుగు" అంటారు శ్రీ నియోగి. ఓటు బ్యాంకు నిర్మాణం కోసం స్వతంత్ర భారతంలో మతమార్పిడులు మరింత విజృంభించాయి. ఈశాన్య రాష్ట్రాలైన నాగాలాండ్, మిజోరం ఇందుకు ఉదాహరణలు.

పాపాన్ని గూర్చి, అది తొలగించుకోవడాన్ని గూర్చి నేటి క్రైస్తవమత ప్రచారకులు చేసే బోధలు వింతగా ఉంటాయి. తొలి మానవ దంపతులు ప్రభువు మాటను అతిక్రమించడం అనే పాపానికి ఫలితంగా మానవులందరూ పుట్టుకతో మహాపాపాత్ములట. వీళ్ల కష్టాలను తొలగించడంకోసమే జీసస్ క్రీస్తు ఆత్మత్యాగం చేశాడట. అదేవిధంగా మానవులు అప్పుడప్పుడు మతగురువుల వద్దకు వెళ్లి తాము చేసిన పాపకృత్యాలన్నీ ఒప్పుకుంటే ఆ పాపాలన్నీ భస్మమైపోతాయట.

వ్యక్తిగతమైన శీలంతో పనిలేకుండా, చేసిన తప్పులను చర్చిలో ఒప్పుకొని కడుక్కొనే(?) సిద్ధాంతంవల్ల మోక్షం లభిస్తుందనే అసత్యం వల్ల సమాజంలో పాపభీతి నశించి, అశాంతి ప్రబలుతోంది. క్రైస్తవ దేశాలలో హింస, అత్యాచారాల శాతం

భారతచరిత్రలో ఎందరో పుణ్యపురుషులు ప్రాణాలు వదిలినప్పుడు - ఓ జ్యోతి బయటకు వెలువడి, ఊర్ధ్వలోకాలవైపు ప్రయాణం చేయడం (పరమేశ్వరునిలో లీనమవడం) వర్ణించబడ్డాయి. (ఉదా: భీష్మపితామహుడు తనువు చాలించాక ఇలానే జరిగింది). లక్షల కోట్ల ఏళ్లుగా భారతదేశంలో పుట్టిన ఎందరో పుణ్యమూర్తులు భగవంతుని చూశారు, మాట్లాడారు.

పెరిగిపోవడానికి ఈ సిద్ధాంతమే కారణం.

ఓ భక్తునికి, పాస్టర్‌కి జరిగిన సంభాషణ ఇటీవల వాట్సప్‌లో చక్కర్లు కొట్టింది. ఆదివారం (కూడా) చర్చికి రాలేకపోతున్న ఓ భక్తుడిని ఆ పాస్టర్‌గారు పరలోకానికి పంపేందుకు ప్రత్యామ్నాయాల్ని అమ్ముతూ బేరాలాడుతున్న ఆడియో అది. చర్చి ఓ వ్యాపార సంస్థగా మారింది. ప్రభుత్వ 'సబ్సిడి' దానికి లభిస్తోంది!

బైబిల్‌పై సంపూర్ణ అధ్యయనం చేసిన ప్రొ॥ వెలగపూడి ప్రకాశరావుగారు (అమెరికా) ఇలా అంటారు– **"బైబిల్‌లో ఏముందో క్రైస్తవులకు తెలియదు, హిందువులకు అస్సలు తెలియదు. మేధావులు గనక బైబిల్‌ను చదివితే అది వారికి రుచించదు అని కచ్చితంగా చెప్తాను. పాశ్చాత్య దేశాలలో ఇదే పరిస్థితి ఉంది. అనాగరిక కథలు, నమ్మశక్యంకాని కథలు, నిరంకుశం, క్రూరమైన ప్రతిపాదనలు, శిక్షలు ఉన్న బైబిల్‌లోని దాదాపు 1100 పద్యాలు (వెర్సెస్) నాగరికులకు వెగటు కలిగిస్తాయి. వ్యక్తి స్వేచ్ఛకి, నైతిక జీవన విధానానికి, విశ్వమానవ సౌభ్రాతృత్వమనే ఉదాత్త చింతనకి, శాస్త్రీయ విజ్ఞానానికి బైబిల్ చాలా దూరం"** భూమి గుండ్రంగా ఉన్నదన్న వారిని, పునర్జన్మ ఉందన్న వాస్తవాన్ని చెప్పిన వారిని క్రైస్తవం అతిక్రూరంగా హింసించింది. వివస్త్రలను చేసి ఊరేగించింది. మత బహిష్కరణ శిక్ష విధించింది. మూకుమ్మడి హత్యలను గావించింది.

బైబిల్‌లో ఏముంది?

- దేవుడు(?) వారం రోజులు సృష్టి చేసి, 7వ రోజున విశ్రాంతి తీసుకున్నాడన్న బైబిల్– 7వ రోజున (అప్పట్లో శనివారం– తర్వాత ఆదివారానికి మార్చారు.) పనిచేసిన వారిని చంపమని ఆదేశించింది. (ఎక్సోడస్ - 35/2).
- అమ్మాయిలకో న్యాయం, అబ్బాయిలకో న్యాయం ఉన్న నిబంధనలు బైబిల్‌లో ఉన్నాయి (21/7). స్త్రీలు యజమానిగా ఉండకూడదు. ఆమె మాటను

వినరాదు, వికలాంగులను చర్చిలోకి రానీయకూడదు – ప్రసాదం (బ్రెడ్) ఇవ్వరాదు. బానిసలను కొనుక్కోవచ్చు, వారిని హింసించవచ్చు, మీ ఇష్టానుసారం వారితో ప్రవర్తించవచ్చు. మాట వినని పిల్లలను రాళ్లతో కొట్టి చంపవచ్చు.

ఇటువంటి మాటలు మనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి.

అన్ని మతాలు ఒకటే అని భావించే వారికి అబ్రహామిక్ మతాల పుస్తకాలలో ఉన్న వాక్కులు అవాక్కయ్యేలా చేస్తాయి.

- ద్వి. కాండ 6/14-15: మీరు ఇతర దేవుళ్లను అనుసరించకూడదు. తన ప్రజలు ఇతర దేవుళ్లను పూజించడం యెహోవా ద్వేషిస్తాడు.
- ద్వి. కాండ 7/1-6: వాళ్ల స్మారక శిలలను ముక్కలు చేయాలి. వారి విగ్రహాలను కాల్చివేయండి.
- ద్వి. కాండ 7/20-26: మీరు రాళ్ల దేవుళ్ల విగ్రహాలను తప్పక కాల్చివేయాలి. వాటిని మీరు బాగా అసహ్యించుకోవాలి. వాటిని మీ ఇంటిలోనికి తీసుకొని రాకూడదు.
- ద్వి. కాండ 13/6-10: ఇతర దేవుళ్లను పూజించమని చెప్పేవారు ఎవరైనా సరే.... నీ స్వంత సోదరుడు, కుమారుడు, కుమార్తె, నీవు ప్రేమించే భార్య అయినా సరే.... వారి మాట వినవద్దు. వారిని వదలవద్దు. మీరు వాళ్లని రాళ్లతో కొట్టి చంపాల్సిందే.
- మత్తయి 10/34-36: నేను ఈ ప్రపంచంలోకి శాంతిని తీసుకుని రాలేదు. కత్తిని తెచ్చాను. ఎందుకంటే నేను తల్లీ కూతుళ్ల మధ్య, అత్తాకోడళ్ల మధ్య విరోధం కలిగించడానికి వచ్చాను.
- మత్తయి 13/38: ప్రపంచంలో రెండే జాతులు–విశ్వాసులు, అవిశ్వాసులు. అవిశ్వాసుల్ని అగ్నిగుండంలో పారవేస్తాను.
- కొరంథీ 5/11,18,20; 6/12,13: ప్రభువు సందేశాన్ని అంగీకరించమని ఇతరులను కూడా ఒత్తిడి చేస్తాము.
- ఈ విధంగా మతమార్పిడికి లైసెన్సు– పరమత ద్వేషం, బలాత్కారం, అసహనం ఉట్టిపడే వాక్యాలు, చదవడానికి జుగుప్స కలిగించే వాక్యాలు, స్త్రీలను

లక్షలాది సంవత్సరాలుగా భారతచరిత్రలో ఎందరో పుణ్యపురుషులు జన్మించారు. సాక్షాత్తు భగవంతుడు పారాడిన నేల. భగవంతుడు అనేకమార్లు ఈ నేలపై అవతరించి, భక్తులను తరింపజేశాడు. రెండు వేల సంవత్సరాల క్రితం పుట్టిన క్రైస్తవం స్వర్గానికి ఎవరు వెళ్తారో, నరకానికి ఎవరు వెళ్తారో నిర్ణయించే ఘనులా? కానేకాదు.

అవమానపరచే వాక్యాలు ఆ పుస్తకాలలో కోకొల్లలు. దాని పరిణామమే కోట్లాది మందిని బలిగొన్న క్రూసేడులు (crusades కూడా జీహాద్ మాదిరి), మంత్రగత్తెల నెపం వేసి స్త్రీలను దహనం చేయడం (witch hunting). 15-18 శతాబ్దాల మధ్యకాలంలో ఐదు లక్షల మందిని ఇలా మంత్రగత్తెలనే నెపం మీద చంపేశారు.

- హిట్లర్ బైబిల్ నుంచి స్ఫూర్తిని పొంది యూదులమీద నరసంహారం (genocide) సాగించాడు.
- క్రైస్తవం మానవ మనస్తత్వాన్ని అర్థం చేసుకోక పోవడంవల్ల అనేక సమస్యలు – ముఖ్యంగా లైంగిక వికృతులు – ఈ 'విశ్వాసుల'లోనికి ప్రవేశించాయి. **శరీరమాద్యం ఖలు ధర్మసాధనం** అని సనాతనధర్మం ఘోషిస్తే.... "శరీరాన్ని ద్వేషించాలని" క్రైస్తవ సిద్ధాంతం చెప్పడంవల్ల క్రైస్తవ సమూహం అశుభ్రతకు, రోగాలకు ఆటపట్టుగా ఉండేవి. క్రైస్తవ మతం లైంగికతను ఆరోగ్యకరమైనదిగా భావించకపోవడంవల్ల అనేక అనర్థాలు చోటు చేసుకొన్నాయి.

ఇతర దేశాలలో క్రైస్తవం క్షీణిస్తోన్న వార్తలు వింటున్నాం కాని క్రైస్తవులే స్వర్గానికి వెళ్తారని నమ్మేవారు మన దేశంలో పెరుగుతున్నారు.

రాజకీయ కారణాల వల్ల మతమార్పిడి ఆంధ్రప్రదేశ్‌లో ఊపందుకొంది. చర్చిల నిర్మాణం విపరీతంగా పెరిగింది. (కానీ 2011 జనగణన ప్రకారం 'క్రైస్తవ జనాభా' తగ్గిందనే తప్పుడు లెక్కలు చూపిస్తున్నారు.)

గత దశాబ్దకాలంలో మతమార్పిడులు విపరీతమయ్యాయి. కొత్త మతం పుచ్చుకొన్న ప్రజలు మన దేవాలయాలను ధ్వంసం చేస్తున్నారు. మన సంస్కృతికి దూరమవుతున్నారు. బొట్టు, భాష మార్చేశారు. స్వామి వివేకానంద చెప్పినట్లు –

> "పొరబాటు చేయకండి. హిందూమతం లేకపోతే ఇండియాకు భవిష్యత్తు లేదు. ఇండియా మొదళ్లు హిందూమతం అనే నేలలో పాతుకొని ఉన్నాయి. ఆ నేలనుండి ఊడబెరికితే, నేలనుండి పీకివేసిన చెట్టు వాడిపోయినట్లు, ఇండియా తప్పక వాడిపోయే ప్రమాదం ఉంది." – అనీబిసెంట్

"ఒక వ్యక్తి మతం మారిపోతే, మన మతస్థులలో ఒక సంఖ్య తగ్గడమే కాదు. మనకో శత్రువు పెరిగినట్లు"– ఇది సత్యం. మతమార్పిడివల్ల సమాజంలో, కుటుంబంలో అశాంతి పెరుగుతోంది. తస్మాత్ జాగ్రత!

✿ ✿ ✿

సర్వమత సామరస్యం – సనాతన ధర్మ ప్రబోధం:

ఒక దేవత మరొకనికి దయ్యం (one man's god is another's devil) అనే పద్ధతిని సనాతన ధర్మం నిరాకరిస్తుంది. గీతాచార్యులు ఇలా అంటారు –

శ్లో : యో యో యాం యాం తనుం భక్తః శ్రద్ధయార్చితుమిచ్ఛతి
తస్య తస్యాచలాం శ్రద్ధాం తామేవ విదధామ్యహమ్
స తయా శ్రద్ధయా యుక్తస్తస్యారాధనమీహతే
లభతే చ తతః కామాన్ మయైవ విహితాన్ హి తాన్ (గీత–7.21/22)

"ఏయే భక్తుడు, ఏయే స్వరూపాన్ని శ్రద్ధాపూర్వకంగా ఆరాధించటానికి ఇష్టపడతాడో వానికి ఉన్న ఆ శ్రద్ధను నేను స్థిరంగా ఉండేటట్లు చేస్తాను. అతడు ఆ శ్రద్ధతో కూడి ఆ దేవతను ఆరాధిస్తాడు. అలా ఆరాధించినందుకు ఫలాన్ని నేనే వానికి అందిస్తాను.

హిందువులు సహజంగా 'సెక్యులర్'

శ్లో : యేఽప్యన్యదేవతాభక్తా యజన్తే శ్రద్ధయాన్వితాః
తేఽపి మామేవ కౌంతేయ యజంత్యవిధిపూర్వకమ్ (గీత–9/23)

– ఓ అర్జునా! ఎవ్వరైతే ఇతర దేవత ఎడల భక్తి గలవారై, శ్రద్ధావంతులై వారిని ఆరాధిస్తున్నారో వాళ్లు కూడా పూజిస్తున్నది నన్నే! అయితే వాళ్లు నన్నే (పరబ్రహ్మను) పూజిస్తున్నారనే విషయం వాళ్లకి తెలియదు.

భగవద్గీతలో బోధించబడిన ఈ విశాల దృక్పథం భారతీయుల హృదయాలలో ఎంతో దృఢంగా నాటుకొనిపోయిన కారణంగా మన దేశంలో దేవుళ్ల విషయంలో

> **దైవాన్ని దర్శించిన ఆధ్యాత్మిక పురుషులెందరో మన నేలపై నడయాడి వెళ్లారు. అటువంటి భక్తులు (క్రీస్తుకి ముందే జన్మించినవారు) నరకానికి వెళ్తారనే వాదన హేతుకరమైనది కాదు. మోసపూరితమైనది.**

కలహాలు ఉండవు. హిందువులు సహజంగానే సెక్యులర్‌గా ఉంటారు. ఇందుకు భిన్నంగా పాశ్చాత్యదేశాల్లో "తన దేవుణ్ణి నమ్మనివారు(?) చంపబడా"లని విదేశీ మతపుస్తకాలలో చెప్పడంవల్లనే ప్రపంచం రక్తసిక్తమయ్యింది.

✿ ✿ ✿

మూఢమతులు

కాకినాడ దగ్గర కరపకి చెందిన ఓ యువతి తన అమ్మ, పిన్నమ్మలతో కలిసి ఉరి వేసుకొన్న విషాదవార్త అప్పటి పత్రికలల్లో చోటుచేసుకుంది (10-7-2017, ఇండియన్ ఎక్స్‌ప్రెస్). "ప్రభువు సన్నిధికి వెళ్తాం - ఈ పాపుల లోకంలో మేం బ్రతకలేం" అని భావించి వారు ఆత్మహత్యలు చేసుకున్నట్లుగా తెలిసింది. ఇందుకు కారణం క్రైస్తవ మత ప్రచారకుల మాటల ప్రభావమే.

✿ ✿ ✿

"(భారతీయులు) ఎంత మంచివాళ్లయినప్పటికి మహాదురదృష్టవంతులు. ఎందుకంటే వీరు అవిశ్వాసులు. పనికిరాని దేవుణ్ణి ప్రార్థించేవారు కాబట్టి కచ్చితంగా నరకానికి పోతారు". అమెరికాలోని ఇల్లినాయిస్‌కు చెందిన డాక్టర్ క్రేగ్ వాదనకు ఆధారం - బైబిల్‌లో మార్క్ 9, మాథ్యు 13, రెవెలేషన్ 14.

గోవా ఘోరాలు

జేవియర్ అనే మతోన్మాది ద్వారా 16వ శతాబ్దంలో క్రైస్తవం గోవాలో అడుగు పెట్టింది. పెద్ద ఎత్తున మతమార్పిడులు జరిగాయి. 280 ముఖ్యమైన హిందూ దేవాలయాలు కూల్చివేయబడ్డాయి. చర్చిలుగా మార్చబడ్డాయి.

స్థానిక భాష అయిన కొంకణిని నిషేధించడంతోపాటు కొంకణి భాషలో ఉన్న గ్రంథాలన్నీ తగలబెట్టమని ఉత్తర్వులు విధించాడు. హిందూ స్త్రీలపై అత్యాచారాలకు ఉసికొల్పాడు. హిందూ సాంప్రదాయ సంగీతాన్ని నిషేధించాడు. పెళ్లిళ్ల వేడుకగా జరపడంపై కట్టడి చేశాడు. శుభకార్యాలపైన నిషేధమే కాదు, పెద్దకర్మలపై ఆంక్షలు

గడ్డుకాలం ముందుంది

బ్రోడెన్ పీఠాన్ని స్థాపించిన కొల్‌నెల్ బ్రోడెన్ 15-8-1811 వ తేదీన వ్రాసిన వీలునామాలో ఎంతో ధనం విరాళంగా ఇవ్వడంలో తన ప్రధాన లక్ష్యం "(క్రైస్తవ) మతగ్రంథాలను సంస్కృత భాషలోనికి అనువదింపచేసి, ఇండియాలో నివసించేవాళ్లనందరినీ క్రైస్తవ మతంలోకి మార్చడమే" అని స్పష్టంగా వ్రాశాడు. క్రైస్తవం, క్రైస్తవ మత గ్రంథాలను సంస్కృతంలోనికి అనువదించాలంటే నిఘంటువులూ, వ్యాకరణం పుస్తకాలూ కావాలి కాబట్టి తాను ఆ పని చేస్తున్నానని ఆయన అభిప్రాయం.

ఇంకా ఎంతోమంది పాశ్చాత్య విమర్శకులు ఈ మతాన్ని అనేకవిధాల విమర్శించారు. తెల్లజాతివాళ్ల క్రింద బానిసదేశంగా ఉన్న ఈ దేశంలో కాని, ఈ దేశం నాగరికతలోకాని, దీని సంస్కృతిలో గాని చెప్పుకొనవలసిన ఉత్తమ లక్షణాలేవీ లేవు, ఉన్నవన్నీ అవలక్షణాలే అని తమ దేశాలవాళ్లకి ప్రచారం చేసి చెప్పడమే కాక అడుగడుగునా ఈ దేశం వాళ్లని అన్ని క్షేత్రాలలోను ఎందుకూ పనికిరాని వాళ్లుగా చిత్రించడమే వీళ్ల ఉద్దేశ్యం. భారతదేశానికి స్వాతంత్ర్యం లభించడానికి పూర్వం ఇలాంటి వ్రాతలు అత్యధికంగా ఉండేవి.

భారతదేశం మీద అధికారం తొలగిపోయిన తరువాత ఇప్పుడా మతస్థులకు ఆ భయం లేకపోవడంతో బాహాటంగా హిందూమత దూషణ చేస్తూ, దాన – భేదోపాయాల ద్వారా క్రైస్తవ మత ప్రచారం ప్రారంభించారు. ధన అధికారాది లోభాలు చూపడం అనే దానోపాయమూ, జాతిద్వేషాలు రెచ్చకొట్టడం అనే భేదోపాయమూ ఈనాడు వాళ్లకు సర్వవిధాలా లాభకరంగా కనబడుతున్నాయి. అందుచేత వాళ్లు తమ అభిప్రాయాన్ని చాలా స్పష్టంగా చెప్పి తదనుగుణంగా

ప్రవర్తిస్తున్నారు.

"1999 సంవత్సరం డిసెంబరు మాసంలో పోపు భారతదేశానికి వచ్చి ఢిల్లీలో కాథలిక్ బిషప్‌ల సమ్మేళనం ఒకటి జరిపాడు. ఆ సమ్మేళనంలో 140 పేజీల పత్రసంచయం (Document) ఒకటి వెలువరించబడింది. దానిలో – భారతదేశంలో ఉన్న కాథలిక్ చర్చి యొక్క ఉద్దేశ్యాలూ, ఆశయాలూ, ఆశలూ ఆవిష్కరించబడ్డాయి : "మొదటి సహస్రాబ్దిలో యూరప్ ఖండం నేలమీద శిలువ (Cross) నిలబెట్టబడింది; రెండవ సహస్రాబ్దిలో అమెరికాలోను, ఆఫ్రికాలోను నిలబెట్టబడింది. ఈ మూడవ క్రైస్తవ శతాబ్దిలో విశాలమూ సారవంతమూ అయిన ఆసియాఖండంలో క్రైస్తవ విశ్వాసానికి సంబంధించిన అపారమైన పంట పండగలదని ప్రార్థిస్తున్నాం" అని ఉద్ఘోషించబడింది (PVCGE. 217).

క్రైస్తవమతం ప్రకారం ఈ జగత్తును దేవుడు ఆరువేల (6000) సంవత్సరాల క్రితం, (క్రీ.పూ. 4004వ సంవత్సరంలో) శూన్యం నుంచి సృష్టించాడు. దేవుడు ఆరు రోజుల పాటు సృష్టి అంతా చేసి, అలసిపోయి, ఏడవ రోజున విశ్రాంతి తీసుకొన్నాడు. అయితే ఈ భూమి ఇతరగ్రహాదులూ (planets మొదలైనవి) కొన్ని లక్షల సంవత్సరాల వయస్సు గలవి అని వైజ్ఞానికులు చేసిన నిర్ణయాల దృష్ట్యా ఈ సిద్ధాంతం ఎంత అసంగతమైనదో ఊహించవచ్చు. ఇలాంటి తమ సిద్ధాంతాలకి విరుద్ధంగా మాట్లాడినందుకు, చర్చి ఎందరో వైజ్ఞానికులను అతిక్రూరంగా పీడించింది, కొంతమందిని హతమార్చింది కూడ.

– ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు వ్రాసిన 'హిందూమతం' పుస్తకంలో

తొలి పలుకులు నుంచి..

పెట్టాడా దుర్మార్గుడు. హిందూ పేర్లపై, భారతీయ వస్త్రధారణపై నిషేధం. ఆఖరికి ఇంట్లో తులసి మొక్కని కలిగి ఉండడాన్ని నేరంగా పరిగణించే పాలనను తీసుకొచ్చాడు. ఈనాటి గోవా స్వరూపానికి కారణం అదే. 22-9-1570 నాటి నుండి గోవాలోని క్రైస్తవ పాలకుడు జేవియర్ చేసిన హిందూ వ్యతిరేక ఆజ్ఞలలో కొన్ని మాత్రమే ఇవి.

(ఆ ధర్మద్రోహి పేరిట నెలకొల్పబడిన పాఠశాలలో హిందూపిల్లలు చదవడం, చదివించడం దౌర్భాగ్యం.) 1947లో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందనుకొంటాం – గోవా విముక్తి 1962 వరకూ జరగలేదు. అయినప్పటికి అక్కడ ఈనాటికీ ఫ్రెంచి సంస్కృతి అనే దయ్యం నగ్నతాండవం చేస్తూనే ఉంది.

- హిందూ జనసంఖ్య తగ్గిన ప్రాంతాలు మన దేశానికి దూరమవుతాయి. (ఉదాహరణకి పాకిస్తాన్‌గా మారిన ప్రాంతాలు, ఈశాన్య భారతంలోని ప్రాంతాలలో భారతదేశ వ్యతిరేక ఉద్యమాలు).
- మతం మారినవారు మన సంస్కృతికి దూరమవుతారు. కట్టు, మాట మారతాయి. బొట్టు మాయమవుతుంది. ఇంటికి తోరణాలు, ముగ్గులు పోతాయి.
- మన దేశంతో ఉన్న emotional attachment పోతుంది. (భారతమాతను తన తల్లిగా భావించడం ప్రశ్నార్థకమవుతుంది).
- హిందూ దేవతలపై ద్వేషం అంకురిస్తుంది. (దేవాలయ ధ్వంసం – అప్పటి గోవా నుంచి ఇటీవల పిఠాపురం ద్వారా జరిగిన సంఘటనలు ఉదాహరణలు).
- మన దేవీదేవతలను దయ్యాలుగా భావిస్తారు. (తిరుపతి లడ్డు ప్రసాదం ఇస్తే పుచ్చుకోరు, తినరు).
- మాతృభాషపై భక్తిశ్రద్ధలు సన్నగిల్లుతాయి – మన నీతి శతకాలు, పద్యాలు వెగటవుతాయి (ఇంగ్లీషు తమ భాషగా భావించే ప్రమాదాలు రానున్నాయి).
- దహన సంస్కారాలు మాని, గోరీలు కట్టడాలు పెరుగుతాయి. (నేలపై చోటు తగ్గిపోతుంది – పోయాక కూడా వీరు భూమికి భారంగా తయారవుతారు).
- అసహనం పెరుగుతుంది. (మన పూజాదికాలు, మంత్రాలు చెవినబడితే దాడి చేస్తారు, తగవులు పెరుగుతాయి).
- మూఢనమ్మకాలవల్ల అనారోగ్యాలు కొనితెచ్చుకుంటారు. (చర్చిలో ఇచ్చే నీళ్లు మందుగా భావించి, రోగాలను పెంచుకొని, మరణించిన ఉదాహరణలు

కోకొల్లలు).

- పాపభీతి నశిస్తుంది. నేరాలు పెరుగుతాయి. (క్రీస్తు పేరు మీద జరిగే హత్యలు క్షమించదగినవని పోప్ (బెనిడిక్ట్-8) చెప్పడంవల్ల - చర్చిలో తన నేరం చెప్పుకుంటే - పాపం పోతుందనే మోసపు మాటల వల్ల).
- సంస్కారహీనత, ప్రభుత్వాన్ని మోసం చేయాలన్న ప్రవృత్తి పెరుగుతాయి. దొంగతనంగా మతాన్ని అవలంబిస్తారు. (ఉద్యోగులలో భారత రాజ్యాంగంపై గౌరవం పోతుంది. రిజర్వేషన్ సౌకర్యం పోతుందని మతం మారిన వైనాన్ని దాచడం, జనాభా లెక్కలలో చూపకపోవటం).
- తాము పాపులమనే భావనవల్ల ఆత్మన్యూనతాభావం ఎదుగుతుంది. (తానే క్రీస్తును చంపినట్లుగా చిత్రీకరించి చెప్పడంవల్ల, ఓ నేర ప్రవృత్తితో క్రైస్తవుడు జీవిస్తాడు-('అమృతస్య పుత్రః' అని సనాతనధర్మం అంటుంది. "మానవులను పాపులని సంబోధించడమే మహాపాపం" అంటారు చికాగో సభలో స్వామి వివేకానంద)
- నైతికతకు క్రైస్తవం దూరం (పరుల భార్యను అనుభవించు, ఆపైన నమ్మకద్రోహం, మోసం, కుట్ర, హత్యచెయ్యి - 2 సమూయేలు 11/6).
- అఖిల భారత సత్య క్రైస్తవ సమాఖ్యకి చెందిన ఓ క్రైస్తవ పాస్టర్ భారతదేశాన్ని రెండు ముక్కలు చేసి మొదటి ముక్కను క్రైస్తవులకు ఇవ్వండి! అని ఒక్క వేదిక మీద ఉపన్యసించాడు. (ఆగస్టు 24, 2021) ఇది యు-ట్యూబ్‌లో మనం చూడవచ్చు. హిందూ గ్రంథాలను చదివినవారు ఎవ్వరూ ఇలా మాట్లాడరు.

- సర్వదేవ నమస్కారః కేశవం ప్రతిగచ్ఛతి

- ఏకం సత్ విప్రాః బహుధా వదంతి

- సర్వే భవన్తు సుఖినః

ఇటువంటి ఉదాత్త హిందూమత ఆలోచనలకు, క్రైస్తవ పుస్తకాలలోని ఆలోచనలకు పొంతన ఉండదు. మతమార్పిడిని అరికట్టుదాం..

దారి తప్పిన బంధువులను దారిలోకి తెద్దాం!

www. hindujanajagritisamiti వీక్షించండి...

Y

Year Calculations and Sense of Antiquity of Indians is Baseless and Meaningless (April Fool)

భారతీయుల సంవత్సరాల లెక్కింపు, కాలగణనం ఆధార రహితం, అశాస్త్రీయం, అర్థరహితం!

EFFECTS:

- British introduced irrational Gregorian calendar, effectively replacing Indian calendars based on celestial movements of planets and stars.
- Bharat's historical, utilitarian and everyday practical calendar system was discarded and ignored.
- People started disbelieving our sages, who had shaped the minds and characters of our people.
- Bharat's texts and literature were made unnecessary, and the British deliberately distorted and destroyed them.
- Whatever British and their stooges wrote became authentic in British India.
- Whatever seemed to be earlier than their 'Year of creation', were dubbed as myths and were made to be believed by our own people here.

FACTS:

- The 'biblical belief constrained British/westerners' say that God created the world around 4000 BCE'; so they went on distorting India's time systems, calendars, calculations and Indian history, which was far more ancient than western myths of `creation.'
- India's time system, time calculations, calendars and ancient Almanacs were developed based on long-study and scientific research.
- Bharat's well-researched sense of 'cyclical' (not linear) time seems to be apt to scientific minds. Our texts contain all the historical details of events, incidents, times, places etc, which may not correspond with the British Gregorian calendar.
- It is evident now that people followed the Indian calendar throughout the globe in ancient times. Sapta- September- 7th month, Ashta-October -8th month, Nava-November- 9th month, and Dasa- December- 10th month is very much evident from the names given to months.
- Westerners started 'April Fools' day to make fun of people who continued to celebrate New-year in the spring, which is in fact, the correct start of the year.
- Carbon-date testing of materials excavated in Saraswathi river basin, Ramasethu etc, would establish the antiquity of our national life.

Year calculations and sense of antiquity of Indians is baseless, meaning less (April fool).

భారతీయుల సంవత్సరాల లెక్కింపు, కాలగణనం ఆధార రహితం, అశాస్త్రీయం, అర్థరహితం!

పంచాగం శాస్త్రీయమైన కాలగణనం

భారతీయులు చెప్పే సంకల్పం:

శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్య బ్రహ్మణః ద్వితీయ పరార్థే.... ..... పార్థివ, అనన్త, కూర్మ, బ్రహ్మవరాహ, శ్వేతవరాహ, ప్రలయ పాద్మ, సావిత్ర, కల్పానాం మధ్యే శ్వేతవరాహకల్పే-

స్వాయంభువ, స్వారోచిష, ఉత్తమ, తామస, రైవత, చాక్షుష, వైవస్వత, సూర్యసావర్ణి, అగ్ని సావర్ణి, బ్రహ్మ సావర్ణి, రుద్ర సావర్ణి, దక్ష సావర్ణి, ఇంద్ర సావర్ణి, వేద సావర్ణాఖ్య చతుర్దశ మన్వంతరాణామ్ మధ్యే, వైవస్వత మన్వంతరే, సప్తవింశతి మహాయుగేషు యా తేషు, అష్టావింశతితమే మహాయుగే, అష్టావింశతి సహస్రాన్విత సప్తథ లక్షాబ్దే - కృతయుగే యా తే, షణ్ణవతి సహస్రాన్విత ద్వాదశ లక్షాబ్దే త్రేతాయుగే యా తే, చతుష్షష్ఠి సహస్రాన్విత అష్టలక్షాబ్దే ద్వాపరయుగే యా తే ద్వాత్రింశ సహస్రాన్విత చతుర్లక్షాబ్దే కలియుగే ప్రథమ పాదే-యుధిష్ఠిర, విక్రమార్క, శాలివాహన, విజయాభినందన, నాగార్జునాది శకానాం మధ్యే శాలివాహన శకే-భార్హస్పత్య, సౌర, చాంద్ర, సావన నక్షత్రాదిమానాంతర్గత చాంద్రమానేన ప్రభవాది, షష్ఠి సంవత్సరాణాం మధ్యే...సంవత్సరే-

ఈ విధమైన కాలగణనం క్రైస్తవ పాలకులకు, మేధావులకు రుచించదు. దీనికి ప్రధాన కారణం ఒక్కటే–బైబిల్ ప్రకారం 'సృష్టి ఆరంభమైనది క్రీ.పూ. 4004 సంవత్సరం ఫిబ్రవరి 10వ తేదీన' అని ఉండడమే. ఈ అశాస్త్రీయ అబద్ధపు లెక్కల ప్రకారం భూమిపై 6024 సంవత్సరాలకు పూర్వం ఏమీ ఉండడానికి వీలు లేదు. అసలు భూమి అనేది ఉండకూడదు. క్రైస్తవ మతగ్రంథంలో వర్ణించిన ప్రకారం దేవుడు ఆరు రోజులలో సృష్టి చేశాడట: తొలిరోజు–**వెలుతురు;** 2వ రోజు–**ఆకాశం;** 3వ రోజు–**పొడిభూమి** (డ్రై ల్యాండ్ అని ఉంది); 4వ రోజు –**సూర్యచంద్రులు, నక్షత్రాలు;** 5వ రోజు – **నీటి జంతువులు, ఎగిరే పక్షులు;** 6వ రోజు – **ఆదం (మనుష్యులు), ఇతర జంతువులు** 7వ రోజు– **విశ్రాంతి.** దీన్ని ఆధారంగా ఒక అశాస్త్రీయ కాలగణనం క్రైస్తవ పాలకులు ప్రచారం చేశారు. (సూర్యసిద్ధాంతం ప్రకారం ఈ మహాయుగంలో ఫాల్గుణ మాస అమావాస్య, గురువారం రాత్రికి అంటే క్రీ॥పూ॥ 310వ సంవత్సరం, ఫిబ్రవరి 17 నాడు కలియుగారంభమైనది.)

దీని వల్ల ఏ దుష్ఫలితాలు కలిగాయి?

సుమారు 6,000 సంవత్సరాలకు పూర్వ చరిత్ర అంతా అబద్ధం అని భావించడం వల్ల రామాయణ, మహాభారతాది ఇతిహాసాలు (అంటే 'ఇలా జరిగింది' అని చెప్పే చరిత్ర గ్రంథాలు) జరగని కథలుగా ప్రచారం చేశారు. వామపక్ష చరిత్రకారులు ఇదే సత్యమని నమ్మారు, నమ్మించారు, నమ్మిస్తున్నారు.

మన దేశం క్రైస్తవపాలకుల కబంధహస్తాలలో బందీగా ఉన్న సమయంలో కలియుగ, విక్రమ సంవత్, శాలివాహన శకాలను ప్రయత్నపూర్వకంగా వాడుక నుండి తొలగించారు. హిందువులలో ఎందరికో నేడు ఈ గణనపై అవగాహనయే లేదంటే అతిశయోక్తి కాదు. మన దేశచరిత్రలో ప్రధానులైన సామ్రాట్టులు–విక్రముడు, శాలివాహనుడు– ఆంగ్లేయ చరిత్రకారుల ప్రకారం వారు అసలు పుట్టనేలేదు. క్రీస్తుశకం, క్రీస్తుపూర్వం అనే ఒక అశాస్త్రీయ విధానం మనపై రుద్దారు– బైబిల్ చెప్పిందని. **భూమి బల్లపరుపుగా ఉందని ఎలా నమ్మబలికారో అలానే భూమి 6024 సంవత్సరం ముందు లేదని ప్రచారం చేయబోయారు కానీ, విజ్ఞానశాస్త్రం భూమి వయసు 4.5–4 బిలియన్ సంవత్సరాలని తేల్చింది. భారతీయ కాలగణన దీనితో సరిపోతుంది.**

> "..నిజంగా చీకటిలో ఉన్న వెనుకటి కాలాన్ని పరిశీలించాలంటే బహు తేజోమంతమైన కరదీపిక కావాలి. కేవలం వారి నాణాలు, పాత్రలు, సమాధులు- వీటివల్ల వైజ్ఞానిక వైభవం ఎప్పుడూ తెలుసుకోలేం. నిష్పక్షపాతంగా ఆలోచించగలిగితే ఒక జాతి సాంస్కృతిక పురోగమనం వారి గ్రంథాల వల్లనే తెలుస్తుంది. భారతీయ వాఙ్మయం, ఇతిహాస పురాణాలు- ఇవన్నీ మన జాతి ఔన్నత్యాన్ని నిరూపిస్తాయి. మన వేద వాఙ్మయం మానవ జాతి మొత్తానికే చాలా పూర్వమైనది, అపూర్వమైనది అని మేధావులు విశ్వసిస్తున్నారు."
>
> - శ్రీ సద్గురు శివానందమూర్తి

స్వామి వివేకానంద చెప్పినట్లు, **'నూతన శాస్త్రీయ ఆవిష్కరణలన్నీ మన సనాతనధర్మానికి ప్రామాణికం అవుతాయి.'**

- సరస్వతీ నది పౌరాణిక కల్పన అని వ్రాసిన కుహనా చరిత్రకారుల నోళ్ల మూతపడేలా శ్రీ వాకంకర్, శ్రీ యు.ఆర్. రావు, శ్రీ కళ్యాణ రామన్ వంటి శాస్త్రవేత్తలు సరస్వతీ నదీ పరీవాహక ప్రాంతాన్ని గూర్చి అనేక పరిశోధనలు చేశారు. పురాతత్త్వ శాస్త్రంలో అగ్రగణ్యుడైన శ్రీ వాకంకర్- సరస్వతీ నది 19,000 సంవత్సరాల క్రితం ఎండిపోయింది అనే వాస్తవాన్ని వెలికితీశారు.
- ఎలాగైతే నేడు గంగా-యమున తీరప్రాంతాలలో దివ్య భూములున్నాయో, సరస్వతీ నదీ పరీవాహక ప్రాంతాలలో 1,400కు పైగా క్షేత్రాలు పురాణాలలో వర్ణించబడ్డాయి. వీటికి సంబంధించిన సమాచారం వెలికితీయడంలో శ్రీ వాకంకర్ చేసిన పరిశోధనల కారణంగా భారతదేశ ప్రాచీనత గురించిన ఆధారాలు లభించినట్లయింది. అంతేకాదు, శ్రీ వాకంకర్ మధ్యప్రదేశ్‌లోని భీమ్‌బైఠ్‌కీ అనే గుహలలో వేయబడిన రంగురంగు చిత్రాలను వెలుగులోకి తీసుకుని వచ్చారు. దీనిని బట్టి 'బొమ్మలు వేయడం' వచ్చిన 'నాగరికుడైన' మనిషి 20,000 సంవత్సరాల క్రితమే ఉన్నాడని ఋజువు అయింది కదా. ఇప్పటికీ చెక్కు చెదరని రంగులలో మనుషులు, జంతువుల బొమ్మలు, గుఱ్ఱంపై కూర్చుని వేటాడుతోన్న మనిషిలాంటి చిత్రాలను చూడవచ్చు (ఈ గుహలు

గర్వించే విషయాలకు వక్రభాష్యం

భారతదేశచరిత్ర అంటే 195 కోట్ల సంవత్సరాల పైచిలుకు కాలం పాటు జరిగిన మానవ చరిత్ర. సృష్టి జరిగినప్పటినుండి ప్రపంచమంతటికీ నాగరికతను అందించిన దేశం మనది. కోట్లాది సంవత్సరాలున్న భారత చరిత్ర వ్రాయడం సామాన్య విషయం కాదు. అందువల్లనే మన పురాణాలు ఈ కాలచక్రంలోని ప్రాముఖ్య విషయాలను మాత్రమే అందించాయి.

మనకు లభిస్తోన్న అపార వాఙ్మయంలో గడచిన కల్పాలలోని కథలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు 'దేవీభాగవతం'లో చెప్పబడిన భండాసుర వధ మొదలైన కథలు పద్మకల్పంలోవి. గజేంద్రమోక్షం కథ 4వ మనువు అయిన తామసుని కాలంలో జరిగింది. అంటే సుమారు 100 కోట్ల సంవత్సరాల క్రిందటిది. ఇలా బ్రహ్మదేవుని అనేక కల్పాలలో జరిగినవి చెప్పేవే మన పురాణాలు.

వలసవాదులు, వామపక్షవాదులు మన పురాణాలను, ఇతిహాసాలను పుక్కిట పురాణాలుగా పరిగణించడం వారి మనో దౌర్బల్యాన్ని (పిడివాద తత్వాన్ని) సూచిస్తోంది.

పంచపాండవులలో ఒకడైన భీమసేనుని పేరిట వ్యవహరించడం కూడా మహాభారతం చారిత్రక సత్యమని ఋజువు చేస్తోంది. ఈ గుహలు UNESCOచే గుర్తించబడ్డాయి).

- హబీబ్‌గంజ్ దగ్గర కొండలు, గుహలలో 30,000 సంవత్సరాలకు ముందే మనిషి ఉన్నట్టు సాక్ష్యాలు దొరికాయి.
- తెలంగాణాలోని కరీంనగర్ జిల్లాలో మానవ దేహ సమాధులు కొన్ని బయటపడ్డాయి. ఇవన్నీ పరిశోధకులు ప్రీ హిస్టారిక్-అంటే చరిత్రకు అందని పూర్వకాలం నాటివి-అని మాత్రమే నిర్ణయించారు.

ఆంత్రోపాలజీ ఏం చెప్తోంది?

దాదాపు 40,000 సంవత్సరాల క్రితం యురేసియా ప్రాంతాలలో ఒక ఆది మానవ తెగ ఉండేవారు అని, వారికి నియాండెర్టల్‌గా శాస్త్రీయ నామం ఉందని

శ్రీమద్భాగవత మహాపురాణం తృతీయ స్కంధంలో కాలగణన గురించి విదురుని సందేహాలకు మైత్రేయ మహర్షి జవాబు చెప్పాడు.

మానవుల కాలగణనం: ఒక పగలు, ఒక రాత్రి కలిస్తే ఒక రోజు. ఏడు రోజులు– వారం; రెండు వారాలు–పక్షం; రెండు పక్షాలు–మాసం; రెండేసి మాసాలు –ఒక ఋతువు; పన్నెండు మాసాలు– ఓ సంవత్సరం; రెండు అయనాలు ఒక సంవత్సరం... ప్రభవాది సంవత్సరాలు చక్రంలో తిరుగుతాయి.

దేవగణనం: రెండు అయనాలు దేవతలకు ఒక పగలు, ఒక రాత్రి. 360 మనుష్య సంవత్సరాలు ఒక దివ్య సంవత్సరం అంటారు.

కృతయుగం: 4,000 దివ్య సంవత్సరాలు (సంధిసంధ్యాశం కలిపి 4,800 సంవత్సరాలు). ఇది మానవ కాలంలో 17,28,000 సంవత్సరాలు.

మైత్రేయ మహర్షి లోకానుసారం 4 యుగాల పరిమాణాన్ని ఇలా పేర్కొన్నాడు

మనుష్య లోకం	**పితృలోకం**	**దేవలోకం**	**బృహస్పతి లోకం**	**ప్రజాపతి లోకం**
ఒక సంవత్సరం	12 రోజులు	ఒక రోజు	5 ఘడియలు	–
60 సంవత్సరాలు	2 సం॥లు	ఋతువు	5 రోజులు	నిమిషం
కలియుగం (4,32,000 సం.)	14,400సం.	1,200సం.	100 సం.	6ఘడియలు
ద్వాపరయుగం (8,64,000 సం.)	28,800 సం.	2,400 సం.	200 సం.	12 వి.
త్రేతాయుగం (12,96,000 సం.)	43,200 సం.	3,600 సం.	300 సం.	18 వి.
కృతయుగం (17,28,000 సం.)	57,600 సం.	4,800 సం.	400 సం.	24 వి.
మహాయుగం (43,20,000సం.)	1,44,000సం.	12,000సం.	1,000 సం.	1 ఘడియ
మన్వంతరం (30,67,20,000 సం.)	1,00,88,000సం.	9,24,000సం.	77,000సం.	1రోజు
కల్పం (432,00,00,000 సం.)	14,40,00,000సం.	1,20,00,000సం.	10,00,000సం.	1పక్షం

ఈ కాల గణనం చూస్తే ఆశ్చర్యం కలుగుతుంది. బైబిల్‌లో ఉన్నదంతా సత్యం అని నమ్మమంటే–భూమి బల్లపరుపుగా, ఆరు వేల ఏళ్ల క్రితం పుట్టిందని నమ్మాలి. ఆధునిక శాస్త్రం కూడా ఒప్పుకోదే!

ఆంత్రోపాలజిస్టులు చెబుతున్నారు. ఈ మానవుడు వాతావరణ అననుకూలత కారణంగా, రోగాల కారణంగా అంతరించాడని వారి పరిశోధనల సారాంశం. వీరు (స్త్రీ-పురుషులు) చాలా బలిష్టంగా, ఎత్తుగా ఉండేవారని, వారి జీన్స్ ఇప్పటికీ ఆసియా దేశస్థులకు ఉన్నాయని వారి పరిశోధన. ఈ నియాండెర్టల్ ఆఫ్రికాలో 20,000 సంవత్సరాల క్రితం ఆధునిక మానవుడు ఉండేవాడని - వాడికీ నియాండెర్టల్‌ల కలయిక జన్యుపరంగా పోలికలు ఉన్న జాతి ఏర్పడిందని కూడా పరిశోధకులు పేర్కొన్నారు.

అటువంటప్పుడు బైబిల్‌లోని సృష్టి సిద్ధాంతం అసత్యమే కదా!

- ఇప్పుడు కార్బన్ డేటింగ్ అనే ప్రక్రియ ద్వారా ఆ వస్తువు వయస్సుని కనుక్కోవచ్చు-ప్రాచీన రాయి వయసు ఎంత అని అంతర్జాలంలో అడిగి చూడండి-అది 4.375 బిలియన్ సంవత్సరాలు అని చెబుతుంది. మరి 6,000 సంవత్సరాల బైబిల్ ఎంత తప్పుడు సిద్ధాంతమో అవగతమౌతుంది.
- ప్రాచీన దేవాలయం-11,500 సంవత్సరాలుగా చరిత్రకారులు పేర్కొన్నారు.
- 7,000 సంవత్సరాల దేవతా విగ్రహాలు ఎన్నో ఉన్నాయని చరిత్రకారులు అంటున్నారు.
- ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌లలో ధ్వంసం చేసిన విగ్రహాలు వేల సంవత్సరాల పురాతనమైనవి.
- పశ్చిమబెంగాల్‌కు చెందిన ఇద్దరు భూగర్భ శాస్త్ర పరిశోధకులు మన దేశంలో ఉన్న ప్రాచీనమైన, ప్రపంచంలో 2వ స్థానంలో ఉన్న రాక్(శిల)ను గుర్తించారు. దీని వయసు 4.568 మిలియన్ సంవత్సరాలు. ఇది వింటేనే ఆశ్చర్యం కలుగుతుంది. ఈశాన్య రాష్ట్రాలలో కూడా డా॥ మజుందార్ బృందం 1981లోనే నిర్వహించిన పరిశోధనలో 4.400 మిలియన్ సంవత్సరాలు ఉన్న శిల్పాన్ని కనుక్కున్నారు. పరీక్షల నిమిత్తం చైనా (Academy of Geological Sciences, Beijing) దేశానికి పంపారు.

భారతదేశ చరిత్ర రెండు భాగాలు. మొదటిది పూర్వ చరిత్ర కాలం. ఈ చరిత్ర అంతా పురాణాలు, ఇతిహాసాల ద్వారా మనకు అందుతోన్న లక్షలు, కోట్ల సంవత్సరాల చరిత్ర. కుహనా మేధావులు, నాస్తికులు, క్రైస్తవ మిషనరీలకు ఈ

అనేక భారతీయ సంప్రదాయాలు విదేశాలకు వ్యాపించినట్లే **'మాస విభాగ పద్ధతి'** కూడా ఇక్కడ నుంచే విశ్వమంతా వ్యాపించింది. కానీ, మధ్యకాలంలో పాశ్చాత్యులు సంవత్సర ప్రారంభాన్ని, నెలల పేర్లనీ మార్చుకొన్నారు. సంస్కృత జన్యములైన పేర్లు ఇప్పటికీ కొన్ని నిలిచి ఉండటాన్ని గమనించవచ్చు.

1. మార్చి... తొలి మాసంగా ఉండేది!

....

7. సెప్టెంబర్ (సప్తమ)

8. అక్టోబర్ (అష్టమ)

9. నవంబర్ (నవమ)

10. డిసెంబర్ (దశమ)

......

12. ఫిబ్రవరి (ఆఖరి నెల కావటం వల్లనే మిగతా రోజులు ఇక్కడ సర్దబడ్డాయి.)

తరచూ మారిపోయే రాజకీయ పరిస్థితులను అనుసరించి నెలలు పేర్లు మార్చుకొనే సంస్కృతి పాశ్చాత్యులది. ఉదా॥ జూలియస్ సీజర్ పేరిట 'జూలై' నెల, ఆగస్టేయన్ పేరిట 'ఆగస్టు' నెల అవతరించాయి. రాముడు పుట్టిన నెల - అనాదిగా చైత్రమాసంగానే ఉంది. దాన్ని మార్చకపోవటం గమనించదగినది.

కాలగణనం నమ్మబుద్ధి కాదు. రెండవది చారిత్రకం - మన చరిత్రకారుల దృష్టికి అందగలిగినది. అది సా.శ.పూ. 4932 సంవత్సరం నుండి మాత్రమే చారిత్రక కాలాన్ని నిర్ణయించడాన్ని కలియుగ ఆరంభాన్ని ప్రాతిపదికగా తీసుకోవచ్చు.

కలియుగం శ్రీ కృష్ణ నిర్యాణం జరిగిన రోజునే ప్రారంభం అయింది. మత్స్యపురాణంలోని శ్లోకం- ఈ విషయాన్ని చెపుతోంది.

శ్లో : యస్మిన్ కృష్ణో దివం యాతస్తస్మిన్నేవతదాహని ।

ప్రతిపన్నం కలియుగం ప్రమాణం తస్య మే శృణు ॥

(అధ్యాయం-27, శ్లోకం 51,52)

– కలియుగ ఆరంభం గురించి తెలియజేస్తుంది. శ్రీకృష్ణ నిర్యాణ శకం అని చెప్పదగినది కలియుగం.

ఆ తరువాత పరీక్షిత్తు పట్టాభిషేకం జరిగింది–అది ఒకటవ సంవత్సరంగా భావిస్తే, చరిత్ర ప్రసిద్ధమైన ద్వారకా నగరం సముద్రంలో మునిగిపోయినది 4వ సంవత్సరం. శ్రీవేదవ్యాసునిచే 'జయం' అనే పేరున్న భారత రచన ప్రారంభించినది 8వ సంవత్సరం కలియుగానంతరం.

ప్రాచీన వేదవాఙ్మయాన్ని ఆధునిక శాస్త్రవిజ్ఞానంతో అనుసంధానం చేస్తే సమాజ హితమైన ఆవిష్కరణలు జరుగుతాయి. అవార్డులన్నీ మనలనే వరిస్తాయి.

భూమి, సృష్టి, మానవుడు, నాగరికత, పురాణాలు, రఘువంశం,
రాముడు... అన్నీ చరిత్రకు అందనంత పురాతన కాలం.
సృష్టి రహస్యాన్ని శాస్త్ర విజ్ఞానం అందుకో (తెలుసుకో)
గలుగుతుందా?! దానికి సమయం పడుతుంది.
దీనిపై పరిశోధనలు చేస్తే నోబుల్ బహుమతులు మనవే!

Z

Zero Contribution by Indians in Science and Technology

భారతీయులకు శాస్త్రవిజ్ఞానమే తెలియదు!

EFFECTS:

- Many of Bharat's scientists believed in false propaganda and developed a feeling of inferiority complex.
- The actual and absolute contributions of Bharatiya scientists, whether in ancient times or modern times, were never credited to Indians. They were far ahead of European scientific thought process which was controlled by regressive churches.
- Even though western scientists always acknowledged that the standards of Indian sciences were high, they desisted from scientific exchanges and collaborations with Indian scientists.
- We were forced to believe that we can't accomplish big achievements in the field of science and technology and were compelled to beg for transfer of knowhow!

FACTS:

- Bharateeya scientific achievements were translated into Arabic and from Arabic to Spanish in Al Andalus by several Churches in Spain, which were dedicated for Arabic to Spanish translation. It was those translations which inspired and fired the renaissance movement in Europe.
- Bharat had the monopoly in Zinc manufacturing. The Europeans stole the process from Bharat and projected as their invention.
- Beginning with 'zero,' numerals, counting systems, algebra, trigonometry and other arithmetic knowledge systems were the contribution of Indians.
- Despite British rulers denying support to 'Science and Technology' for political reasons, Indian scientists had shown astonishing creativity and outstanding scientific achievement. They were far ahead of western scientists in terms of scientific discoveries and inventions.
- "We owe a lot to Indians, who taught us how to count through the decimal system, without which no worthwhile scientific discovery could have been made", says Albert Einstein.
- Swami Vivekananda has said these words about 125 years ago.
- Indian antiquity has given the earliest scientific physicians (Sushruta & Charaka). India has contributed to modern medical sciences by discovering various chemicals, and taught how to treat mis-shapen ears and noses. Mathematics, algebra, geometry, astronomy, and the triumph of modern science- mixed mathematics- were all invented in India.

Zero contribution by
Indians in science and technology

భారతీయులకు శాస్త్రవిజ్ఞానమే తెలియదు

విజ్ఞానశాస్త్రంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన దేశం మనది

విజ్ఞానశాస్త్ర సూర్యుడు పశ్చిమంలో ఉదయించాడని, తూర్పు దేశాలకు సైన్సు తెలియదనే దుష్ప్రచారం బ్రిటిష్‌వారు చేశారు. ఇటువంటి భావన బాగా ప్రచారం అయి మనకు ఒక వైజ్ఞానిక పరంపర ఉందని సత్యాన్ని ఎవరైనా ఆవిష్కరిస్తే వలసవాదుల మానసికపుత్రులు, దేశద్రోహ వామపక్షీయులు తిరగబడతారు. మన తాతలు కోతులు, అనాగరికులు అంటే వీరికి సంతోషం – అదొక మానసిక రోగం.

ఆధునిక విజ్ఞానశాస్త్రం మరియు సాంకేతికతకు సంబంధించిన ఆవిష్కరణలు ప్రాచీన భారతదేశంలో ఉన్నాయనటానికి అనేక సాక్ష్యాలు రామాయణ, మహాభారతాది గ్రంథాలలో, ఆయుర్వేద శాస్త్ర గ్రంథాలలో మనకి కనబడుతాయి. 'స్టెమ్‌సెల్ టెక్నాలజీ', విమాన చాలనం, ప్లాస్టిక్ సర్జరీ, అణుయుద్ధాలు, జెనిటిక్ సైన్సు, క్లోనింగ్ వీటిలో కొన్ని.

డా॥ ఓపెన్ హీమర్‌కు భారతీయ విజ్ఞాన గ్రంథాలను గురించి జ్ఞానం ఉన్నది. జూలై 16, 1945లో జరిపిన ఆటంబాంబు (Trinity) పరీక్ష తర్వాత ఆయన భగవద్గీతలోని శ్లోకాలను గుర్తు చేసుకొన్నాడు.

దివి సూర్య సహస్రస్య (గీత–11–12) 'వేయి సూర్యుల కాంతి ఒకే సమయంలో

ఆకాశం మధ్యలో ప్రభవిస్తే ఎలా ఉంటుందో, అలా ఈ విస్ఫోటనం ఉంది అన్నారు ఆయన. 'ది టావో ఆఫ్ ఫిజిక్స్' అనే గ్రంథంలో డా॥ ఓపెన్ హీమర్ ఆధునిక భౌతిక శాస్త్రంలో పేరు పొందినవీ, శాస్త్రీయ విజయాలుగా పొంగిపోతున్నవన్నీ పురాతన హైందవ జ్ఞానం నుండి స్ఫూర్తి పొందినవే, పునర్నిర్మించినవే అన్నారు. ఇంచుమించు ఇదేమాట ప్రధాని మోదీ ఓ వైద్యుల సమావేశంలో ఉదహరించినప్పుడు వలసవాద కుహనా మేధావులు ఘాటుగా స్పందించారు.

శాస్త్ర విజ్ఞానానికి తగని భాష్యాలు అంటూ ఓ వలసవాద వారసుడు ఓ దినపత్రికలో ఈ వ్యాసం వ్రాసాడు. ప్రాచీన కాలం నుంచి మనదేశంలో సైన్సు ఉందన్నారని ఆగ్రహిస్తూ సాగింది ఆ వ్యాసం.

ప్లాస్టిక్ సర్జరీకి ఆద్యులు సుశ్రుతాది ఋషులు అని అంటే వీరు తేళ్ళు, జెర్రులు ప్రాకినట్లు అవుతారు ఎందుకో?

వైమానికశాస్త్రానికి భరద్వాజ మహర్షి ఆద్యులంటే వీరు మెచ్చరు. దేశవ్యాప్తంగా ఇంజనీరింగ్ విద్యార్థులకి ఐచ్ఛికంగా (optional) 'భారతీయ జ్ఞాన వ్యవస్థలు' అనే పాఠ్యాంశాన్ని ప్రవేశ పెడదామని భావించటం ఈ దేశ ద్రోహుల దృష్టిలో ద్రోహం.

వేదగణితాన్ని ప్రవేశపెడతామని అంటే 'కాషాయీకరణ' అంటూ గగ్గోలుపెట్టిన ఓ కుహనామేధావికి వేదగణితంలోని సూత్రాలను గురించి ఈ గ్రంథకర్త తెలియజెప్పినప్పుడు, ఆసక్తిగా విని- "ఓహో! ఇదా" అని విస్తుపోయాడు. వ్యతిరేకించాలని వ్యతిరేకించడం తప్ప అందులో ప్రవేశం ఉండి కాదు.

భారతమాత సంతానమే తన తల్లి వైభవాన్ని, ఔన్నత్యాన్ని గుర్తించక పోవడానికి కారణమేమిటో?

"ఇప్పుడున్న విద్యా విధానమే ఈ మానసికతకు కారణం- యువతరానికి ప్రాచీన వైభవ విశేషాలను అందించకపోవడమే. భారతదేశం జ్ఞానదేశం. యుగాల నుండి మహర్షుల తపశ్శక్తితో ఆవిష్కృతమైన దివ్యజ్ఞానం - భౌతిక, ధార్మిక, ఆధ్యాత్మిక రహస్యాలను విశ్వానికి అందించింది. పరాయిదాడులతో, స్వదేశీయుల ఉదాసీన నిర్లక్ష్య ధోరణులతో విస్మరింపబడిన ప్రాచీన వైభవం - ఆశ్చర్యకరంగా నేటికీ అదృశ్యధారగానైనా మిగిలి ఉంది" అంటారు బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మగారు.

నేటి యువత పాశ్చాత్య జీవన విధానంపట్ల ఆకర్షితులైనారు. 'శాస్త్ర విజ్ఞానమంతా పాశ్చాత్యుల వరం' అని భావిస్తున్నారు. భారతదేశం ఆధ్యాత్మిక రంగంలో, ధర్మ దర్శన రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించిందంటే ఒప్పుకుంటారేమోగాని, వైజ్ఞానిక క్షేత్రంలో భారతదేశంలో అంతటా అంధకారం వ్యాపించి ఉందని నమ్మేవారే ఎక్కువ. ఈ భావన కారణంగానే పాశ్చాత్య అనుకరణ ఊపందుకుంది. ప్రాచీనకాలంలో భారతదేశంలో సాధించిన పరిశోధనలను, విజయాలను నిష్పక్షపాతంగా సమీక్షిస్తే నిజం గ్రహించగలుగుతారు.

ఏ సైన్సు లేకుండానే ఇంతటి పెద్ద కట్టడాలు కట్టగలిగేవారా?

పురాతనకాలంలో భారతదేశంలో తయారైన ఉత్పత్తులను, కట్టడాలను సరిగ్గా పరిశోధిస్తే విజ్ఞానశాస్త్రంలో మనం అధిరోహించిన శిఖరాలు దర్శనమిస్తాయి.

జేమ్స్ ఫెర్గుసన్ తాను రచించిన History of Indian & Eastern Architecture గ్రంథ ప్రవేశికలో – "భారతీయ నిర్మాణకళ ఒక సజీవకళ. ఈ భారతీయకళలో యథార్థ మూలసూత్రాలను ఆచరణ రూపంలో చూడవచ్చు. దీని ఆధారంగానే ఐరోపాలో నిర్మాణ కళ వ్యాప్తి చెందింది" అని అంటారు. భారతీయులు నిర్మించిన ఉత్తమ భవనాలను చూడగలిగినవారు ఈ రంగంలో విజయసాధన మార్గాలను తెలుసుకోగలుగుతారు.

క్రీ.పూ. 3000 నాటికే మొహంజోదారో నాగరికత పూర్తిగా అభివృద్ధి చెందిందని తెలుస్తోంది. ఈ కట్టడాలను పరీక్షిస్తే వాటిని నిర్మాణం చేసినవారు ఎంతటి మేటి శాస్త్రజ్ఞులో అర్థమవుతుంది. కళాత్మకంగా, నాణ్యతగా కట్టిన ఈ శిల్పకళ నిర్మాతలు ధన్యులు.

సాంప్రదాయ ప్రతిభ కలిగిన భారతీయ శిల్పులు–ముందుగా కలపతో చేసిన నిర్మాణాల సూక్ష్మాతిసూక్ష్మ వివరాలతో శిలలపై చెక్కేవారు. ఏడు నుంచి పదవ శతాబ్ది కాలంలో శిలా శిల్పకళ అత్యున్నతంగా పురోభివృద్ధి చెందింది. మానవ ఊహకు అందని దేవాలయాలు, కట్టడాలు నిర్మించబడ్డాయి. ఎల్లోరా (మహారాష్ట్ర)లోని కైలాస దేవాలయం ఓ అద్భుతం. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఏకశిలా నిర్మాణం. పై నుండి ప్రారంభించబడి, అధోముఖంగా చెక్కబడిన శాస్త్రీయ వైభవం ఈ దేవాలయం. దీన్ని నిర్మించటానికి "సైన్సు" కావాలి కదా!

గ్రీకు భాషలో అతి పెద్ద సంఖ్య 10,000 myriad దీనికి భిన్నంగా భారతదేశంలో వేదాలలో 10^{12} ప్రసక్తి (మహాపద్మము) కనిపిస్తుంది. 10^{17} (పరార్థము) వరకు అంకెలు భారతీయులకు తెలుసు.

సా.శ.పూ. 200 నాటి పింగళ ఛందస్సూత్రాలలో సున్నా (పూర్ణం) ప్రసక్తి స్పష్టంగా ఉంది.

– Prof G.B. Halstead in American Mathematical Monthly.

అఖండ భారత్‌లోని సింధు ప్రాంతంలో లభ్యమైన అపూర్వ స్నానఘట్టం ప్రాచీన శాస్త్ర విజ్ఞానానికి ఓ ప్రతీక. 11.89×7.01×2.4 మీటర్ల పరిమాణంలో ఉన్న స్నానఘట్టం రాజ ప్రాంగణంలో ఉంది. ఎంత శాస్త్ర విజ్ఞానం ఉంటే ఇటువంటి కట్టడాలు నిర్మించగలుగుతారు?

లోథాల్ రేవు నిర్మాణం మరో శాస్త్రీయ అద్భుతం. సముద్ర ప్రవాహ వేగాన్ని దృష్టిలో ఉంచుకుని దీని నిర్మాణం జరిగింది. సముద్రపు ఆటుపోటులకు అనుగుణంగా నిర్మించిన రేవు పట్టణం ఇది. కనీసపు లోతు ఎల్లకాలం ఉండి, ఓడలు తేలి ఉండేలా చేసిన ఈ నిర్మాణం ఆధునిక శాస్త్రవేత్తలకు అద్భుతంగా అనిపిస్తుంది.

ఖగోళశాస్త్రం:

క్రైస్తవ మతగ్రంథంలో భూమి బల్లపరుపుగా ఉంటుందని వ్రాసి ఉందట, అందుకని గుండ్రంగా ఉందన్న వారిని శిక్షించిన (కోపర్నికస్: సా.శ.1473-1543) కాలానికి వేయి సంవత్సరాల పూర్వమే (సా.శ.499) భారతదేశంలో ఖగోళ శాస్త్రవేత్త ఆర్యభట్ట వ్రాసిన **ఆర్యభట్టీయం**లోని 4వ ప్రకరణంలో 6వ పద్యపాదాన్ని చూద్దాం!

వృత్తభ పంజరమధ్యే కక్ష్యాపరివేష్టితః ఖ మధ్యగతః
మృజ్జలశిఖి వాయుమయో భగోలః సర్వతోవృత్తః

– భూగోళం వర్తులాకారచక్ర అంతరిక్ష మధ్యభాగంలో వ్రేలాడుతూ 'భ'గోళ కేంద్రంలో గ్రహకక్ష్యలతో ఆవృతమై నీరు, నేల, అగ్ని, గాలితో కూడి ఉన్నది.

భూగోళం అనే మాట భారతీయులకు అనాదిగా తెలుసును. గ్రహ భ్రమణ కాలాన్ని ఆర్యభట్ట (5వ శతాబ్దం) ఎలా పేర్కొన్నాడో, ఆధునిక శాస్త్రజ్ఞులు ఏమన్నారో

అనంతం (Infinity)

అనంతానికి సంబంధించిన భావన వేదాలలో విస్తృతంగా కనిపిస్తుంది. ఇందుకు ఉదాహరణయే ఈ శాంతి మంత్రం.

పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్పూర్ణముదచ్యతే ।

పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే ।

– ఈ ప్రపంచం అనంతం. ఎవరిలోంచి ఇది ఉద్భవిస్తుందో, ఆ పరమాత్మ కూడా అనంతుడే. అనంతంలోంచి అనంతాన్ని తీసివేస్తే మిగిలేది అనంతమే.

పైథాగరస్ క్రీ.పూ. 550 నాటి వాడయితే, శుల్బసూత్రాలు ఎంత లేదన్నా క్రీ.పూ. 800కు చెందినవి. భారతీయ విద్యావేత్తలు విజ్ఞానాన్ని తమ సొత్తుగా భావించేవారు కాదు. తమ పరిశోధన ఫలితాల వెనకాల తమ పేరును తగిలించుకోలేదు. 'పేటెంటు'లను ఎరుగరు.

ఈ పట్టికలో గమనించవచ్చు.

గ్రహము	ఆర్యభట్ట ఆవిష్కరణ	ఆధునిక శాస్త్రజ్ఞులు చెప్పినది
1. భూమి (తన చుట్టూ తాను)	365.258 రోజులు	365.265 రోజులు
2. చంద్రుడు (భూమి చుట్టూ)	27.322 రోజులు	27.322 రోజులు
3. అంగారకుడు	1.881 సం॥లు	1.881 స॥లు
4. బృహస్పతి	11.861 సం॥లు	11.862 సం॥లు
5. శని	29.477 సం॥లు	29.458 సం॥లు

భాస్కరాచార్యులు, ఆర్యభట్ట, నీలకంఠుడు మొదలైనవారంతా భారతీయ ఖగోళ శాస్త్ర ఆవిష్కర్తలు. ఏ విధమైన శాస్త్ర విజ్ఞానం లేకుండానే ఆవిష్కరణలు గావించారా? ఆధునిక పరికరాలైన టెలిస్కోప్ మొదలైనవి లేకుండగానే ఇటువంటి సూర్యోదయ, సూర్యాస్తమయ సమయాలను, గ్రహణాది ఖగోళ అద్భుతాలను ఆవిష్కరించే

పంచలక్షణాలు

అధునాతన యంత్రశాస్త్రం (మెకానిక్స్)లో చెప్పబడినట్లుగానే అయిదు రకాల చలనాలు actions పదార్థాలకున్నట్లు 'తర్కసంగ్రహం' ప్రథమాధ్యాయంలో ఇలా ప్రస్తావించారు.

ఉత్క్షేపణా పక్షేపణా కుంచన ప్రసారణ గమనాని పంచకర్మాణి ॥

– పైకి ఎగురుట, క్రింద పడుట, ముడుచుకుపోవుట, వ్యాకోచించుట, కదలుట అనే అయిదు లక్షణాలు పదార్థాలకు ఉంటాయి.

క్రీ.పూ. 3వ శతాబ్దినాటి కౌటిల్యుని 'అర్థశాస్త్రం'లో బంగారాన్ని తూచే కొలమానాలు; వెండి, మణులు తూచేందుకు కొలమానాలు వేర్వేరుగా ఉన్నాయి.

'పంచాంగకర్తలు' శాస్త్రజ్ఞులు కారా? (అంగ్లం రానంత మాత్రాన!)

రసాయన శాస్త్రము

- బంగారము, వెండి, రాగి, ఇనుము, సీసము, తగరము వంటి లోహాలను గురించి వేదాలలో ఉంది. ఈ లోహాలను శుద్ధి చేసి ఔషధాలుగా వాడే ప్రక్రియ మన ఆయుర్వేద గ్రంథాలలో ఏనాడో వ్రాయబడి ఉంది.
- అప్పుడున్న నలందా, ఉద్దండపుర, విక్రమశిల, కాశీ వంటి విశ్వవిద్యాలయాలలో రసాయన శాస్త్రం నేర్చుకునేందుకు ప్రపంచంలోని ఎన్నో దేశాల నుండి విద్యార్థులు వచ్చేవారు.
- క్షయం కాకుండా ఉండే లోహాల జాబితాను 'రసరత్న సముచ్చయము' ఏనాడో పేర్కొంది. అవరోహణ దిశలో ఇవ్వబడింది.

సువర్ణం రజతం తామ్రం తీక్ష్ణం వంగ భుజంగమాః
కం షడ్విధం తచ్చ యథా పూర్వం తదక్షయం ॥

– 'క్షయ నిరోధక స్వభావం'కల ఆరు లోహాలు అవరోహణ క్రమంలో ఇలా ఉన్నాయి. బంగారం, వెండి, రాగి, తగరము, సీసము, నాగము, ఇనుము. ఈ పరిశీలన ఉన్నవారు శాస్త్రజ్ఞులు కారా? వేల ఏళ్ల తరువాత ఇదే విషయాన్ని ఆధునిక

శాస్త్రం కూడా పేర్కొంది.

రససిద్ధులైన భారతీయ వైజ్ఞానికుల గ్రంథాలు పరిశీలిస్తే, అవి ఆధునిక శాస్త్రావిష్కరణల కన్నా చాలా ముందుగా వ్రాయబడినవిగా తెలుస్తుంది.

1. వాగ్భటుడు (9వ శతాబ్ది) – రసరత్న సముచ్చయం
2. నాగార్జునుడు (9వ శతాబ్ది) – రసరత్నాకరం
3. వృంద (10వ శతాబ్ది) – సిద్ధయోగం
4. గోవింద భాగవత్ (11వ శతాబ్ది) – రసహృదయం
5. గోవిందాచార్య (12వ శతాబ్ది) – రసార్ణవం
6. నిత్యనాథ సిద్ధ (13వ శతాబ్ది) – రసరత్నాకరం
7. గోవిందాచార్య (13వ శతాబ్ది) – రససారం
8. సోమదేవ (12–13వ శతాబ్ది) – రసేంద్రచూడామణి
9. యశోధర (13వ శతాబ్ది) – రసప్రకాశసుధాకరం
10. రామచంద్ర (14వ శతాబ్ది) – రసేంద్రచింతామణి

ప్రాచీన భారతంలో లోహ సంగ్రహణ చరిత్ర

మన దేశంలో వివిధ ప్రాంతాలలోని తవ్వకాలలో లభించిన పురాతన ఇనుప వస్తువులు, ఢిల్లీలోని ఇనుప స్తంభ నిర్మాణం– ప్రపంచ దేశాల కంటే మనం ఎంత ముందు ఉన్నామో తెలియజేస్తాయి.

'తుప్పుపట్టని అద్భుతం'గా ఉన్న ఢిల్లీలోని ఇనుప స్తంభం – ఓ సాంకేతిక విజయంగా ఎందరో కీర్తించారు. ఈ స్తంభం మొదట మధురలోని విష్ణుదేవాలయంలో ఉండేది. (ఈ స్తంభం సా.శ. 370–375 కాలంలో నిర్మించబడింది. సా.శ. 1018లో ఆ దేవాలయం కొల్లగొట్టబడి ధ్వంసం చేయబడ్డాక, అది ఢిల్లీకి తీసుకొని రాబడింది).

కాలీబంగన్‌లోని హరప్పన్ తవ్వకాలలో కొన్ని రాగి పనిముట్లు దొరికాయి.

మొహంజొదారోలో లభించిన రంపం మరో చిత్రమైనది. తగరం, సీసముల మిశ్రమంగా ఉండడం ఆధునికులకు ఆశ్చర్యం కలిగించింది.

క్రీ.పూ. 3000కు ముందుగానే సింధు లోయ నాగరికతకు కంచు గురించి తెలుసు. గోదావరి ఉపనది – ప్రవర – నదీతీరంలో లభించిన రెండు కంచు విగ్రహాలు క్రీ.పూ. 2000–1800 (హరప్పన్) సంవత్సరాలకు సంబంధించినవి

ఆశ్చర్యం!

- శృంగేరిలో ద్వాదశ రాశి స్తంభశాలలో సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ రాశి స్తంభంపై ఎండ పడుతుంది.
- అరసవెల్లిలో గల సూర్యదేవాలయంలోని ముఖమండపాల అంతస్తుల నిర్మాణంలో మన నిర్మాణశాస్త్రజ్ఞుల నైపుణ్యం ఎలాంటిదంటే, రథసప్తమి (మాఘ శు. సప్తమి) నాటి సూర్యోదయాన సూర్యకిరణాలు సూర్యదేవుని పాదాల వద్దకు పాకుతాయి.
- కోణార్క్ సూర్యమందిరం మండపం మాత్రమే కనబడుతుంది. గర్భగృహం దీనికి 1 1/2 రెట్లు ఎత్తు ఉంటుంది.

ఈ మందిర నిర్మాణంలో ఇనుప స్తంభాలు వాడారు.

గురుత్వాకర్షణ, అయస్కాంతం ధర్మాల ఆధారంగా సూర్యవిగ్రహం స్థాపించినట్లు గోచరిస్తుంది.

ఇలాంటివి ఎన్నో విచిత్రాలు అలనాటి మనదేశపు కట్టడాలలో గోచరిస్తాయి.

అని తెలియవచ్చింది.

ఖనిజాలను తీయడం, వాటిని శుద్ధి చేయడం, వాటితో పనిముట్లను, ఆభరణాలను తయారుచేయడం ఋగ్వేద, యజుర్వేదాలలో పేర్కొనబడింది. క్రీ.పూ. 4వ శతాబ్దంలోదైన 'అర్థశాస్త్రం' (కౌటిల్యుడు) లోను, రామాయణ, మహాభారతాది ఇతిహాసాలలో ఈ లోహాలను గురించి, వాటితో తయారైన ఉపకరణాలను గురించి చెప్పబడింది. దీనినిబట్టి ఈ సాంకేతిక విజ్ఞానానికి ఆద్యులు మన భారతీయులే అని తెలుస్తుంది.

భారతీయ నౌకాయాన సంప్రదాయం

Navigation అనే ఆంగ్ల పదానికి మూలం 'నావగతి' అనే సంస్కృత పదమే. సముద్రయానం, వాణిజ్యాలకు సంబంధించిన సమాచారాన్ని మొహంజోదారో, లోథల్‌లలోని తవ్వకాల ద్వారా గ్రహించి ప్రపంచం విస్తుపోయింది.

గణితశాస్త్రం



"లెక్కించడం ఎలాగో ప్రపంచానికి నేర్పించిన భారతీయులకు ఋణపడి ఉండాలి. గణితం లేకపోతే ఏ శాస్త్రీయ పరిశోధనా జరిగేది కాదు" అన్నారు నోబుల్ బహుమతి గ్రహీత డా॥ ఐన్‌స్టీన్

గణిత శాస్త్రంలో ప్రాచీన భారతీయుల గణనీయ కృషిని యావత్ప్రపంచం గుర్తించింది. క్రీ.పూ.3000 నుంచి క్రీ.శ.1200 వరకు గణిత శాస్త్ర ఆవిష్కరణలు ఎన్నో.

1881లో పెషావర్ వద్ద నున్న ఒక గ్రామంలో లభించిన 'భిక్షాలి' వ్రాతప్రతిలో ఉన్న గణితశాస్త్ర గ్రంథం 3వ శతాబ్దిలో భారతీయ గణిత శాస్త్రస్థాయిని వివరిస్తుంది.

✿ ✿ ✿

భూతసంఖ్యా వ్యవస్థ

అంకెలను పేర్ల ద్వారా సూచించే ఆసక్తికరమైన వ్యవస్థలెన్నో ఉన్నాయి. వాటిలో 'భూతసంఖ్యా వ్యవస్థ' ఒకటి.

ఆకాశం=0; చంద్ర=1; నయన=2; అగ్ని=3; వేద=4; భూత=5; శాస్త్ర=6; ఋషి=7; మాతంగ=8; గ్రహ=9; అవతార=10.

రహస్యంగా ఏమైనా సమాచారం పంపేందుకు కూడా అంకెలను వాడే విజ్ఞానం భారతదేశం సొత్తు. 'కటపయాది' వ్యవస్థ సంస్కృత భాషలోని హల్లులు ఆధారంగా నిర్వహించబడే గణితం. దీనికి వరరుచి (4వ శతాబ్దం) ఆద్యుడుగా భావించబడుతున్నాడు. ఈ శాస్త్రాలను ఆధునిక గణితశాస్త్రజ్ఞులు అధ్యయనం చేసినప్పుడే 'భారతీయ శాస్త్రం' విలువ తెలుస్తుంది. జ్యామితి, బీజగణితశాస్త్రానికి ఆద్యులు మన ఋషులే. చక్రీయ చతుర్భుజ కర్ణముల విలువను W.Snell (1619) ప్రతిపాదించడానికి వేల సంవత్సరాలకు పూర్వమే బ్రహ్మగుప్తుడు కచ్చితమైన సూత్రం సూచించాడు (Boyer అనే శాస్త్రజ్ఞుడు దీన్ని అంగీకరిస్తూ రచనలు చేశాడు).

π విలువ కనుగొన్నది భారతీయులే

Out of hundred Indians, hardly one knows anything about India's scientific discoveries, culture, philosophy, yoga and meditation and India's contribution to the world. Cataract and cosmetic surgery were known to Sushrutha. Astronomy and Astrology, discovery of the Chess, etc., are of Indian origin. India was civilized when the rest of the world had not entered the Stone Age. Hindu sages had estimated that life began 2.4 billion years ago.

ఆర్యభట్ట (క్రీ.శ.476) ప్రముఖ గణిత ఖగోళ శాస్త్రవేత్త 'ఆర్యభటీయం' అనే గ్రంథాన్ని రచించాడు (499వ సంవత్సరంలో).

భూమి గోళాకారంలో ఉండడాన్ని, తన చుట్టూ తను తిరుగుతూ ఉండడం వల్ల రాత్రి–పగలు ఏర్పడటాన్ని భూమి–చంద్రునికి ఉన్న సంబంధాలను నిర్వచించాడు. గ్రహణాలు ఏర్పడడానికి కారణాలను 'ఆర్యభటీయం'లో విస్తృతంగా పేర్కొన్నాడు.

సామాన్యులకు అర్థమయ్యేలా రాహు–కేతువుల కథను చెప్పినప్పటికీ, గ్రహణాల వెనుక ఉన్న శాస్త్రీయత మన పెద్దలకు తెలియనిది కాదు.

✿ ✿ ✿

- ఇక వైద్యశాస్త్ర విషయానికి వస్తే ఆయుర్వేద శాస్త్రం - అథర్వవేదానికి ఉపవేదంగా విరాజిల్లుతోంది.
- త్రిదోష సిద్ధాంతం ఆయుర్వేద వైద్యశాస్త్రానికి ఆధారభూతమైనది. నాడీపరీక్ష ద్వారా రోగాన్ని గుర్తించే సామర్థ్యం ఉన్న వైద్యులు ఆయుర్వేద వైద్యనిపుణులు మాత్రమే. దర్శన, స్పర్శ, ప్రశ్న అనే మూడు పద్ధతుల ద్వారా రోగాన్ని గుర్తించే శాస్త్ర ప్రక్రియ కూడా ఈ వైద్యశాస్త్రంలోదే.
- అవయవ లోపాలను సవరించే (ప్లాస్టిక్ సర్జరీ) శస్త్ర చికిత్సకు భారతీయ వైద్యులు ఆద్యులని ప్రపంచం అంగీకరించింది.

According to Swami Vivekananda, this is India Century, when the whole world of scholars, philosophers, scientists and professionals would come to India to seek solutions to the problems afflicting mankind, animals and nature. Studies show that most Hindus have not read book on Hinduism or Indian Culture or Civilization. Hardly one percent has some elementary understanding. It is our duty to understand our country's philosophical values. To be born as a human being is a good fortune. To be born in India is a greater fortune. To be born at this time is still greater fortune. Everybody should play a Dharmic role to promote the unity and culture of our country. Otherwise, we will be traitors to our motherland.

- Prof N.S. Ramaswamy,
Padma Bhushan Awardee

✿ ✿ ✿

భారతీయ శాస్త్రవేత్తలు

శ్లో: వైజ్ఞానికాశ్చ కపిలః కణాదః సుశ్రుత స్తథా
చరకో భాస్కరాచార్యో వరాహమిహిర స్సుధీః॥

కపిలుడు : ఇతడు 'సాంఖ్యదర్శనము' అనే దర్శనాన్ని వ్రాశాడు. ఒక వస్తువు నుండి వస్తువు రూపొందుతున్నదనే పరిణామవాదాన్ని కూడా ప్రతిపాదించాడు. కపిలుడు తన సాంఖ్యదర్శనంలో పిండోత్పత్తి, గర్భధారణ, శిశోదయం వంటి వైజ్ఞానిక విషయాలను కూడా వివరించి చెప్పాడు. ప్రపంచంలోనే మొట్టమొదటి 'మనస్తత్వ సిద్ధాంతకర్త' కపిలుడని చెప్పడంలో సందేహం

కాలము	విషయము	ప్రదేశము
సా.శ.1800-1000	రాగిపరికరాల వాడకం, రాగి నిక్షేపాలు	భారతదేశం అంతటా
సా.శ.1400	అతిపురాతన ఇనుప వస్తువుల లభ్యం	రాజస్థాన్‌లోని ఆహార్
సా.శ.4వ శతాబ్దం	రాజు పురుషోత్తముడు అలెగ్జాండర్‌కు బహూకరించిన ఉక్కుఖడ్గం	తక్షశిల
సా.శ.13-18 శతాబ్దాలు	జింక్ భారీ ఉత్పత్తి సాంకేతిక విజ్ఞానం బదలీ	జవార్(రాజస్థాన్) నుండి ఇంగ్లండుకు

లేదు.

కణాదుడు : ఆధునిక అణుశాస్త్ర విజ్ఞానానికి మూలపురుషుడు కణాదుడు. వైశేషిక దర్శన ప్రవక్త. కణమును గూర్చిన అవగాహనను, విజ్ఞానమును ఈ లోకానికి ఇచ్చినవాడు కాబట్టి కణాదుడు అయినాడు. విభిన్న పరమాణువుల విలక్షణ కలయికవల్ల పంచభూతాలు ఏర్పడ్డాయని కణాదుని అభిప్రాయం. విలక్షణమైన కలయిక కారణంగానే ప్రత్యేక ధర్మాలు సంప్రాప్తమైనాయని చెప్పాడు. రసాయనిక చర్యలకు ఉష్ణం కీలక ఉత్ప్రేరక సాధనమని ఊహించాడు.



సుశ్రుతుడు : ప్లాస్టిక్ సర్జరీకి పితామహుడు సుశ్రుతుడు. శస్త్ర చికిత్సని వ్యాప్తి చేసిన శాస్త్రజ్ఞుడు. ఇతడు క్రీ.పూ. 1000-600 సంవత్సరాల మధ్యకాలంలో జీవించి ఉండవచ్చని ప్రముఖ చరిత్రకారులు అభిప్రాయపడ్డారు. సుశ్రుతుడు వ్రాసిన 'సుశ్రుత సంహిత' క్రీ.శ. 800 సంవత్సరంలో 'కితాబ్-షాఫ్రాన్-ఎ-హింది'', కితాబ్-ఐ-సుశ్రుద్ అనే పేర్లతో అరబిక్ భాషలోకి అనువదింపబడింది. 101 రకాల శస్త్రచికిత్సా పరికరాలను ఆరోగ్యకరమైన ప్రమాణాలతో ఉపయోగించాడు. **తల**

పాశ్చాత్యులు రచించిన భారతదేశ చరిత్రలో ఎక్కడా కూడా భారతీయ నాగరికతా ప్రాశస్త్యం కనపబడదు. రామాయణ, భారతాలను, పురాణాలను, సంస్కృత కావ్యాలను శ్రద్ధగా పఠిస్తే మనకి ఆ కాలం భారతదేశం ఎలా ఉండేదో స్పష్టంగా తెలుస్తుంది.

అప్పటి మతాచారాలు, సాంఘిక ధర్మాలు, రాజ్యపాలన పద్ధతులు, పట్టణ నిర్మాణ పద్ధతులు అవగతమవుతాయి. అంతేకాదు, వివిధ విద్యల ఔన్నత్యం, రసాయన, భౌతికశాస్త్రాలు, జ్యోతిషశాస్త్రం శాస్త్రాల వ్యాప్తి మొదలైన అంశాలు అనేకం కనిపిస్తాయి.

అప్పటి పట్టణాల వర్ణనలను పరికిస్తే ఆశ్చర్యాన్ని కలిగించే విధంగా ఉంటాయి. ప్రతి పట్టణానికి బైట సమస్త ప్రజలు విహరించటానికి తగిన ఉద్యానవనాలు ఉన్నట్టుగా వందలచోట్ల వర్ణింపబడింది.

శస్త్ర వైద్య పద్ధతి రామాయణ కాలంలో ఎంతటి మహోన్నతస్థితిలో ఉండేదో ఈ అంశం వలన తెలుస్తోంది. సీతమ్మవారు హనుమంతునితో మాట్లాడుతూ ఈ విధంగా అన్నట్లుగా వాల్మీకి వర్ణన ద్వారా తెలియజేస్తున్నది. "హనుమా! రాముడు త్వరలో రాకుంటే రావణుడు ముక్క ముక్కలుగా నన్ను ఖండిస్తానని అంటున్నాడు." అని అంటూ వాల్మీకి ఓ ఉపమానాన్ని వాడాడు. "గర్భంలో ఉన్న శిశువు చనిపోతే శస్త్ర వైద్యుడు తల్లి ప్రాణాలను కాపాడటం కోసం పిండాన్ని చిన్న చిన్న ముక్కలుగా ఏ విధంగా కోస్తాడో అంత చిన్న ముక్కలుగా నన్ను రావణుడు కోయగలడు" అని. రామాయణ కాలంలో శల్యతంత్రం (Surgery) ఎంత ఉన్నత స్థితిలో ఉండేదో దీనివల్ల తెలుస్తుంది. మన పిల్లలకు పాఠశాలలో బోధించే చరిత్రలో ఈ విషయాన్ని బోధించాలి.

శ్రీ జటావల్లభుల పురుషోత్తం

(శ్రీ కోట వేంకటాచలం 'సప్తరాజులెవరు'

తొలిపలుకులలో -1950)

- In philosophy, we are even now head and shoulders above any nation.
- In music, India gave her a notation system with the seven cardinal notes and a diatonic scale.
- The Sanskrit language is now universally acknowledged as the foundation of all European languages in philology.
- India was the first to make cotton and purple(dye) in manufacturing. It was proficient in jewellery.

వెంట్రుకను నిలువుగా కోయగల సూక్ష్మ పరికరాన్ని కూడా ఇతడు ఉపయోగించాడు. మూత్ర నాళాలలో పేరుకున్న రాళ్లను తొలగించడంలో, కంటి శుక్లాలను అతి సున్నితంగా తీసివేయడం (ఆపరేషన్)లో సుశ్రుతుడు మార్గదర్శకుడు.



చరకుడు : ప్రపంచంలోనే జెనెటిక్స్ తెలిసిన మొట్టమొదటి వైద్యుడు చరకుడు. 'చరక సంహిత' అనే 120 అధ్యాయాల ఆయుర్వేద గ్రంథాన్ని రచించాడు. అరబిక్, లాటిన్ భాషలతోపాటు అనేక ఇతర విదేశీ భాషల్లోకి అనువదింపబడింది. ఇతడు క్రీ.పూ. 800 సంవత్సరాల కాలము నాటివాడు.



భాస్కరాచార్యుడు : జీవితాన్ని గణితశాస్త్రానికే సమర్పించుకున్న శాస్త్రవేత్త. ఇతడు మహారాష్ట్రలోని 'విజ్జలబిడ' గ్రామంలో క్రీ.శ. 1114వ సంవత్సరంలో జన్మించాడు. అసాధారణ ప్రజ్ఞాపాటవాలు గల గణితశాస్త్రవేత్త. జ్యోతిషశాస్త్రంలో కూడ గొప్ప వైదుష్యం కలవాడు. ఈయన అందించిన సిద్ధాంత శిరోమణిలో

నవభారతీయునికి అవశ్యపఠనీయం

మన కొలతలకందని కాలం నుంచి కొరతలేని పరిపూర్ణ విజ్ఞానాన్ని ఆవిష్కరించుకున్నది భారతదేశం. మేధకి సంబంధించిన ఏ గొప్ప ఆవిష్కరణయైనా దాని పూర్ణత్వం, పురాతనత్వం మన ప్రాచీన విజ్ఞానంలోనే ప్రత్యక్షమౌతుంది. ఇది ప్రపంచ మేధావులంగీకరించిన సత్యం.

పశ్చిమం వైపు అర్రులు చాస్తున్న వారికి, 'సూర్యుడు తూర్పున ఉదయించును' అనే నిత్యసత్యాన్ని బోధించి, ప్రాచ్య దేశాన ప్రాచీన విజ్ఞానోదయ ప్రభాపుంజాలను పరిశీలించమని ప్రబోధించవలసిన తరుణమిది.

ముందుగా ఈ దేశానికి కావలసినది ఆత్మవిశ్వాసం. హృదయ దౌర్బల్యంతో తనని తాను కించపరుచుకుంటున్న నవీన భారతీయుడి క్లైబ్యాన్ని పోగొట్టే పాంచజన్య శంఖారావాలు నలుదిశలా మారుమ్రోగాలి. అందుకు సాధికారంగా, ఆధారాలతో ప్రాచీన భారత విజ్ఞాన సముద్ర వీచికల్ని ఎంతో శోధనతో సాధించి ముందుంచిన ఈ స్వదేశ ప్రతిభాదర్శిని ఎంతో సహకరిస్తుంది. తన పురావైభవాన్ని గుర్తించని జాతికి పురోగతి ఉండదు.

ఎదుగుతున్న నవీన నాగరికతకి ప్రాచీన భారత విద్యాకల్పవృక్షం ఆసరా కావాలి. అప్పుడే ఈ ఎదుగుదలకి సరైన ఆధారం. విలువలనీ, విజ్ఞానాన్నీ సమతౌల్యం చేసి భౌతిక విద్యల నుండి ఆధ్యాత్మిక విద్య వరకు విస్తరిల్లిన సంపూర్ణతను భారతదేశం అనాది కాలంలోనే సాధించిందనీ, ఇతర నాగరికతలేవీ ఇప్పటికీ ఆ పరిణతిని పొందలేదని నేటితరం వారు గుర్తించాలి.

– బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ– భారతీయ ప్రతిభా విశేషాలు–

108 నిజాలు– పుస్తకం నుంచి

అంకగణితము, బీజగణితము, గోళాధ్యాయము, గ్రహగణితము అనే నాలుగు అధ్యాయాలున్నాయి.

సున్న విలువను ప్రపంచానికి మొట్టమొదటగా తెలిపిన బ్రహ్మగుప్తుని ఇతడు గురువుగా భావించేవాడు. ఈయన సున్న విలువను గురించి వివరిస్తూ ఒక సంఖ్య

ఢిల్లీకి సమీపంలో నేటికీ చెక్కు చెదరక నిలిచి ఉన్న ఇనుప స్తంభాన్ని గురించి శ్రీ జవహర్ లాల్ నెహ్రూ తన గ్రంథంలో ఇలా వ్రాశారు.

"ఈ స్తంభం ఇంతకాలంగా, అనేక వాతావరణ పరిణామాలకు తట్టుకొని ఎలా నిలబడిందో మన శాస్త్రజ్ఞులకు అంతుపట్టడం లేదు. ఈ స్తంభం మీది వ్రాతలు 4-7 శతాబ్ద కాలము నాటి గుప్త లిపిలో ఉన్నది.

ఈ స్తంభం అంతకన్నా పూర్వందని కొందరు పండితుల అభిప్రాయం.

నుండి సున్నను కలిపినా, తీసివేసినా దాని విలువలో మార్పు ఉండదు. సున్నను సున్నతోనే గుణించినా భాగించినా, సున్నయే వస్తుందని వివరించాడు.

వరాహమిహిరుడు : మిహిరుడు అంటే సూర్యుడు అని అర్థం. పేరుకు తగ్గట్టే బహుముఖ ప్రజ్ఞావంతుడు. క్రీ.శ. 499వ ఉజ్జయినిలోని కపిత్థలో జన్మించాడు.

ఈయన బృహత్ సంహిత గ్రంథంలో నేటి ఆధునికశాస్త్ర విభాగాలైన పర్యావరణము (ఇకాలజీ), భూగర్భజలశాస్త్రము (హైడ్రోలజీ), భూగర్భశాస్త్రము (జియాలజీ)లకు మూలమైన సిద్ధాంతాలను వివరించాడు.

శ్లో : నాగార్జునో భరద్వాజ ఆర్యభట్టో బసుర్బుధః
ధ్యేయో వేంకట రామశ్చ విజ్ఞా రామానుజాదయః

నాగార్జునుడు : నాగార్జునుడు ప్రసిద్ధ రసాయన శాస్త్రవేత్త. ప్రఫుల్లచంద్రరాయ్ రచించిన భారతీయ రసాయన శాస్త్ర చరిత్ర అనే గ్రంథంలో -నాగార్జునునికి రాగిని బంగారంగా మార్చే విద్య తెలుసు అని వ్రాశారు. శాస్త్ర విజ్ఞానంలో నాగార్జునునితో సరితూగ గలవారు మరొకరు లేరు.

భరద్వాజుడు : గొప్ప మంత్ర ద్రష్ట. వ్యోమయాన శాస్త్ర ప్రవక్త. వ్యోమ యానానికి సంబంధించి 'యంత్ర

సర్వస్వము', 'అంశుతంత్రము', 'ఆకాశశాస్త్రము అనే గ్రంథాలను రచించాడు. భరద్వాజ మహర్షి యంత్ర శాస్త్రానికి ఆద్యుడు. శకున విమానం, సుందర విమానం, రుక్మ విమానం, త్రిపుర విమానం, పుష్పక విమానం అనే అనేక రకాల విమానాలను ఏ లోహంతో ఎలా తయారు చేయాలో వివరిస్తూ ఆయన వ్యోమయాన శాస్త్రాన్ని రచించాడు.

ఈ గ్రంథంలో చెప్పిన విషయాలను ఆధారం చేసుకొని శివశంకర బాపూజీ తల్పదే అనే వ్యక్తి విమానాన్ని నిర్మించి, దానికి 'మరుత్సఖి' అని పేరు పెట్టి 1895వ సంవత్సరంలో ముంబయిలోని చౌపాతి మైదానంలో 1500 అడుగుల ఎత్తు ఎగిరేలా చేశాడు.

ఆర్యభట్టు : క్రీ.శ. 5వ శతాబ్దానికి చెందినవాడు. నలంద విశ్వవిద్యాలయంలో విద్యాధ్యయనం చేసి, అక్కడే ఆచార్యుడు కూడా అయ్యాడు. 23 సంవత్సరాల వయస్సులోనే 'ఆర్యభట్టీయం' అనే ఖగోళశాస్త్ర గ్రంథాన్ని రచించాడు.

ఆర్యభట్టు గణితశాస్త్రంలో కూడా దిట్ట. వృత్తపరిధిని కనుగొనడానికి గణిత శాస్త్రంలో ఉపయోగించే గ్రీకు సంకేతం π (పై) విలువ 22/7 గురించి ఇతడు ఆనాడే లెక్కగట్టి 3.1416గా చెప్పాడు.

'ఆర్యభట్ట సిద్ధాంతం' అనే పేరుతో అతడు వ్రాసిన మరొక గ్రంథమే నేడు మనదేశంలో మనం వాడుతున్న పంచాంగాలకు ఆధారం. విజ్ఞాన పథానికి సంకేతంగా మన దేశం ప్రయోగించిన తొలి ఉపగ్రహానికి 'ఆర్యభట్ట' పేరు పెట్టి గౌరవించారు. (అప్పట్లో దీనిని కొందరు విచ్ఛిన్నకోరు రాజకీయం చేశారు.)



జగదీశచంద్రబోసు : భారతీయ ఆధునిక వైజ్ఞానికులలో తలమానికం వంటివాడు. మొక్కలలో కూడా ప్రాణముంటుందని కనుగొని ప్రపంచానికి తెలియజెప్పి ఆశ్చర్యచకితుల్ని చేశాడు ఈయన. సా.శ. 1858 నవంబరు, 30న బెంగాలులోని మైమెన్‌సింగ్‌లో జన్మించాడు. మార్కొని అనే శాస్త్రవేత్త కనిపెట్టినట్లుగా చెప్పబడుతున్న ఎలక్ట్రో మ్యాగ్నటిక్ రేడియో వేవ్స్ ఆధారంగా పనిచేసే వైర్‌లెస్

టెలిగ్రాఫ్‌ను జగదీశ చంద్రబోసు 1894వ సంవత్సరంలోనే కనిపెట్టి ప్రయోగాత్మకంగా నిరూపించాడు. ప్రస్తుతం న్యూక్లియర్, ఎలక్ట్రానిక్ రంగాలలో ఉపయోగపడుతున్న 'వేవ్‌గైడ్' పరికరాన్ని కనిపెట్టాడు బోసు.

శ్రీనివాస రామానుజం : భారతదేశానికి ప్రతిష్ఠతెచ్చిన 'గణితశాస్త్రం'లో దిట్ట శ్రీనివాస రామానుజం. ఈయన గణితమే జీవితంగా గడిపాడు.

సా.శ. 1887 నుండి 1920 వరకు జీవించి ఉన్నాడు. ఈయనకు ఎనలేని దైవభక్తి ఉండేది. సైంటిస్ట్ అంటే నాస్తికుడే అయి ఉండాలనుకునే వారికి వీరి జీవితం కనువిప్పు.

సి.వి.రామన్ (చంద్రశేఖర్ వెంకటరామన్) : 1888 నవంబరు 7న తమిళనాడులోని తిరుచునాపల్లిలో జన్మించాడు. 19 సంవత్సరాల వయసులోనే ఇండియన్ అసోసియేషన్ ఫర్ 'కల్టివేషన్ ఆఫ్ సైన్స్'లో సభ్యుడయ్యాడు. 18 యేళ్ల వయస్సులో "కాంతి" అంశం మీద ఈయన వ్రాసిన పరిశోధనా వ్యాసం లండన్ నుండి వెలువడే "ఫిలసాఫికల్ మ్యాగజైన్"లో ముద్రితమైంది. సాధారణ కాంతికిరణం ద్రవ్యం గుండా ప్రసారమయ్యే టప్పుడు కలిగే ప్రభావాన్ని కనిపెట్టి భౌతికశాస్త్రవేత్తలనే దిగ్భ్రాంతికి గురిచేశాడు. ఆ పరిశోధనే "రామన్ ఎఫెక్ట్"గా ప్రపంచ ప్రఖ్యాతి చెంది 1930లో ప్రతిష్ఠాత్మకమైన నోబెల్ బహుమతిని సాధిందించిపెట్టింది.

బృహదేశ్వరాలయం, అజంతా ఎల్లోరా గుహలు, హంపి విజయనగర కట్టడాలలో మన ప్రాచీనులకున్న విజ్ఞాన శాస్త్రాన్ని చూసి గర్వించండి!!

చదువదగిన గ్రంథాలు

- చదువుల చెట్టు

  – ఖండవల్లి సత్యదేవ ప్రసాద్

- భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నాలు (శ్రీ రాజీవ్ మల్హోత్రా గారు వ్రాసిన బ్రేకింగ్ ఇండియా కి తెలుగు అనువాదం)

  – తెలుగు సేత : ఎ.వి. పద్మాకర్ రెడ్డి, కాకాని చక్రపాణి, డి. చంద్రశేఖర్ రెడ్డి

- ఆంగ్లేయుల ఏలుబడి – అంతులేని దోపిడి

  – రచన : డా॥ బి. సారంగపాణి

- భారతీయ చరిత్రలో ఆరు స్వర్ణ పత్రములు

  – రచన : వీరసావర్కర్

- దిక్సూచి

  – రచన : వాకాటి పాండురంగరావు

- రామాయణం, మహాభారతాలు కల్పితగాథలా? చరిత్రా?

  – ప్రచురణ : సాహిత్యనికేతన్, భాగ్యనగర్

- మనుధర్మశాస్త్రము (మనుస్మృతి)

  – తెలుగు రచన : కె.వై.ఎల్. నరసింహారావు

- మనుధర్మం (మనకు గిట్టని మనువు)

  – రచన : ఎం.వి.ఆర్. శాస్త్రి

- భారతీయత

  – రచన : శివానందమూర్తి

- వేదాలలో వైజ్ఞానిక విశేషాలు

  – రచన : కుప్పా వేంకట కృష్ణమూర్తి

- ఇదీ క్రైస్తవం

  – రచన : అరిందమ

- భారతీయ వైజ్ఞానిక వికాసం (భారతీయ శాస్త్రవేత్తల పరిశోధన ఫలితాలు - వారి వ్యక్తిత్వ వికాసం)

  - ప్రచురణ : తెలుగు అకాడమి, హైదరాబాద్.

- భారతీయ ఔన్నత్యం (ప్రపంచ ప్రముఖుల మనోభావాలు)

  - రచన : సలీల్ గేవాలి

- గో రక్షణ ఎందుకు? ఎలా?

  - ప్రచురణ : విశ్వమంగళ గోగ్రామ యాత్ర - ఆంధ్రప్రదేశ్

- అనాది వాస్తవం అఖండ భారతం

  - రచన : హెబ్బార్ నాగేశ్వరరావు

- సమర్థ భారతి (భారతీయ వైజ్ఞానిక వారసత్వం)

  - రచన : ఖండవల్లి సత్యదేవ ప్రసాద్

- తరుగుతున్న హిందువులు- కుంగుతున్న ఎల్లలు

  - ప్రచురణ : ధర్మజాగరణ సమితి, పశ్చిమాంధ్రప్రదేశ్

- భారతీయ పునర్జన్మ (పాశ్చాత్య శిథిలాల నుండి)

  - రచన : శ్రీ అరవిందులు

- భారతీయ ప్రతిభా విశేషాలు- 108 నిజాలు

  - రచన : జయంతి చంద్రశేఖర్

- చరిత్రలో చొప్పించిన వికృతులు

  - సంచలన కర్త : లింగం సుధాకర్ రెడ్డి

- ఆర్యులెవరు? - రచన : శ్రీరాం సాఠే

- హిందూ దేవాలయాల్లో విజ్ఞానశాస్త్రం అంశాలు

  - రచన : యిడుకుళ్ళ జనార్ధన్

- తరతరాల భారతజాతి (చరిత్రలో వక్రీకరణలు- వాస్తవాలు)

  - రచన : తంగేడుకుంట హెబ్బార్ నాగేశ్వరరావు

- శ్రీమద్రామాయణ పుస్తకాలు (సెట్)

  - రచన : ఆచార్య పుల్లెల శ్రీరామచంద్రుడు

✿ ఏది చరిత్ర?

– రచన : ఎం.వి.ఆర్.శాస్త్రి

✿ వేదోం మే రాష్ట్ర – దర్శన్

– రచన : శివ ఆచార్య

✿ **The Evidence (Ancient India's Cultural Influence on World Countries)**

- Mudigonda Indu Shekhar

✿ **Missionaries In India (Continuities, Changes, Dilemmas**

- Arun Shourie

✿ **Vedas and Computers (Computer Science in Vedas)**

- Dr. RVSS Avadhanulu

✿ **Desam - Deviam - Dharmam (Its philosophic and practical dimensions)**

- Swami Dayananda Saraswati

✿ **Source of Our Cultural Heritage**

- Sri Suresh Soni

✿ **The beautiful tree**

- Sri Dharmapal

✿ **Eternally Talented India - 108 Facts**

- Jayanti Chandra Sekhar

✿ **Partitioned freedom**

- Ram Madhav

✿ **'An Era of Darkness - The British Empire in India'** - Shashi Tharoor

బ్రహ్మశ్రీ కోట వేంకటాచలం గారి పుస్తకాలు

- ఆంధ్రుల పుట్టుపూర్వోత్తరములు & జంబూద్వీపము
- ఆర్యుల ధ్రువనివాస ఖండనము
- గుప్తరాజులెవరు?
- కలిశక విజ్ఞానము (జ్యోతిస్సిద్ధాంతుల కాలనిర్ణయం) - ప్రథమ భాగం
- కలిశక విజ్ఞానము (కలిరాజవంశావళి) - ద్వితీయ భాగం
- కలిశక విజ్ఞానము (కలిరాజవంశావళి శేషం) - తృతీయ భాగం
- కలియుగరాజ వంశములు
- అగ్నివంశపు రాజులు (నియోగ బ్రాహ్మణ ప్రభువులు)
- బ్రహ్మాండ సృష్టి విజ్ఞానము
- **Manava Srishti Vijnanam or The Genesis of the Human Race**
- **The Historicity of Vikramaditya and Salivahana**
- **Chronology of Nepal History Reconstructed**
- **The Plot in Indian Chronology**
- **Indian Eras**
- **Age of Buddha, Milinda and Yuga Purana**
- **Chronology of Ancient Hindu History - Part-1, 2 (Archaeological Evidence Misused)**
- **The Historicity of Vikramaditya & Salivahana (A Great Research Work)**

పరిశోధకులు ఈ గ్రంథాల జిరాక్సు కాపీలకై సంప్రదించండి...

బి.ఎస్.శర్మ- **9246101884**

శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారి పుస్తకాలు

- వేదకాలపు స్త్రీలు
- స్మృతికాలపు స్త్రీలు
- జగద్గురు ప్రశస్తిః
- హిందూమతము **(1947)**
- భారతీయ వైభవము **(1957)**
- భారతీయ విజ్ఞానము **(1960)**
- చిత్రశతకము **(1957)**
- మహాకవి సందేశము
- ఆధ్యాత్మిక వ్యాసములు
- భగవద్గీతా ప్రవేశము
- రేడియో ఉపన్యాసాలు
- ధర్మమంజరి
- పురుషోత్తమదర్శనము (శ్రీ జటావల్లభుల పురుషోత్తముగారి జీవిత సందేశములు)

https://en.wikipedia.org/wiki/
Jatavallabhula_Purushottam